AAD03A116
A

శ్రీరస్తు

సరసభూపాలీయము

అను నామాంతరముగల

...వ్యాలంకారసంగ్రహము

మూర్తికవి ప్రణీతము

సటీకము

టీకాకర్త

...శాస్త్రప్రవీణ - సాహిత్యవిద్యాప్రవీణ

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు

చెన్నపురి

...శాస్త్రులు అండ్ స... వారిచే

ప్రకటితము

...served

Rs. 3-0-0

C I

I

AAD03A116

శ్రీరస్తు

నరసభూపాలీయము

అను నామాంతరము గల

కావ్యాలంకారసంగ్రహము

మూర్తికవిప్రణీతము

సటీకము

టీకాకర్త

ఉభయభాషాప్రవీణ - సాహిత్యవిద్యాప్రవీణ

బులుసు వేంకటరమణయ్యగారు

చెన్నపురిః

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారిచే

ప్రకటితము

1951

All Rights Reserved] [Rs. 3-0-0

PRINTED BY

V. VENKATESWARA SASTRULU

of V. RAMASWAMY SASTRULU & SONS

AT THE VAVILLA PRESS

Madras.—1951

3rd Edition

ప్రథమముద్రణ ముఖపత్రము

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము అను నామాంతరము కలది

ఇది

మ-రా-రా-శ్రీ పచ్చప్ప మొదలారిగారి పాఠశాలయందుఁ

బూర్వ మాంధ్రప్రధానోపాధ్యాయులుగా నుండిన

వి. కృష్ణమాచార్యులచేతను,

తత్సహాయోపాధ్యాయులగు

బ. సీతారామాచార్యులచేతను

లఘుటీక వ్రాసి, పరిష్కరింపఁబడి పైయిరువురిచేతను,

మ-రా-రా-శ్రీ కో. శ్రీనివాసపిళ్ళ పాఠశాలాంధ్రోపాధ్యాయులగు

కార్మంచి. సుబ్బరాయలునాయనిచేతను

కళానిధి ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

రుధిరోద్గారినామసంవత్సర కార్తిక శుద్ధాష్టమికి సరియయిన

1862 వ-సం. డిసంబరునెల 16 వ తేదీ.

రెండవ కూర్పు

పీఠిక

కావ్యాలంకార సంగ్రహ మను నామాంతరమున నలరు నీ నరసభూపాలీయ మను నలంకారగ్రంథమును దెలుఁగున రచియించిన మూర్తికవి లక్షణకవులలో నొకఁడు. విద్యానాథుఁడు సంస్కృతమున వ్రాసిన ప్రతాపరుద్రీయ మను నలంకారశాస్త్రము నీతఁడు పద్యకావ్యముగా వ్రాసెను. విద్యానాథుఁడు కృతిపతినామధేయాంకితముగ, లక్ష్యభాగమును వ్రాసినట్లే యీ భట్టుమూర్తియుఁ గృతిపతి యగు నరసభూపాలుని పేర లక్ష్యభాగమును వ్రాసియున్నాఁడు. సంస్కృతమున విద్యానాథునికవిత్వ మెంత శ్లాఘాపాత్రమో ఆంధ్రమున నీతనికవిత్వము నంత శ్లాఘింపఁదగిన దని చెప్పుట కావంతయు సందియము లేదు. వసుచరిత్రము లోనగు గ్రంథములు వ్రాసిన రామరాజభూషణుఁడే యీ మూర్తికవి యని కొందఱును, కాఁ దని కొందఱును వాదింతురు. నిష్పక్షపాత బుద్ధితోఁ బరిశీలింప వీ రిరువురకవిత్వ మేకరీతిగనే యున్నదని తోఁచెడిని. వీరిచరిత్రవిషయ మిచ్చట పెంచి వ్రాయఁబూనుకొనము. ఆ విషయమును నిర్ణయించు గ్రంథములు వేఱు. మాపని యది గాదు. గ్రంథమును గూర్చి ప్రకటించుట మాత్రము మాపనియై యున్నది. ఇప్పనిని జేయఁబూని శాఖాచంక్రమణముగాఁ గవికాలము మొదలగువానిని నిర్ణయింపఁబోవుట "నీవీబంధన వేళాయాం వస్త్రమూల్యపరీక్షణమ్" అను న్యాయము ననుసరించినట్లే యగును. కాఁబట్టి చరిత్రగ్రంథకర్తల కా భాగమును వదలితిమి.

ఇమ్మహాకవికవిత్వ మసమానమై, యమృతమువోలి కవివిబుధజీవనాధారమై హృదయంగమమై చెన్నారుచున్నది. నిఘంటువులఁ జెంత నునిచికొని యొక్కొక్క పదమునే యేర్చి కూర్చిన కవిత్వమువలెఁగాక యీతని కవితాధార

దివిజగంగా ప్రవాహముంబోలి యనివార్యవిజృంభణము గలదియై పెం పొందు చున్నది.

భారత భాగవత రామాయణాదులు చరిత్రముతో సంబంధించిన గ్రంథ ములు. అట్టి గ్రంథముటయందుఁ గవి పలుపోకలఁ బోవచ్చును. ఈగ్రంథ మట్టిది కాదు. అలంకారశాస్త్రము గావున స్వేచ్ఛగా స్వకపోలకల్పనలఁ జేర్చుట కవ కాశ మీయదు. అట్లయ్యీను మూర్తికవి గ్రంథమును రసవంతముగను, మృదు పదసంఘటితముగను జెప్పి తన కవితామహిమను జూపి యున్నాఁడుం కవియే తనకవితామహిమనుగూర్చి యిట్లు వ్రాసికొనియున్నాఁడు—

సీ. "బాణవేగంబును భవభూతిసుకుమారతయు మాఘుశైత్యంబు దండిసమత
యలమయూరసువర్ణకలన చోరునియర్థసంగ్రహ్ము మురారిశయ్యనేర్పు
సోమప్రసాదంబు సోమయాజులనియమంబు భాస్కరునిసన్నార్ఘటన
శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధి యమరేశ్వరునిసహస్రముఖదృష్టి
తే. నీక కల దటుగాన ననేకవదన, సదనసంచారఖేదంబు సడలుపఱచి
భారతీదేవి నీజిహ్వాఁ బాదుఁగొనియె, మూర్తికవిచంద్ర విఖ్యాతకీర్తిసాంద్ర."

ఇది యతిశయోక్తి యని తలంపరాదు. చెప్పినట్లు చేయుట సామాన్య ముగ నందఱకు నలవిగాని పనియే కాని యీఁత డట్లు చేయఁజాలినవాఁ డని సులభముగఁ దోఁచును.

అప్పకవీయాది లక్షణగ్రంథము లొప్పని రేఫద్వయమైత్రి, యిత్వ సంధులు మొదలగువానిని అచ్చటచ్చట నీకవి యుపయోగించి యున్నాఁడుం

రేఫద్వయమైత్రికి—

"వేఱివివరింప నేల బంగారమునకుఁ,జటులసౌభ్యలహరి యబ్బుటయ కాదె."

శా."శ్రీరంగప్రభుతిమ్మశౌరి భుజకాశ్మీయంబుచే నాజుల
న్వీరారాతులఁ ద్రుంప నాక్షితిపతు ల్వేవేగ మార్తాండునిం
దూఱందూఱఁ దదీయమండలసముద్భూతప్రణశ్రేణికి
న్నీరు ధ్రౌతధచూర్ణభాతిఁ దగు నెఱేఁ దచ్చమూరేణువుల్."

ఇంక నీకవి కవితాశక్తినిగుఱించి కొంచెము వ్రాసెదము. ఈమూర్తికవికి నతిశయోక్తి క్రమాలంకారాదులు మంచినీళ్లప్రాయములు.

ఈ క్రిందియుదాహరణము లీవిషయమును దేటపఱచును.

క్రమాలంకారము—

సీ. "కమలాప్త కమలాప్త కమలాప్తసన్నిభుఁ
డేవిభుండు రుచి ప్రభావ దయల
గోరాజ గోరాజ గోరాజసంకాశుఁ
డేరాజు మతిభోగగౌరవముల
హరిపుత్ర హరిపుత్ర హరిపుత్రసదృశుఁ డే
ధన్యుండు జయరూపదానవిధుల
నాగారి నాగారి నాగారికల్పుఁ డే
మేటి ప్రాభవ వేగపాటవముల

తే. నతఁడు సువిచారుఁ డవిచారుఁ డనఘుఁ డలఘుఁ
డప్రమేయుఁ డజయ్యుఁ డతిప్రతాపుఁ
డప్రతీపుఁ డనేకలోకాభివంద్య
చరితుఁ డింపొందు వల్లభక్ష్మావరుండు."

అతిశయోక్తి—

ఉ. "భూనుతశౌర్యుఁ డోబన్నపపుంగవుఁ డుగ్రరణోర్వి భీమబా
హానిశితాసిధార ననతాహితకోటియుదన్తహస్తము
ల్వానిని హరింపఁ దద్గళితభూరిసమున్నతఖడ్గము ల్వార
స్థానము చేసిన ట్లమరు సారెకు వారికి నూర్ధ్వయాత్రకున్."

అద్భుతకల్పన—

సీ. "బలధూతధూళిచేఁ బందిళ్ళ సమకట్టి యహితరక్తము కలయంపి చల్లి
నవయశోరుచివితానవితానములు గట్టి వివిధవాద్యధ్వను ల్వెలయఁ జేసి

విమతాస్థిపటులచూర్ణముల మ్రుగ్గులు పెట్టి ద్విజపరంపరలకు విం దొనర్చి
దళితారికుంభిముక్తాఫలంబుల నేస చల్లి ప్రతాపాగ్ని సాక్షి గాఁగ [డె
తే. మెఱయు నేరాజు విజయలక్ష్మీవివాహ, విధిత్రసన్నాహుఁడైయతఁ డదురుగుం
• పిఱికికండయు లేని గభీరఘోర, రణజయోత్సాహపాసేమామరామవిభుఁడు."

చ. "చకచక మించు సింగనృపచంద్రనిశాతకృపాణవల్లిలోఁ
బ్రకటవిరోధియూథరథభద్రగజాశ్వవయూథినీకదం
బకములు గానవచ్చు సులభప్రతిబింబిప్రమూర్తులై మహా
జికలిత్రసాధ్వసోదయముచే నసిగర్భముఁ జొచ్చెనో యనన్."

నిరుపమానశ్లేష—

సీ. "ఖరదూషణాఖర్వగర్వనిర్వాపణం బాజి నెవ్వానిసాయకనికాయ
మధికతారావరావాంకారవారణోద్వేల మెవ్వనియశోవిమలశోభ
వివిధారికామినీవిఘటనాటోప మేయవనీశురోషారుణాక్షిరేఖ
పౌలస్త్యనిరసనప్రౌఢిమాశ్లాకిత్రం బేరాజుచారిత్రచారుభూతి
తే. యతఁడు కలియుగనవ్యరామావతార
చారుతాసార్థ నామప్రచారుఁ డగుచు
నెలయు బ్రహ్మాండపేటికావిత్తకీర్తి
ధనుఁడు శ్రీరంగవిభురామధరణిధవుఁడు."

అనన్యసాధ్యమగుశ్లేష—

సీ. "వనజారికళలచేఁ దనివి నొందించిన నిలఖేచరుఁడు ప్రాణమిత్తు ననిన
వనదంబు ప్రనదుజీవనమెల్ల నొసఁగిన నెత్తేను శిబి కోసికొమ్మటన్న
నీగ్రహ్మ నేసొమ్ము లిచ్చిన సురమణి మి న్నుంది తలఁపులో మెలఁగుచున్నఁ
జేరి పాదము బలి శిరసావహించినఁ బాథోధి దానెంత భంగపడిన
తే. వారి నెవ్వారిఁ గా దని వసుధ నౌర !
నిక్కముగఁ గీర్తికామిని నీకుఁ దక్కఁ

నీదు వైదగ్ధ్యగుణము వర్ణింపఁదరమె?
నరనుతాటోప తొరగంటినరసభూప."

ఇట్లు చూపఁబూనిన గ్రంథమంత్రయు న్రాయున ట్లగును. కావున స్థాలీ పులాకన్యాయము ననుసరించి కొన్ని చూపితిమి.

మొదటికూర్పునందుఁ బ్రమాదవశంబునఁ బడిన తప్పులు దిద్ది యీ కూర్పున నీ గ్రంథరత్నమును నలంకరించితిమి. ఇం దేమేనిఁ బొరపాటు లుండ వచ్చును. వాని నిటమీఁద ముద్రించునపుడు సవరించుకొందు మని సరసమతులకు విన్నవించుచున్నాము.

నిందతు నందతు వా స న్నసూయు రనసూయు ర్తజ్ఞ కిం తేన,
యత్స న్మానసగమనా యైవేదం మమ తు పాథేయమ్.

చెన్నపురి
13-5-13.

ఇట్లు
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

మూడవకూర్పు పీఠిక

భాషాస్వరూపపరిజ్ఞానమునకు ఛందోవ్యాకరణములట్లు వాఙ్మయతత్త్వ పరిశీలనమున కలంకారశాస్త్ర మత్యంతోపాదేయము. ఆంధ్రమునఁ గల యలంకారశాస్త్రగ్రంథములలో నీ 'కావ్యాలంకారసంగ్రహము' ఒకటి. కాలమునుఁబట్టి యిది యిన్నఁగోట పెద్దయకవి రచించిన 'కావ్యాలంకారచూడామణి'కిఁ దర్వాతిదే యైనను ప్రాశస్త్యమునుఁబట్టియు, అలంకారవస్తునిరూపణమునుఁబట్టియు దానికన్న మిన్న యని చెప్పనగును. ఈ 'కావ్యాలంకార సంగ్రహము'నకు 'నరసభూపాలీయ' మను పేరు వాడుకలో నున్నది. కాని గ్రాంథప్రతులయం దా పేరు కానరాదు. ఈ గ్రంథమునకు మూలమని చెప్పఁదగిన 'ప్రతాపరుద్రయశోభూషణము' అను సంస్కృతాలంకారగ్రంథ మునకు 'ప్రతాపరుద్రీయ' మను వాడుక కలిగినట్లే దీనికిని ఇట్టిరీతి నీ వాడుక పేరు వచ్చి యుండవచ్చును.

వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానములను రచించిన రామరాజ భూషణుఁడును, ఈ గ్రంథమును గ్రాసిన మూర్తికవియు అభిన్న లని కొందఱును, వేర్వేఱు వ్యక్తు లని మఱికొందఱు తలంచియున్నారు.

మూర్తికవితండ్రి వేంకటరాయభూషణుఁడనియు, రామరాజభూష ణునితండ్రి సూరపరా జనియుఁ దెలియుటచేతను, ఆశ్వాసాంతగద్యలు విభిన్న ములుగా నుండుటచేతను, కావ్యాలంకారసంగ్రహమున్లైలికిని, తక్కినప్రబంధ ములన్లైలికిని చాల భేద ముండుటచేతను వీరిరువురును విభిన్నవ్యక్తు లగుదురని కొందఱి వాదము.

అభేదవాదులలో నొకరును, సుప్రసిద్ధవిద్వాంసులును అగు శ్రీ వజ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారు తమ 'హరిశ్చంద్రనలోపాఖ్యానవిమర్శ

నము' నను, 'వసుచరిత్రవిమర్శనము' నను పయి యభిప్రాయములను సయుక్తిక ముగ ఖండించిరి. మూర్తికవికి 'రామరాజభూషణుఁ' డను బిరుద మున్నట్లే అతనితండ్రి సూరపరాజునకును 'వేంకటరాయభూషణుఁ' డను బిరుద మున్న దనియు, కాలక్రమమున అభిమానదేవత్రలు మాఱుకొలఁదిని గద్యాలు మాఱు టయు సంభవమనియు, ప్రబంధములును, ప్రౌఢవయఃపరిపాకమున రచితములు నగు వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానములతో బాల్యమున వ్రాయఁబడి లక్షణగ్రంథమైన 'కావ్యాలంకారసంగ్రహము' ను సాటితెచ్చుట సరికా దనియు, పద్యముల నడకనుబట్టిచూడఁగా లక్షణగ్రంథ, ప్రబంధము లేకకర్తృ కములే యని తప్పక చెప్పనగుననియు శ్రీశాస్త్రిగారు వ్రాసిరి. వారివాద మెంతయు నుచితముగ నున్నది.

భేదవాదులలో గొంద ఱిటీవల 'రామరాజభూషణ, వేంకటరాయ భూషణ' పదములు బిరుదునామములు కావనియు, భట్టుమూర్తి, సూరపరాజు లా యా రాజులసభలకు భూషణములైనఁ గావచ్చునుగాని రాజులకే భూషణము లగుట పొసఁగదనియు, అవి బిరుదములైనపక్షమున 'వేంకటరాయసభాభూ షణ, రామరాజసభాభూషణ' అనియే యుండవలెననియుఁ జెప్పుచున్నారు. కాని యియ్యది అభేదవాదులవాదమును ప్రతిఘటింపఁజాలదు. శాకప్రియుఁ డగు పార్థివుఁడు శాకపార్థివుఁడును, దేవపూజకుఁ డగు బ్రాహ్మణుఁడు దేవ బ్రాహ్మణుఁడు నయినట్లు రామరాజసభాభూషణుఁడు 'రామరాజభూషణుఁ' డగుటయు——(మధ్యమపదలోపసమాసాశ్రయమున) సంభవింపవచ్చును.

రామరాయలయొక్కయు, తిరుమలరాయలయొక్కయు నాశ్రయము లభింపకపూర్వము రామరాజభూషణుఁడు వారి మేనల్లుఁడగు ఓబళ నరస రాజు నాశ్రయించి, తన 'కావ్యాలంకారసంగ్రహము' నాతనికిఁ గృతియిచ్చి, పిదప రామరాయలయాశ్రయమును ఆ నరసరాజుమూలముననే సంపాదించి యతని దయకుఁ బాత్రుఁడయ్యెను. ఆయనుగ్రహమే యీత్రనికి 'రామరాజ భూషణ' బిరుదమును - అనన్యలభ్యమును లభింపఁజేసినది.

మూర్తికవి శ్రీకృష్ణదేవరాయలయాస్థానమునందలి యష్టదిగ్గజములలో నొకడని ప్రసిద్ధి. అల్లసాని పెద్దనామాత్యుఁ డీతనికి గురువని 'ఆంధ్రకౌముదీ వివరణము'నుబట్టి తెలియుచున్నది. ఇతని వసుచరిత్రమునందలి యొక పద్యము (ఆ. ౧. ప. ౫౯) పెనుగొండయుద్ధమును సూచించుచున్నందున నంతకుఁ బైగా-అనఁగా క్రీ. శ॥ ౧౫౭౭ కు పైగా నితఁడు జీవింపవలసియున్న దనియు, అట్టివాఁడు ౧౫౩౦ నాటికే యస్తంగతుఁడైన శ్రీకృష్ణదేవరాయల కాలమున నుండుట పొసఁగదనియు కీ. శే. శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారు తమ 'జీర్ణకర్ణాటరాజ్యచరిత్రము'న [పుట. ౨౩౭] తెలిపియున్నారు. కాని రామరాజభూషణుఁడు క్రీ. శ॥ ౧౫౧౦ ప్రాంతమునఁ బుట్టినాఁ డనుకొన్నచో శ్రీ కృష్ణదేవరాయలకాలమునఁ బండితుఁడై యుండుటకాని, ౧౫౭౭ సం. పైగా జీవించియుండుట కాసి యసంభవములు కాఁజాలవు. ఇప్పటికిని ౮౦ ఏండ్లకుఁబైగా జీవించినవారున్నారుకదా!

రాయలకాలమునాఁటికి మూర్తికవి బాలకవి కావచ్చును. విద్యావ్యాసంగము చేయుచుండుటచే నప్పు డతఁడు గ్రంథరచనకుఁ గడంగకపోయి యుండవచ్చును. రాయలకాలమునాఁటి యీతనిచాటువులు ప్రసిద్ధములు.

పయి విషయములనుబట్టి కావ్యాలంకారసంగ్రహ, వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానములు మూటిని వ్రాసిన యతఁడు ప్రబంధాత్మకము మూర్తికవియే యనియు, 'రామరాజభూషణుఁ' డన్నది యతని బిరుదనామ మనియు, నీకవి క్రీ. శ. ౧౫౯౦–౧౬౫౦–ల నడుమ జీవించియుండె ననియు చెప్పవలసి యున్నది.

ఈ కావ్యాలంకారసంగ్రహమునకు విద్యానాథపండితుఁడు సంస్కృతమున రచించిన 'ప్రతాపరుద్రయశోభూషణము' మూలమైనట్లు కనఁబడుచున్నది. శ్రీమానవల్లి రామకృష్ణయ్యగారు కృష్ణయజ్వ రచించిన 'నరసభూపాలీయ'మను గ్రంథ మొకటి యున్నదని తెలిపియున్నారు. [భారతి, ఫిబ్రవరి, 1939] సంస్కృతాంధ్రనరసభూపాలీయములయలు రెండును ప్రతాపరుద్రీయమునకుఁ

ప్రతిబింబములే యని శ్రీకవిగారే వ్రాయుటచేత దీనికి మూలము సంస్కృత నరసభూపాలీయము కావచ్చునేమో యని సందేహించుటకుగూడ నవకాశము లేదు.

ఈ 'కావ్యాలంకారసంగ్రహము'నం దైదాశ్వాసములలో మూలము నందలి విషయములన్నియు - ఒక్క నాటకప్రకరణమును మాత్రము విడిచి వివరింపఁబడినవి. నాటకప్రకరణమును విడుచుటకు అక్కాలమున సంస్కృత నాటకములవంటి నాటకము లాంధ్రమున లేకుండుటయే కారణము కావచ్చును.

ఈ గ్రంథమును తొలుదొలుత క్రీ. శ. 1863 సం. లో శ్రీమాన్ వి. కృష్ణమాచార్యులుగారును, శ్రీమాన్ బ. సీతారామాచార్యులుగారును పరిష్కరించి లఘుటీకతోఁగూడఁ జేర్చి ముద్రింపించిరి. పద్యరూపమగు వారి పీఠికనుబట్టి యప్పటి యీగ్రంథపరిస్థితి స్పష్టము కాఁగలదు. ఆ పీఠిక యీక్రింద నీయఁబడుచున్నది.—

"శ్రీ

జ్ఞాపనము

క. శ్రీమూర్తి యనుట వాగ్దే,వీమూర్తియుఁ దానటంట వినుతసుధాధా
రామాధురీధురీణం,బీమానితకృతిఁ గవీంద్రుఁ డితఁ డొనరించెన్.

చ. అది విశదార్థవేద్య మని యీరయకే రయవృత్తిఁ బామరుల్
చదువఁదొడంగ లేఖన వశంబునఁ దప్పులు గుప్పులయ్యె; న
య్యది సరివెట్ట దిట్టలమెయైనఁ గడంగితి మెట్టొ కాని, చి
క్కుద వెదుకంగ నాప్రతి యొకండు నొకం దెదురుంచి చూడఁగన్.

సీ. ఱటులుండ నొకటి రెం డబ్బెను నాప్రతుల్
తద్గ్రంథములు విశుద్ధములు కావు;
కావేని మాయెత్తు కడఁక రిత్తగఁ గాక
చక్కఁజేసితి మొక్కజాడగాఁగ,

మాకు లేవనము ప్రమాదంబు లయ్యెన
గ్రంథాంతరాభావకలితలోప
మునన యీ నెందేని ముడివడు దోషముల్
దడవిచూచిన నిందుఁ దఱిచుగాఁగ
నయ్యెఁ; మేలిందు మీది యేమందు రేమొ!
ముందువలెఁగాక యెందేని మరువుఁగనుట;
కాన నందంద గల తప్పు లాని దీని
ననఘుమతులార! చేకొనుఁ డాదరమున.

మ. అల గీర్వాణమునం దలంకృతి రసాద్యావిష్క్రియాసైపుణీ
విలసద్గ్రంథవితానముల్ గల విలన్ విఖ్యాతసారంబు; లీ
తెలుఁగుంబాస నిదొండు; చూడ నిదియున్ దిజ్మాత్ర మే తెల్పెడున్
సులభార్థంబుగ వృత్తిగావలయు-నో సాంపొందఁజేయంబడెన్."

పయి యంశములనుబట్టి 1873 వ సం. నాటికే యీ గ్రంథము పెక్కురూపములుగ మాఱెననియు, పరిశుద్ధప్రతి యలభ్య మయ్యెననియుఁ దెలియుచున్నది.

తర్వాత నీగ్రంథమును పలుసారులు పెక్కురు ప్రకటనకర్తలు ప్రకటించియున్నారు. కాన క్రొత్తక్రొత్తస్ఖాలిత్యములును వాని కెక్కుచుఁ దుండినవి. కొందఱి కీ టీకాయుత్తప్రతిసంగతి తెలియనే తెలియదనియు జెప్పవచ్చును.

రమారమి 1870 ఏండ్లకుఁ బూర్వమే జటప్రోలు సంస్థానపండితులగు శ్రీ వెల్లాల సదాశివశాస్త్రులుగారు ఇందలి తృతీయాశ్వాసమును, ద్వితీయాశ్వాసములోని నాయికానాయకలక్షణములను జేర్చి సవిమర్శమగు వ్యాఖ్యానముతోఁ గూడ రెండుసారులు ప్రకటించియున్నారు. రెండవముద్రణమునఁ గొన్నివిశేషాంశములనుగూడఁ జేర్చియున్నారు. శ్రీశాస్త్రులుగారు సాహిత్యశాస్త్రసిద్ధాంత

ములకు విరుద్ధములని తమకుఁ దోఁచిన పాఠములనెల్ల మార్చి క్రొత్తపాఠములను గల్పించిరి. కాన అయ్యవి గ్రంథకర్తాభిప్రేతములని చెప్పుటకు వలనుపడకున్నది.

ఆంధ్రభాషావాఙ్మయములలోఁ బరిశ్రమచేయఁదలఁచువారి కీ 'కావ్యాలంకారసంగ్రహము' అత్యంతోపయుక్తము. ఆంధ్ర, మద్రపురవిశ్వవిద్యాలయములవారు ప్రతివత్సరము దీని నేదోయొకపరీక్షకుఁ బఠనీయముగ నేర్పఱుచుచునే యున్నారు. కాన ఇట్టి గ్రంథమును గ్రాంథప్రతులసాయమున సరిచేసి, లక్షుటీకతోఁగూడఁ బ్రకటించిన ఎంతయు నుపయుక్తముగ నుండునని ఆపనికి సిద్ధపడితిని. మన్మిత్రులు శ్రీగన్నవరపు-సుబ్బరామయ్యుగారు ఈవిషయమున నన్ను ప్రోత్సహించిరి. శ్రీమాన్ ఈయూణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు (ఎం. ఏ) తమయొద్దనున్న సటిప్పణప్రతిని - పయి పండితద్వయము పరిష్కరించినదాని ద్వితీయముద్రణప్రతిని ఎరువొసఁగి నాయుద్యమమునకు ప్రోత్సాహ మొసఁగిరి. మిత్రులు శ్రీమాన్ టి. రామచంద్రాచార్యులుగారు తంజావూరు సరస్వతీ మహల్ లైబ్రరీలోని ప్రతులలోని కొన్ని పాఠములను ఒసఁగిరి. శ్రీనిడుదవోలు వేంకటరావుగారు (ఎం. ఏ.) తమవద్దనున్న తాళపత్రప్రతినొసఁగి ప్రోత్సాహ మొసఁగిరి. వీరందఱికిని నాకృతజ్ఞతావందనములు. ఇట్లు సాధనసంపత్తిని సమకూర్చుకొని రమారమి ౧౦ ఏండ్లక్రిందటనే యీ గ్రంథమున కొకశుద్ధప్రతిని తయారుచేసి, సంగ్రహముగ టీకనువ్రాసితిని. నాటీకలో తొలుత; ఉన్నచోట్ల *(తారకా)చిహ్నమున ప్రాచీనటీక నిచ్చుచు,విశేషములను మాత్ర మా యాయి యెడలఁ జూపితిని. ప్రాఁతటీక లేనిపద్యముల కెల్ల కావలసినంతవఱకును అర్థములను, తాత్పర్యములను ఇచ్చితిని. కొన్నిపట్టుల గ్రంథమునందలి బొగ్గులను చూపితిని. విషయము సులభగ్రాహ్యమగుటకుఁగాను కొన్నింటికి చిత్రములను చేర్చితిని. ఈగ్రంథము తెలుఁగులోఁగొంతవఱకును ప్రవేశముకలవారిఁగూర్చియే యుద్దేశింపఁబడుటచే టీకకూడ ఆపద్ధతిలోనే వ్రాయఁబడినది. ప్రతిపదార్థముగాని, ప్రతిపద్యతాత్పర్యముగాని వ్రాయఁబడలేదు. కావలసినచోట్లమాత్ర మయ్యవి యీయఁబడినవి.

సుప్రసిద్ధపండితకవులును మిత్రులును అగు శిరోమణి శ్రీ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు ఈ నరసభూలీయమున కొక వ్యాఖ్యానమును రచించి ప్రకటించియున్నారు. అయ్యది బహుళవిషయసమన్వితమయి యున్నది. కేవలము మూలకారునియభిప్రాయము నెఱుఁగఁగోరువారికి లఘుటీక యొకటి కావలసియే యున్నది. మఱియు శ్రీశాస్త్రిగారిప్రతిలోఁ గొన్నిపాఠములు సరిగాలేవు. [చూ. ౧-౧౨, ౧-౧౦౧, ౨-౨౩, ౨-౧౩౬, ౩-౯౬, ౩-౧౨౨, ౩-౧౩౮, ౩-౧౫౧, ౪-౯, ౪-౨౭, ౪-౩౯, ౪-౯౦, ౪-౯౧, ౫-౧౧౭, ౫-౧౨౧ మున్నగునవి.] కొన్ని వారిపాఠములకంటె ఇంపైనవియుఁ గలవు. కొన్నియెడల విపరణము మూలాభిప్రాయమునకు వేఱురీతి నున్నది. 'నాందీ' ప్రభృతివంశచరిత్రాంతము గల పద్యములకును, ఆశ్వాసాంతపద్యములకును, బంధ పద్యములకును శ్రీశాస్త్రిగారు తాత్పర్యములు వ్రాయలేదు. వాని యుపయోగ మల్పము గాన; వానిని విడిచినట్లు తెలిపిరి. కాని పయి పద్యము లలో 'కొఱకరానికొయ్య' లగు గడ్డుపద్యములు పెక్కు లున్నవి. అట్టివానికిని వివరణ ముండుట ఆవశ్యకమని నాయభిప్రాయము. బంధకవిత్వపుఁబద్యముల కర్థ మెట్లో యొకయట్లు కిట్టించుకొనవలసియు వచ్చినది. దానికిని మిగుల శ్రమ పడవలసి వచ్చినది. ఇంకను దీనికి ప్రాచీనపండితులు టీక వ్రాసియున్నసంగతియే కొందఱెఱుంగరు. ఆప్రతులు నలభ్యములు. అట్టి టీకను గ్రంథస్థముచేయుట యుచితమని తోఁచి, దానినిగూడ నాటీకతోఁ జేర్చితిని. సామాన్యులకును, మూలాభిప్రాయము నెఱుఁగఁగోరువారికిని ఈటీకతోడి గ్రంథము ఉపయో గింపఁగలదని నా నమ్మక ము.

వాఙ్మయోద్ధారకులును, సుప్రసిద్ధవిద్వద్వ్యతంసులును అగు శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు ఈ నాప్రయత్నమును విని, నన్నభిమానించి ఈ ర

వించి ఈ నా లఘుటీకతో ఁగూడ 'కావ్యాలంకారసంగ్రహము'ను ప్రకటింపఁ
బూనుకొనినందులకు వారి కనేకధన్యవాదముల నర్పించుచు, ఇట్లే వారు
ఉద్గ్రంథములను సంస్కరింపఁజేసి ప్రకటించుటకు దీర్ఘాయురారోగ్యములను
అనుగ్రహింపవలెనని భగవంతునిఁ బ్రార్థించుచున్నాను.

మదరాసు
24-10-1951.

బులుసు వేంకటరమణయ్య,
ప్రధానాధ్యాపకుఁడు,
క్వీన్స్ కాలేజీ, మదరాసు.

విషయానుక్రమణిక

విషయము	పుట
ప్రథమాశ్వాసము	
గ్రంథాదికృత్యములు	1
నాయకవంశవర్ణనము	11
నాయకగుణములు	32
కులీనత్వ	33
మహాభాగ్యము	33
జాజ్వల్యము	34
దాక్ష్యము	34
తేజస్విత్వ	34
ధార్ష్టకత్వ్యము	35
వైదగ్ధ్యము	35
నాయకస్వరూపము	36
స్త్రీప్రతాపసుభగత్వము	36
ఆర్తాపనత్వ్యము	36
గుణాఢ్యత్వ్యము	36
భూశరణము	37
కావ్యగీతప్రియత్వము	38
ద్వితీయాశ్వాసము	
ధీరోదాత్తుడు	40
ధీరోద్ధతుడు	40
ధీరశాంతుడు	40
ధీరలలితుడు	41
దక్షిణుడు	41
అనుకూలుడు	41
ధృష్టుడు	42
శఠుడు	42
నాయికలు	42
స్వీయ	43
అనూఢ	43
కన్య	44
సామాన్య	44
ముగ్ధ	44
మధ్య	45
ప్రౌఢ	45
మధ్యధీర	46
మధ్యాధీర	46
మధ్యధీరాధీర	46
ప్రౌఢధీర	46
ప్రౌఢాధీర	46
ప్రౌఢధీరాధీర	47

విషయము	పుట
స్వాధీనపతిక	48
వాసకసజ్జిక	48
విరహోత్కంఠిత	49
విప్రలబ్ధ	49
ఖండిత	49
కలహాంతరిత	49
ప్రోషితభర్తృక	49
అభిసారిక	50
కావ్యస్వరూపము	50
యోగమూలాభిధ	51
రూఢిమూలాభిధ	51
జహల్లక్షణ	52
అజహల్లక్షణ	53
సారోపలక్షణ	53
సాధ్యవసాయలక్షణ	53
శబ్దశక్తిమూలవ్యంజన	54
అర్థశక్తిమూలవ్యంజన	54
ఉభయశక్తిమూలవ్యంజన	54
కైశికి	55
ఆరభటి	55
భారతి	55
సాత్వతి	56
వైదర్భి	57
గౌడి	57
పాంచాలి	57

విషయము	పుట
ద్రాక్షాపాకము	57
నారికేళపాకము	58
కావ్యవిశేషములు	58
ధ్వని	59
గుణీభూతవ్యంగ్యము	59
అత్యంతతిరస్కృతావివక్షిత వాచ్యధ్వని	63
అర్థాంతరసంక్రమితావివక్షిత వాచ్యధ్వని	63
శబ్దశక్తిమూలాలంకారధ్వని	64
శబ్దశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని	64
స్వతఃసిద్ధార్థశక్తిమూలవస్తుకృత వస్తుధ్వని	65
,, వస్తుకృతాలంకారధ్వని	65
,, అలంకారకృతవస్తుధ్వని	65
,, అలంకారకృతాలంకారధ్వని	66
కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూల వస్తుకృతవస్తుధ్వని	66
కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూల వస్తుకృతాలంకారధ్వని	67
కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలా లంకారకృతవస్తుధ్వని	67
కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలా లంకారకృతాలంకారధ్వని	68
కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తి మూలవస్తుకృతవస్తుధ్వని	68

విషయము	పుట
కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తి	
మూలవస్తుకృతాలంకారధ్వని	65
కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తి	
మూలాలంకారకృతవస్తుధ్వని	69
కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తి	
మూలాలంకారకృతాలంకార ధ్వని	69
అగూఢము	70
అపరాంగము	71
వాచ్యసిద్ధ్యంగము	71
అస్ఫుటము	72
సందిగ్ధము	72
తుల్యప్రాధాన్యము	72
కాక్వాక్షిప్తము	73
అరుచిరము	73
క్షుద్రప్రబంధము	74
ఉదాహరణము	74
చక్రవాళము	74
చిరుదగద్యము	75
తారావళి	75
తృతీయాశ్వాసము	
స్థాయిభావలక్షణము	78
రతి	78
హాసము	79
శోకము	79
ఉత్సాహము	80
భయము 5	80
జుగుప్స 6	80
క్రోధము 7	81
విస్మయము 8	81
శమము 9	82
స్థాయిభావకారణము	82
విభావస్వరూపము	82
ఆలంబనవిభావము 1	82
ఉద్దీపనవిభావము 2	83
ప్రాయము 3	83
సౌమ్యము 4	83
చేష్ట 5	83
శ్రుటస్థములు 6	83
అనుభావములు	84
సాత్త్వికములు	84
స్తంభము 1	84
ప్రళయము 2	85
అశ్రువు 3	85
స్వేదము 4	85
వైస్వర్యము 5	85
రోమాంచము 6	86
కంపము 7	86
వైవర్ణ్యము 8	86
సంచారిభావములు	86
నిర్వేదము 1	87

విషయము	పుట
2 శ్రమ	87
3 దైన్యము	88
4 జాడ్యము	88
5 గ్లాని	88
6 త్రాసము	88
7 శంక	89
8 ఆర్తి	89
9 రోషము	89
10 గర్వము	90
11 ఆవేగము	90
12 ధృతి	90
13 స్మృతి	91
14 చాపలము	91
15 ఉగ్రత	91
16 అవహిత్థ	91
17 త్రప	92
18 విషాదము	92
19 మదము	92
20 ఔత్సుక్యము	92
21 మతి	93
22 నిద్ర	93
23 మోహము	93
24 బోధము	93
25 మృతి	94
26 ముదము	94
27 ఆలస్యము	94
28 వితర్కము	94

విషయము	పుట
సుప్తి 29	95
అసూయ 30	95
చింత 31	95
ఉన్మాదము 32	96
అపస్మృతి 33	96
VIII శృంగారచేష్టలు	96
భావము 1	97
హావము 2	97
హేల 3	97
విలాసము 4	98
మాధుర్యము 5	98
ధైర్యము 6	98
విభ్రమము 7	98
లీల 8	99
కిలికించితము 9	99
మోట్టాయితము 10	99
లలితము 11	100
విచ్ఛిత్తి 12	100
బిబ్బోకము 13	100
విహృతము 14	100
చకితము 15	101
హసితము 16	101
కుట్టమితము 17	101
కుతూహలము 18	102
IX శృంగారావస్థలు	102
చక్షుఃప్రీతి 1	102
చింత 2	102

విషయము	పుట
3 సంస్కృతి	103
4 గుణకీర్తనము	103
5 అరతి	103
6 తాపము	103
7 లజ్జాత్యాగము	103
8 గమనము	104
9 మూర్ఛ	104
10 ధన్యత	104
III సంభోగము	105
విప్రలంభము	105
1 అభిలాషము	105
2 ఈర్ష్య	105
3 విరహము	106
4 ప్రవాసము	106
రసాభాసము	106
5 భావశాంతి	107
6 భావోదయము	107
7 భావసంధి	107
8 భావశబలత	107
9 నవరససంకరము	107
రసాధిదేవతలు	108
చతుర్థాశ్వాసము	
దోషములు	111
I పదదోషములు	111
అప్రయుక్తము	112

విషయము	పుట
అపుష్టార్థము 2	112
నేయార్థము 3	112
అసమర్థము 4	113
నిరర్థకము 5	113
గ్రామ్యము 6	113
చ్యుతసంస్కారము 7	113
గూఢార్థము 8	113
అన్యార్థము 9	113
అశ్లీలము 10	114
అప్రతీతము 11	114
అప్రయోజనము 12	114
నిష్టము 13	114
సందిగ్ధము 14	115
విపరీతధీప్రదము 15	115
అవిమృష్టవిధేయాంశము 16	115
పరుషము 17	115
II వాక్యదోషములు	116
అక్రమము 1	116
విసంధి 2	116
ప్రక్రమభంగము 3	117
పునరుక్తియుతము 4	117
అపూర్ణము 5	117
వాక్యసంకీర్ణము 6	117
వ్యాకీర్ణము 7	117
అధికపదము 8	118
వాచ్యావర్జితము 9	118
అరీతి 10	118

విషయము	పుట
11 న్యూనోపమము	118
12 అధికోపమము	118
13 సమాప్తపునరాత్తము	119
14 అస్థానసమాసము	119
15 ఛందోభంగము	119
16 యతిభంగము	119
17 పతత్ప్రకర్షము	119
18 భిన్నలింగము	119
19 భిన్నవచనము	119
20 అక్రియము (అశరీరము)	120
21 సంబంధవర్జితము	120
22 వాక్యగర్భితము	120
III అర్థదోషములు	120
1 హీనోపమము	121
2 అధికోపమము	121
3 అసమోపమము	121
4 అఖ్యాతోపమము	121
5 పరుషము	121
6 వ్యర్థము	121
7 ఏకార్థము	121
8 ససంశయము	122
9 విరుద్ధము	122
10 విరసము	122
11 అతిమాత్రము	122
12 హేతురహితము	122
13 నిరలంకృతి	122
14 అశ్లీలము	122

విషయము	పుట
సహాచరచ్యుతము 15	123
భిన్నము 16	123
గుణములు	123
శ్లేషము 1	124
ప్రసాదము 2	124
మాధుర్యము 3	124
సౌకుమార్యము 4	125
సమత 5	125
అర్థవ్యక్తి 6	126
ఔదార్యము 7	126
కాంతి 8	127
ఓజము 9	127
సమాధి 10	128
శబ్దాలంకారములు	128
చ్ఛేకానుప్రాసము 1	
వృత్త్యనుప్రాసము 2	129
లాటానుప్రాసము 3	130
పాదయమకము 4	130
పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము 5	131
సింహావలోకనముక్తపదగ్రస్తము	131
పద్మబంధము	131
చక్రబంధము	131
వృత్తకందగర్భసీసము	132
ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము	132
పంచమాశ్వాసము	
అర్థాలంకారములు	134

విషయము	పుట
ఉపమ	137
సమాసగతపూర్ణోపమ	138
వాక్యగతపూర్ణోపమ	138
తద్ధితగతపూర్ణోపమ	139
వాక్యగతపూర్ణశ్రౌతి	139
సమాసగతపూర్ణశ్రౌతి	139
పంచవిధానుపాత్తధర్మలుప్తోపమ	139
అనుపాత్తోపమానలుప్త	139
అనుపాత్తవాచకలుప్త	140
అనుపాత్తవాచక ధర్మోపాదానలుప్త	141
అనుపాత్తవాచక ధర్మోపమానలుప్త	141
వస్తుప్రతివస్తూపమ	142
బింబప్రతిబింబోపమ	142
అనన్వయము	142
ఉపమేయోపమ	143
స్మరణము	143
రూపకము	144
సమస్తవస్తువిషయ సావయవరూపకము	145
ఏకదేశవివర్తిసావయవరూపకము	145
కేవలనిరవయవరూపకము	145
మాలానిరవయవరూపకము	145
శ్లిష్టకేవల పరంపరితరూపకము	146
శ్లిష్టమాలాపరంపరితరూపకము	146
అశ్లిష్టకేవల పరంపరితరూపకము	146
అశ్లిష్టమాలా పరంపరితరూపకము	146
పరిణామము	147
సందేహము	147
శుద్ధసందేహము	147
నిశ్చయగర్భసందేహము	148
నిశ్చయాంతసందేహము	148
భ్రాంతిమంతము	148
అపహ్నవము	149
త్రివిధాపహ్నవములు	149
ఉల్లేఖము	149
ఉత్ప్రేక్ష	150
ఉపాత్తగుణనిమిత్తజాతిభావ స్వరూపోత్ప్రేక్ష	152
ఉపాత్తక్రియానిమిత్తజాతిభావ స్వరూపోత్ప్రేక్ష	152
అనుపాత్తనిమిత్తజాతిభావ స్వరూపోత్ప్రేక్ష	152
అనుపాత్తనిమిత్త జాత్యభావ స్వరూపోత్ప్రేక్ష	153
జాతిహేతూత్ప్రేక్ష	153
జాత్యభావహేతూత్ప్రేక్ష	153
జాతిఫలోత్ప్రేక్ష	153
జాత్యభావఫలోత్ప్రేక్ష	153
క్రియాస్వరూపోత్ప్రేక్ష	154
క్రియాభావస్వరూపోత్ప్రేక్ష	154

విషయము	పుట
క్రియాహేతూత్ప్రేక్ష	154
క్రియాభావహేతూత్ప్రేక్ష	154
క్రియాఫలోత్ప్రేక్ష	155
క్రియాభావఫలోత్ప్రేక్ష	155
గుణస్వరూపోత్ప్రేక్ష	155
గుణాభావస్వరూపోత్ప్రేక్ష	155
గుణహేతూత్ప్రేక్ష	155
గుణాభావహేతూత్ప్రేక్ష	156
గుణఫలోత్ప్రేక్ష	156
గుణాభావఫలోత్ప్రేక్ష	156
ద్రవ్యస్వరూపోత్ప్రేక్ష	156
ద్రవ్యాభావస్వరూపోత్ప్రేక్ష	157
ద్రవ్యహేతూత్ప్రేక్ష	157
ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష	158
ద్రవ్యఫలోత్ప్రేక్ష	158
ద్రవ్యాభావఫలోత్ప్రేక్ష	158
అతిశయోక్తి	158
సంబంధాసంబంధాతిశయోక్తి	159
అసంబంధ సంబంధాతిశయోక్తి	159
భేదాభేదాతిశయోక్తి	159
అభేదభేదాతిశయోక్తి	159
కార్యకారణవిపర్యయ రూపాతిశయోక్తి	160
సహోక్తి	160
వినోక్తి	161
చారుతావినోక్తి	161
అచారుతావినోక్తి	161
సమాసోక్తి	162
వక్రోక్తి	162
స్వభావోక్తి	163
వ్యాజోక్తి	163
విశేషనము	164
సామాన్యము	164
తద్గుణాతద్గుణములు	164
తద్గుణము	165
అతద్గుణము	165
విరోధాభాసము	165
జాత్యాదివిరోధ, క్రియాదివిరోధములు	165
గుణాదివిరోధ, ద్రవ్యవిరోధములు	166
విశేషము	166
ఆధారరహితాధేయము	166
ఏకానేకగోచరము	167
అశక్యకరణము	167
అధికము	167
అధికాధేయము	168
అధికాధారము	168
విభావనా విశేషోక్తులు	163
విభావన	168
విశేషోక్తి	169

విషయము	పుట
అసంగతి	169
విచిత్రానోన్యములు	169
విచిత్రము	170
అన్యోన్యము	170
విషమము	170
విరుద్ధకార్యవిషమము	170
అనర్థవిషమము	171
విమూషఘటనవిషమము	171
సమము	171
తుల్యయోగిత	172
ప్రకృతతుల్యయోగిత	172
అప్రకృతతుల్యయోగిత	172
దీపకము	172
ప్రతివస్తూపమ	173
దృష్టాంతము	173
నిదర్శన	174
వ్యతిరేకము	174
శ్లేషము	175
ప్రకృతశ్లేషము	175
అప్రకృతశ్లేషము	175
ప్రకృతాప్రకృతశ్లేషము	175
పరికరము	176
ఆక్షేపము	176
ఇష్టనిషేధాభాసము	177

విషయము	పుట
అనిష్టవిధ్యాభాసము	177
వ్యాజస్తుతి	177
నిందాకృతస్తుతి	178
స్తుతినింద	178
అప్రస్తుతప్రశంస	178
పర్యాయోక్తి	179
ప్రతీపము	179
అనుమానము	180
కావ్యలింగము	181
వాక్యార్థహేతుకము	181
పదార్థహేతుకము	181
అర్థాంతరన్యాసము	181
విశేషసమర్థితసామాన్యార్థాంతరన్యాసము	181
సామాన్యసమర్థితవిశేషార్థాంతరన్యాసము	182
యథాసంఖ్యము	182
అర్థాపత్తి	182
పరిసంఖ్య	183
ఉత్తరము	184
ఉత్తరోన్నేయప్రశ్నోత్తరము	184
ప్రశ్నోత్తరమాలికోత్తరము	185
వికల్పము	185
సముచ్చయము	186
గుణసముచ్చయము	186

విషయము	పుట
క్రియాసముచ్చయము	186
ద్వితీయసముచ్చయము	186
సమాధి	187
భావికము	187
ప్రత్యనీకము	187
వ్యాఘాతము	188
పర్యాయము	188
సూక్ష్మము	189
ఉదాత్తము	189
పరివృత్తి	190
సమపరివృత్తి	190
అధికదానాల్పాదానపరివృత్తి	190
అల్పదానాధికాదానపరివృత్తి	190
కారణమాల	190
ఏకావళి	191
మాలాదీపకము	191
సారము	192
సంస్పష్టిసంకరములు	193
సంస్పష్టి	193
అంగాంగిభావసంకరము	193
ఏకవాచకానుప్రవేశసంకరము	194
సందేహసంకరము	194
లఘుటీక	196
ప్రథమాశ్వాసము	196
ద్వితీయాశ్వాసము	213
తృతీయాశ్వాసము	239
చతుర్థాశ్వాసము	257
పంచమాశ్వాసము	277

పద్యకావ్యములు

	ప్రతి	రూ.	అ.
అధ్యాత్మరామాయణము, పద్యకావ్యము	...	2	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—			
ఆది సభాపర్వములు	...	4	0
అరణ్యపర్వము	...	4	0
విరాటోద్యోగపర్వములు	...	4	0
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4	0
శాంతిపర్వము	...	4	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు		4	8
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	11	0
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	7	8
శాంతిసప్తకము	...	7	8
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము—శ్రీజనమంచి శేషాద్రిశర్మ గారిది, 7 సంపుటములు	...	15	0
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...	15	0
ఉత్తరరామాయణము, చక్కనికూర్పు	...	6	0
కాశీఖండము	...	3	8
కుమారసంభవము-నన్నెచోడ	...	5	0
ఆంధ్రభారతవిమర్శనము-మల్లాది సూర్యశారాయణశాస్త్రి	...	0	12
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	...	1	12
ఉత్తరహరివంశము, సాచనసోమన	...	3	0
చిత్రభారతము-చరిగొండ ధర్మన	...	1	8
అనిరుద్ధచరిత్రము	...	1	0
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	6
అన్వయానువాదకోలాహలము, లఘుటీకతో	...	0	12

		ప్రతి	రూ.	అ.
నలచరిత్ర, ద్విపద, క్యాలికోబైండు	...		2	4
నిరంకుశోపాఖ్యానము	...		0	10
నిర్వచనోత్తరరామాయణము	...		అచ్చు	
నీలిపద్యసంగ్రహము, నటిప్పణము	...		0	6
నీలాసుందరీపరిణయము	...		0	12
పల్నాటివీరచరిత్రము	...		3	8
పంచతంత్రము, నారాయణకవి	...		2	0
డిటో వేంకటనాథీరాజకవి	...		2	0
ప్రభావతీప్రద్యుమ్నము	...		1	12
పారిజాతాపహరణము, చిన్నసైజు	...		1	0
„ టీకాతాత్పర్యసహితము	...		3	0
మనుచరిత్ర, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానములో చిన్నసైజున మేలుకాగితములమీఁద ముద్రితము			5	0
భాస్కరరామాయణము	...		8	0
రంగరాయచరిత్రము	...		0	12
రాఘవపాండవీయము, సటీక	...		4	0
రాజశేఖరవిలాసము	...		0	8
రాజయోగసారము, ద్విపద	...		0	6
రామరాజీయము	...		0	12
రామాభ్యుదయము	...		2	0
లంకావిజయము (రావణదమ్మీయము) సటీక	...		1	8
వాసిష్ఠరామాయణము, ద్విపద	...		1	4
విష్ణుమీయము	...		1	4
రుక్మిణీకల్యాణము, సటీక	...		0	10
రుక్మిణీపరిణయము	...		0	10
వెన్నపురీవిలాసము	...		0	8
అంజనేయదండకము, హనుమద్దండకము	...		0	4
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...		0	6

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
... 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1.

సింహపురి

విజయనగరము

తే|10-10-52

శ్రీరస్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము

గ్రంథాదికృత్యములు

శా. శ్రీలీలావతి దా నురోమణిసభాసింహాసనత్కాస్తుభా
వేలాభాప్రతిబింబితాంగి యయిన న్వే ఱొక్కతం దాల్చినాఁ
డోలే యంచుఁ దలంచునో యన నమందానందుఁ డై లక్ష్మినే
వేళం గౌఁగిటఁ జేర్చుశౌరి నరసోర్వీనాథునిం బ్రోచుతన్. 1

సీ. ఏలేఱు కడలిరాచూలి యై యొయ్యారిఁ
గలితవళీతరంగములరంగు
వేమానినీనవత్న మిందుసోదరి యైనటుఁ
బ్రకటించు మొగముపోలిక లెఱుంగు
వీతన్వి కందర్పమాత యై యొఱపుఁగించుఁ
గరగృహీతాంభోజకాండకలన
వీసాధ్వి దనుజారియిల్లా లవుటఁ దెల్పు
నలి వినీలాబ్జజిన్న యనగరిమ

తే. యట్టిశ్రీదేవి సుకవివాగ్గమృతదంబు,
నఖిలభువనోన్నతము నైన యాబళేంద్ర
నరసవిభుమందిరం బాత్మశరణమనుచు
నుండి యేకాలమును బాయకుండుఁగాత. 2

వరస—1

చ. పలుకులకొమ్మనెమ్మొగముఁ బార్వణచంద్రునిఁగాఁ దలంచి యు
జ్వలనిజభద్రపీఠజలజంబు నిమీలిత మౌనొ యంచు నే
ర్పలవడ భారతీవనిత నాత్మముఖంబులలోనె తాల్పుచుం
జెలఁగువిధాత యోబయన్నసింహున కిచ్చుఁ జిరాయురున్న
తుల్. 3

సీ. ఒకటి యక్షరవిలాసోల్లాసమున మించ
నొకటి తాళప్రౌఢి నుల్లసిల్ల
నొక్కటి నారికేళోన్నతిఁ దాల్ప నొ
క్కటి గోస్తనీగుచ్ఛకలనఁ దనర
నొకటి సున్నితభావోన్నేష మొంద నొ
క్కటి వల్లకీతుంబికలనఁ జెలఁగ
నొకటి భారవిశేషయుక్తిఁ బెం పొంద నొ
క్కటి గిరీశమతానుకారి గాఁగ

తే. నసమసాహిత్యసంగీతరసము లనెడు
గుబ్బపాలిండ్లు దాల్చు పల్కులవెలంది
సరసగుణహారు నోబయనరసధీరు
నవ్యకృతినాయకునిఁగా నొనర్చుఁగాత. 4

శా. గంగం దాల్చితి వుత్తమాంగమున నన్ వైకోలు గావించి త
ద్భంగీకారమునం, బురంద్రి! నిను వామాంగంబునం దాల్పనే
శృంగారోన్నతిఁ జూడు మంచు గిరిజ న్నీర్ష్యాపగాబింబిత
స్వాంగానందితఁజేయుశంభుఁడు నృసింహాధీశ్వరుం బ్రోవుతన్.

చ. అరుదుగ వామభాగలలనాకలనాచలనాత్మఁ డైన యా
హరుగురుఁగాంచితానును దదాకృతి యాగతి నేకదంతుఁడై

కరికరిణీగుణంబులు మొగంబునఁ దాల్చి జగంబు లేలు నాం
తరకరుణాసనాథు గణనాథు మరుద్గణనాథుఁ గొల్చెదన్. 6

సీ. తనయాస్యగహ్వారంబునకు ఖదోద్యోతజృం
భణము ఖదోద్యోతజృంభణము గాఁగఁ
దనకరాంభోజాతమున కల గంధమా
దన మొక గంధమాదనము గాఁగఁ
దనశౌర్యహర్యక్షమునకు మైరావణ
స్ఫురణ మైరావణస్ఫురణ గాఁగఁ
దనవాలదంభోళి కెనయు కర్బురగోత్ర
గరిమ కర్బురగోత్రగరిమ గాఁగ

తే. వఱలు రామానుజన్మజీవప్రదాన
ధుర్యపర్యాయధాత మేదుకవిరోధి
బలపయోధివిలంఘనప్రబలశక్తి
యోబయన్నసింహభూభర్త కొసఁగుఁగాత. 7

సీ. ఎవ్వాఁడు మొపలఁ దా నిలకు భారతి డించెఁ
దగ భగీరథుఁ డభ్రతటినిఁ బోలె
భ్రమరకీటన్యాయభాతి నేకవిరాజు
వాగ్దేవి దానయై వన్నె కెక్కఁ
వరవృత్తములు మాని వాణి యెవ్వానికై
వలచి నానాశ్లేషములకుఁ జిక్కఁ
జెవ్వానివాక్త్రాత్ర మినుని ధాత్రికిఁ దెచ్చి
పేర్మితోఁగరము లర్పించుకొనియె

తే. నట్టి మహిమాధికులఁ గొల్చి యఖిలమునివ
చోఽనుపమశక్తిభృతపురాణార్థవితతు

లసుఁగుఁదెనుఁగను భవ్యదివ్యాంజనమునఁ
గనుఁగొనఁగఁజేయు నంధ్రసత్కవులఁ దలఁచి. 8

తే. పెనుమహోత్సులు గల్గ భూమీశసభలలోఁ
గవులకు నధికవిఖ్యాతి గల్గె
నేర్పరార్థులు గల్గ నెల్లపామరులకు
గణన మీరు ప్రబంధకములు గల్గె
నేవాజ్ఞ్మధులు గల్గ నిరవొందు రసికుల
కమితలీలావినోదములు గల్గె
నేప్రవీణులు గల్గ నిల నలంకృతికృతో
ద్యములకు దోషలక్ష్యములు గల్గె
తే. నేదయాళ్ళులు బుధవచోవైఖరీచకిత
విసరదపశబ్దభరణలాలసముఖాబ్జు
లట్టి నిఖిలోపకారధీరాత్ములయిన
సకలకవిధూర్వహులకు నంజలి యొసర్తు. 9

వ. ఇవ్విధంబునఁ బ్రారీప్సితగ్రంథసిద్ధ్యుపరిసమాప్తి సంప్ర
దాయావిచ్ఛేదలక్షణనిబంధనంబుగా నిఖిలాభీష్టదేవతా
నమస్కరణంబును, సుకవిజనూకరణంబును, గుకవినిరా
కరణంబును గావించి, యుదంచితవిరించిసంచితప్రపంచచరద
భంగ బుధపుంగవహృదయంగమంబును, గంభీరరసము
జ్జృంభితకవితాంభోధితరణకరణ ప్రగుణోపకరణ పరిణత
తరణి ప్రకాండంబు, నశేషగుణదోషవిశేషదుర్వారనీరక్షీర
విశేచనోచిత ప్రశంసితహంసాయమాన ప్రతిభానుబంధంబు
నగు నొక్కప్రబంధంబు నిర్మింప బూని యున్నసమయం
బున. 10

సీ. లలితాకలంకకలాకలాపంబున
నేరాజు రేరాజు నేవగించు
భూభారభరణలీలాభిముఖ్యంబున
నేమేటి తామేటి నెగులాడుఁ
జతురభాషామనీషావిశేషావాప్తి
నేభోగి యాభోగి నీసడించు
శరణాగతగణాతిభరణాధికగుణాప్తి
నేశౌరి యాశౌరి నేపు సూపు

తే. నతఁడు రిపురాడఖర్వగర్వాంధకార
గంధనిర్గంధనాంభోజబంధుబంధు
బంధురావార్యశౌర్యధురంధరుండు
సరసగుణహారుఁ డోబయనరసఘనుఁడు.

వ. వెండియుం బ్రచండభుజాదండతాండవమండలాగ్ర ఖండి
తారాతిమండలుండును, నఖండనఖండపృథ్వీమండలధు
భరణపరాభూతఖండపరశుకుండలుండును, నజాండ కరండ
పిచండిలయశఃపూరకర్పూరహారుండును, సరస్వతీన
డారచురాకారుండును, సమరసమయసముజ్జృంభితజంభా
దోస్తంభసముత్తంభితదంభోళిధారా విదారిత మహాభీల
శైలాళివిశాలరవకోలాహలలీలాహళహళికాసమారంభసూ
గంభావుక గంభీరవిజయభేరీభయంకరభాంకారసంకరసపట
ట్టంకితదిగ్వీటంకుండును, నక్షుద్రతరసురక్షోభకర మదోస్త
రక్షోన్నతరక్షోవరక్షో విక్షోదవిచక్షణాక్షీణ నృహాస్యక
రూక్షవీక్షణీభవన దాశుశుక్షణిక్షణసముత్థిప్త కీలా కరాళా
విచ్ఛిన్నాచ్ఛచ్ఛాయాచ్ఛటాపటిమఘటన చటుల ప్రకాశ

వైభవుండును, నుభయరగండగండ భేరుండాదిబిరుదావళంద
సందీపిత ప్రాభవుండును, నసాధారణ మేధావధీరిత వేధో
మేధోపబోధనిర్నిరోధమధుర మధురసావధీరణ సమగ్ర
వాగ్గ్రథనధన సుధీజనగృహద్వార నిర్నిద్రభద్రవారణ
ఘటావికటకటకటాహతట పతదనూనదానాంభోఝరీపరిమళ
పరిలబ్ధిలుబ్ధలబ్ధామోదమేదుర భృంగీ తరంగిత భంగీప్రసం
గత ప్రసంగాంగీకృత నిరంతర దిగంతర విశ్రాంత విశ్రాణన
జయానకుండును, గుశికసుతకులజలధి జైవాత్యకుండును,
నానావిధఖానాధిక సేనాంబునిధానానుపమానాహవమా
నామితామోఘువైఖరీ పరీతబరీదసపాద సప్తాంగహరుండును,
భోజరాజవంశసంభవుండును, లక్ష్మాంబాగర్భ పావనుండును,
బరమభాగవతసంభావనుండును, నోబభూపాలపుత్రవరుం
డును, గడిదుర్గస్థాపనాచార్యుండును, సత్యభాషాహరిశ్చం
ద్రుండునునగు నృసింహక్షితీంద్రుం డొక్కనాఁడు రుచిరరుచి
శుచితావిశేషదూషితోషర్బుధులు బుధులు, సరస్వతీప్రవా
హసంతతవిహరమాణమహాకవులు కవు, లజిహ్మజిహ్వరంగ.
నృత్యదుత్తుంగ గైర్వాణ వాణీప్రాకృతశౌరసేన్యపభ్రంశ
పైశాచికామాగధులు మాగధులు, నటనజితమహానటులు
నటులు, వరయౌవనసౌందర్యవసతులు సతులు, నయవినయ
సౌజన్యాలు రాజన్య, లవధీరితసురరాజమంత్రులు మంత్రులు,
ప్రబలబలోద్భటులు భటులు, పురోహితులు, హితులు,
పౌరాణికులు, వైణికులు, గాయకులు, గణికలు నాదిగాఁ
గల నిఖిలనియోగిజనంబులు బలసి కొలువ మణిమయాస్థాన

మధ్యభద్రాసనంబున సుధర్మాసీనుండగు శునాసీరుచందంబున
నందంబుగాఁ గొలువుండి యప్పుడు. 12

సీ. శతలేఖినీపద్యసంధానధారేయు
ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యని
రోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దత్సమభాషావితానజ్ఞు బహుపద్య
సాధిత వ్యస్తాక్షరీధురీణు
నేకసంధోదితశ్లోకభాషాకృత్య
చతురు నోష్ఠ్యనిరోష్ఠ్యసంకరజ్ఞు

తే. నమితయమకాశుధీప్రబంధాంకసింగ
రాజసుతతిమ్మరాజపుత్రప్రసిద్ధ
సరసవేంకటరాయభూషణసుపుత్రు
నను బుధవిధేయు శుభమూర్తినామధేయు. 13

క. కనుఁగొని దయామరందము
కనుదమ్ములఁ గ్రమ్మనుచితగౌరవలీలా
ఘనతరగభీరభాషల
ననియె న్నరసింహుఁ డభినవానందముతోన్. 14

సీ. బాణవేగంబును భవభూతిసుకుమార
తయు మాఘుశైత్యంబు దండిసమత
యల మయూరసువర్ణకలన చోరునియర్థ
సంగ్రహమ్ము మురారిశయ్యనేర్పు
సోముప్రసాదంబు సోమయాజుల నియ
మంబు భాస్కరునిసన్మార్గఘటన

శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధి
యమరేశ్వరునిసహస్రముఖదృష్టి
తే. నీక కల దటుగాన ననేకవదన
సదనసంచారఖేదంబు సడలుపఱచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె
మూర్తికవిచంద్ర! విఖ్యాతకీర్తిసాంద్ర! 15

ఉ. కావున నీయుదగ్రమతి గౌరవయోగ్యనిరూపణంబుగా
నీ వొనరింపఁబూనిన యనేకమహాకవివాజ్ఞ యోపకా
రావహమైన కావ్యము మదంకితమై వెలయంగఁ జేయుము
ర్వీవలయప్రసిద్ధబుధవిస్మయదానధురంధరంబుగన్. 16

వ. అని సబహుమానంబుగాఁ కర్పూరతాంబూల జాంబూన
దాంబరాభరణచ్ఛత్రచామరాందోళికా చతురంతయానా
గ్రహారాదిప్రదానంబుల బహూకరించుటయు నేను నానంద
కందళిత తరంగితాంతరంగుండనై. 17

సీ. నిజరూపమునకు వన్నియ దెచ్చు వేఱొక్క
బెళుకొందు ధ్వని హీరకళిక లమర
ఛాయాంతరాలక్ష్యసహజతేజములైన
లక్షణవైదూర్యలక్ష లలర
రతులతోఁ దులఁదూఁగు రమణీయరసవిశే
షము లను గారుత్మతములు మెఱయ
గురుసువర్ణగుణైకగుంభితస్థితిఁ దాల్చు
నాయకనాయకోన్నతులు సెలఁగ
తే. నిల నలంకారనికరంబు లిరవుకొలిపి
కమలభవగేహినీపరిష్కరణకరణ

యోగ్యములుగా నొనర్చిన భాగ్యనిధుల
భామహాదుల ననిశంబు ప్రస్తుతించి. 18

క. వారిప్రసాదమున నలం
కారము ధ్వని లక్షణాధికారరసాలం
కారము నొనర్తు నాంధ్రవ
చోరచనఁ జమత్క్రియాభిశోభితమతినై. 19

తే. అసదృశరసప్రధానశబ్దార్థములును
రీతులును వృత్తులును నలంకృతులు గుణము
లాదియగు లక్షణంబుల నలరుఁ గావ్య
సరణి యందు రలంకారసారవిదులు. 20

క. ఈకావ్యలక్షణంబు ల
నేకులు దొల్లింటిపెద్ద లేర్పఱిచిన సు
శ్లోకన్యపచరితనుతి దీ
క్షాకలనయు నభినవాంధ్రకవితయు నగుటన్. 21

వ. నీతత్ప్రబంధబంధురకావ్యాలాప లక్షణ కృతలక్షణ
ప్రసంగ సంగ్రహణ నిర్వహణకృత్యంబున నిత్యంబు
నత్యంతకృతావసరుండనై. 22

క. బంధురతర ప్రబంధుల
బంధముల కనంతకీర్తిభాగ్యప్రదధౌ
రంధర్యగ్రంథిలము వ
సుంధర ననవద్యరమణసుగుణస్తవముల్. 23

సీ. రామాయణాదికగ్రంథంబు లనవద్య
నేతృవర్ణనల వన్నియకు నెక్కె

వైశేషికాదినానాశాస్త్రములు శివ
ప్రతిపాదనమున సన్నుతి వహించె
సంధ్యాదిమంత్రముల్ శశ్వదీశ్వరనామ
జపసాధనత ననశ్వరము లయ్యెఁ
బలుకు లొండొంటికిఁ బ్రామిన్కులును బర
బ్రహ్మగోచరములై ప్రణుతిఁ గాంచె
తే. ననిన: గావ్యం బమేయనాయకవికస్వ
రస్వరూపనిరూపణభాగ్జి యగుట
వేర వివరింప నేల? బంగారమునకుఁ
జటులసౌరభ్యలహరి యబ్బుటయ కాదె. 24

✓ శా. వేదంబుల్ నృపశాసనంబులు; సుహృద్విజ్ఞాపనంబు ల్పురా
ణాదిగ్రంథము; లంగనాజనవిలాసాలాపలీలాసమ
ప్రాదుర్భావము లౌర కావ్యములు కర్తవ్యోపదేశక్రియా
వాదప్రక్రియలెన్నఁ గావ్యమహిమల్వర్ణింపఁగాశక్యమే. 25

మ. పరమజ్ఞానలతాలవాలము జగత్ప్రఖ్యాతివిఖ్యాతసా
గరచంద్రోదయ మిష్టసంఘటన రేఖా దివ్యధేనూత్తమం
బురుకార్పణ్యదవానిశాదినముఖం బుద్వేలనిర్వాణ భ
వ్యరసాస్వాదరసాయనం బనినఁ గావ్యం బెన్న సామాన్యమే.

క. కావున నేవంవిధసుగు
ణావాసం బైన కావ్య మలరును నవర
త్నావేలహారవల్లిక
కైవడి ననవద్యనాయకభాగ్జితమై. 27

ము. అనియూహించిమదీయసంఘటితకావ్యాలంక్రియాసంగ్రహం
బనఘుంబై వెలుఁగొందకున్నె రవివంశాధీశ్వరుండౌ నృసిం

హన్నృపాలాగ్రణికీర్తివర్ణనముచే నాశ్వాంతవిశ్రాంతపా
వనమౌ గావున నందు నాయకమహావంశంబు వర్ణించెదన్.

నాయకవంశవర్ణనము

సీ. శ్రీమించు పద్మినీభామామణి కినుండు
నిరతసంసారవార్ధికిఁ దరణి
త్రిజగతీసజ్జనశ్రేణికి మిత్రుండు
బహుతమోవనికి విభావసుండు
సమదమండేహాదేహాములకుఁ దపనుండు
చతురాగమార్థసంతతికి సవిత
సకలచోరపరంపరకు సహస్రకరుండు
వినతలోకవితానమునకు ద్యుమణి

తే. హరిహరవిరించిముఖదేవతానుభావ
ఘనతరస్వర్ణకారు లొక్కటియ కాఁగఁ
గఁగి కూర్చిన యపరంజికడ్డి యనఁగ
సూర్యుఁడిరవొందుఁదేజోనివార్యుఁడగుచు. 29

క. అతనికి వైవస్వతమను
వతనికి నిక్ష్వాకునృపతి యతనికిఁ గుక్షీ
క్షితిపతి; యతఁడు వికుక్షిం
బ్రతాపఖనిఁ గనియె నతఁడు బాణునిఁ గనియెన్. 30

సీ. అనరణ్యుఁడతని కాయనఘుఁడు పృథుఁగాంచెఁ
బృథుఁడు త్రిశంకుధాత్రీంద్రుఁగనియె
నతనికి దుందుమారాభిఖ్యుఁ డతనికి
మాంధాత; యతఁడు సుసంధిఁ గాంచె

నతనికి ధ్రువసంధి యతనికి భరతుఁ డా
ధన్యున కసితుఁ డాతనికి సగరుఁ
డతనికి నసమంజుఁ డతఁ డంశుమంతునిఁ
గనియె దిలీపుఁ డాతనిసుపుత్త్రుఁ

తే. డతఁడు గాంచె భగీరథు నాత్మవంశ
పావనుని నాతనికిఁ గకుత్థ్సావనీశుఁ
డతఁడు రఘుఁ గాంచెఁ గనియె నాఖీతితలైక
పతి సునాభాగు నతఁడు నాభాగుఁగాంచె. 31

చ. అతనికి నంబరీషుఁ డయుతాయువు తత్సుతుఁ డవ్వసుంధరా
పతి గనియె న్మహాత్మ బుతుపర్ణ నతండును సత్యకాము నా
తతబలుఁ గాంచె నాతఁడుసుదాసునిఁగాంచెఁదదీయుఁ[డయున్.
డ స్తికుం,డతనికి మూలకుం డతని కాశతసంఖ్యరథుండు వెండి

క. ఘనుఁ డతఁ డైలబిలేంద్రునిఁ
గనియెం బృథుధర్మవిభునిఁ గనియె నతఁ డతం
డును విశ్వమహునిఁ గనియెం
గనియె న్ఖట్వాంగు నతఁడు గాంభీర్యనిధిన్. 33

సీ. భవ్యుఁ డాతఁడు దీర్ఘబాహునిఁగనియె నా
తఁడు గాంచె రఘువు నాతనికిఁగలిగెఁ
బురుషాదుఁ డతనికిఁ బొడమెఁ గలాషపా
దుఁడు తత్సుతుఁడు శంఖనుఁడు సుదర్శ
నుఁడు దత్తనూజుఁ డాతఁడు గాంచె నగ్నివ
ర్ణమహీశు నతఁడు శీఘ్రగునిఁబడసె
నతనికి మరుఁడు దదాత్మజు డు శుకుఁ డా
తని కంబరీషుఁ డాతనికి నహుషుఁ

తే. డతనికి యయాతి నాభాగుఁ డతని కతని
కజుఁడు దశరథుఁ డతనికి నతని కొదవె
రామభద్రుఁడు దదన్వంశరత్నమయ్యె
నొరిది గలివేళఁ గరికాలచోళవిభుఁడు. 34

సీ. ఏరాజువివిధపుష్పారాధనమున గం
గాధరుతలమీఁది కొచు మానె •
నేరాజుదివ్యాన్నసారార్పణంబున
శితికంఠుమెడ నున్న చేదు మానె
నేరాజురత్నోపహారానుభవభూతి
రుద్రునెమ్ములదండరోఁత మానె
నేరాజుకాంచనాగారారచనకేళి
భవునకు గిరు లెక్కుపాటు మానె

తే. జలధిదేవేరిఁ గావేరి జనులు సూడ
కుండ నాచ్ఛాదన మొనర్చినొఅపు మెఱయ
నుభయతటములఁ దరుపఙ్క్తులునిచె నేన్న
పాలుఁ డతఁడొప్పుఁగరికాలచోళవిభుఁడు. 35

. చ. అతఁడు మహోదిగంతవిజయం బొనరించి సురాద్రియాల ను
న్నతనిజమానలాంఛన మొనర్చుటకై గిరిరాజుఁ ద్రిప్ప న
ప్రతిమతదీయవీర్యగభరభ్రమితాచలశృంగసంగతా
మితజవరూఢి నేఁడునుభ్రమించుఁ దదగ్రగతిక్ గ్రహావళుల్.

తే. శ్రీలఁ జెలువొందు నాకరికాలచోళ
కుంభినీనాథకులమున సంభవించె
ఘనఖనిక్షోణి రత్నంబు గలుగురీతి
భోగసౌభాగ్యసురరాజు పోచిరాజు. 37

సీ. తనకీర్తికజరవాహిని యీడుగామికి
నమ్మహానదితోడియమున సాక్షి
తనప్రతాపసూర్యకిను వేఁడి సరిగామి
కతనిబింబము దూఅనరులు సాక్షి
తనధైర్యమహిమకుఁ గనకాద్రి ప్రతిగామి
కచటఁ గాఁపున్నగోత్రారి సాక్షి
తనకాంతికి మృగాంకుఁ డెనగామి కతనితో
సరిపొత్తునను కర్మసాక్షి సాక్షి
తే. గాఁగ విలసిల్లుననుపమచోత్రధర్మ
పరత నృపపట్టకితఁ డొజ్జబంతి యనఁగ
రాజమృగరాజు వైభవరాజరాజు
భూరిసౌందర్యరతిరాజు పోచిరాజు. 38

క. ఆపోచిరాజవంశసు
ధాపారావారమునకుఁ దారాపతియై
యే పొందుఁ దిరుమలయ్యో
ణీపాలుఁ డనంతకీర్తినితోఁ బ్రజ్ఞలుఁడై. 39

సీ. రక్షించినాఁడు హిరణ్యధారావృష్టిఁ
జతురార్థిసంఘాతచాతకముల
శిక్షించినాఁ డుగ్రకౌక్షేయపవిధారఁ
బ్రతిపక్షగిరిలక్షపక్షగరిమ
వీక్షించినాఁడు సద్విభవావహావివాహ
సదనంబుఁ గదనంబు సరియకాఁగఁ
బ్రోక్షించినాఁడు సంపూర్ణదయాధార
వితతాపదాతపావృతులమీఁద

తే. నతఁడు రాజన్యమాత్రుఁడె యపరశిఖరి
చరమగహ్వారబంహిష్ఠజగతతిమిర
పటలపాటనపటుమహాభాస్వరుండు
రాజకులశేఖరి తిరుమలరాయమౌళి. 40

క. ఆరాజశిఖామణికిఁ
ధీరాత్ములు తనయులైరి తిప్పవిభుఁడు గం •
భీరరణాంభోరాశి య
పారకృపామూర్తి వల్లభక్షితిపతియున్. 41

వ. అం దగ్రజుండు. 42

సీ. తనజయధ్వజమారుతచ్ఛులు వైరికిరీట
ఖచితసన్మణిదీపకళల మలుపఁ
దనశిలీముఖము లుద్ధతవిరోధిశిరోధి
జలజశోణితరసాసవము లానఁ
దనతేజము లరాతిధరణీశమదవతీ
కబరికానిబిడాంధకార మడఁప
దనవాహినీస్ఫూర్తి దర్పితప్రతికూల
భూమిభృన్మదభేదమునఁ దలిర్ప

తే. రాజ మాంధాత యనఁ బొల్చురసికలోక
సతతసంరక్షణాస్తోకజాగరూక
నవనవానందహృల్లగ్న నందగోప
బాలకుండైన తిప్పభూపాలకుండు. 43

తే. అతఁడు రామప్రభుని బానెమాంబయందు
నాబళేంద్రుని లక్కాంబయందుఁ గనియె

జలజనయనుండు రుక్మిణీజాంబవతుల
యందుఁ బ్రద్యుమ్నసాంబుల నందినట్లు. 44

క. వారలలోన ధురంధరుఁ
డై రామనృపాలుఁ డమరు నమరపురంధ్రీ
చారుకరగ్రహలీలా
కారణదోరగ్రకుటిలకౌతేయకుఁడై. 45

చ. హరిభజనప్రవీణుఁడగు నాధరణీంద్రుఁడు బైచమాంబికం
బరిణయమై తనూభవులఁ బ్రాజ్ఞులఁ దిమ్మనృపాలు నోబభూ
వరు వరదేంద్రు దిప్పమహిపవల్లభుఁ బొనెమరాజు వేంకటే
శ్వరు నిలఁ జక్రవర్తిసదృశప్రథితాత్ములఁ గాంచె నార్వురన్. 46

చ. అరయఁగ నమ్మహీవరుల కగ్రజుఁడైతగు తిమ్మరాజు ని
ర్భరతరథాటికాతురగపాటసమూర్ఛితయా ధరాతలో
దరికి నిరామయౌషధవిధానము నిర్జరవైద్య వేడఁగా
నరిగెడులీల నద్భుతసమగ్రరజోవ్రజ మేఁగు నింగికిన్. 47

క. ధర నతఁడు రామనృపసో
దరి యగు కొండాంబయందుఁ దనయునిఁ గాంచెన్
నరనుతు నెఱవేంకటవిభు
హరి సిరియం దతనుఁ గన్నయాకృతి దోఁపన్. 48

సీ. మిత్రగేహాముల నమిత్రగేహాముల
గనకసంఘాత మేఘనుఁడు నిల్చె
ధర్మాగమమున సద్ధర్మాగమమున ని
ర్భరగుణారోప మేరా జొనర్చె
విగ్రహంబున భీమవిగ్రహంబున మహా
విషమాంబకత్వ మేవిభుఁడు దాల్చెఁ

గృతులయందునుబలాకృతులయందును రాగ
భరితవీక్షణ మేనృపాలుఁ డునిచె
తే. జగతి నేరాజు కువలయోత్సవ మొనర్చు
రాజుగావున నటు స్వీయరక్షచేతఁ
గోరి యన్వర్థ మగుచంద్రగుప్తిదుర్గ
మతఁడు విలసిల్లు వేంకటక్షితివరుండు. 49

తే. అతఁడు తిమ్మాంబయందుఁ దిమ్మావనీశుఁ
జిన్నతిమ్మప్రభునిఁ గాంచె సీతయందు
రవికులోద్ధారకుండైన రాఘవుండు
గరిమఁ గుశలవవీరులఁ గన్నకరణి. 50

క. ఈసంతతిఁ దగు తిమ్మ
క్షాసుత్రామునకుఁ గూర్మిసహజున్కుఁ డనఁ
భాసిల్లు నోబన్నపతి శు
నాసీరమహీజవితరణగుణాస్పదుఁడై. 51

చ. సరసనఖప్రసూనభుజశాఖలఁ జెంది వచోమరందమా
ధురిఁ జెలు వొంది కీర్తియనుతోరపువాసనఁ బొంది సొంపునం
బరఁగు దళంబులం బ్రబలి పండితకీరపరంపరాఫల
స్ఫురణ మెసంగు నోబన్నపపుంగవుఁ డాశ్రితపారిజాతమై.

ఉ. భూనుతశౌర్యుఁడోబన్నపపుంగవుఁ డుగ్రరణోర్వి భీమబా
హానిశితాసిధార ననతాహితకోటియుదస్తహస్తము
ల్వానిని హరింపఁ దద్గళితభూరిసమున్నతఖడ్గము ల్పర
స్థానము చేసిన ట్లమరు సారెకు వారికి నూర్ధ్వయాత్రకున్.

క. అతఁ డోబళాంబయం ద
ప్రతిముని నోబళన్నపాలు రామమహీశుఁ

ఖ్యాతిఁ గాంచె విద్యయం ద
ద్భుతధీనిధి వినయబోధములఁగాంచుగతిన్. 54

క. తదనుజుఁడు వరదభూపతి
సుదతీమకరాంకుఁ డమరు సురపురవనితా
విదితవరదానచాతురి
గదిసినయాత్మీయనామకము సార్థముగన్. 55

వ. తత్క్రిమంబున. 56

సీ. అవనినభోఽంతరం బాస్యరంధ్రము గాఁగ
ఘనపంక్తిమోముపైకప్పు గాఁగ
హిమశైలవింధ్యశైలములు కొమ్ములుగాఁగఁ
బూర్ణచంద్రుండు మూఁపురముగాఁగ
శరధులు నాలుగు గొరిజపట్టులు గాఁగ
నైలింపనది గంగడోలు గాఁగ
వాసుకి యాభీలవాలదండము గాఁగఁ
దారకల్ కింకిణీతతులు గాఁగ
తే. గరిమఁ జెన్నొందు బసవశంకరమహోంక
మూజి నేరాజశేఖరుం డావహించె
నతఁడు నిలువెల్లమగఁటిమి యనఁగఁ బరఁగు
రామవిభుతిప్పశౌరి నిర్వారితారి. 57

సీ. బలధూతధూళిచేఁ బందిళ్లు సమకట్టి
యహితరక్తము కలయంపి చల్లి
నవయశోరుచివితానవితానములు గట్టి
వివిధవాద్యధ్వను ల్వెలయఁజేసి

విమతాస్థిపటలచూర్ణముల మ్రుగ్గులు పెట్టి
ద్విజపరంపరలకు విం దొనర్చి
దళితారికుంభిముక్తాఫలంబులసేస
చల్లి ప్రతాపాగ్ని సాక్షిగాఁగ
తే. మెఱయునేరాజు విజయలక్ష్మీవివాహ
విధితసన్నాహుఁడై యతఁ డదురుగుండె•
పిఱికికండయు లేని గభీరఘోర
రణజయోత్సాహి పానెమరామవిభుఁడు. 58

చ. అతనిసహోదరుండు చతురంబుధివేష్టితభూధురంధరుం
డతులితశౌర్యభీకరభుజాగ్రుఁడు వేంకటరాజు వొల్చు నా
క్షితిపతి దానవాసనల ఖేచరశాఖిఁ దిరస్కరింపఁగా
విततతదీయదుర్యశము విస్ఫుటమౌ నలిమండలాకృతిన్.

క. ఈవంశకర్త యగు తి
ప్పావనిపాలునకుఁ గూర్మ్యయనుజన్ముఁడు దా
నై వెలయు న్వల్లభథా
త్రీవల్లభుఁ డఖిలరాజతేజోనిధియై. 60

సీ. కమలాప్త కమలాప్త కమలాప్తసన్నిభుం
డేవిభుండు రుచి ప్రభావ దయల
గోరాజ గోరాజ గోరాజసంకాశుఁ
డేరాజు మతి భోగ గౌరవముల
హరిపుత్ర హరిపుత్ర హరిపుత్ర సదృశుఁడే
ధన్యుండు జయ రూప దానవిధుల
నాగారి నాగారి నాగారికల్పుఁ డే
మేటి ప్రాభవ వేగ పాటవముల

తే. నతఁడు సువిచారుఁ డవికారుఁ డనఘుఁ డలఘుఁ
డప్రమేయుఁ డజయ్యుఁ డతిప్రతాపు
డప్రతీపుఁ డనేకలోకాభినంద్య
చరితుఁ డింపొందు వల్లభక్ష్మావరుండు. 61

ఉ. వల్లభరాజశౌర్యగుణవైభవ మెన్న విచిత్రమమ్మహీ
వల్లభువైరిరాజి వనవాటికనుండి నిజాంబుజాస్య త
న్వల్లభ! యంచుఁ బిల్వఁగ నవార్యతదుజ్జ్వలనామసంస్మృతిం
బెల్లు వడఁకుఁ గాంతపయిప్రేమముగొంత నెపంబు సేయుచున్.

క. అతులప్రతాపుఁ డా భూ
పతి ప్రోద్దివేరియందుఁ బ్రబలునిఁ దిమ్మ
క్షితిపాలునిఁ గాంచెం బశు
పతి పార్వతియందు గుహునిఁ బడసినభంగిన్. 63

సీ. భోగి మట్టినవానిఁ భోగిఁజొట్టినవాని
భోగిఁ బట్టినవానిఁ బోలనేర్చువాఁ
దమ్మిఁ దాల్చినవానిఁ దమ్మి దొల్చినవానిఁ
దమ్మి మెల్చినవానిఁ దారసించు
మృగము నుంచినవాని మృగముఁద్రుంచినవాని
మృగముఁబొంచినవాని మిఁఅజాలుఁ
గొండ నెక్కినవానిఁ గొండఁ జెక్కినవానిఁ
గొండ గ్రుక్కినవానిఁ గొదవసేయు

తే. భరణభూతిజవప్రభాభావశక్తి
మతికళాశౌర్యసత్యశుంభత్ప్రభావ
భోగగాంభీర్యగుణములఁ బుడమి నేనృ
పాలకులు సాటి యాతిమ్మపార్థివునకు. 64

తే. అతఁడు గంగాంబయందౌబళావనీంద్ర
మూర్తిఘను సింగవిభుఁ గాంచెఁ గీర్తినిధుల
నత్రియనసూయయందు మున్నబ్జగర్భ
కమలనాభకపర్దులఁ గన్నయట్లు. 65

ఉ. వారలలో గభీరగుణవారిధి వారిధిపంక్తిలో సుధా
వారిధివోలె భూమిధరవర్గములోఁ గనకాద్రివోలె దో
స్సారము బీరముం దెగువ సత్యము శౌచము సద్విచార మా
చారము గల్గి పొల్చె బుధసన్నుతుఁ డౌబళరాజు ధన్యుఁడై.

సీ. అప్పుపా లైన శుభ్రాబ్జంబు రుచి యెంత
మాటమోచినయంచతేట యెంత
నీళ్లు మోచినభవానీభర్తకలి మెంత
బిలము దూఱిన శేషుబలిమి యెంత
తమ్ములతోఁ బోరు తారేశుకళ యెంత
తృణ మైన శరపుంజదీప్తి యెంత.
పండ్లిగిలించు కల్పకశాఖిదళ మెంత
విరిసినమ్లైలవీఁక యెంత

తే. యనుచుఁ దనకీర్తిధవళాబ్జహంసమదన
మథనవరభోగివిధుశరామర్త్యవిటపి
వికచవిచికిలమాలికావితతిఁ దెగడ
వసుధఁబాలించు నోబభూవల్లభుండు. 67

సీ. ఇతనివైరులు వనప్రతతిలోఁ గాఁ పుండ
నన్వర్థ యై ధాత్రి యవని యయ్యె
నితఁ డంతరీపంబు లేల ముద్రాసము
న్నిద్రుఁడై జలధి సముద్రుఁ డయ్యె

నితనియాలము చూచి యెల్ల వేల్పులు నిమే
షము మాన ననిమేషసంజ్ఞ గనిరి
యితనిసేనాధూళి హిమసేతువులు గప్ప
గౌరీశుఁ డపు డంధకారి యయ్యె
తే. నితనికరుణాంబురాశిసంభృతతరంగ
సంగతం బైన మనమున సంచరించి
శౌరి నారాయణుం డయ్యె జగతి ననుచు
సుకవులు నుతింతు రౌబళఘ్నీవిభుని. 68

వ. తత్క్రిమంబున. 69

సీ. చతురాననాధిక శ్రుతిహితశీలుఁడై
విబుధాన్నదానప్రవీణుఁ డగుచు
వసుమతీభారధూర్వహుఁడై నృసింహతా
బ్రాజి యై బలిశిరోరత్నమగుచు
నర్జునకరగర్వాహరణసత్కీర్తి యై
యతనుశాత్రవధర్మహారి యగుచుఁ
గామపాలాఖ్యుఁ డై గరిమసర్వజ్ఞుఁడై
నరవరోచిత మైన నడత యెఱిఁగి
తే. శౌరి బహురూపవిహరణశ్రమముఁ జెంద
లేక యన్ని గుణంబులు నేకమూర్తి
యందు నిరవొందఁ జేసినయట్లు వొల్చు
మూర్తినిర్జితరతిరాజు మూర్తిరాజు. 70

చ. చిరతరకీర్తిమూర్తినృపశేఖరుఁ డాహవదుర్మదారిభూ
వరులఁ గరాగ్రలోలకరవాలముఖమ్మున గ్రుచ్చి యెత్తుఁ ద

ద్వారవరణాభిలాషయుతవాసవలోకవిలాసినీపరం
పరలకు వీరు వల్లభులు పట్టుఁడటంచు నొసంగుచైవడిన్. 71

సీ. గురువసీపకుల కాదర మొప్పఁ గొం డని
యొసఁగియుఁ గొండని యొసఁగకుండు
నమితలావణ్యలీలావా ప్తి వే మారుఁ
గినిసియు వేమారు గినియకుండు•
సత్కీర్తిచే సుధాశరదేవసరసుల
నాడియు సరసుల నాడకుండు
నరులపై నిశితసాయకపం క్తి చేఁబట్టి
విడిచియుఁ జేపట్టి విడువకుండు

తే. ఫణిపతికినైన భారతీపతికినైనఁ
బశుపతికినైన నలబృహస్పతికినైన
నవని నవలీలఁ బొగడంగ నలవిగాని.
చరితములఁ బొల్చు నాసింగజనవిభుండు. 72

చ. చకచకమించుసింగనృపచంద్రుని శాతకృపాణవల్లిలోఁ
బ్రకటవిరోధియూథరథభద్రగజాశ్వవరూథినీకదం
బకములు గానవచ్చు సులభప్రతిబింబితమూర్తులై మహా
జికలితసాధ్వసోదయముచే నసిగర్భముఁ జొచ్చెనో యనన్.

తే. ఇట్లు సుగుణాభిరాములై యెనయుమూర్తి
ఘనుఁడు సింగతీతీంద్రుఁడుఁ దను భజింప
నెలమి భీమాగ్రజులుగొల్వ నింపుమీఱు
ధర్మసుతుమాడ్కిఁ దగు నోబధరణివిభుఁడు. 74

సీ. ఘనభుజాశౌర్యరాఘవుఁడు రాఘవదేవ
ధరణీశుఁ డేరాజు తాతతాత

నరసుతుఁడైన పిన్నమరాజు సౌజన్య
ధన్యుఁ డేరాజన్యతాతతండ్రి
యమితవైభవుఁ డైన యార్వీటిబుక్కభూ
తలనాథుఁ డేరాజుతండ్రితండ్రి
యసమానదానవిద్యాధురంధరుఁడగు
రామధాజేంద్రుఁ డేరాజుతండ్రి
తే. యట్టిసోమాన్వయాబ్ధిశీతాంశుఁ డనఁగ
నమరుశ్రీరంగవిభుపుత్రియై చెలంగు
లక్కమాంబను వరియించె లలితశీల
నమ్మహాసాధ్విసోదరు లధికయశులు. 75

క. ఖోనక్షితిపతి తిమ్మమ
హీనాథుఁడు రామనృపతి యెఱతిమ్మధరా
జానియును వేంకటేంద్రుఁడు
భూనాయకతిలకు లగుచుఁ బొల్తురు ఘనులై. 76

వ. అం దగ్రజుండు. 77

సీ. లాటీకుచాభోగపాటీరపంకంబు
బోటీముఖాబ్జకర్పూరకలన
గౌళీనవీనాంకపాళీదుకూలంబు
చోళీకుచాళీప్రసూనరాజి
యంగీముఖాభంగసంగీతవాణి క
ళింగీవిలాసకేళీమరాళి
భోజీరస్వచ్ఛరాజీవకాంతి కాం
భోజీ మహాహీరముకురరేఖ

తే. కుంతలీకర్ణమా_క్తికకుండలప్ర
కాశ మెహ్వానియభినవాకాశదేశ
చంద్రికాయితసత్కీ_ర్తిజాల మతఁడు
ప్రబలు శ్రీరంగవిభుకోనపార్థివుండు. 78

వ. తదనుజుండు. 79

శా. శ్రీరంగప్రభుతిమ్మశౌరి భుజకా_క్షేయంబుచే నాజుల
స్వీకారాతులఁ ద్రుంప నాకృతిపతు ల్వేవేగ మూర్ధాండునిం
దూఱిందూఱఁ దదీయమండలసముద్భూత వ్రణశ్రేణికి
స్నీరంధ్రౌషధచూర్ణ భాతిఁ దగు నెంతేఁ దచ్ఛమూరేణువుల్. 81

వ. తత్క్రమంబున.

సీ. ఖలు నతి ద్రోహి సల్క_యతిమ్మని హరించి
సకలకర్ణాటదేశంబు నిలిపె
నతుని వర్ధితునిఁ దత్సుతునిఁ బట్టముఁ గట్టి
కుతుపనమల్క_న క్ష్మోణి నిలిపెఁ
బదిలుఁడై రాచూరుముదిగల్లుగప్పంబు
సేయఁ గాంచి సపాదసీమ నిలిపె
శరణన్నమల్క_నిజాముని కభయం బొ
సంగి తదీయరాజ్యంబు నిలిపె

తే. నవని యంతయు రామరాజ్యంబు నేనెఁ
దనగుణంబులు కవికల్పితములుగాఁగ
నలవియే రచింప సత్కా_వ్యములను వెలయ
భూమి నొకరాజమా_త్రుఁడే రామవిభుఁడు. 82

సీ. ఖరదూషణాఖర్వగర్వనిర్వాపణం
బాజి నెవ్వానిసాయకనికాయ

మధికతారావరాహంకారవారణో
ద్వేల మెవ్వనియశోవిమలశోభ
వివిధారికామినీవిఘటనాటోపమే
యవనీశురోషారుణాక్షిరేఖ
పాలస్త్యనిరసనప్రౌఢిమాఢ్యాకితం
బేరాజుచారిత్రచారుభూతి

తే. యతఁడు కలియుగనవ్యరామావతార
చారుతాసార్థనామప్రచారుఁ డగుచు
వెలయు బ్రహ్మాండపేటికావితతకీర్తి,
ధనుఁడు శ్రీరంగవిభురామధరణిధవుఁడు. 83

సీ. తనభుజాదండ కోదండ మఖండమై
యనువేలశరవృష్టి నాచరింపఁ
దనహేతిశతకోటి ఘనధాళధళ్యమై
ప్రతిపక్షబలభిదాపటిమ నెఱపఁ
దనవిగ్రహంబు సజ్జనమనోహారియై
మంజుఘోషాశ్లేషమహిమఁ జెలఁగఁ
దనవైభవంబు సంతానసమగ్రమై
సురభిసంభృతగుణస్ఫురణఁ జెంద

తే. రాజదేవేంద్రుఁ డితఁ డనఁ దేజరిల్లు
ననఘచాళుక్యనారాయణాంకవివిధ
బిరుదమన్నెవిభాళాదిబిరుదశాలి
ప్రాభవోపేంద్రుఁ డెఱుతిమ్మపార్థివుండు. 84

సీ. అసురారిరాణి నే నధివసించుట యెట్లు
బహువిధాసురవంశభవులయందు

సురలోక ధేనుసోదరి నేను నిలుచు కొ
ట్లకట గోఘాతపాతకులయందుఁ
ద్రైలోక్యమాత నేఁ దగిలియుండుట యొట్లు
త్రైలోక్యకంటకోద్ధతులయందు
దేవతారాధ్య నేఁ దిరముగాఁ దగు నొట్లు
కడుదేవతాద్రోహకరులయందు.

తే. ననుచు యవనులఁదెగడి తన్నాశ్రయించు
వారిసామ్రాజ్యలక్ష్మి నెవ్వాఁడుగొనియె
నాహవోగ్రబరీదసప్తాంగహరణుఁ
డతఁడు విలసిల్లు శ్రీవేంకటాద్రివిభుఁడు. 85

మ. ప్రతికూలావనిభృద్విభేదనకళా పారీణమై సంగర
క్షితిలో వేంకటరాజశేఖరునికా ఖ్యేయంబు కృష్ణాధిక
ద్యుతిఁ జెన్నొందఁ దదీయధారఁ బడి కాదోషాకరు ల్యావన
క్షితిపు ల్గాంచిరి నాకలోకవనితాశృంగారసాంగత్యముల్.

మ. బలధుర్యుండగు వేంకటేంద్రునిమహాబాహాబలాటోప వి
హ్వలుఁడై మున్నతిథావనక్రియ సపాదాభిఖ్యుఁడైనట్టి యే
దులఖానుం డిదె నేఁడుఁ గ్రమ్మఱి సపాదుండయ్యెనా నర్మిలిం
దలఁ దత్పాదముఁదాల్చెభీమరథపాంతంగాననితోన్నతిన్.

మ. స్థిరసంగ్రామజయాభిరాముఁ డగునాశ్రీవేంకటక్ష్మావరుం
డరయ న్రాజశిఖావతంసుఁ డగుఁ దథ్యం బుర్వీ గాకున్ననీ
ధరణీపాలకు లెల్ల మెచ్చుఁగ సపాదక్షోణిభృత్పీఠికా
సురదుర్గాధిపతిత్వమై భవభవస్ఫూర్తి స్వీజృంభించునే. 88

క. ఈరాజమణులసోదరి
యై రాజీలు లక్కమాంబ యమృతాశనథా

త్రీరుహాముల కైదింటికి
నారయఁ దోఁబుట్టువగు రమాంగనపగిదిన్. 89

సీ. ప్రతివచ్చునన్నపూర్ణాదేవి భైక్షాన్న
మిడక సంయమి నలయింపకున్నఁ
బాటి సేయఁగవచ్చు భాగీరథి నభంబు
ముట్టి వెఱ్ఱిఁగాఁగయై మొరయకున్న
సరి వచ్చు భూకాంత సకలప్రజాభార
పూర్ణాసహత్వంబుఁ బూనకున్న
రూపింపవచ్చు నరుంధతి నేప్రొద్దుఁ
దనయల్పభావంబు దాల్పకున్న

తే. నిష్మహాసాధ్వి కని జను లెల్లఁ బొగడ
నలరు నోబక్షితీశు నర్ధాంగలక్ష్మి
బాంధవావనధుర్యవైభవకదంబ
లలితసద్గుణనికురుంబ లక్ష్మాంబ. 90

క. పౌలోమికి నింద్రునకు మ
హాలలితాకృతి జయంతుఁ డాత్మజుఁ డైన
ట్లా లక్ష్మాంబ కోబన్న
పాలునకు నృసింహాధగణిపతి జనియించెన్. 91

సీ. కాశ్యపి తా నౌటఁ గశ్యపోద్భవుఁడైన
కాకోదరస్వామిఁగలయు నెట్లు
ధాత్రి యా తనపయోధారచేఁ బెరిగినఁ
గమఠకులాధీశుఁ గవయు నెట్లు
తగ ధేను వగువేళఁ దర్ణకం బగుధరా
ధరశిరోమణిఁ గూడఁ దలఁచు నెట్లు

తనక యావిర్భవించిన వంచనామహా
క్రోడంబుతోఁగూడి యాడు టెట్టు
తే. తగవుగా దంచు ఫణికూర్మధరణిధరవ
రాదిభూదారముల మాని యవనికాంత
తనభుజాదండమున నుండఁ దనరుచుండు
సరసగుణహారి యోబయనరసశౌరి. 92

క. అతఁ డిల రామయతిమ్మ
క్షితిపతిసత్పుత్రుఁ డగుచుఁ జెలు వొందు గుణా
న్వితుఁ డగు తిరుమలధాత్రీ
పతితనయం దిరుమలాంబఁ బరిణయ మయ్యెన్. 93

సీ. పాలు పగు నేసాధ్వీభుజవల్లి రుక్మిణి
సత్య యేగరితవాచావిశుద్ధి
జనకనందిని యేవిశాలాక్షిమతిరేఖ
భద్ర యేమగువ శోభనవినీతి
యనసూయ యేకుటుంబిని దృష్టి సర్వమం
గళ యేశుభాంగనలలితరీతి
ధృతి సుదక్షిణ యేపతివ్రత కరుణసం
పత్కాంత యేయింతి భవ్యమూర్తి
తే. యట్టిగుణధన్యయై తనయాత్మ యెల్ల
నఖిలపతిదేవతాసంగ్రహం బనంగ
నలరు నలవీరవల్లి తిమ్మావనీంద్ర
శరధిమందారవల్లియై తిరుమలాంబ. 94

తే. ఆమగువయందు నరసింహభూమివిభుఁడు
రసిక సారంగరాజు శ్రీరంగరాజుఁ

గనియె ననఘునిదేవకీకాంతయందు
ఘనుఁడు వసుదేవుఁ డచ్యుతుఁ గన్నపగిది. 95

క. అతఁ డుభయవంశపావనుఁ
డితఁ డన బాలార్కవిజయ హేవాకవిభా
వితతియు నమందమంద
స్మితచంద్రాతపమునుఁ దాబ్చు శ్రీరంజితుఁడై. 96

సీ. ఘనతఁ జేసాఁపనేర్చిన నాఁటనుండియు
శత్రులమీఁద జేఁ జాఁప నేర్చె
ననయంబు నడుగువెట్టిననాఁటనుండియు
నరిశిరంబులమీఁదఁ నడుగువెట్టె
నవనీతము గ్రసించునాఁటనుండియు వైరి
కులయశోనవనీతములు గ్రసించె
నవపాంసుగతిఁ జెందునాఁటనుండియు ఖలా
భీలధాటీపాంసుఁకేళిఁజెందె

తే. నిలువ నేర్చిననాటనుండియు విరోధి
నృపతిసేనాపతుల గెల్చి నిలువనేర్చె
నరసవిభుని సిరంగభూనాథవిభుఁడు
ప్రబలెఁ బ్రబలుచునున్నాఁడు ప్రబలఁగలఁడు. 97

వ. ఈకుమారనారాయణుం గాంచినరాజన్యపుంగవునకు. 98

క. ఏతాదృశగుణమణికి ధ
రాతలపరిపూర్ణకీర్తిరమణికి జలధి
వ్రాతవృతధరణిభరణస
మాతతనిజభుజభుజంగమగ్రామణికిన్. 99

క. ధన్యునకుఁ దరణికులమూ
ర్ధన్యునకు నిజప్రథానిరస్తవదాన్యం
మన్యున కరాతినృపప
ర్జన్యనిబంధనవిశేషశతమన్యునకున్. 100

క. అజరగజరజతరజనిక్ష
దజతనుజద్యుకుజపురజిదభుజగగజభు
గ్వ్రిజవిజయినిజయశోమయ
సుజననుతధ్వజున కధికశోభానిధికిన్. 101

క. గండరగండని కభినవ
మండలికాఖండమన్నెమార్తాండునకున్
జండప్రతాపపిహితా
జాండునకున్ లోభిమున్నియరగండనికిన్. 102

క. లక్కాంబొనందనునకు
దిక్కాంతాచికురనికరదీపితకుసుమ
స్రక్కాంతదంతురయశో
ధక్కానిధి కహితకరిఘటాభీమునకున్. 103

క. గాధేయగోత్రసవనధు
రాధేయున కఖిలసుకవిరాజకళాధా
రాధేయదానవిద్యా
రాధేయునకును ధరామరవిధేయునకున్. 104

క. గర్వితబరీదసేనా
సర్వస్వాహారానివార్యశౌర్యునకు సమి
ద్ధూర్వాహసపాదభయదా
ఖర్వమహావిజయభేరికాభాంకృతికిన్. 105

క. పీననమల్కాస్థాపన
మానితకరుణాప్రసంగమాంగళ్యనకున్
ధీనిధికి నృహరిచరణ
ధ్యానవిధానావధానధౌరేయనకున్. 106

క. తొరగంటి దుగ్గరాజ్య
స్థిరసింహాసననివాసదీక్షానిధికిన్
వరయంత్రమత్స్యభేదన
బిరుదోద్దండునకు గండభేరుండునకున్. 107

క. ప్రతిదినకనకవసంతా
ర్చితకృతికాంతునకుఁ దురగరేవంతునకున్
గ్రతుపురనారాయణగృహా
వితతప్రాగారఘటనవిఖ్యాతునకున్. 108

క. అరుణారుణకరుణారస
పరిణామసమగ్రనయనపద్మాభునకున్
శరణాగతభరణాపర
నరసింహున కోబశ్శౌరినరసింహునకున్. 109

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన యి.
మ్మహాలంకారప్రబంధంబునకు నాదికారణం బగు నాయకగుణ
వ్రాతం బభిధ్నించెద. 110

నాయక గుణములు

క. కులము మహాభాగ్యము ను
జ్జ్వలత యుదారత మహోవిశాలత ధర్మా
కలనయు వైదగ్ధియు నన
నిల నాయకగుణము లమరు; నివి యేర్పఱుతున్. 111

క. వీనికి లక్ష్యము లెల్లను
శ్రీనరసిం హేంద్ర పేర జెప్పెద నెలమి
న్నానావిభక్తిసూచిత
నానావిధపద్యగుంభనసమగ్రముగాన్. 112

కులీనత:—

సీ. ఏవంశమునఁ బుట్టెఁ బావనశ్రుతిధర్మ
మర్మకర్మఠుఁడైన మనునృపాలుఁ
డేవంశమునఁ బుట్టె నింద్రాదు లరు దంద
సత్య మాడిన హరిశ్చంద్రనృపతి
యేవంశమునఁ బుట్టె నిలఁ జతుర్దశలోక
రక్షణక్షముఁ డైన శ్రావణారి
యేవంశమునఁ బుట్టె నిహపరాద్భుతపుణ్య
చరితధుర్యుఁడు చోళచక్రవర్తి

తే. యట్టి యిందుగ్రహాదిసేనాధిపత్య
సత్యయశుఁ డైన భానువంశమునఁ బుట్టి
పరఁగు భూపాలసింహు నోబయన్నసింహుఁ
దలఁప గలికాలదోషంబు దొలఁగు టరుదె. 113

మహాభాగ్యము—

మ. ప్రకటాభీలవిరోధిసైన్యములఁ ద్రుంపంజాలు నొక్కొక్కసే
వకుఁడే వారణవాజిశాలలు నమద్వైరిక్షితీంద్రార్పితా
ధికవేదండహయాన్వితంబులు భుజాదీప్తాంగదం బుర్వి భా
గ్యకళావైభవ మెన్న శక్యమె నృసింహక్ష్మాతలస్వామికిన్.

ఔజ్జ్వల్యము:—

మ. సిరసోమాన్వయదుగ్ధవార్ధి జనియించె న్వేంకటాద్రీంద్రభూ
వరచంద్రుండు తదీయసోదరి రమావామాక్షి లక్కాంబయై
పరఁగెం దద్వనితాశిరోమణికి నోబళ్లొణిపాలేంద్రు శ్రీ
నరసింహాధిపుఁడై జనించె మరుఁ డౌన్నత్యంబు దీపింపఁగన్.

ఔదార్యము:—

సీ. అల బలీంద్రునిచేత నడుగు వెట్టఁగ నేర్చి
ధారాధరముచేత నీరువోసి
కాసీనుచేఁ గంచుకముఁ బూనఁగా నేర్చి
యెలమి దధీచిచే నెముక బలిసి
క్షీరాంబురాశిద్రచ్చినవెన్న నీడేరి
నైలింపగవి చన్నుపాలఁ బెరిగి
కల్పపాదపఫలోత్కరములఁ జవి గాంచి
వనజారినెమ్మేన ననఁగి పెనఁగి

తే. ధరణిఁ బ్రోదివహించిన దానకన్య
సకలయాచకబాంధవు ల్సన్నుతింప
నీకరగ్రహణావాప్తి నెఱసె నౌర
సరసగుణహార యోబయనరసధీర. 116

తేజస్వితః—

సీ. బహుత రాశాభ్రాంతి బయలు వ్రాఁకక యున్నఁ
గువలయద్వేషంబు గోరకున్న
మీఁటి తమ్ములవిరిపోటు సేయక యున్న
వారుణీసక్తికిఁ బాఱి కున్న

జగతి నందఱకును బగ లొనర్పక యున్న
దోషాభిభూతుఁడై తొలఁగ కున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి సేకొన కున్న
సవసుల నింకింపఁజాల కున్న
తే. సాటి యగు విశ్వవినుతశశ్వత్ప్రతాప
వైభవధ్వస్తదుర్వారవైరవీరుఁ
డైన యోబయనరసింహు నమితభువన
భవనభృతతేజమున కబ్జబాంధవుండు. 117

ధార్మికత్వము:—

చ. పలుకుట సత్యవాసన కపాతవిరోధిజయోత్సవంబు దా
నలసుయశోధనంబుకొఱ కంబుధివేష్టితభూపరిగ్రహం
బలరు నగణ్యపుణ్యచరితాచరణంబున కాత్మజీవనం
బల సుజనావనంబుకొఱ కౌర నృసింహనృపాలమౌళికిన్. 118

వైదగ్ధ్యము:—

సీ. వనజారి కళలచేఁ దనివి నొందించిన
నిల ఖేచరుఁడు ప్రాణ మిత్తు ననిన
వనదంబు తనదుజీవన మెల్ల నొసఁగిన
నెమ్మేను శిబి కోసికొమ్మటన్న
నీగి ప్రాణేసొమ్ము లిచ్చిన సురమణి
మిన్నంది తలఁపులో మెలఁగుచున్నఁ
జేరి పాదము బలి శిరసావహించినఁ
బాథోధి దా నెంత భంగపడిన
తే. వారి నెవ్వారిఁ గా దని వసుధ నౌర
నిక్కముగఁ గీర్తికామిని నీకుఁ దక్కె

సీదువై దగ్ధ్యగుణము వర్ణింపఁదరమె
నరసుతాటోప తోరగంటి నరసభూప. 119

క. అనయము నాయకసుగుణము
లనేకములు గలవు; వాని నతివిస్తరభీ
తి నిరూపింపఁగ లేనిఁక
ననుపమనేతృస్వీరూప మభివర్ణింతున్. 120

నాయకస్వీరూపము

క. కీర్తిప్రతాపసుభగుం
డార్తావనుఁ డఖిలగుణగణాఢ్యుఁడు బాహా
వర్తితభూభరుఁ డైన పరి
కీర్తితుఁ డగు భర్త కావ్యగీతప్రియుఁడై. 121

కీర్తిప్రతాపసుభగత్వము:—

మ. ఆరినిర్భేదనధుర్య! యోబయనృసింహా! సింహసత్వాఢ్య! నీ
వరసతీకీర్తిమరాళబాలిక భవద్వీర్యిష్ణుశౌర్యప్రభా
భరితారణ్యాముఖాగ్రయై పరఁగుచుం బాల్మీరు నేకంబుగా
ధరఁ గావించు సమస్తవిస్మయకళాదానప్రవీణోన్నతిన్. 122

ఆర్తావనత్వము:—

మ. ఒకప్రహ్లాదుని నార్తిఁ గాచితి-మదీయోత్సేక మేకావన
ప్రకటం బౌనె యటంచుఁదాబహుతరా ర్తప్రాణపారాయణో
త్సుకత న్నీ్రినరసింహుఁ డుర్వి నరసత్రోణిశుఁ డైపుట్టఁగా
కొకభూపాలున కిట్టి యార్తభరణోద్యోగంబు వాటిల్లునే.

గుణాఢ్యత్వము:—

చ. అరయఁ బయోధి పాత్రమును నంజనశైలము కజ్జలంబుఁ ద
త్సురతరుశాఖలేఖిని వసుంధర పత్త్రముఁ జేసి వేడ్కతోఁ

గెరలి విరించి గేహిని లిఖించినఁ బారము వొంద దార! మా
నరసన్నపాలమౌళిసుజన స్తుతసద్గుణసంప్రదాయముల్. 124

భూభరణము:—

చ. విపులఘణాసహస్రమున వీఁక ధరింపఁగలేని మేదిని
న్నిపుణత బాహుపీఠమున నిల్పె నృసింహుఁడటంచుఁబన్న గా
ధిపతి నిరంతరాద్భుతమతిం దల లూఁచ జరావిపాండురుం
డెపుడుఁ బురాణభోగి యని యెస్నుదు రా భుజగేంద్ర
నందనున్. 125

కావ్యగీతప్రియత్వము:—

మ. నరసింహుం డతిధీరవీరరససన్నాహంబు వాటించియుం
గరుణాకోమలుఁ డైరమావిమలశ్యంగారార్ద్రుఁడై పొల్చుచా
తురి సాహిత్యజమస్మకర్మకఠినోద్యోగాదృతుం డయ్యు నీ
నరసింహేంద్రుఁ డనూనగానరససంధానప్రియుండెంతయున్. 126

మ. అమరక్ష్మాధరధీర! ధీరచితకార్యారంభ! రంభాసమ
ప్రమదాభవ్యమనోనురాగఘటనాపాంచాల! పాంచాలగౌ
రీముఖోర్వీసుతశౌర్య! శౌర్యవనలీలాలోల! లోలాభవ
ద్రమణీయాగమధర్మ! ధర్మతనయప్రఖ్యాతసత్యవ్రతా! 127

క. కుటిలారిభయదధాటీ
పటుపటిహాస్ఫమన్ని నాదపరిపాటితది
క్కటపటుల! చటుల మేథా
పటిమపరాభూతభూతపతిమణిహారా! 128

మాలిని. అలఘునయవిహారా! హారనీహారతారా!
హాలధరరుచిధారా! హారకీర్తిప్రచారా!

జలధివరగభీరా! జైత్రకాష్ఠేయథారా!
లలితగుణవిచారా! లక్ష్మమాంబాకుమారా! 129

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతా
లంకారనిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపథనరచనాధురం
ధర ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్రతిమ్మ
రాజపౌత్ర సకలభాషావిశేషనిరుపమావధానశారదా
మూర్తిమూర్తి ప్రణీతం బైనకావ్యాలంకారసంగ్రహం
బను మహాప్రబంధంబునందు నుపోద్ఘాతప్రకరణంబును
నాయకగుణవర్ణనంబును నాయకస్వరూపకథనంబు నన్నది
ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము

ద్వితీయాశ్వాసము

క. శ్రీరాజితసదన! కలా
ధార! నిరంతరతరార్థిదారిద్ర్యహరా!
నారాయణచరణార్చన!
నారీజనతారతీశ !నరసాధీశా! 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యములనెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిభక్తుల నొనరింతుఁ బద్యవితతి
నిచట; నాయకభేదంబు లెట్టు లనిన. 2

క. ధీరోదాత్తప్రముఖులు
ధీరోద్ధతధీరశాంతధీరలలితు లీ
ధారుణి నలువురు నాయకు;
లారయఁ దల్లక్షణంబు లభివర్ణింతున్. 3

శా. ధీరాత్తుం డవికత్థనుండు గరుణోద్వేలుండు సత్త్వాఢ్యుఁ డా
ధీరోదాత్తుఁడు; శౌర్యదర్పకుహనాధీనుండు ధీరోద్ధతుం;
డారూఢి న్నమధీప్రసన్నుఁడు ద్విజుం డౌధీరశాంతుండఁ;వై
రిం బోలినభోగి ధీరలలితుం డై పొల్చు నిశ్చింతతన్ 4

ధీరోదాత్తుఁడు:—

సీ. చలిచీమనేనియుఁ జూఁ ద్రొక్కఁగాఁజాలఁ
డేరీతి గెల్చెనో వైరివరులఁ
గల నైన నిజవర్ణనలు సేయ వినఁ జాలఁ
డెట్లుందుకొనియెనో కృతిచయంబు
చెలు వొందు నాకారచేష్ట లెయ్యెడఁ గానఁ
డెట్లు నవ్వునో యాత్మహితులతోడఁ
బరుషోక్తిరంబులు వలుకఁ డెక్కాలంబు
నెట్లు భర్జించెనో హీనమతులఁ

తే. బరులఁ జేపట్టఁ డెలమిఁ జేపట్టి విడువఁ
డలయఁ డేమఱఁ డరినైన నవగుణంబు
లెన్నఁ డోబయనరసధాత్రీశతిలక
మరయ నరలోకభాగధేయంబు గాదె. 5

ధీరోద్ధతుఁడు:

మ. బలవద్వైరిభిదానుదాభిరతమై భవ్యప్రతాపోజ్జ్వల
జ్వలనజ్వాలజటాలమై రణభయవ్యాసక్తతత్తన్నో
జలజాంధంకరణప్రగల్భకుహనాసంపాదియై పొల్చుఁ దా
నిల ధీరోద్ధతవృత్తియై నరసధాత్రీశోగ్రఖడ్గం బనిన్. 6

ధీరశాంతుఁడు:—

చ. ఖినకులధుర్యుఁడైన నరసేంద్రునిచేతఁ బ్రతిష్ఠితంబులౌ
ననఘుమహాగ్రహారములయందలిభూసురకోటి మేటియై
ఘనతరశాఖిలం జెలఁగి కాంతశుకక్రమమై మెలంగునం
యనిమిషభూజవాటిక్రియ నాత్తశుచిప్రసవాభిరామమై.

ధీరలలితుఁడు:—

ఉ. కుంతల గౌళ చోళ కురు ఘూర్జర హూణ శకాది మేదినీ
కాంతులు సంతతంబు నిజగాఢబలశ్రుతిమాత్ర భీతులై
యింతుల రత్నహారముల నెల్ల ధనంబుల నిచ్చి కొల్వ ని
శ్చింతతఁ దాల్చునోబయన్యసింహుఁడుభోగకళాప్రవీణుఁడై.

తే. మఱియు శృంగారలీలాసమగ్రయోగ్య
తానిశవిచక్షణులు దక్షిణానుకూల
ధృష్టశఠు లనఁ గాంతు లభీష్టమతులు
గలరు; తల్లక్షణంబులు దెలిపిపఱతు. 9

చ. చెలఁగు బహుప్రియాపదృశశీలుఁడు దక్షిణుఁ; డొక్కకాంత
కే, వలచి గుణాభిరాముఁ డగువాఁ డనుకూలుఁడు; సాప
రాధుఁడై, యలుకనివాఁడు ధృష్టుఁడు; ప్రియాశయ
మాత్రనివేద్యవిప్రియుఁ, డలశఠుఁ డండ్రు; వీరల కుదాహా
రణంబులు నిర్ణయించెదన్. 10

దక్షిణుఁడు:—

ఉ. సాగరమేఖలాసతికిఁ జారుభుజాపరిరంభ మిచ్చు; వా
ణీగగనావలగ్నకును నేర్పు మెయి న్మోగ మిచ్చు; వీరల
క్ష్మీగజరాజగామిని కమేయభుజాంతర మిచ్చె సంతత
త్యాగినృసింహభూవిభుఁడె దక్షిణనాయకుఁ డెన్నిభంగులన్.

అనుకూలుఁడు:—

చ. కనకము లంబరంబులును గ్రామము లుజ్జ్వలదివ్యరత్నమం
డనములు వాజివారణపుటల్పనసారసుగంధసారము
ల్దనివి దలిర్ప వేఁడినకొలంది నొసంగుచు నోబభూపనం

దనుఁడగు నారసింహుఁ డిల దానరమాప్రియుఁడయ్యె
నెంతయున్. 12

ధృష్టుఁడు:—

చ. ఉరమున నున్నకుంకుమమదజ్జ్వలరోషకషాయవీక్షణ
స్ఫురదరుణాంశుపుంజ మని బొంకితి; కన్నవకెంపుభాగ్యబం
ధురసహజారుణత్వ మని నూల్కొన నాడితి; వెట్లు దాఁచెదీ
పరిమళవాసనాలహరిపర్వెడు మేను నృసింహభూవరా! 13

శఠుఁడు:—

చ. కనుఁగవఁ బాఱఁజూచెదవు గాని మనంబునఁ జూడ; వుక్తులం
దనిపెదుగాని భావమునఁ దన్ప వొకప్పుడు; నీప్రవీణత
ల్వనుపడ వింక నీసటలు బచ్చెనచేతలు చాలుఁ జాలు నఁ
జెనకకు కీర్తికాంతయె నృసింహ! ప్రియాంగననీ కెఱుంగుదున్.

క. ప్రకటీకృతు లగు నీనా
యకులకు విటపీఠమర్ద లనఁ జేటవిదూ
షకు లనఁ గలరు ప్రియాకే
లికలాసంఘటనపటిమలీలాచార్యుల్. 15

చ. వసుమతి నేకవిద్య గలవాఁడు విటుం డనఁ బొల్చు;నాయకో
ల్లసనముకన్నఁగొంతగుణలక్షణహీనుఁడు పీఠమర్దకుం;
డసదృశబాలికాసుఘటనాదిరహస్యవిదుండు చేటకుం;
డెసఁగ నజస్రహాస్యరసహేతువువాఁడు విదూషకుం డిలన్.

నాయికలు—;

క. ఈమతమున స్వీయాన్యా
సామాన్య లనంగఁ గలరు సతు; లందుఁ ద్రపా

సామగ్రిశీలార్జవ
కోమలకమనీయ స్వీయగుణములఁ జెలఁగుఁ. 17

క. అన్య యనఁగ ననోన్యోధ్ధయుఁ
గన్యయు; సామాన్య యనఁగ గణికామణి; యీ
మాన్యుల కుదాహరణము
నన్యాదృశవిశదఫణితి నాపాదింతుఁ. 18

స్వీయ:—

చ. అమృతమువంటి సద్గుణము నంచితచంద్రకలావిలాసభా
వము శివగోత్రభూతియు నవారణఁదాల్చియశఃపురంధ్రిదా
గమలవనీహితాన్వయశిఖామణియైన నృసింహమేదినీ
రమణున కేకపత్ని యన రంజిలు లోకములెల్ల మెచ్చఁగఁ.

అన్యోధ్ధ:—

సీ. పారసీకక్షమాపతులచో ప్పడఁగించి
నేర్పు మీఱఁగ మోహనిద్రపుచ్చి
యవనసేనాధినాయకులదోఃస్తంభసం
భరితప్రతాపదీపంబు లడఁచి
యభిభూతఖానమల్లాఖవిష్కృతాయశో
ధ్వాంతసంతతి కాత్మ సంతసిల్లి
సమదముష్కరతురుష్క ప్రాప్తసీమల
నడుగు మోవఁగనీక యరుగుదెంచి

తే. ప్రాజ్యసామ్రాజ్య యగు వారిరాజ్యలక్ష్మి
కదనసంకేతమున జారకాంత యగుచు
నంచితస్ఫూర్తి నిన్ను వరించె నౌర!
వైరిగజసింహ! మౌబయనారసింహ! 20

కన్య:—

శా. ఆజానేయమునెక్కి యొంబయన్నసింహస్వామి వాహ్యాళికా
నోజం గాంచనసౌధవీథికఁ దదీయోల్లాసమున్ జూచి మా
తేజోవిభ్రమధన్యకన్య మదనార్తిం జెంది ప్రాసాదపా
లీజాగ్రస్థనిపుత్రికానియతిఁ దాల్చెం దద్గతస్వాంతయై. 21

సామాన్య:—

క. ఏరీతివారు చెందిన
నారీతిఁ దదీయరాగ మందెడినారా!
వారాంగన యది సాఁకొ
ఠ్కారపుఁబటికేంపుజొమ్ముగాఁబోలుఁ జుమీ. 22

క. ఈమగువల కాద్యకు ము
గ్ధామధ్యాప్రౌఢ లనఁగఁ దగు నవ్యవయో
వ్యామిశ్రితయోగ్యము లగు
నామములు; తదీయలక్షణము లేర్పఱుతున్. 23

చ. నవనవకామయౌవనసనాథయు నల్పరతంబు గల్గు న
య్యువిదయె ముగ్ధ;మధ్య సదృశోదితయౌవనకామయైరతాం
తవివశయౌ లతాంగి; సతతప్రథితోల్బణకామయౌవనో
ద్భవయురతాదిమోహమునుదాల్చుతలోదరి ప్రౌఢదానగున్.

ముగ్ధ:—

శా. ఆలాపంబున కుత్తరం బొసఁగ; దాయాసంబునంగాని తా
నాలోకింపదు; పాటలాధరమరందాస్వాదసమ్మర్దముం
దాళం జాలదు; కౌఁగి లీయదు; తనూతాపంబు చల్లాఱఁగా
నే లజ్జావతి తద్రతంబు దయితాభీష్టంబు గాకుండునే. 25

మధ్య:—

ఉ. మానితవై ఖరిన్నణితమంత్రములం గబరీవినిర్గళ
త్సూనములం బ్రసూనశరశూరునిపూజ లొనర్చి తా రతి
స్నానిని యొప్పె నప్పు డసమానమనోఽంబుజపీథి నాతనిన్
ధ్యానము సేయుకైవడి రతాంతనితాంతనిమీలితాక్షియై.

ప్రౌఢ:—

మ. నటదుత్తుంగపయోధరంబు జితమందాక్షక్రియోదార మ
స్ఫుటవాగంకుర మట్టికోణనివసత్పుష్పేషుదర్పంబు సం
ఘటితాలింగనవామనీకృతకుచాగ్రప్రౌఢరోమాంచమై
విటుఁజొక్కించెఁ బ్రఫుల్లపద్మనయనావీడాయితం బెంతయున్.

క. ధీర యధీరయు ధీరా
ధీరయు నగు నందు మధ్య; ధీరాధీరా
ధీరాధీరాహ్వాయముల
ధారుణిఁ బ్రౌఢయుఁ జెలంగుఁ దల్లక్షణముల్. 28

తే. తప్పుగల భర్తమ్రోల సోత్ప్రాసిసఘణితిఁ
గేరడము లాడు సతి మధ్యధీర; సాశ్రు
పరుషవచన యధీర; సబాష్పకుటిల
హారివచన ధీరాధీర యనఁగఁ జెలఁగు. 29

తే. కాంతుఁ డపరాధియైన నాకారగుప్తిఁ
బరఁగి రతివేళ నలయించుఁ బ్రౌఢధీర;
తాడనోగ్ర యధీర; యుదగ్రకుటిల
ఘణితి యుభయాఖ్య; వీరి నేర్పఱుతు వరుస. 30

మధ్యధీర:—

ఉ. మోమున ఘర్మశీకరసమూహము గానఁగ నయ్యె నిప్పు డా
రామవిహారకేలిని భరంపడినాఁడవొ నన్నుఁ బాసి యీ
రే మదనాస్త్రఘాతముల వ్రేగితొ నీయుర మెల్లఁ దద్వ్రణ
స్తోమము సోఁకి యున్న యది చొప్పడఁ గాంత! యెఱుంగఁ జెప్పుమా

మధ్యాధీర:— [మా.

శా. చాలుం జాలుఁ బిసాళినేఁతలు పదాబ్జాతంబుపై మాటికిఁ
వ్రాలంబోకు భవత్ప్రియానఖవిమిశ్రంబైన నీవక్షమీ
నీలస్థాపితమట్టిమం బొరసిన న్వోధించు లే లెమ్ము; నీ
బాలాసంగమసౌఖ్యవై భవము సూప న్వచ్చితే యిచ్చట.

మధ్యధీరాధీర:—

చ. పలుకవటంచు నేమిటికి బొమలఁ బెట్టెదు, కాంత! నీపయిం
దెలియగఁ దప్పు లేమికిని నిన్ననఁజాలక యూరకుండినం
బలుమఱు సాపరాధుగతిఁ బల్కెద వెన్నఁడు దప్పు నీయెడం
గలుగునె?యంచు నించెఁ దెలిగన్నులనీరులతాంగియంతటన్.

ప్రౌఢధీర:—

చ. హితమతి ధూర్తభర్త కెదురేగెడు నేర్పున నేకపీఠసం
గతి హరియించి పల్కుటయుఁ గ్రక్కున నెచ్చెలికూడిగంబులం
జతురత నేర్పుచందమున జాఱఁగఁ ద్రోచి యతిప్రగల్భయౌ
సతియుపచారగౌరవము సల్పెడునట్లు వహించుఁ గోపమున్.

ప్రౌఢాధీర:—

చ. వరునిఁ గృతాపరాధుని నవారణవారణయాస యీసునం
గెరలి భుజాగుణంబున బిగించి వతంసితసారసంబునం

గరము దమింపఁగాఁ దొడఁగెఁ గాంతునిసాంత్వనశీతలోక్తులాం
తరనిజకోపత ప్తస్మృతథారకకారణవారిథారగాఁ. 35

ప్రౌఢధీరాధీర:—

చ. బొమముడిపాటు జంకెనయుఁబూని పురంధ్రిలుసాపరాధులౌ
రమణులు వేడుకొన్న ననురాగము దాల్పుదు రట్లు గాదు మ
త్క్రిమ మపరాధలేశమును దాల్పనినీ విపు డెంతమ్రొక్కినం
దెమలదుశాంతిఁ బొందదు మదీయమనంబికఁజాలుఁబ్రార్థనల్.

క. థారుణి మధ్యయుఁ బ్రౌఢయుఁ
ధీరాధీరాదిభేదదీపితలై వే
ర్వేరన్ జ్యేష్ఠ కనిష్ఠయు
నై రంజిల ద్వాదశాఖ్య లగుదురు వరుస. 37

క. కావున స్వీయ త్రయోదశ
భావంబు వహించు; నన్య పరఁగు ద్వివిధయై;
యీవారాంగన యేకవి
థావహ; య ట్లైన్నఁగాఁ బదాఱ్వీరు సుదతుల్. 38

తే. మఱియు శృంగారశంభుసంభావితాష్ట
తనువు లన నీమృగాక్షులు వినుతిఁ గాంతు
రష్టవిధ భేదముల; వీరియాహ్వాయములు
లక్షణము లేర్పరించెద లలితఫణితి. 39

సీ. వరుఁడు గైవసమైన వనిత స్వాధీనభ
ర్తృక; ప్రియాగమవేళ గృహముఁ దనువు
సవరించునింతి వాసకసజ్జ; పతిరాక
తడవుండ నుత్కంఠఁ దాల్చునింతి

విరహోత్క! సంకేత మరసి నాథుఁడు లేమి
వెస నార్తయా కాంత విప్రలబ్ధ;
విభుఁ డన్యసతిఁ జెంది వేకువ రాఁ గుందు
నబల ఖండిత; యల్క నధిపుఁ దెగడి
తే. యనుశయముఁ జెందు సతి కలహాంతరిత; ని
జేశుఁడు విదేశగతుఁడైన గృశతఁ దాల్చు
నతివ ప్రోషితపతిక; కాంతాభిసరణ
శీల యభిసారికాఖ్యయై చెలువు మెఱయు. 40

క. ఈరీతిఁ జెలఁగు నతిశ్యం
గారకలాకలితనాయికామణులకు వే
ర్వేర నుదాహరణంబులు
భూరిమధురవచనరచనముల నేర్పఱుతున్. 41

స్వాధీనపతిక:—

ఉ. శ్రీనిధి యోబభూవరున్నసింహుఁడు కైవస మై చెలంగఁగా
భూనుతవై భవస్ఫురణఁ బొల్చు యశోజలజాక్షి నిత్యస
మ్మానితశీలయై ధవుని మన్నన నొదల యెక్కినట్టి వై
మానికవాహిని న్నగు నమందనిజాతిశయంబుఁ బేర్కికిన్. 42

వాసకసజ్జిక:—

చ. యవనచమూసమూహాముల నాజి జయించి యుద్ధగ్రదిగ్జయో
త్సవవిభవాభిరాముఁడయి సారెకు నోబయనారసింహభూ
ధవుఁ డరుదెంచు లగ్నమునఁ దత్పరలక్ష్మివిభూషితోల్లస
ద్భవనవిశేషయై మృగమదద్రవవాసనఁ దాల్చు నిచ్చలున్.

విరహోత్కంఠిత:—

ఉ. నెచ్చెలు లీనృసింహధరణీవరుఁ దెచ్చెద మంచుఁ బోయి రా;
రిచ్చట నీవునుం గరుణ యించుక లే కలగంపగుంపులన్
గ్రుచ్చెద వేల మత్ప్రియునిఁ గూర్పుము మన్మథనీకుమద్విభుం
దెచ్చుటకై యొసంగెద మదీయకటాక్షములన్జయాస్త్రముల్.

విప్రలబ్ధ:—

చ. ఎనయఁగ నీనివాసమున కే నరుదెంచెద నంచు నాపయిం
గనుఁగొన నిక్కపుం బ్రియము గల్గినవాఁడునుబోలెఁ బల్కి
యీ,మనికికి రాక తక్కినను మానెడుఁగాక; మదీయదృష్టికిం
బనుపడి మ్రోల నున్నగతి మాయలు సేయఁగ నేలభర్తకున్.

ఖండిత:—

చ. నృపులకు నెల్ల వారల భరించుట యోగ్యము గాన నేఁటిరే
యపరిమితోత్సనంబునఁ బ్రియాసదనంబుల కేఁగి యేఁగి యీ
నెపమున మద్గృహంబునకు నీ వరుదేరఁ బ్రభాత మయ్యెఁ గా;
కిపుడు నృసింహ! నీపయి నొకించుక వంచన లే దెఱుంగుదున్.

కలహాంతరిత:—

ఉ. ఆనఁగరాని కోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో
మానదురా గ్రహగ్రహము మానుపలేకపు డెందుఁబోయెనో
యీాననవింటిదంట యిపు డేఁపఁ దొడంగె భవిష్యదర్థము
ల్లానని నామనంబునకుఁ గావలె నిట్టి విషాదవేదనల్. 47

ప్రోషితభర్తృక:—

చ. చిరయశ! యోబభూవరునృసింహ! భవద్రిపుభామ కాన నాం
తరమున కేఁగి యందు నిజనాథునిఁ గానక మన్మథార్తయై

వరుని సరోజపత్రమున వ్రాయునెడం గరము లెమర్పఁగా
నరయ నిజాంగకంబె పగయయ్యెనటంచుఁదలంచుదైవమున్.

అభిసారిక:—

ఉ. నాతిమదిం బ్రియాభిసరణం బొనరింపఁ దలంచె దీవు; చం
ద్రాతపసాంద్రదీధితు లజాండకటాహము నిండఁ బర్వఁగా
నీతలఁ పెట్లు గూడు రమణీ! వలెనే నొకవన్నెఁగాఁగ ము
క్తాతతులుం బ్రసూనములుదాల్పుమలందుముగంధసారమున్.

క. ఈయెనిమిది భేదంబులఁ
బ్రేయసులు పదాఱ్వురుం బ్రభిన్నాత్మికలై
యాయతగతి నిల నూటిరు
వై యెనిమిది భేదములను వఱలుదు రెలమిన్. 50

క. ఇల నీసంఖ్యలఁ దగు సతు
లల యుత్తమమధ్యమాధమాభిఖ్యలఁ జె
న్నలరఁగ మున్నూ రెనుబది
నలువురు నాయిక లటంద్రు నవరసరసికుల్. 51

కావ్యస్వరూపము

తే. ఇంకఁ గావ్యస్వరూపంబు నేర్పరింతు
విగతదోషంబులును గుణాన్వితము లధిక
లసదలంకారభావోపలక్షితములు
నైన శబ్దార్థములు కావ్య మనఁ జెలంగు. 52

క. తను వగు శబ్దార్థంబులు
ధ్వని జీవ మలంక్రియావితానము సొమ్ముల్
తనరుగుణంబులు గుణములు
ఘనవృత్తులు వృత్తు లౌర! కావ్యేందిరకున్. 53

తే. అందు వాచకలక్షకవ్యంజకంబు
లనఁగ శబ్దప్రపంచంబు వినుతి కెక్కుఁ;
ద్రివిధమై యర్థజాతంబు తేజరిల్లు
నవని వాచ్యంబు లక్ష్యంబు వ్యంగ్య మనఁగ. 54

తే. శబ్దవృత్తులు నభిధ లక్షణ యనంగ
వ్యంజన యనంగఁ బెనుపొందు; నందు నభిధ
సతతసంకేతితార్థగోచరసుశబ్ద
ధామమై యోగరూఢిభేదములఁ జెలఁగు. 55

యోగమూలాభిధ:—

చ. అలఘుబలాభిరామముఁ డగు నౌబళరాజన్యసింహామేదినీ
తలబలవైరిదానజలధారల నిచ్చలుఁ దేలి తేలి త
ద్గళితవిరోధిశోణితనదమ్ములఁ గూడి కూడి యా
జలధులు వాహినీశులనఁ జాలఁజెలంగుఁ బయోనిధానముల్.

రూఢిమూలాభిధ:—

క. కులమణియై బలవద్రిపు
కులగిరికులిశంబునై యకుంఠితధర్మా
కలనకలాలాలసుఁ డయి
వెలయు న్నరసింహావిభుఁడు విశ్వోన్నతుఁడై. 57

తే. ఇంక లక్షణ వివరింతు; నిందు గౌణ
వృత్తి యు నభిన్నమై పొల్చు నెట్లనన్న
శోణిసుముఁ డగ్ని యనునెడ శుచిగుణంబు
వాచ్యవిభవాభిభావియై వఱలుకతన. 58

క. బంధుర యగు లక్షణ సం
బంధానుపపత్తిమూలభావన: నది సం

బంధనిబంధన సామ్యని
బంధన యని రెండు గతులఁ బరఁగుచు నుండున్. 59

తే. అందు జహదభిధేయయు నజహదర్థ
యనఁగ సంబంధలక్షణ యలరు; సామ్య
గుణనిబంధన తాను ద్వైగుణ్య మందు
జగతి సారోప సాధ్యవసాయ యనఁగ. 60

సీ. అల'గంగలో ఘోష' మను నెడ గంగాప
దంబు సంబంధియౌ తటముఁదెలుప
సంబంధలక్షణ జహదర్థ యగు నందు;
'మంచె మ్రోసె' నటన్న మంచగతులు
దోఁచుఁ; 'గోదండపఙ్క్తులు వచ్చె' నన విండ్లు
నమరు యోధులు దోఁప నజహదర్థ
'యవనిపాలుఁడు సింహ' మనువేళ సదృశతా
గుణసిద్ధిసామ్యలక్షణ చెలంగు;

తే. నందు నుపమాన ముపమేయ మప్రభిన్న
మైన సారోప; యుపమాన మగదితోప
మేయమై యున్న సాధ్యవసాయ; యిట్టి
లక్షణల కన్నిటి కొనర్తు లక్ష్యములను. 61

జహల్లక్షణ:—

చ. అగణితశౌర్యధైర్యవిభవాన్విత! యోబయనారసింహ! నీ
గగనచరామరాగశిబికర్ణజయోన్నతదానలక్ష్మికిఁ
జగములు సంతసిల్లెఁ; నతిసాంద్రభవజ్జయభేరిభాంకృతి
ద్విగుణితసైన్యఘోషముల వే వడఁకెన్రిపుపట్టణావళుల్.

అజహల్లక్షణము:—

క. అసమరణరంగమున నీ
యసినటి నటియింపఁ గరుల హరుల న్నిరులఁ
వెస నొసఁగు నౌర యెంతటి
రసికుఁడు నీవైరి యోబరాజన్యసింహా. 63

సారోపలక్షణము:—

మ. అమరద్వీపవతీర్ణురాంతరములం దాకూషి నీలాంబుపూ
రము సూర్యాత్మజఁగాఁ దలంపుదురసారప్రౌఢిమైఁ గొందలు
ద్యమతేజోఽధిక! నారసింహ! భవదుద్యత్కీర్తినిర్ధూతసం
భ్రమయౌ గంగయకీర్తి దాల్చెనని నే భావింతుఁ జిత్తంబునన్. 64

సాధ్యవసాయలక్షణము:—

క. నిరతబుధప్రహ్లాదా
దరకరుఁడు హిరణ్యకశిపు దానోన్నతుఁడై
ధరఁ బోచిరాజవంశ
స్థిరరత్నస్తంభమున నృసింహుఁడు పుట్టెన్. 65

క. సంగతములగు పదార్థము
లం గల వాక్యార్థమున కలంకారంబై
రం గగు నర్థాంతర మర
యం గావ్యములందు వ్యంజనాఖ్యఁ జెలంగున్. 66

క. ప్రకృతోపపన్న కభిధకుఁ
బ్రకృతానుపపత్తిగోచరకు లక్షణకున్
బ్రకటితవిభేద వ్యంజన
ప్రకృతాప్రకృతోపపత్తిఁ బరఁగెడుకతనన్. 67

ఆ. జగతి నదియు శబ్దశక్తిమూలంబును
నర్థశక్తిమూల మరయ నుభయ
శక్తిమూల మనఁగ సన్నుతిఁ గాంచుఁ; ద
దీయలక్ష్యములను జేటపఱుతు. 68

శబ్దశక్తిమూలవ్యంజన:—

క. ఘనత నృసింహాఁనికరమునఁ
దనరెడు నసి నిజసమగ్రధారాగ్రనివ
జ్జనతత్పరు లగు నరులకు
ననిమిషభావం బొనర్చు ననవరతంబున్. 69

అర్థశక్తిమూలవ్యంజన:—

చ. అలఘుపరాక్రమక్రమసమగ్రభుజాగ్ర! నృసింహభూప! నీ
విలసదనూనదానగుణవిభ్రమ మెంతయుఁ నాలకించి తా
వెలవెలఁబాఱె మేఘు మరవిందవిరోధియుఁ గందువాఱె నా
కులపడుఁ గల్పశాఖి తృణకోటి గ్రసించె నమర్త్యధేనువున్.

ఉభయశక్తిమూలవ్యంజన:—

క. అరిదరకరుఁడై సుమనో
వరభరణధురీణుఁడై యవారితలక్ష్మీ
స్థిరవాసభాసురుండై
నరసింహుఁడు వొల్చుఁ ద్రిభువనస్తుతమహిమన్. 71

తే. మఱియు రచనాశ్రయంబులై మధురరసని
వేశయోగ్యత వృత్తులు కైశికియును
నారభటియును సాత్వతి భారతియును
నాగఁ బొగడొందుఁ దల్లక్షణము లొనర్తు. 72

మ. చెలఁగుం గైశికి కోమలార్థరచనాశ్రీ; నుద్ధతార్థక్రమా
చలితాడంబరమూర్తి యారభటి; యీషత్కోమలార్థక్రమం
శ్చలయాసాత్వతి;పొల్చు భారతియు నీషత్కోమలార్థక్రమం
బుల; నీవృత్తులకు న్యథోచితరసస్ఫూర్తి న్నిరూపించెదన్.

తే. కైశికి చెలంగు శృంగారకరుణలందు;
నారభటి రౌద్రబీభత్సహారిణి యగు;
నలరు భారతి హాస్యశాంతాద్భుతములఁ;
నమరు సాత్వతి వీరభయానకముల. 74

కైశికి:—

ఉ. తిన్ననిమేను గన్నుఁగవ తేటలుఁ దేనియ లొల్కుమాటలున్
సన్నపుఁగౌనుఁ గుందనపుఁజాయలుఁ దేటు మెటుంగుఁ జెక్కులుం
గ్రొన్నెలవంటినెన్నుదురు గుబ్బచనుంగవ తళ్కుఁజూపులున్
జన్నెసలారఁ గన్య నరసింహునిఁ జూచె విలాసధన్యయై.

ఆరభటి:—

మహాస్రగ్ధర. ప్రతిపక్షత్వాపవక్షఃఫలకవిదళన{ప్రౌఢగాఢప్రతాప
ప్రతిభాసం రంభగుంభ ప్రబలసుబల శుంభన్నృసింహో
గ్రరంహో,యుతమై కల్పాంతదృప్తద్విధ్యమణి ధగధగ
ప్రోద్యత్తజ్వాలజాల, ప్రతికూలప్రక్రమంబై పరఁగు నరస
భూపాలదోఃఖడ్గ మూజిన్. 76

భారతి:—

సీ. సీత్కృతి కెన యని నెగడిన సురదంతి
శిరము మధ్యేభిన్నతరము గాదె
సీత్కృతోఁ బ్రతి నెరసిన యిందుమం
డలము పదాఘఖండములు గాదె

నీకీర్తి నొరసిన కాకోదరస్వామి
తల సహస్రచ్ఛిదాకులము గాదె
నీకీర్తిఁ బోలఁ బూనిన ధవళాంభోజ
తతి శతధా దళితంబు గాదె
తే. యహహా! నీకీర్తి కవనిలో నమరకరియు
గిరియు నిందుండు గిందుండు నురగపతియు
గితియుఁ దెలిదామరలచాలు గీలు నెనయె?
యూబళేంద్రునినారసింహక్షితీంద్ర. 77

సాత్వతి:—

చ. ఉభయరగండ! తావకరణోగ్రజయానకము ల్గుభుల్గుభు
ల్గుభు లని మ్రోయఁగా భవదకుంఠితవీరభటు ల్వ్రిభుల్వ్రిభు
ల్వ్రిభు లని శత్రుభూపతులపైఁ జొరఁ బాఱునెడ న్వ్రిభు
ల్వ్రిభు, ల్వ్రిభు లని సంభ్రమింపుదురు వేడ్క నఖర్వసుపర్వ
భామినుల్. 78

తే. ఇంక రీతులు వివరింతు; వృత్తు లట్లు
సముచితార్థపదన్యాససౌష్ఠవములు
గాక సందర్భమాత్రసంగతము లైన
కతన రీతులు ప్రవృత్తిభిన్నతఁ జెలంగు. 79

తే. పరఁగు రీతులు కోమలప్రౌఢపదవి
స్థానవాసన; నందు వైదర్భి యనఁగ
గౌడి పాంచాలి యనఁ బొల్చుఁ; గ్రమముతోడ
వీనికిని లక్షణంబులు విస్తరింతు.

తే. అతిమృదులబంధయుత యనాయతసమాస
దనరు వైదర్భి; రూక్షబంధయును ఖరస

మాస యగు గౌడి; యుభయాత్మమహిమ గల్గి
యలరుఁ బాంచాలి; వీనిలక్ష్యము లొనర్తు.

వైదర్భి:—

శా. ఆలావణ్య మగణ్య మాగుణగణం బవ్యాజ మాతేజ ము
ద్వేలం బౌవినయం బమేయతర ధూవీర్యం బనిర్వాచ్య మా
యాలాపం బతిసత్య మావితరణం బాశాంతవిశ్రాంత మా
శీలం బాభవమూల మెన్నఁదరమే శ్రీనారసింహేంద్రునిన్.

గౌడి:—

శా. అంభోరాశిగభీర! యోబయనృసింహా! నీ రణోద్యత్తదో
స్స్తంభోత్తంభితజృంభితాసిలతికాసంరంభసంభావనా
దంభానర్గళదుర్గ దుర్గమమదోద్యద్దుష్టధృష్టారిరా
ట్కుంభచ్ఛుంభనిశుంభసంభ్రమహరస్ఫూర్తిన్విజృంభించురా

పాంచాలి:—

శా. ఆరూఢిం దప మాచరించెదవు చంద్రా! యల్లమందాకినీ
తీరక్షోణితటిన్మహానటజటాదీర్ఘాటవీవాటిలో
ప్రారబ్ధం బగు మేనియంకము హరింప న్నోఁడి యిం తేల? నీ
కారాధింపఁగ రాదె యోబయనృసింహాధ్యక్షసత్కీర్తులన్.

ఉ. పాక ముదీరితార్థపరిపాక మనం దగు; నందు గోస్తనీ
పాకము నారికేళఫలపాక మనఁ ద్వివిధంబు; గోస్తనీ
పాకము సంపృతార్థ పరిపాకనివేద్యము; నారికేళపా
కాకలనంబు గూఢ నిబిడార్థవిచార్యము; వీనిలక్ష్యముల్.

ద్రాక్షాపాకము:—

క. వాలికలై పెలిదమ్ములఁ
బోలికలై చందమామపులుఁగులకును దా

మేలికలైన నిరీక్షణ
మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్. 86

నారికేళపాకము:—

మ. వరభూషాదులపై మనం బిడక దృగ్వ్యాపార మెంతేఁ బర
స్పరసందర్శనాతిభిన్న మయి చూపట్టంగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హరిణీలోచన యాత్మయందు నరసింహా! నిన్నె భావించెరా.

క. కదిసి పదంబులు ముందటి
పదములతోఁ బరమమైత్రిఁ బరఁగి పరపదా
స్పద మన కుండినఁ గృతులం
దది శయ్యా; తదీయలక్ష్య మాపాదింతున్. 88

క. రతిపతివో చెలువున భా
రతిపతివో నుతగుణాభిరామత రామ
క్షితిపతివో ధర నోబ
క్షితిపతినరసింహ! శౌర్యజితనరసింహా. 89

కావ్యవిశేషములు

తే. ఇట్లు కావ్యస్వరూపంబు నేర్పరించి
యింకఁ గావ్యవిశేషము ల్వ్యాకరింతు
నటనపటుధూర్జటిజటాగ్రచటులసింధు
ఘుమఘుమారంభగంభీరగుంభనముల. 90

తే. వ్యంగ్యము ప్రధానమైనను నప్రధాన
మైన నస్ఫుటమైనఁ గావ్యము త్రిసంఖ్య
నమరు సుత్తమమధ్యమాధమత, ధ్వని గు
ణీకృతవ్యంగ్యమును జిత్రమై కడంగి. 91

ధ్వనిఃـــ

సీ. తల యెత్తుకొనఁగల్గెఁ గులమువారలలోనఁ
బదినూఅుశిరముల పాఁపఁజేసి;
కనుపమచ్ఛాయావిహార మందఁగఁ గల్గెఁ
జిమ్మచీఁకటిమ్రింగునెమ్మెకాని;
కమృతాబ్ధిలో నిద్ర యవధరింపఁగఁ గల్గె
వెలిదమ్మిపొక్కిటివేల్పుసామి;
కల మహానటజటావలభి నుండఁగఁ గల్గె
నెలకొన్న చల్లనివెలుఁగువాని;

తే. కవుర! భువనాతిశాయివైభవవిభూతిఁ
బూని జగదేకజేగీయమానుఁడైన
యోబభూపాలునరసింహుఁ డుర్వియందు
నవతరించి శుభస్ఫూర్తి నతిశయిల్ల. 92

తే. ఇందుఁ 'దలయెత్తుకొనఁగల్గె దందశూక
పతికి' నన నానరసింహభూపాలుఁ డుర్వి
తాల్చెనను వ్యంగ్య మాదియా ధ్వనులు దోఁపఁ
దనరు నుత్తమకావ్యమై ధ్వని యనంగ.

గుణీకృతవ్యంగ్యముఃـــ

క. కొలు వాస యొసఁగి సురగవి
వెలికిలఁబడుఁ; గల్పతరువు వేఁడిన మటి యా
కులపడి పండ్లిగిలించును;
నలువుగ నినుఁ బోలఁగలవె నరసింహన్నృపా. 94

క. 'నినుఁ బోలఁగలదె సురతరు'
వనునెడ లే దనెడి వ్యంగ్య మరయఁగ వచ్చుఁ

బు నతిక్రమించి మించమిఁ
దనరు న్ధ్వని నిది గుణీకృతవ్యంగ్యంబై. 95

క. చిత్రము శబ్దార్థోభయ
చిత్రములనఁ ద్రివిధగతులఁ జెలఁగు; నదియు సం
సూత్రితమగు ముందట నా
చిత్రాలంకారతతులు చెప్పెడిచోటిన్. 96

క. ద్వివిధం బగు ధ్వని కృతులం
దవిరళగతి లక్షణాభిధా యోజితమై
యవివక్షితవాచ్యంబును
వివక్షితాన్యపరవాచ్యవృత్తియు ననఁగన్. 97

క. చను నత్యంతతిరస్కృత
మన నర్థాంతరసమేత మవ ద్వివిధతఁ గై
కొని; యవివక్షితవాచ్యం
బినుమడి యగు వాక్యపదము లెనసిన నదియున్. 98

చ. ననుపుగ వీనిలక్ష్యములొనర్ప 'ధృతిం దిరుఁ' డన్న ధ్వన్యుఁడ
ధ్వని యభిభూతవాచ్యముగఁదత్ప్రథమంబు చెలంగు; 'యూ.
వను, ల్తనరఁగఁ గ్రొవ్వుమానుఁ'డనఁ దదన్యవనాళిని ద్రుంచు
నీతఁ డ, న్ధ్వని యితరార్థసంక్రమితవాచ్యము గాఁగ ద్వితీయ
మింపగున్. 99

తే. అరయ మఱియు వివక్షితాన్యపరవాచ్య
మవని లక్ష్యక్రమవ్యంగ్యమన నలక్షి
తక్రమవ్యంగ్య మన ద్వివిధంబు; వీని
లక్ష్యముల నేర్పరించెద లలితఫణితి. 100

తే. 'ఇతఁడు నరసింహుఁ'డనునెడ నిదియ వ్యంజ
కంబగుచు ధృష్టుఁడనెడు వ్యంగ్యమును వరుసఁ
దెలుప లక్ష్యక్రమవ్యంగ్య; మిల నలక్ష్య
క్రమవ్యంగ్య మి ట్లవేద్యక్రమంబు. 101

తే. అందు లక్ష్యక్రమవ్యంగ్య మమరు శబ్ద
శక్తిమూలం బనఁగ నర్థశక్తిమూల
మన నుభయశక్తిమూలంబు ననఁ ద్రిసంఖ్య
దాల్చు; వేర్వేఱు వీని భేదము లొనర్తు. 102

క. తనరారు వస్తురూపం
బనఁగ నలంకారరూప మనఁగ ద్వివిధమై
ఘనవాక్యపదగతత్వం
బున నాల్గగు శబ్దశక్తిమూలము ధరణిన్. 103

సీ. సమధికం బగు నర్థశక్తిమూలము స్వతఃప్రతిపన్నమును గవిప్రౌఢవచన
సిద్ధంబు సుకవినిబద్ధోక్తి సిద్ధంబు
ననఁ ద్రిరూపం బగు; నవియు వస్తు
కలితవస్తుధ్వని యల వస్తుభవదలం
కృతిమయధ్వని యలంకృతినిరూఢ
వస్తుధ్వని యలంకృతిస్తుతాలంకృతి
ధ్వని యన నాల్గు భేదములు వరుస

తే. నొక్కొకటి దాల్వ రవిసంఖ్య నొనరు నవియుఁ;
దనరుముప్పదియాఱై పదప్రబంధ
వాక్యగత భేదముల నిట్లు వఱిలు; నుభయ
శక్తిమూలంబు నేక మై జగతియందు. 104

క. నలువదియొక రూపంబులఁ
బొలుపగు నీరీతి భేదముల కాస్పదమై
యల సంలక్ష్యక్రమమున
నలరెడు వ్యంగ్యం బశేష మాపాదింతున్. 105

క. అసమనిభావాదులచే
రసధ్వని జనించువేళఁ గ్రమ మెఱదవమిఁ జెం
పొసఁగు నలక్ష్యక్రమమై
యెసఁగిన వ్యంగ్యంబు; దీని కిల భేదంబుల్. 106

క. పదవాక్యవర్ణరచనా
పదైకదేశములఁ గృతులఁ బరగుచు నౌరా!
యిది గూడ, నలువదే డగుఁ
బదిలముగ వివక్షితాన్యపరవాచ్య మిలన్. 107

క. మును పవివక్షితవాచ్యం
బునఁ గలిగిన నాల్గు భేదములు సివి గూడం
దనరుఁ గృతి జీవశుద్ధ
ధ్వని యేకశతార్ధభేదవంతం బగుచున్. 108

క. ప్రకృతంబు లైన యీధ్వను
లొకటొకటిం గూడ నేఁబదొక భేదములం
బ్రకటిత మగుఁబ్రాగ్భేదం;
బకట! ద్వితీయంబు నేఁబ దగు నీరీతిన్. 109

క. కృతి నన్నియు నేకైకో
న్నతసముచితసంఖ్య లైకొనఁగ మిశ్రంబుల్
షుతి షడ్వింశత్యుత్తర
శతత్రయాన్వితసహస్రసంఖ్యఁ జెలంగున్. 110

తే. త్రివిధ మగు సంకరమున సంసృష్టిచేత
నొకటొకటి నాలుగై యివి యొప్పుమీఱు
నవనిఁ జతురుత్తరశతత్రయాభిరామ
పంచదశశత భేద ప్రపంచగరిమ. 111

క. ఎన్నిక వీనికి లక్ష్యము
లన్నిటికి నొనర్పఁ జాల నగు ననుభీతిఁ
గొన్నిటి కొనర్తు; వినుఁడు ప్ర
సన్నలసన్నవచోవిచారధురీణుల్. 112

అత్యంతతిరస్కృతావివక్షితవాచ్యధ్వని:—

క. ఖరఖురకుట్టనఘట్టిత
ధరణిరజస్సగితసదృశతామదవిచల
త్ఖరకరతురగోత్కరమై
కర మమరు నృసింహధాటికాహాయ మవనిన్. 113

క. 'ఖరఖురకుట్టనఘట్టిత
ధరణిరజస్సగితసదృశతామదవిచల
త్ఖరకరతురగం' బనునెడఁ
దిరస్కృతస్వాక్ష మగునది బహుశ్రీహిన్. 114

అర్థాంతరసంక్రమితావివక్షితవాచ్యధ్వని:—

ఉ. ఇంద్రసుతుం జయించి నరసేంద్రుఁ డొకప్పుడ మత్స్యయం
త్రముక్, సాంద్రనిరూఢి నేసె ననిసంతతము న్వని తత్త
ఱంచి మ, త్స్యేంద్రుఁడు యోగముద్ర ధరియించి చరింపఁ
దొడంగె నౌర! ని, స్తంద్రజవంబున స్వపినశైలగుహాగహ
నాంతరంబులన్. 115

తే. 'నరసభూభర్త మత్స్యాయంత్రంబునేయ
నలుకు మత్స్యేంద్రు'డనునెడ నాత్మమత్స్య
శబ్దసామ్యంబుచేఁ గల్గు దనరుశంకఁ
వ్యంగ్య మర్థాంతరసమేతవాచ్య మగుచు. 116

శబ్దశక్తిమూలాలంకారధ్వని—

క. ఈకోమలి పద్మిని యఁట!
యేకాలముఁ బ్రోచునినుఁడ వీ వఁట! సతి! దా
నీకరసంస్పర్శసహన
గాక చెలంగునె నృసింహ! ఘనబలసింహా. 117

తే. ఇందుఁ బ్రకృతంబు లగు వధూనృపతివాచ
కంబు లల పద్మినీనశబ్దంబు లెలమిఁ
గమలినీభాస్కరులఁ దెల్పఁగలుగునుపమ
వ్యంగ్యముగ నీయలంక్రతిధ్వని చెలంగు. 118

శబ్దశక్తిమూలవస్తుకృతవస్తుధ్వని:—

క. ఆపన్నులార! చెప్పెద
మీపాలిటికిని హితంబు; మెఱయున్నృసింహ
శ్రీపాదకమలసేవా
వ్యాపారము మఱవకుండుఁ డాత్మలలోనన్. 119

తే. ఇచ్చట 'నృసింహపదసేవ నెనయుఁ'డనెడు
శబ్దశక్తిని ప్రకృతుఁడౌ జనవరేంద్రుఁ
గొలువుఁ డతఁడాపదలుమాన్పుఁ గొలుచువారి
కనెడు వస్తువు వ్యంగ్యమై యతిశయిల్లు. 120

స్వతస్సిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వనిః—

ఉ. చల్లనివాఁడు మానెలవుచందురుమామ కడంగి వేఁడుముల్
చల్లనివాఁడు మాయచటిచందన శైలసమీరుఁ డంచుఁ ద
ద్బిల్లవధూమతల్లికలఁ బేరొక్కని పల్కు నృసింహ మేదినీ
వల్లభ! నీవిరోధిన్నృపవల్లభ దుర్లభశైలవాసయై. 121

ఉ. 'చల్లనివాఁడు మానెలవుచందురుమామ' యటన్నఁ దద్విష
ద్వల్లభమాగ్ధ్యవైభవము వ్యంగ్యము; తద్ధ్వనిచేత నాయకా
యల్లకమగ్న యీాననుట వ్యంగ్యము;తద్ధ్వనిచేతవ్యంగ్యమా
నెల్లవిరోధిరాజుల జయించె విభుం డనువస్తు వెంతయున్.

వస్తుకృతాలంకారధ్వని.—

మ. సలిలచ్ఛాయఁ గుఱించి యంత్రకృతమత్స్యం బీనృసింహ
క్షమా, తలనాథాగ్రణి యేసె నంచు విని తద్వంశాధిపుం
బట్టినక, సలిలచ్ఛాయఁ గుఱించి యేయు నని యంచద్భీతి
మార్తాండునిక, బలిమిం బట్టుఁడు వేగ రాహు విధునిం
బైకొన్నచందంబునన్. 123

తే. యంత్రమీనంబు దునుమాడినట్లు దునుము
ననియ కాఁబోలు రాహువర్ధ్యని గ్రహింపఁ
డనెడు నుత్ప్రేక్ష వాచకం బెనయ లేమి
వ్యంగ్య మగు నిట్టి వాక్యార్థవైభవమున.

అలంకారకృతధ్వనిః—

ఉ. భూరిభుజాప్రతాపగుణభూషణ! యోబయనారసింహ! నీ
చారుయశోవధూమణికి సారసవైరి ముఖంబు; తారక
ల్నారనఖాంకురంబు; లల శంకరశైలహిమాద్రి లాత్మవ
క్షోరుహము; ల్నితాబ్జములు సొంపగులోచనపంకజాతమ్మా.

తే. తనరు నతీక్ష్ణకాంతకుఁ దారకాదు
లరయ నంగంబులై వేడ్కఁ బరిణమింపఁ
గలుగుపరిణామమునఁ ద్రిలోకములు నిండు
నరసవిభుకీర్తి వ్యంగ్య మనం జెలంగు 126

అలంకారకృతాలంకారధ్వనిः—

చ. అరిపురభంజనోజ్జ్వల బలాధిక! శ్రీనరసింహరాజ నే
ఖర! భవదీయకీర్తిరుచి గంగఁ యనంగఁ జెలంగుఁ బొంగుచున్
హరిపదసంగసంకలితయై భువనత్రయపూర్ణయై నిరం
తరతరహంసజాంశుసముదాయనమన్వితయై వసుంధరన్.

తే. 'రాజశేఖర! భవదీయరమ్యకీర్తి
యెనరు నల గంగవలె' ననునుపమచేతఁ
బరఁగుదు నృసింహ! నీవు శంకరుని కరణి
ననునుపమవ్యంగ్యమా నిందు నరసిచూడ. 128

కవిప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూల వస్తుకృతవస్తుధ్వనిः—

సీ. ఒంటిగా మడికాసుగుంటిపై గూర్చుండి
సంజకెంజాయ పెన్నడలు దాల్చి
సొరిది నేకాలంబు సురనదీస్నాతుఁడై
నిద్దంపుబూది మైనిండ నలఁది
యచ్చుగాఁ బులితోలు కచ్చడంబు ఘటించి
యొడలఁ బాములు వ్రాఁక నోర్పుగలిగి
హాలాహలానలాభీలధూమము గ్రోలి
యఱచేత హవ్యవాహనముఁ బూని

తే. నీయశోలక్ష్మిఁ బోలు పూనికలఁ దపము
నేడు నొనరించుచున్నాఁడు నీలగళుఁడు

కానియెడ నేల యతని కీగతిఁ జెలంగ?
సరసగుణహార! యీబయనరసధీర. 129

క. 'నరసవిభుకీర్తి బోలఁగ
హారుఁడు దపము సేయుచుండు' నను వస్తువుచే
సరిగా దాతనికీర్తికి
హారుఁడును నను వస్తు వలరు వ్యంగ్యంబిగుచున్. 130

కవిప్రౌఢోక్తిసిద్ధాక్షేపమూలవస్తుకృతాలంకారధ్వని:—

క. మేలిమి నృసింహధరణీ
పాలు ప్రతాపాగ్ని దిశలఁ బ్రబలినఁ గీలా
భీలదవానల మడవుల
పా లయ్యెఁ; జలధిఁ బడియె బడబానలమున్. 131

క. 'జనపతిప్రతాప మమరఁగ
వననాటికి నరిగె దావవహ్ని' యనెడిచో
మనమునఁ గలఁగియునుం బలె
ననియెడు నుత్ప్రేక్ష వ్యంగ్యమగు వస్తువుచేన్. 132

కవిప్రౌఢోక్తిసిద్ధాక్షేపమూలాలంకారకృతవస్తుధ్వని—

ఉ. అంచితవిక్రమంబున మహాసమరవ్రతదీక్షచే నుపో
షించినకారణంబుననొ శ్రీనరసింహకృపాణ మాజిలం
బొంచి మదించి మించు నరిభూభృదకుంఠిత కంఠపీఠముల్
ద్రుంచియు వాఁత నంట దలదుఃక్షితిపక్షతజప్రవాహముల్.

క. 'అలఘుగతి నుపోషించియు
బలె నంటదు రక్త మతనిపటుఖడ్గ' మనం
గలిగిన యుత్ప్రేక్షవలన
నల ఖండనవేగవస్తు వలరుఁ ధ్వనియై. 134

కవిప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతాలంకారధ్వనిః—

శా. ఆమోదంబున శ్రీనృసింహవిభు దానాంభోనదు ల్నాగర
స్వామిం జెంద యశంబు మేఘములఁ బర్వం గల్గు వర్షాశర
త్సామాన్యాధికరణ్యశంక నచట న్దామోదరుం డొందు ని
ద్రాముద్రానుగతప్రబోధములఁ జిత్రం బేకకాలంబునన్.

తే. 'హరికి వర్షాశరద్భ్రాంతి యడరు'ననెడి
భ్రాంతిమదలంక్రియారూఢిఁ బ్రబలు నిద్రఁ
దెలివి నున్నట్లుయోగనిద్రలు వహించు
ననెడి యుత్ప్రేక్షు వ్యంగ్యమై యతిశయిల్లు.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలవస్తుకృతవస్తుధ్వనిః—

ము. అనురాగాంబుధి యబ్బి వెల్వడినయట్లాపూర్ణఘుర్ఘ్రాంబువుల్
దనువల్లిం దిగజాఱఁ గన్నుఁగవ లేఁదళ్కొల్పిసాళించుచుఁ
ననవిల్కానిపురప్రవేశకలనానాళీకదామంబులై
తనరం గోమలి నిన్నుఁ జూచె నరసేంద్రా! సాంద్రతేజోనిధీ.

క. ఈవాక్యార్థముచేతను
'భూవల్లభ! నిన్నుఁ గోరి పొలఁతి విరహతా
పావృత్తి నున్న దిపు' డను
నావస్తువు వ్యంగ్య మగుచు నతిశయ మొందున్. 138

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధాగన్యశక్తిమూలవస్తుకృతాలంకారధ్వనిः-

చ. సురగిరిచుట్టునుం బవరిచుట్టైన వేల దినేశ! రత్నసం
భరితము దేవతాధనముఁ బాయక కాచెద నంచు నేటికిన్
సురతరులంగరాంగుళులఁజొప్పడఁ దాల్చియశోఽభ్రగంగచే
బరఁగి నృసింహుఁడే విబుధపంక్తులఁ బ్రోవ నిదేల యేరికిన్.

క. తనరెడు నీవాక్యార్థం
బున 'శ్రీనరసింహుఁ డఖిలమును బ్రోవఁగ నా
యనిమిషగిరివలెఁ దగు' ననునను పమగు నుపమ వ్యంగ్యమై పొగ డొందున్. 140

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధార్థశక్తిమూలాలంకారకృతవస్తుధ్వనిః—

చ. ధరణి ననంతకీర్తియుఁ బ్రతాపముఁ గల్గిన రాజవౌట నిఁ
దరుణి మనోఽరవిందమునఁ దాల్చినచుట్టఁటికంబుపేర్మినో
కరివరయానకు న్వినదకాంతియుఁ గాఁకయునై కడంగి బి
త్తర మగుమేనఁ గీర్తియుఁ బ్రతాపము నిల్చె నృసింహా
భూవరా. 141

తే. 'నెఱయు కీర్తిప్రతాపాఢ్య నిన్నుఁ దలఁప
యశము శౌర్యంబు గలిగిన ట్లులరు వెలరు
గాఁకయును'నను నుత్ప్రేక్షఁ గాంత నేలు
విరహమున' కోర్వదను వ్యంగ్యవిభవ మలరు. 142

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తి సిద్ధార్థశక్తిమూలాలంకారకృతాలంకారధ్వనిః—

చ. చెలువ! యదేమి యీమగువ చిత్రమునందు నృసింహభూవ
రుం, గలయ లిఖించువేళఁ బులకంబులు గ్రొంజెమరుం దలి
ర్పఁగా, నొలయ వడంకుచున్నది; సముజ్జ్వలమైన నృపాల
రూపమున్, వలపులు రేఁచుచున్న రతివల్లభురూపని భీతిఁ
జెందెనో. 143

'. 'వరుని లిఖించుచు వడఁకెడి
సరోజశరుఁ డనియె' యనెడి సందేహమున

న్నరసింపఁడు మఱకైవడిఁ
బరఁగునటనెడి యుపమ వ్యంగ్యభావము నొందున్. 144

క. ఈవరుసఁ బ్రబంధాదిగ
తావేలధ్వనులు బుద్ధి ననుమేయములౌ;
వావల రసధ్వనులు రస
భావప్రకరణములం బ్రపంచితము లగున్. 145

తే. ఇచట మధ్యమకావ్యమై రుచిరమగు గు
ణీకృతవ్యంగ్యవిభవంబు నిశ్చయింతు;
నిదియు నెనిమిదిభేదంబు లెనయు; వీని
భవ్యనామంబు లెఱిఁగింతుఁ బ్రక్రమమున.

క. అమరు నగూఢము నపరాం
గము వాచ్యాంగంబు నప్రకాశము సంది
గ్ధము నల తుల్యప్రాధా
న్యము కాక్వాక్షిప్త మరుచిరాఖ్యము ననఁగన్. 147

క. వనితాకుచకుంభముగతి
ధ్వని గూఢంబైనఁ గాని వైదగ్ధ్యము లే
మినిఁ దగు మధ్యమకావ్యం;
బెనిమిదివగలకు నొనర్తు నిల లక్ష్యంబుల్. 148

అగూఢము:—

క. పరిపతితకవాటములై
పరిపాటితకనకకూటపటవాటములై
యరినికరపురప్రకరము
లరుదుగ నరసింహశౌర్య మంతయుఁ దెలుపున్. 149

క. 'పరిపతితకవాటములై
యరిపురములు దెలుపుశౌర్య మంతయు' ననుచో
నరివరుల గెలిచె విభుఁ డని
పరఁగెడి వ్యంగ్యం బగూఢభావముచెందున్. 150

అపరాంగము:—

క. మెడ గ్రుచ్చి కౌఁగిలించును
కొడ లెల్లం బారవశ్య మొందించు నరిన్
వడి మోహానిద్రపుచ్చును
బుడమి నృసింహేంద్రుఖడ్గపుత్రిక యారా. 151

క. రంగుగ నీయెడ ధ్వని యగు
శృంగారము రౌద్రగసవిశేషమునకుఁ దా
నంగంబై విలసిల్లుచు
సంగతి నపరాంగ మనఁగ సన్నుతి కెక్కున్. 152

వాచ్యసిద్ధ్యంగము:—

క. ధారుణి శ్రీనరసింహుని
నీరంధ్రధనుర్వినీలనీరద మమరున్
దారుణతరశరధారా
వారితరిపుశౌర్యసూర్యవైభవ మగుచున్. 153

క. శరధార యనఁగ ధ్వనియై
పరిణత మగు సలిలధార పార్థివుని ధను
శ్శరద మను వాచ్యమున కు
ర్వరలో నంగంబు గాఁగ వాచ్యాంగ మగున్. 154

అస్ఫుటము:—

క. శ్రీనరసింహుని భుజస
ంస్థానితకాత్మేయకంబు మహిమండలిలో
నానారిపుభూనాథవి
తానార్జితకీర్తిదుగ్ధథారలు గ్రోలున్. 155

క. 'అరికీర్తిదుగ్ధ మీనును
ధరణీశ్వరుఖడ్గ' మనుడు దర్వీకరణే
ఖరముగతిఁ బొల్చు ననియెడి
సరసోపమ కృతులయందుఁ జను నస్ఫుటమై. 156

సందిగ్ధము:—

క. నరసింహు నభంగురసం
గరమున నెదురించు రిపులు గడు ముందఱగా
నరుగుదు రాయితపడుదురు
శరములు విడుతురు సమగ్రసంభ్రమపరులై. 157

క. 'అరివరు లాయితపడుదురు
శరజాలము విడుతు' రనిన సమరంబునకో
గిరిగుహల కరుగనో యన
సరి వ్యంగ్యము లలరుచుండు సందిగ్ధములై. 158

తుల్యప్రాధాన్యము:—

క. నరసిం హేంద్రుని చరణం
బరుణంబుగ సంఘటింపుఁ డరులార! భవ
ద్వరమకుటస్ఫురణంబుల
నరుణం బగు నతనినయన మటు గాకున్నన్. 159

క. 'నరసిం హేం ద్రునకు నమ
స్కరణం బొనరింప కున్నఁ గాంతారంబే
శరణం బగు' నను వ్యంగ్యము
నిరవగు వాచ్యంబు సమము లిచ్చుటఁ దలఁపన్. 160

కాక్వాక్షిప్తము:—

క. ఒసఁగునెడఁ గసరు గర్జలు
నొసఁగి యొసఁగి వెల్లఁబోఁకు నొగి నీకరణిన్
విసువక యొసఁగఁగ నేర్చునె
యసదృశగతి నంబువాహ మాబళనరసా. 161

క. 'ఒసఁగునెడఁ గసరు గర్జలు
నెసఁగఁగ నీలాంబువాహ మిల నీవలెఁ దా
నొసఁగఁగ నేర్చునె' యనవుడు
నొసఁగఁగ లేదనెడి వ్యంగ్య మొగిఁ గాకువగున్. 162

అరుచిరము:—

మ. బలితంబైన మనోజబాణహతిచేఁ బల్మాఱు నిల్పోపలే
కలినీలాలక ప్రాణము ల్వోడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చి యన్నెలవునం గన్నీటియే బుడ్డలై
నిలుపన్ని ల్చెనృసింహభూరమణ! మన్నింపంగఁ బాడింతటన్.

క. 'వేణాక్షీ, రాకయున్నను
బ్రాణంబులు విడుచు' ననెడి వ్యంగ్యంబునకున్
క్షోణి న్వాచ్యముకన్నఁ బ్ర
వీణత్వము లేమిఁ దనరు వెస నరుచిరమై. 164

తే. ఇంకఁ గావ్యప్రభేదంబు లేర్పరింతు
వరుస నష్టాదశవిశిష్టవర్ణనములు

గలుగవలయు మహాకావ్యతిలకమునకు
నెలమిఁ దన్నామధేయంబు లెట్టి వనిన. 165

క. పురసింధునగర్త్వినశశి
సరసీవనమధురతిప్రసంగవిరహముల్
పరిణయతనయోదయనయ
విరచనయాత్రాజిదౌత్యవిభువర్ణనముల్. 166

తే. ఇందు నొకకొన్నికడమైన నెంచిచూడ
నదియు నవని మహాకావ్య మనఁగఁ బరఁగు;
మఱియు క్షుద్రప్రబంధనిర్మాణమర్మ
లక్షణము లేర్పరించెద లలితఫణితి. 167

క్షుద్రప్రబంధము:—

క. కలికోత్కలికలు పద్యము
లలరారు విభక్తులుం దదాభాసయుతో
త్కలికలు సజయతిపదమా
నల మాలిని మొదలఁ దగ నుదాహరణ మగున్. 168

క. అందు విభక్త్యాభాసము
లందుఁ జతుర్థికిని దెనుఁ గుదాహరణము పెం
పొందఁ, గలికోత్కలికల
సందీప్తవిభక్తితాలసంప్రాసంబై. 169

క. ముక్తపదగ్రస్తంబై
సక్తాదిమపద్యమై ససంబోధనమై
ప్రోక్త మగుఁ జక్రవాళము
ముక్తమహాధీరశబ్దమోహాన మగుచున్. 170

ద్వితీయాశ్వాసము

క. ఆచక్రవాళలక్షణ
సూచితమై బిరుదభరితశుభవాఙ్మయమై
యాచక్రవాళవిపుల
వ్యూచక్రమునందు బిరుద గద్యము వొల్చున్. 171.

క. తరుణీమణిశ్యంగారము
విరహము మధుమదనగర్వవిభవంబు సరో
వరవనఖేలనములు గల
దరయ న్మంజరి యనంగ నభినుతి కెక్కున్. 172.

క. తారక లీరువదియేడును
నారయ నొక్కొక్కపద్యమందుఁ జెలంగం
గూరిచిన పద్యమాలిక
తారావళి యనఁగ నభినుతంబై పొల్చున్. 173.

మ. ఫణిశుంభద్భుజసార! సారసముఖీపంచాయుధాకార! కా
రణసంతత్యవతార! తారగిరిధైర్యస్థేమదుర్వార! వా
రణసమ్రాడ్బలభార! భారవికవిప్రార్థోక్తిసంచార! చా
రణసంస్తుత్యవిహార! హారహారవిభ్రాజదయశోవైభవా. 174.

ఓష్ఠ్యము:—

క. భూమిసుమనోఽమరద్రుమ!
వామాప్రద్యుమ్న! భానువంశోద్భవ! పౌ
లోమీవిభుశుభవైభవ!
భీమోపమ! భీమభీమపృథుదోర్విభవా. 175.

పంచచామరము. ఘనాఘనాఘనాశదాధికప్రదానరంజనా!
జనావనాదినాగతల్పసత్కవిప్రసాధనా!

ధనాధినాథనందనాబ్జదర్పకాంగవాసనా !
సనాతనాథునాతనాతిశౌర్యధుర్యలంఘనా. 176

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశప్రతిభా బంధుర ప్రబంధపఠనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్ర తిమ్మరాజపౌత్ర సకలభాషావిశేష నిరుపమావధానశారదామూర్తి మూర్తిప్రణీతం బైన కావ్యాలంకారసంగ్రహంబను మహాప్రబంధంబునందు సర్వరససాధారణనాయకవర్ణనంబును, శృంగారనాయికాఖ్యానంబును, రీతివృత్తిప్రశంసయు, బాకశయ్యాప్రపంచనంబును, గావ్యభేదప్రకరణంబును,మహాకావ్యప్రకటనంబును, క్షుద్రప్రబంధ మార్గధర్మనంబు నన్నది ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము.

తృతీయాశ్వాసము

క. శ్రీరమణచరణసేవా
పారాయణ! యుభయవంశపావన! లక్కాం
బారచితభాగధేయ! య
పార్థకృపాసరస! యోబపార్థివనరసా. 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిభక్తుల నొనరింతుఁ బద్యవితతి
నిచ్చటఁ; బ్రబంధజీవితం బెట్లొటన్న. 2

తే. మహితకవితావిలాసినీమధురతరవి
లాసవిన్యాసములలీల వాసి కెక్క
నవరసంబుల నెఱిగింతు నవరసార
థ్థగుంభగంభీరతరవచోజృంభణముల. 3

క. పులకండంబులు గలిపిన
నలువగు సలిలము రసాయనం బగుపగిదిఁ
లలితవిభావాదులచే
నలఘుతరస్థాయిభావ మమరుఁ రసమై. 4

I. స్థాయిభావలక్షణము:—

తే. గరిమ నదు లెన్ని గలిసినఁ గప్పుకొనుచు
జలధి గనుపట్టురీతి సంచారిభావ
సంచయము లెన్ని గలిసిన మించనీక
తాన కనుపట్టు భావంబు స్థాయి దలఁప. 5

క. ధర శృంగారము హాస్యము
కరుణము వీరము భయానకము బీభత్సం
బురురౌద్ర మద్భుతము శాం
తరసంబును రసము లనఁగఁ దనరుం గృతులన్. 6

క. రతిహాసశోకయత్నము
లతిభీతి జుగుప్స రోష మచ్చెరువు శమం
బతులక్రమమున నివి సాం
ప్రతము రసస్థాయిభావభావనఁ జెందున్. 7

క. రసములకుఁ దొమ్మిదింటికిఁ
బొసఁగిన యీస్థాయిభావములకు నొనర్చున్
రసికత లక్షణలక్ష్యము
లసదృశరసశాస్త్రవేత్త లౌ నౌ ననఁగన్. 8

1. రతి:— (శృంగారము)

క. తరుణీమణులకుఁ బురుషుల
కరయఁగ సంభోగవిషయ మగు నభిలాష
స్ఫురణము మనములఁ బొడమిన
ధరలో నది రతి యనంగఁ దగు నెట్లన్నన్. 9

ఉ. చల్లఁదనంబె చంద్రునకుఁ జక్కఁదనంబె ప్రసూనధన్వికిఁ
సల్లలితోరుసౌరభమె చైత్రున కొక్కని కొక్క మేలిమే
తెల్లము గాక; నాపతి యుదీర్ణగుణాఢ్యుఁడు నారసింహభూ
వల్లభుఁ; డట్లు సర్వగుణవైభవ మెవ్వరికైనఁ గల్గునే. 10

2. హాసము:— (లఘ్వక్షరము)

క. చేకొని యక్రూరము లగు
నాకారవికారచేష్ట లాలోకింపక్
గైకొను మనోవికాస
స్వీకారము హాస మయ్యె; వినుమె ట్లన్నన్. 11

చ. అదె యిదె వచ్చె వచ్చె నరసాధిపుదాఁడి యటంచు బాళెము
ల్చెదరి బరీదుఁ డేఁగునెడఁ బెంపఱి ఖానులు వెన్కముందుగాఁ
గదిసి హయాళి నెక్కి హయకంధరము ల్వ్రాడగాన కప్పుడే
చదిపిరి వాజిమ స్తముల శత్రు లటంచు భ్రమింతు రెంతయున్.

3. శోకము:— (కరుణ వలె)

క. హితజనవిరహవ్యథచే
నతిశయమై జనులమానసాంభోజమునన్
బ్రతిదినముఁ బొడము దుఃఖం
బతిభూమి వహింప శోక మగు నె ట్లన్నన్. 13

చ. పతుల నృసింహశౌర్యశిఖిపాలుగఁ జేసినయట్టి పాపపు
న్మతధృతి కింతటం జలము జాఱదు; మమ్మును దావపావక
ప్రతతులపాలు చేసె నని పల్మఱు రోదనమందు విద్విష [గన్.
త్సతులకు బాష్పపూరము లె చాలు వనానలముం హరింపఁ

4. ఉత్సాహము:—

క. అత్యున్నతలోకోత్తర
కృత్యంబులు సేయ వేఁడి కృతకృత్యు లిలన్
నిత్యము దలఁచు ప్రయత్నం
బత్యంతోత్సాహ మయ్యె; నది యొట్లన్నన్. 15

ము. అసిఁ జెండాడి విపక్షవృక్షముల శౌర్యాగ్నిచ్ఛటం బేల్చి శ
స్త్రప్రసరత్సీరములఁ రణోర్వీతలమున్ సంక్షుణ్ణముం జేసి వై
ర్యసృగాద్ధిం బొనరించి స్రోదిగొన కుద్యత్కీర్తిసస్యోఘము
ల్వ్యాససిద్ధించు నెయంచుఁబల్కు నరసోర్వీనాథు యోత్థావళుల్.

5. భయము:—

క. క్రూరాకారము చూచిన
నారయ నేజనునిహృదయమందు ననర్థాం
కూరాశంకన మగు నది
థారుణిలో భయ మనంగఁ దగు; నె ట్లన్నన్. 17

చ. అనఘ! నృసింహ! నీయరి వనావళి కేఁగి గుహాగ్రసుప్తుఁడై
యని మరలం గలం గని భయంపడి పాఱుచు నాజి కాదు కా
దని సతి దెల్పినం దెలియఁ డౌర! నిషాదులఁ జాపహస్తులం
గని విపినేభపం క్తిఁ గని క్రమ్మఱి నాజియకాఁ దలంచుచున్.

6. జుగుప్స:—

క. పలలాస్థిశోణితాదులఁ
బలుమాఱును జూడ నరుచిభావము లోనం

దళుకొత్తు నిగర్వ్వాణ మవి
తలపోయ జొగుప్స యనఁగఁ దగు; నెట్లన్నన్. 19

చ. తలలు సరోజములైదడుతండము క్రొన్నురు వంత్రజాలముల్
జలఘణు లస్థిఖండములు శంఖములై తగు నెత్రుటేర్లలోఁ
గలభకపాలనౌచయము గ్రక్కునఁనెక్కి చరించు సంగర
స్థలుల నృసింహనిర్ధళితశత్రువసారసమత్తభూతముల్. 20

7. క్రోధము:— క్రొవ్వడి.

క. అపకారకారు లగు నరు
లపరాధ మెనర్ప నే మహామహనిమనం
బు పరిజ్వలితం బగు నది
యపరిమితక్రోధ మయ్యె; నది యెట్లన్నన్. 21

చ. స్థిరభుజవిక్రమక్రమనృసింహ! నృసింహ! భవత్కరాగ్రభీ
కరకరవాలసిద్ధుఁ డతిగాఢయశోరససిద్ధిఁ గోరి బం
ధురహయసింధురావళులతో రణదుర్గకనర్గళోన్నతి
న్నరబలి పెట్టు దుర్దసనాథరిపుక్షితినాథయూథముల్. 22

8. విస్మయము:— అబ్బెరువు.

క. వివిధాపూర్వము లగు వ
స్తువులు గనుంగొనినయెడల సుజనునిమదిలోఁ
దవిలినప్రమోదవిస్తర
మవిరళవిస్మయ మనంగ నగు; నెట్లన్నన్. 23

చ. ధరణి నృసింహభూవరుప్రతాపమహాతప మబ్జజాండక
ర్పరములు నిండి తీవ్రగతిఁ బర్వ నఖర్వసగర్వవైరిభూ
వరులు వడంకసాగుదు; రవార్యనవవ్యజనాతపత్ర వై
ఖరులు దొలంగఁజేయుదురు కన్నులఁ జీఁకటి కప్పుచుండగన్.

9. శమము:— శాంతరసము.

క. నిరుపమవైరాగ్యాదుల
కిరవై నిశ్చలత పూని హృదయము తిరమై
నరులకుఁ బరిణతిఁ జెందిన
ధరలో నది శమ మనంగఁ దగు; నెట్లన్నన్. 25

ఉ. ఘోరభవాదిదుఃఖములఁ గుందఁగనీక నృసింహుఁ డౌర! దు
ర్వారఫలప్రదం బగు విరక్తిసుఖం బొనరించె నంచు నీ
వైరులు మౌనులై విపినవాటిని నీవ గురుండ వంచు నీ
పేరిటి యక్షరంబులె జపింతురు శ్రీనరసింహభూవరా. 26

స్థాయిభావకారణము:—

క. ఈరసముల కుత్పాదన
కారణము విభావ మనఁగఁ గల; దది ద్వివిధం
బై రంజిలు నాలంబన
మానయ నుద్దీపనంబు ననఁగ ధరిత్రిన్. 27

II. విభావస్వరూపము:—

క. వనితయుఁ బతియును నాలం
బన మగు; నుద్దీపనంబు ప్రాయంబును సొ
మ్మును జేష్టయు మదనాదులు
ననఁ దగు; నేర్పడుతు వీని కగు లక్ష్యంబుల్. 28

1. ఆలంబనవిభావము:—

చ. అలరురతిం రతీశు దమయంతి నలున్నలు వొందఁ ముందుగా
నలువ సృజించి యందుకతనం దనచేయళు కెల్లఁ దీటి నే
ర్పలవడ నీలతాంగి నరసాధిప! నిన్నును గూర్చి ప్రేమసం
కలితముగాఁగ దంపతులుగా నొనరింపఁగఁ బోలు నెంతయున్.

1. ఉద్దీపనవిభావము:—ప్రాయము.

మ. వరవక్త్రేందువిలాపకృన్న వయోవస్థావసానంబునం
దరుణోశైశవసింధు లింకునెడఁ దత్తత్కాలలక్ష్యంబులౌ
సరసాంతఃసితగండశైలము లనం జందోయి యంతంతకుం
బరఁగుం; దత్కుచమండలోభరేఖ లనఁ గన్పట్టు న్వళీపుంజముల్.

2. సౌష్ఠవము:—

క. వెలఁదికి మణిహాటంకము
లలరుఁ దిగ్విజయకాంక్ష నతనుఁడు చూపుం
జిలుకులు నిశాతములుగా
నలవడ వడిఁ దీడు శాణయంత్రము లనఁగన్. 31

3. చేష్ట:—

చ. సుదతి నృసింహుని స్మరల చూచె విలాసవివర్తిహాస్యయై
వదలనిప్రేమ వెల్తవిలి వచ్చె ముఖేందుఁ డటంచు భీతిచేఁ
జెదరి గిరీంద్రదుర్గములు సేరిన చీఁకటివోలె వాసనా
స్పదమగువాలుఁగొప్పు వలిచన్నులపైనసియాడుచుండఁగన్.

4. తటస్థములు:—

చ. చిగురుఁగటారితోఁ జెఱుకుసింగిణితో నలతంపగుంపుతో
నిగనిగమించు చెంగలువనేజముతో వడిఁ జిల్కతేజిపై
మగఁటిమి నెక్కి శూరుఁ డయి మారుఁడు కోకిలకంఠకాహా
ళుల్, నెగడ లతాంగిపై వెడలె నేఁడు నృసింహ! యొయ్యఁగఁ
జెప్పితిఁ. 33

5. అనుభావస్వరూపము:—

క. కారణమైన విభావము
చేరసు ముత్పన్నమైనఁ జెలఁగెడిదానం

బ్రారూఢకటాక్షాదిక
మారయ ననుభావ మయ్యె; నది యె ట్లన్నన్. 34

మ. అలసాలోలములై యచంచలములై యాకేకరాగ్రంబులై
యలసుబ్రీడములై యనిందితములై యానందపూర్ణంబులై
సులభాసూయములై సుతీక్ష్ణరుచులై సువ్యక్తరాగంబులై
చెలువం బొందెడుచూపు లింతి నెఱపెఁ శ్రీనారసింహేం
ద్రుపై. 35

క. పరగతసుఖదుఃఖాదుల
నరయఁగ భావించి యట్ల యలరుట సత్త్వ
స్ఫురణము; తద్భవభావము
లరయఁగ సాత్త్వికము లయ్యె; నవి యె ట్లన్నన్. 36

ఉ. స్తగభ మచంచలత్వ; మవశత్వ మగుఁ బ్రళయంబు;
దృగ్జలో, జృంభణ మశ్రు వౌఁ; జెమటు స్వేదము; గద్గద
వాక్యవైఖరి, గుంభము నిస్వరత్వము; తగుం బులకం బన
రోమహర్షణా, రంభము; కంప మౌ వడఁకు; రామకుఁ
బాండురుచుల్ వివర్ణతల్. 37

క. తలఁపఁగ రసకార్యములై
జలజాక్షులయందుఁ బొడమ సాత్త్వికభావం
బుల కెనిమిదింటి కేర్పడ
నలరింతుం గడఁకతో నుదాహరణంబుల్. 38

1. స్తంభము:—

చ. కలికి నృసింహభూవరునిఁ గన్గొని నిశ్చలగాత్రవల్లియై
యలరు విలాసచేష్ట లొలయం గలయంగ నటింపఁ జేయు నా

వలపులసూత్రధారుఁ డనవద్యనృపాకృతిఁ జూచి తానుని
శ్చలతవహింపఁగాఁ గదలఁజాలనిజంత్రపుబొమ్మయోయనన్.

2. ప్రళయము:—

ఉ. ఇత్తఱి నీతలోదరి వహించె నచేతనవృత్తి శారదా [వి
చిత్తముఁ జూఱగొన్న నరసింహుఁడు నేఁడు వియోగపాండు
గుత్తపుగుబ్బలాఁడి పలుకుంజవరాలినలెం జెలంగఁగా
నిత్తరళాక్షిచిత్తము నహీనరసోన్నతిఁ జూఱవెట్టెనో. 40

3. అశ్రువు:—

చ. మగువకు నంగజానలసమగ్రములౌ నులివేఁడి యూరుపుం
బొగ లెగయ న్జనించుగతి ముత్తెపుఁజిప్పలఁ బోలు తెప్పల
న్నెగడునుశ్రుపూరములు నేత్రసరోరుహనాళచాతురిం
డిగియెఁ;నృసింహ!యింకఁ దరుణీమణిఁ గౌఁగిట నాదరింపుమీ.

4. స్వేదము:—

చ. పతికిఁ జెమర్చె మేను జలజాతరళాక్షి చతుస్సముద్రము
ద్రితవసుధాధురంధరుని శ్రీనరసింహుని భావవీథిలోఁ
బ్రతిదినము న్వహించు నతిభారమువంకనొ కాక సంతతా
పతదసమాస్త్రశస్త్రభవపావకకీలలవేఁడివంకనో. 42

5. వైస్వర్యము:—

చ. అమరఁ బరాంగనానఖముఖాంకితుఁడైన నృసింహభూవరుం
గమలదళాక్షి చూచి తమకమ్మున దూఱెద నన్న గద్గద
త్వమునఁ బొసంగ వయ్యె సతివాక్యము లాంతరమై చెలం
గునె,య్యమ హృదయేశు దూఱనల దంచు నిరోధ మొన
ర్చునో యనన్.

6. రోమాంచము:—

చ. కలికి నృసింహునిం దలఁపఁగా నెలమిం బులకప్రకాండము
ల్లోలచె,మనోజహాలికుఁడు మోద మెసంగఁ గురంగనాభపం
కిల మగు సింతిగాత్ర మనుక్షేత్రమున స్వేలయంగఁ జేయున
స్ఖలితమనోమనోరథసికాయము లీరిక లెత్తెనో యనన్. 44

7. కంపము:—

చ. చెన్నగు శ్రీనృసింహవిభుఁ జిత్రపటంబున వ్రాసి బింకపుం
జున్నులమోఁదఁ జేర్చుకొని చాల వడంకఁదొడంగె బాల దా
గన్నులవింటివాఁడు త్రిజగంబు జయించెద నంచుఁ గోరి చే
నున్నకృపాణనల్లిక మహోజ్జ్వలత స్ఖళిపించెనోయనన్. 45

8. వైవర్ణ్యము:—

ఉ. మి నవతీలలామ యసమానసముజ్జ్వలగాత్ర వల్లిపై
గానఁగ నయ్యెఁ బొండుతరకాంతి నిరంతర మై మనంబునఁ
శ్రీనరసింహభూవరు ధరింపఁగఁ దద్వదనేందుమండలీ
మానితచంద్రికారససమాజము పైపయిఁ బర్వెనో యనన్.

9. అహరహము రసోత్పత్తికి
సహాయభావంబు లెలమి సంచారు లగుఁ;
మహి నవి ముప్పదిమూఁడై
మహితము లగు; వీనికిం గ్రమం బేర్పఱుతున్. 47

శా. నిర్వేదశ్రమదైన్యజాడ్యములు గ్లానిత్రాసశంకార్తిప
ర్యాలస్యావేగధృతిస్మృతు ల్చపలతో గ్రత్వావహిత్థాత్రపా
తర్కై ర్వ్యక్తబ్యమదోత్సుకత్వమతినిద్రామోహబోధాంతము
ల్సర్వాలస్యవితర్కసుప్తసహితాధ్యానభ్రమాపస్మృతుల్.

తృతీయాశ్వాసము

క. ఈవరుసఁ ద్రయస్త్రింశ
ద్భావములకు లక్షణము లుదాహరణంబుల్
వావిరి నొనర్తు నీయెడఁ
గేవలశృంగారసూత్ర కీలితషణితిన్. 49

క. నిరుపమదుఃఖేష్టాదుల
నిరతము జనియించు నరతి నిర్వేద మగున్;
సురతగమనాదిసంభవ
సకసస్వేదాంబులహరి శ్రమ; మె ట్లున్నన్. 50

1. నిర్వేదము:—

క. శిలలు మణిభూషణంబులు
చెలువగు హారములు జలధిఁ జిందినచినుకుల్
తలిరాకుఁబోఁడి! నాకగు,
సులభదయానిధి నృసింహుఁ జూడక యున్నన్. 51

2. శ్రమము:—

క. నరసేంద్రుఁ జూడ రయమున
నరుదెంచి లతాంగి శ్రమజలాపూరితయై
సరసేందుకిరణపరిణతి
గరఁగిన నెలచట్టుబొమ్మకైవడి నమరెన్. 52

క. బలమతి యరికిఁ దయ రాఁ
బలుకుట దైన్యం బనంగఁబరఁగు; న్మదిలోఁ
గల కోరిక చేకూఱిన
నల వెఱుఁగక యునికి జాడ్య మగు; నె ట్లున్నన్. 53

3. దైన్యము:—

క. మదన! మదిరాక్షి లక్ష్యమె
మొదలఁ బురాంతకుని నీళ్లు మోయించిన నీ?
కిది మొదలు కరుణఁ జూడుము
సుదతి న్నరసింహుఁ గూర్పు; సుకృతము గల్గున్. 54

4. జాడ్యము:—

క. అదన న్నసింహుడు వచ్చిన
సుదతి కనుంగొనదు; చెలులఁ జూడదు; భాషిం
పదు; మిగులఁ జలింపరు; త
ద్వదనామృతపారణావధానయుఁబోలెన్. 55

క. కడు శక్తి యొడలి బడలిక
నడలుట యది గ్లాని యయ్యె; నాకస్మికమై
పొడమ భయంబునఁ జిత్తము
తడఁబడు టది త్రాస మనఁగఁ దగు; నె ట్లన్నన్. 56

5. గ్లాని:—

క. నిండదె బడలిక? మును చను
కుండలబరు వాఁగలేని కోమలిమేనం
గొండంతవలపు పుట్టిన;
గండరగండాంక! యోబఘుననరసింహా. 57

6. త్రాసము:—

క. మరుఁ జిత్రలిఖితుఁ గని బి
త్తరి వెఱవఁ బరాగభూతిఁ దగ నిడి చిగురా
కరయ దిగఁదుడిచి యలులకు
విరిబోనము వోయుఁ దొలఁగె వెఱపు నృసింహా. 53

క. తనకు ననిష్టం బగునో
యని గొదుకుట శంక; హృదయమందలి కోపం
బినుమడియై వెలిఁ బర్విన
ననయముఁ దనుపీడ యార్తి యగు; నెట్లున్నన్. 59

7. శంక:—

క. చిలుకలపలుకో యని విన
నలుకుం జెలిపలుకుఁ; దలఁకు నద్దము చూడం
గలువలచెలికాఁడో యని
చెలువ వియోగంబుకతన శ్రీనరసింహా. 60

8. ఆర్తి:—

క. బెడిదపుమదనజ్వరమున
మిడిసి పడుక హారలతలు మృగలోచనకున్
వెడవిలుతువింటికోలల
వడువున; సతి నింక నేఁచ వలదు నృసింహా. 61

క. ఎందును గృతాపరాధుల
యందు మనం బెరియ రోష మగు నది; యెరులక్
నిందించి తన్నుఁ బొగడు న
మందోన్నతి గర్వ మయ్యె మహిఁ; నెట్లున్నన్. 62

9. రోషము:—

క. నిలునిలు మనంగ! యెచటికిఁ
దొలఁగెదఁ? నరసింహుఁ డింతితోఁ గూడిన జాఁ;
లలరు భవదీయచాపము
కలుగానుగఁ ద్రిప్పి పిప్పిగాఁ గావింతున్. 63

10. గర్వము:—

క. ప్రతియై కలంకాంకితునకు
సతి యగురోహిణియు నతనుసతి యగురతియుం
జతురన్యసింహాని జెందిన
యతిధన్యకు నాకు ననుచు నంగన నవ్వెన్. 64

ఖ. క్రమమున నిష్టానిష్టా
గమజమనస్సంభ్రమంబు గన నావేగం;
బమరంగ మనము కృతార్థ
త్వముం జెందిన ధృతి యనంగఁ దగుఁ; నెట్లన్నన్. 65

11. ఆవేగము:—

ఖ. సతి హారము నిడ నెడలే
కతనునితనుసిద్ధిఁ గోరి యల వతివ్రతసం
గతి నక్షసరము గైకొను
గతిఁ గేలన దాల్చి నృపతిఁ గనుఁగొన నరిగెన్. 66

12. ధృతి:—

ఖ. నరసేంద్రుఁడు రా కుండినఁ
బరువడి భావింపఁ గలుగుభాగ్యమె చాలుం;
జరితార్థనైతి; మరునకు
గిరునరుఁ బ్రియ మేల పల్కఁ గీడ్పడి నాకున్. 67

ఖ. స్మృతి యగుఁ బూర్వానుభవ
స్మృతి; రాగద్వేషజనిత చేష్టాదైన్యవ
స్థితి చాపల; మెగ్గొదవిన
నతిచండత యుగ్రభావ మగు; నెట్లన్నన్. 68

13. స్మృతి:—

క. నాఁటిపరిరంభసౌఖ్యము
నేఁటిబలెం బాయ దాత్మ నిండి తొలఁకుచుఁ;
బోఁటి! నృసింహునిఁ బాయని
పాటలసుమగంధులెంత భాగ్యాధికలో. 69

14. చాపలము:—

క. వనిత నృసింహునిఁ గనుఁగొని
చనుగుబ్బలమీఁదివలువ చక్కఁగ దిద్దున్;
జనఁ జూచు; మరలుఁ; జెలితోఁ
బనిలేకయుఁ బలుకు; నురముపయిఁ జెయిసేర్చున్. 70

15. ఉగ్రత:—

క. వలదు వల దేఁచఁ గలువల
చెలికాఁడ! నృసింహుఁ గూర్చు చెలిఁ; గాకున్నన్
బొలఁతుక నిట్టూర్పుఁబొగ
ల్వోలువడి నీబింబ మెల్ల వెస మాయించున్. 71

క. భువిలో నాకృతిగోపన
మవహిత్థ; మనంబు ముడుఁగు టది త్రపఁ; మతికిన్
వివిధోపాయాభావా
ద్యవిరతభంగము విషాద మగు; నెట్లున్నన్. 72

16. అవహిత్థ:—

క. హారములు గరఁగ నరస
స్తారమణునిఁ బాడి యొక్కసతి పులకలు మై
నీరిక లెత్తిన దాఁచును
సారెకు హారాంబుజనితశైత్యం బనుచున్. 73

17. త్రపఃలక్షణము:—

క. వనిత నృసింహేంద్రుఁ బరా
కునఁ బేరొకాని శివము వంచుకొనుఁ జెలియెదుటఁ
గనిపించె భావ మని మో
మనయముఁ గుచదుర్గవసతి నాఁగినభంగిన్. 74

18. విషాదము:—

క. అలరులు మరునస్త్రులు; హిమ
జల మిందుకరోదితంబు; శత్రువు దలఁపం
జలిగాడ్పు; శ్రీనృసింహుం
డలిగినవాఁ; డెట్లు మాను నతివకుఁ గాఁకల్. 75

క. మదము మదిరాదికృతస
మ్మదమోహావ్యతికరంబు; మఱి యౌత్సుక్యం
బదన సమయాతిమత్వము;
మది నర్థవినిర్ణయంబు మతి; యె ట్లున్నన్. 76

19. మదము:—

క. అమరు నృసింహానిపనమున
నమితాసవరసము లాని యలియావతముల్
భ్రమియించు; నాఁడుఁ; బాడును
రమణులతోఁ గూడి సాంద్రరాగప్రౌఢిన్. 77

20. ఔత్సుక్యము:—

క. వరుఁ బిలువఁబనిచి యెపుడెపు
డరుదెంచునొ యనుచుఁ దలఁచి యభిముఖి యగు బి
త్తరి యింత పక్షాకైనను
నరయఁ దదాలోకవిఘ్ను నుగునను భీతిన్. 78

21. మతి:—

క. చెలువరొ! శ్రీనరసింహుం
డలనాఁటి నృసింహమూ ర్తి యగుఁ; గాకున్న ఈ
దలఁచినతావుల నెల్లను
నెలకొని సాన్నిధ్య మొందునిపుణత గలదే. 79

క. జగతిం జిత్తనిమీలన
మగు నిద్ర యనంగ; మూర్ఛ నందుట మోహం
బగు; బోధ మెఱుకఁ జెందుట;
యగణితమృతియత్న మంత మగుఁ; నె ట్లన్నన్. 80

22. నిద్ర:—

క. కలనైన శ్రీనృసింహునిఁ
గలయంగల నంచుఁ గలికి కన్నులు మొగిచెం
జెలి బాహ్యేంద్రియవథమున
నలరు మనం బరుగ కుండ నాఁగినభంగిన్. 81

23. మోహము:—

క. అతనుశరహతుల సొరిగెను
సతి విరహతవస్నవాధిజనితవ్రతయై
ధృతి శ్రీనృసింహుఁ దలఁపఁగ
మతి తన్మయ మగుచు మేను మఱచినభంగిన్. 82

24. బోధము:—

క. తరణికులాధీశయశ
స్తరుణి జడత్వంబు మాని సంఫుల్లసితాం
బురుహాక్షీయు జృంభితయై
చిరగతి మేల్కనియె శ్రీనృసింహుడు గలుగన్. 83

5. మృతి:—

క. వల పెఱిఁగి రాఁడు, కౌఁగిట
నలమఁడు నరసావనీంద్రుఁ డని వగవఁజుమీ!
చెలులును జిలుకయు నెవ్వతి
వల నగునో యనుచుఁ గొంత వగచెద నాత్మన్. 84

క. ముద మిష్టలాభభవస
మ్ముద మగుఁ; గర్తవ్యకార్య మందోద్యోగం
బది యలసత; సందేహో
ద్భ్యదయబహుత్వము వితర్క; మొగి నెట్లన్నన్. 85

6. ముదము:—

క. అలులై కింశుకశిఖిలోఁ
జెలఁగుచు మున్నెంత తపముఁ జేసెనో చెలి వే
నలి; నరసింహునియురమునఁ
జెలు వగు చెంగల్వదండ చేరుటఁ గలిగెన్. 86

7. ఆలస్యము;—

క. చెలు లాహారాదులకుం
బిలిచిన నరగంటఁ జూచుఁ; బ్రియుఁడు నృసింహుం
డలఘున్నృపకుంజరుం డని
యలికుంతల కుంభినీత్వ మందెనో తానున్. 87

8. వితర్కము:—

క. చెలు లెఱుఁగరాదు భావము;
చెలు లెఱుఁగక యున్న మరునిచే రాయిడి యౌఁ;
జెలులును మన సొకటై నను
వల పెఱిఁగి నృసింహవిభుఁడు వచ్చునో రాఁడో. 88

క. అతినిద్ర సుప్తి; యితరుల
యతిశయము సహింప కుండు టది యీర్ష్యయగున్;
హితవస్తువు చేకూఱమి
నతులాధ్యానంబు చింత యగు; నె ట్లన్నన్. 89

29. సుప్తి:—

క. లలన నృసింహునికౌఁగిట
నలసియొ పవ లెల్ల నిద్ర నందెడి నెలమిన్
నెలపొందున రే ముద్దులు
గులికి పగ ల్నిద్రవోవు కుముదినివోలెన్. 90

30. అసూయ:—

క. ఈవికొలఁదంతె; తనమే
లేవేళను బొందుశోభ; యెనయే నాకున్
వావిరిఁ గీర్త్యంగన యని
శ్రీ వెలయు నృసింహునొద్దఁ జిరతరలీలన్. 91

31. చింత:—

క. సతి చెక్కిటఁ జెయి సేర్పఁగ
నతులకరాంగుళులు సాంజనాశ్రుయుతములై
రతిపతి బాసట మించిన
శితపంచశరమ్ము లనఁగ జెలఁగు నృసింహా. 92

క. అనయంబుఁ జేతనాచే
తనసదృశమనోభ్రమంబు ధర నున్మాదం
బనఁ బొల్చు; ధాతుచలనము
దనర నపస్మార మనఁగఁ దగు; నెట్లన్నన్. 93

12. ఉన్మాదము:—

క. నినుఁ బ్రార్థించెద భ్రమరమ!
చని నరసిం హేంద్రుఁ డెమ్ము; చన వల; దోహో!
చనిన నృపాలుముఖాంబుజ
ఘనవాసనఁ దగిలి నీవు గ్రమ్మఱవు గదా. 94

13. అపస్మృతి:—

క. మదనగ్రహంబు సోఁకెను;
సుదతీమణి దీర్ఘదృష్టిఁ జూచెడుఁ జెలులన్;
ముదమొదవ రక్షఁ గట్టుఁడు
మదవతికి నృసింహనామమంత్రముకతనన్. 95

క. ఇరవగు నీభావంబులు
పరఁగెడు ననుభావములు విభావంబులు న
న్యారసంబులకుం గల; వవి
విరచింపఁగ నొల్లనిందు విస్తరభీతిన్. 96

తే. ఇంక శృంగారచేష్టల నేర్పరింతు;
నవియు నష్టాదశాఖ్యలై యలరుచుండు;
లలితగతి వీనినామముల్ లక్షణములు
క్రమముతోఁ దెల్పి వీనిలక్ష్యము లొనర్తు. 97

క. ఇల భావహావహేలా
విలాసమాధుర్యధైర్యవిభ్రమలీలా
కిలికించితమోట్టాయిత
లలితాదులు చేష్ట లగుఁ దలంపఁగ మఱియున్. 98

తే. వెలయు బిబ్బోకవిచ్ఛిత్తి విహ్వృతచకిత
హసితకుట్టమితకుతూహలాదు లనఁగఁ

గలవు మఱి; యందు భావంబు వెలయుచుండు
మహిం రసజ్ఞానయోగ్యతామాత్ర మగుచు. 99

క. అది యాషద్వ్యక్తముగా
సుదతులయెడ హావ మయ్యె; సువ్యక్తంబై
పొదలిన ననవరతంబును
నది మిక్కిలి హేల యయ్యె; నది యెట్లన్నన్. 100

భావము:—

చ. వరుఁ డని పేరొక్కిన న్మిరము వాంచుఁ దలోదరి; సాలభంజికా
పరిణయ వేళ నెచ్చెలులఁ బాయక యెప్పటియట్ల కేళికాం
తర మొనరింపఁ బోదు; చనెనా యెదఁ బయ్యెదఁ జేర్చిసిగ్గునం
బరఁగుఁ బ్రియాంగనానుకృతి భావన కేలికిఁ గాఁగనిచ్చలున్.

హావము:—

చ. పడఁతి నృసింహగీతములు పాడెడువేళ నృసింహనామము
న్నుడువదు సిగ్గుతో; గురుజను ల్నరనాథగుణప్రశంస లే
ర్పడ నొనరించుచో నుచితభక్తిమెయి న్గురు సేవ సేయుకై
వడి వడి నాలకించుఁ; దలవాంచుఁ; బరాకగుఁ గొంతవింతగన్.

హేల:—

ఉ. మేలములాడుచుం గడు సమేలమునై చెలులెల్లఁ గూడి యో
బాలిక! శ్రీనృసింహనరపాలు వరించెదవే యటన్న నీ
లాలక యంగవల్లిఁ బులకాంకురము ల్మన లొత్త నే మనం
జాలక యూరకుండె ననిశంబు త్రపావృతయైనకైవడిన్.

క. పతిఁ గనఁ దాత్కాలిక మగు
నతులవికారము విలాస మగు; సొమ్ములు లే

కతిపయ్యత్వము దలఁపఁగ
నతివలకు న్మధురభావ మగు; నె ట్లన్నన్. 103

4. విలాసము:—

క. ఇరుగడల వెడలి సుడిగొని
తరళ మ్మై వెలికి బెళికి తళతళ మనుచున్
బరఁగునుదారపుఁజూపుల
హరిణాక్షి నృసింహవిభుని కారతి సేసెన్. 104

5. మాధుర్యము:—

చ. కనుఁగవకెంపు సాంద్రనఖగౌరతయుం జెలువొందునొక్కయం
గన రతివేగశీర్ణమణికంకణనూపురహారవల్లియై
మునుపటికన్నఁ బొల్పగుసముజ్జ్వలతం దగెఁ బొందుపత్త్రయై
కొనల నిగిర్చియున్న యతికోమలవల్లిమతల్లి యో యనన్.

క. కులశీలాద్యవిలంఘన
మిల ధైర్యం; బొడలఁ దొడవు లిడఁ దడఁబడినన్
వెలయఁగ విభ్రమ; మధిపుని
యలఘుగుణానుకృతి లీల యగు; నె ట్లన్నన్. 107

6. ధైర్యము:—

మ. అతులైశ్వర్యసమగ్రుఁడైన నరసింహాధీశ్వరుం డేడ? నీ
పితృవాచాపరతంత్రనైవ్రతతతిం బెంపొందు నేనేడ? నా
కృతిపాలాగ్రణివైఁ బ్రసక్తముగ నాచిత్తంబు సంధించినాఁ
డతనుండక్కరొ! నేఁటనుండివిషమాస్త్రాభిఖ్యుఁడౌ నెంతయున్.

7. విభ్రమము:—

చ. అదన నృసింహభూమిరమణాగ్రణి వచ్చినసంభ్రమంబుతో
సుదతి నభోవలగ్నమునఁ జుక్కలపేరిటికంఠమాలయుం

బొదలుకుచాచలంబుల సముజ్జ్వల మేఖలయ్యఁ ధరింపఁగా
నదిక్రమమయ్యెఁ దొయ్యలికి; నక్రమమయ్యె విలాసవైఖరిన్.

లీల:—

చ. ధర నకలంకభావమునఁ దామరసాహితునిఁ జయించు; నా
హరిపదసక్తయై వెలుఁగు; నారయఁ బ్రాజ్ఞులకు న్వసుంధరా
సురతరునూతనాభ్యుదయశోభయొనర్చు యశఃపురంధ్రి; యా
వరుఁడగు శ్రీనృసింహగుణవాసనఁ దానుఁ జెలంగుచైవడిన్

క. అళు కలుక; ముదము నశ్రువు
గలిసినఁ గిలికించితంబు; గడు నిష్టకథా
దుల నింగిత మెఱిఁగించుట
దలఁపఁగ మోట్టాయితంబు దగు; నెట్లన్నన్. 111

కిలికించితము:—

చ. పతి రచితాగసుం డదిరిపాటున వచ్చి దృఢోపగూహన
స్థిర నధరప్రవాళము గ్రసింప ససంభ్రమలోలహస్తయై
మతకరి! చాలుఁ జాలు నిక మాఁదెస రాకు మటంచు నల్కతో
నతివ బొమల్ముడించె నయనాంబువు తెప్పల నప్పళించుచున్

మోట్టాయితము:—

చ. చెలులు నృసింహగీతమును జేరికగా నపరంజివీణెలో
పలఁ బలికింప నూర్చుచును బాలిక యూర్పులచేత దీపికా
కలిక చలింప నెచ్చెలులు! గంటిరె మీమృదుగానలక్ష్మికిం
దెలియఁగ మెచ్చుచున్నయది దీవియ యంచు హసించు
నెంతయున్. 113

క. భాసురతనువల్లీవి
న్యాసము లలితమ్ము; సొమ్ము లల్పము లయ్యెన్

భాసిల్లెడుశృంగారవి
కాసము విచ్ఛిత్తి యయ్యెఁ గన; నె ట్లన్నన్. 114

11. లలితము:—

చ. వడియు శ్రమంబుతోడిభుజవల్లి మృదంగముమీఁదఁ జేర్చి కీ
లెడలిననూపురంబు ఘటియింపఁగ దూతికరారవిందమం
దడుగిడి కంపిత స్తనరయంబున నూర్పరదోఁప నింతి య
య్యెడ నటియించి నిల్చె సభయెల్లనునంగునిపాలుసేయుచున్.

12. విచ్ఛిత్తి:—

చ. పరిమితభూషణంబులును ఫాలముపై నెలవంక నామముం
బరఁగ నొయారి యై నయనపర్వ మొనర్చె వధూలలామ తా
విరళగణేయతారలు నవీనత రేందుకలావిలాసము
న్వీరుస వెలుంగఁగా విదియనాఁటివిభావరి వొల్చుకైవడిన్.

క. వరునికథయం దనాదర
మరయఁగ బిబ్బోక మయ్యె; ననుమతిఁ బలుకం
దర మగు తగువేళల ను
త్తర మొసఁగమి విహ్వృత మనఁగఁ దగు; నె ట్లన్నన్. 117

13. బిబ్బోకము:—

క. అతఁడు గుణాభిరాము: డతఁ డంగజసన్నిభుఁడంచు నెచ్చెలు
ల్పతి యగుశ్రీనృసింహానరపాలు నుతింప లతాంగి సీటుతో
శ్రుతులఁ గరాంగుళు ల్మానిపె శోభనతచ్చరితాభిపూర్ణమై
యతిశయ మందు కర్ణయుగమం దవకాశ మొనర్చుకైవడిన్.

14. విహ్వృతము:—

ఉ. బాలిక యల్కతో మరలి పల్కక యుండియుఁ బ్రాణనాథుఁ డ
వ్వేళ ప్రసూతం బొనర్పఁ గడువేగచిరాయువటంచుఁబల్కఁగాఁ

జాలక రోషముం బ్రణయసంభ్రమము న్మది దొమ్ములాడ నీ
లాలక కుండలద్వయ ముదగ్రగతిక్ ఘటియించె వీనులన్.

చ. అలుకుట చకితము; నవ్వుచు
నలరుట హసితంబు; రతుల నతిసమ్మర్దో
జ్వలసౌఖ్యము కుట్టమితము;
లలనకుఁ జపలత కుతూహలం; బెట్లన్నన్. 120

క. చకితము:—

చ. అడుగిడి నిల్చు నిల్చి చెలి కానలు వెట్టు నదల్చు సిగ్గునం
దడఁబడుఁ గాంతుఁ డున్నమణిధామ మొగిం జొరఁజాల
కెంతయు, న్వాడఁకు గృహంబు సొచ్చియుఁ గవాటముదాపున
నిల్చు నెచ్చెలు, ల్వాడిఁ జనఁ జూచినం బెనఁగు వారిజలోచన
మౌగ్ధ్యసంపదన్. 121

హసితము:—

చ. వదనసరోజవాసనకు వచ్చినతేఁటి నదల్చి చూడఁగా
నది యసితోత్పలంబు లని యత్తుల వ్రాలఁగఁ జేవిదుర్పఁగా
నది మరలం బయోజ మని హస్తయుగంబున వ్రాలె; నవ్వినన్
మ్మదవతి, యేమి సేసినను మాన దిదేమి యటంచునెంతయున్.

కుట్టమితము:—

చ. కెరలి ప్రియుండు మోవిపయిఁ గెంపులు నింపుటఁ బ్రౌఢవశ్యతన్
త్వరత నెఱుంగ లేక పిదప న్నిలువద్దము చూచి సిగ్గునం
దరుణి చెలు ల్గనుంగొనినఁ దా రిఁక నేమని యాడుకొందురో
వరుని నటించుఁ జిల్క_కు నవారణ ముద్దులు వెట్టు సారెకున్

8. కుతూహలము:—

చ. కలికి నృసింహభూవిభునిఁ గాంచి నవప్రణయాభిరామయై
కలితకరాబ్జకేళికమలంబు భ్రమింపఁగఁ జేసె విభ్రమం
బలవడఁ బ్రాణనాథహృదయాబ్జము ని న్నెడఁబాయలేక యి
ట్లిలమి భ్రమించుచున్నదని యేర్పడఁ జెప్పెడిచందమందఁగన్.

తే. మఱియు శృంగార మంగనామణులయందు
నంకురితపల్లవితపుష్పితాది భేద
వర్ణితాకృతియై దశావస్థ మయ్యె;
పీనినామక్రమంబును విస్తరింతు. 124

క. ఇలఁ జూచుట చింతించుట
తలఁచుట గుణవినుతి యరతి తాపము లజ్జా
స్ఖలనము గమనము మూర్ఛయు
నల ధన్యత యన నవస్థ లగు; నె ట్లన్నన్. 125

1. చక్షుఃప్రీతి:—

మ. అనురాగాంబుధి యబ్బి వెల్వడినయట్లాపూర్ణశుభ్రాంబువుల్
దనువల్లిం డిగజాఱఁ గన్నఁగవ లేఁదళ్కొల్పిసాళించుచుఁ
ననవిల్లాకనిపుర ప్రవేశకలనానాళీకదామంబులై
తనరం గోమలి నిన్నఁ జూచె నరసేంద్రా! సాంద్రతేజోనిధీ.

2. చింత:—

మ. అరవిందంబు విలాసమందిరము; నీహారాంశుఁ డేకోదరుం;
డరయ న్గోత్రవిరోధ మేటికి? ననర్హాం; బంచు నూహించి యి
ర్వారఁ బొందించుపయోధికన్యక్రియఁ జేర్చుం గేలు గండస్థ
లిం,దరుణీరత్నము చింతచేత నరసేంద్రా! సాంద్రతేజోనిధీ.

3. సంస్మృతి:—

మ. వరభూషాదులపై మనం బిడక దృగ్వ్యాపార మెంతేఁ బర
స్పరసందర్శనజాతిభిన్న మయి చూపట్టుంగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలత నీసాంగత్యముం గోరి మా
హరిణీలోచన యాత్మయందు నరసేంద్రా! నిన్ను భావించెరా.

4. గుణకీర్తనము:—

మ. పలుకుం దో డగువీణలోఁ జెలియ నీపై గీతము ల్మీటఁ దో
య్యలిమైనీడ మెఱుంగుఁగాయనిరవై యవ్వీణలోవాణి యో
లలితాంగీ! మనచిత్తముం బ్రియుఁడు కొల్ల ల్వోట్లుగాయంచు
వె,ల్పలికిం దానుబుసాడ వచ్చె ననఁగన్పట్టు న్నృసింహాధిపా.

5. అరతి:—

మ. నిరతం బాత్మకరాంఘ్రిబాహునఖకాంతిస్ఫూర్తికిం దిగ్గుడై
శరణం బొందు ప్రవాళపద్మబిసపుష్పశ్రేణికిం గ్రమ్మఱన్
శరణం బందుట హీన మంచునో మదిన్ శైత్యోపచారక్రియా
గరిమం బొల్లదు మానినీమణి కడంకన్ శ్రీనృసింహాధిపా

6. తాపము:—

మ. ధవళాశ్రీమణిమేను హేమలతయ న్నత్నంబు మున్నెల్లఁ ద
త్కవిలోకోక్తియటంచు నుంటి; నది తథ్యం బయ్యె; నెట్లన్న
భవ్యవియోగానలతప్తమై నిబిడబాష్పాసిక్తమై డస్సియు
న్నవశోభాతిశయంబుఁ జెందె నరసేంద్రా! సాంద్రతేజోనిధీ.

7. లజ్జాత్యాగము:—

మ. చెలి సీమూర్తి లిఖించి చిత్రఫలకం జెన్నొందుబాష్పాంబుపి
చ్ఛిలమా పయ్యెదమీఁదఁ జేర్చుకొన నాచిత్రం బలక్ష్యం
బుగా, బళిరే! కట్టినచీరయుం బగయ కాఁ బాటించె దైవం

బటం, చలినీలాలక యార్తిఁ జెందు నరసింహా! యింకఁ
బాలింపుమీ. 133

8. గమనము:—

మ. చెలుల న్వంచనచేసి యొక్కతయ తాఁ జెన్నొంద నీయొద్దకు
న్నలినాక్షీమణి రాఁ దలంచి నవరత్నప్రోతసౌధాంగణ
స్థలుల న్వోన్చని వీచ్చునిశ్వలతనుచ్ఛాయ న్నిరీక్షించి నె
చ్చెలి యేతెంచె నెఱుంగఁ బోలు ననినిల్చెన్ శ్రీనృసిం
హాధిపా. 134

9. మూర్ఛ:—

మ. బలితంబైన యనంగవేదనలచేఁ బల్తాఱు నిల్పోపలే
కలినీలాలక ప్రాణము ల్వోడలి నేత్రాంభోజమార్గంబునం
గలయం బ్రాఁకుచు వచ్చియన్నెలవునం గన్నీటియే అడ్డమై
నిలుపన్నిల్చె నృసింహభూవరమణ! మన్నింపంగఁ బాడింతటన్.

10. ధన్యత:—

మ. శుకవర్గం బొకమాటలో మెలఁగె నాసూనాయుధుం డాంత
రం, గికుఁడై యుండె మరాళ మొక్కనడకం గ్రేళ్లబ్బి
వర్తించెఁ బా, యక వేడ్క న్నుముఖత్వ మొందె శశి మాయ
బ్రౌఢిసేమంబుతో, నకలంకస్థితి నీవు గూడ నరసింహా! రాజ
కంఠీరవా! 136

VIII. శృంగారశబ్దకుటుంబము:—

తే. తెలియ శృంగార మిదియును ద్వివిధ మగుచుఁ
బరఁగు సంభోగవిప్రలంభంబు లనఁగ;
నందు బహుభేదముల నగణ్యంబు గాక
యేకవిధ మయ్యె సంభోగ మెట్లనన్న. 137

సంభోగము:—

మ. మరుఁ డాచార్యుఁడుగా విశీర్ణకబరీమాలాళి పుష్పాంజలి
స్ఫురణ ల్గాఁ దదుపేతభృంగనినదస్తోమంబు గానంబు గా
వరమంజీరరవంబు తాళగతి గా వర్ధిల్లుశాతోదరీ
సురతవ్యత్యయవేగతాండవ మొనర్చుం జింతితాభీష్టముల్.

విప్రలంభము:—

క. పురుషులకుఁ దలోదరులకు
నరయంగా విప్రలంభ మభిలాషేర్ష్యా
విరహప్రవాసకారణ
పరిణతిచే నాల్గుగతులఁ బరఁగుచు నుండున్. 139

క. కలయుటకు మున్ను కోరిక
యిల సభిలాషంబు; మాన మీర్ష్య; విరహ మౌఁ
గలసి యెడఁబాయ; హృదయో
త్కలిక; ప్రవాసము విదేశగతి; యె ట్లన్నన్. 140

అభిలాషము:—

చ. అనయము శ్రీనృసింహులలితాంకతలంబున నుండవచ్చు; నా
యనఘునఖాంకసంగతుల నందఁగ వచ్చు; నృపాలమౌళితో
జనువునఁ గుల్క వచ్చు; గుణసంగతి మెచ్చులు చూపవచ్చు;
నో, వనజదళాక్షి! యీకనకపల్లికనైనను ధన్యనౌదుగా. 141

ఈర్ష్య:—

మ. వదనాగ్రంబున వాణి యున్నది మము న్వాక్రువ్వ నీ; దిందిరా
మదిరాక్షీమణి యున్నదక్షుల మము న్మన్నించి వీక్షింప నీ;
దదియుంగాక నృసింహ! నీవిపులబాహాశ్లేష మే నొంద నో
ర్వదు భూదేవి; బహుప్రియాకత నినుం బ్రార్థింప నిం కేటికిన్.

3. విరహము:—

ఉ. నెచ్చెలు లీనృసింహధరణీవరుఁ దెచ్చెద మంచుఁ బోయి రా
రిచ్చట నీవునుం గరుణ యించుక లే కిలరంపుగుంపులం
గ్రుచ్చెద వేల?మత్ప్రియునిఁ గూర్పుము మన్మథ!నీకుమద్విభుం
దెచ్చుటకై యెసంగెద మదీయకటాక్షము లన్యథాస్త్రముల్.

4. ప్రవాసము:—

చ. చిరయశ! యోబభూవరనృసింహ! భవద్రిపుకాంత కాననాం
తరమున కేఁగి యంరు నిజనాథునిఁ గానక మన్మథార్తయై
వరుని సరోజపత్త్రమున వ్రాయునెడం గరము ల్వెమర్వఁగా
నరయనిజాంగకంబె పగయయ్యెనటంచుఁదలంచు దైవమున్.

5. రసాభాసము:—

క. పలువుర కొకభామినిపైఁ
దలఁపును, నొకవారసతికిఁ దగఁ బలువురపై
వలపును, మృగవిహగాదుల
కెలవు రసాభాస మయ్యె నీతి; నెట్లన్నన్. 145

చ. అలఘువిశీర్ణపక్షయుగమై యమితోన్నమితోర్ధ్వకాయమై
గళరవము ల్దలిర్పఁ బ్రియకాంతకు ముద్దులు పెట్టి యబ్బునం
బలుమఱు మేడపై కెగసి పక్షము ద్రిప్పుచుఁ గుంచితాస్యమై
పొలఁతుకఁ బిల్చుపిచ్చుకపోతముహసంకృతనాదమాధురిన్

క. భావింప భావశాంతియు
భావోదయభావసంధిభావశబలతల్
భావం బడఁగుట పుట్టుట
ద్వైవిధ్యము బహుత యనఁగఁ దగు; నెట్లన్నన్. 147

6. భావశాంతి:—

చ. తలఁపఁగ రాజశేఖరుఁ డతండు: తలోదరి! సర్వమంగళా
కలితవు నీవు; మీర లొకగాత్రముకైవడిఁ గూడి మాడుచుం
జెలఁగుటయొప్పుఁగా;కలుఁగఁజెల్లునెమీ?కనిబోటిమ్రొక్కఁగా
లలనకుఁ దోఁచె బాష్పసలిలంబు నివారితమానపంకమై. 143

7. భావోదయము:—

ఉ. మేలము లాడువేళన సమేలములై చెలు లెల్లఁ గూడి నో
బాలిక! శ్రీనృసింహనరపాలు వరించెదవే? యటన్న నీ
లాలకయంగవల్లిఁ బులకాంకురము ల్గన లొత్త నే మనం
జాలక యూర కుండె ననిశంబు వినమ్రముఖాంబుజాత యై.

8. భావసంధి:—

మ. హరి కానంగ శరాళి యై, యరికవేలాభీలదివ్యాశుగో
త్కరమై, శౌరికిఁ బాటలాబ్జకలికాదామంబులై, వైరికి
న్నిరతాగ్నిప్రభలై వెలుంగునరకానీకాధికోల్లాసభా
సురసత్యారమణీకటాక్షములు ప్రోచుఁ శ్రీనృసింహాధిపున్.

9. భావశబలత:—

మ. చెలు లేమందురొ భావవీథి,నటా!శ్రీనారసిం హేంద్రుకాఁ
గిలి నాకెన్నఁడు గల్గునో? నృపతితోఁ గ్రీడింపఁగాఁ బోవుచం
చలపుంజిత్తము నేమి సేయుదు?గురు న్నద్భక్తిఁ బ్రార్థింతునో?
యల ప్రాణేశ్వరుఁ జూడకున్నఁ బరితాపాటోపము ల్హానునే.

10-నవరససంకరము:—

మ. జయలక్ష్మీరతమై, ప్రతాపయుతమై, శత్రుచ్ఛిదాధుర్యమై,
ప్రయతార్తావనమై, కపీంద్రగతియై, రక్తార్ద్రి మై, నిర్ఘృనో

దయవిద్యున్ని భమై,సకంప మయి,వందారుస్పృహాశూన్యమై,
నయ మొప్ప న్నరసింహఖడ్గ మమరు న్నానారసప్రక్రియన్.

రసాధిదేవతలు:—

సీ. హరికి శృంగారలీలాధిపత్య మొనర్చు;
గణనాథు హాస్యసంగతునిఁ జేయు;
నలికలోచనునిపై నధికరౌద్రము నిల్పు;
శక్రుపై వీరరసంబు నెఱిపు;
యమునిపై శోకమయత్వంబు ఘటియించు;
జగతి మహాకాలు సభయుఁజేయు;
శర్వరీంద్రుని జుగుప్సారసాన్వితుఁజేయు;
శతధృతి నద్భుతాన్వితు నొనర్చు;

తే. శాంతి బ్రహ్మంబు జేర్చు; నిచ్చలు నృసింహ
భువనభరణంబు వరవిష్ణు నివహహరణ
మీశతయు భోగము నసేకనృపతిహ్యాతియు
ననియు యశమును మతియు బోధాతిశయము. 153

సీ. మరకతానీకదంభమున శృంగారంబు
హాస్యంబు ముక్తాఫలౌఘరుచుల
గరుణ విద్రుమవర్ణగౌరవచ్ఛలమున
రౌద్రంబు కురువిందరత్నకలన
వీరంబు గోమేధికారోపితస్ఫూర్తి
భయము వైదూర్యశోభామిషమున
బీభత్స మింద్రనీలాభాగుణంబున
శాంతి నిర్మలహీరకాంతిగతుల

తే. నద్భుతము పుష్యరాగరాగాపదేశ
విలసితంబున సాకారవృత్తిఁ గాంచి
నవరసంబులు వొల్చు నీభవనవీథిఁ
బ్రబల! సుబలన్యసింహ! యోబయన్యసింహ. 154

క. కరుణాభయబీభత్సము
ఖరసంబులు శోకభీతిగాఢజుగుప్సా
కరములుగాను రసములై
తిర మగు; నె ట్లున్న దీనిఁ దెలిపెద వరుసన్. 155

ఉ. భావ మలంక్రియాగుణవిభాసితమై వికసద్రసోదయ
శ్రీవినివారితేతరవిశేషనివేదనమై యెలర్ప నీ
వావిరి దుఃఖమైన సుఖమై భవమైన విటీవిటాలియం
దావలఁ బూర్ణమై సహృదయాత్మలఁ గేవలహర్షమై తగున్.

తే. అల పదార్థంబు లగు విభావానుభావ
సాత్త్వికాదులఁ గూడి రసత్వ మొందు
నవని భావంబు వాక్యార్థ మనఁగ నెగడి
తంతువులుగూడి పట మనఁ దనరుకరణి. 157

ము. రమణీయోల్బణతాసమేత మగు నీరత్యాదిభావాబ్ధిలో
నమరం బుట్టుచు మున్గుచుం దగుఁ దరంగారూఢి సంచారిసం
ఘము; లేతత్ప్రతిపన్నమౌ రసము తత్కాలంబునందైన స
త్యము రామాదులయంద; నాట్యమున సభ్యావాసమై
భాసిలున్. 158

శా. లేఖేశప్రతిమానవైభవ! భవాశిష్టప్రవంతీమరు
చ్చాఖిస్పర్ధియశఃపరంపర! పరత్రాపాలకప్రాజ్ఞరా

జ్యాఖర్వస్థ యపుంజభంజనకృపాణాకల్ప! కల్పాంతవే
లాఖేలత్ప్రిబలార్క-కర్క-శమహోలంఘిప్ర తాపోచయా.

అచలజిహ్వాము:—

క. భోగాంబువాహవాహవి
భాగేహ-భావుకాంగ భావభవమహా
భాగమహీ భాగమహా
భోగావహ బాహ-భోగిపుంగవభోగా. 160

కవిరాజవిరాజితము

నిరుపమరూప! దిలీపమనూపమనీతికలాప! కలాపధర
స్మరణభవానుభవానిశమానితమానసపద్మసపద్మరట
త్క-రివరఘోటకకోటికరంభితకాంత! నిశాంతనిశాంతమహా
హరిహయదిక్తరణిస్ఫుర్ణైకవిభాధికలాభకలాభవనా. 161

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతా
లంకార నిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపఠనరచనా
ధురంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్ర తిమ్మ
రాజపౌత్ర సకలభాషావిశేషనిరుపమావధాన శారదా
మూర్తి మూర్తిప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహంబను
మహాప్రబంధంబునందు రసస్థాయి సామాన్యలక్షణంబును,
చద్బహూకరణంబును, విభావానుభావసంచారిభావప్రపం
చంబును, శృంగారచేష్టాప్రకరణంబును, నవస్థానిర్ణయంబును
సంభోగ విప్రలంభభేదంబును, రసాభాసభావశాంతిభావో
దయభావసంధిభావశబలతాసంకరతలును, రసవర్ణాధిదేవతా
విశేషంబును నన్నది తృతీయాశ్వాసము.

శ్రీరస్తు

కావ్యాలంకారసంగ్రహము

నరసభూపాలీయము.

చతుర్థాశ్వాసము

క. శ్రీకర! గభీరగుణర
త్నాకర! కటకాధిరాజహయపతిసేనా
భీకర! భుజప్రతాప
స్వీకృతజయసాంద్ర! నారసింహానరేంద్రా.

తే. అవధరింపుము దోషంబులను వచింతు;
నవియు శబ్దార్థగతము లై ద్వివిధము లగు;
నందుఁ బదవాక్యగతములౌ నరయ శబ్ద
దోషములు; వీనిలోఁ బదదోషతతులు. I —— 17.

సీ. అప్రయుక్తం బపుష్టార్థంబు నేయార్థ
మసమర్థకంబు నిరర్థకంబు
గ్రామ్యంబు విగతసంస్కారంబు గూఢార్థ
మన్యార్థ మశ్లీల మప్రతీత
మప్రయోజనము క్లిష్టార్థబంధంబు సం
దిగ్ధంబు విపరీతధీప్రదాయి
యవిమృష్టవిధేయాంశంబు పరుషంబు
ననఁగఁ గావ్యంబులం దరసి చూడ

తే. పదగతంబులు వెలయు సప్తదశసంఖ్య
గడలుకొన; వీనిలక్ష్యలక్షణములెల్ల
విస్తరించెదఁ గవితాప్రవీణసుకవి
నివహనిరతోపకారనిర్ణిద్రఘణితి. 3

క. ఈకవితాదోషోత్కర
మేకడ నీ వొసఁగుమాఁడ్క నియ్యక ఖలుఁడౌ
నా కుఱకుఱుదాతలకు మ
హాకుకవు లొనర్చు కృతులయందు వసించున్. 4

1. అప్రయుక్తము:—

క. కవులు ప్రయోగింపని పద
మవనిం దగ నప్రయుక్త మగు; నెట్లన్నన్
ద్రవిణైలబిలుం డల దు
శ్చ్యవనమహాభోగిఖేటసంస్తుతుఁ డనఁగన్. 5

2. అపుష్టార్థము:—

క. ఎనయఁ బ్రకృతోపయోగం
బును జెందక యున్నపద మపుష్టార్థంబౌ;
దునిమెను వింశత్యర్థా
ననువింశత్యర్థరథుసినందనుఁ డనఁగన్. 6

3. నేయార్థము:—

క. ఇలఁ దనసంకేతంబున
నిలిపినపద మెంచి చూడ నేయార్థం బౌ;
బలుతేనెదిండిగమి నగు
నలసాగరకర్ణయానయలక లనంగన్. 7

౩. అసమర్థము:—

క. ధర నప్రసిద్ధయోగం
బరసి ప్రయోగించు పదమ యసమర్థం బౌ;
శరధరరాజనికేతను
గురుపంకజచక్రహస్తుఁ గొలుతు నటన్నన్. 8

౪. నిరర్థకము:—

క. ఇలఁ బాదపూరణార్థం
బలవడిన పదంబు కృతి నిరర్థక మయ్యెన్;
దలఁపఁగ వెలయుచు లలి ను
జ్వల మగునీతనివిలాససౌష్ఠవ మనఁగన్. 9

౫. గ్రామ్యము:—

క. పామరులభాష గ్రామ్యము;
భామినికటిగల్లములు విభాసిల్లు ననఁ,
గోమలిచన్నులుఁగన్నులుఁ
గామునిపండువు లొనర్చుఁ గడువడి ననఁగన్. 10

౬. చ్యుతసంస్కారము:—

క. వ్యాకరణదుష్ట మగు పద
మేకడఁ జ్యుతసంస్కృతాఖ్య; మిది యొప్పన్నన్
శ్రీకమలకాంతపదసే
వాకర్తుఁ డనఁగఁ గరుణవారిధి యనఁగన్. 11

౭. గూఢార్థము; అనార్థము:—

క. కృతి నభ్యాతము గూఢం;
బతిశయరూఢివ్యపేత మనార్థంబై

క్షితిఁ దగు; 'శోణితనయసుం
డితఁ' డనఁగ 'సమానుఁ డితఁ డహిధ్వజుఁ' డనఁగన్. 12

10. అశ్లీలము:—

క. వ్రీడజుగుప్సామంగళ
శీలము లగు పదము లొకటఁ జేర్చిన నవి య
శ్లీలము లగుఁ గృతి; నేత
స్థూలములగు త్రివిధభేదముల నెఱిఁగింతున్. 13

క. వసుదేవయోని గోప్రీ
విసరమహాపీనకుచనవీనాశ్లేషో
ల్లసితుం డనఁ, గాలిందీ
రసవిహరణకరణనిత్యరసికుం డనఁగన్. 14

11. అప్రతీతము:—

క. అల శాస్త్రపురాణములనె
కల శబ్దం బప్రతీతకం బగుఁ గృతులం;
దలఁతు వృషాకపిఁ ద్రిజగము
నెలమి నజావృతముఁ జేయు నీశ్వరు ననఁగన్. 15

12. అప్రయోజనము:—

క. అవిశేషవిధాయకమై
కవిసినపద మప్రయోజకము; భూతివిభా
ధవళితహారసుతుఁ గొలుతును
నవనలినహరద్విపాస్య నయముగ ననఁగన్. 16

13. క్లిష్టము:—

క. దూరార్థము క్లిష్టం బగు;
ధారుణిఁ బవనాశనేంద్రధరమకుటాలం

కారమణిజనకవరపు
త్రీరమణకుమారరూపదీపితుఁ డనఁగన్. 17

14. సందిగ్ధము:—

క. సందిగ్ధ మనఁగఁ జెలఁగును
సందేహాస్పదపదంబు; సమరధరిత్రీ
సందీపితజయశాలి పు
రందరసుతవిక్రముండు రాముఁ డనంగన్. 18

15. విపరీతధీప్రదము:—

క. జగతి న్నిరుద్ధమతికర
మగునది విపరీతధీప్రదాఖ్యం బనఁగాఁ
దగుఁ గృతులఁ; నకులహీనుం
డగు నితఁ డన, నంబికావిటాసక్తుఁడనన్. 19

16. అవిమృష్టవిధేయము:—

క. అవిమృష్టవిధేయం బగుఁ
దవిలిన వర్ణ్యాంశ మప్రధానం బైనన్;
నవనవసంఫుల్లలతాం
తవసంతము వచ్చె నిపుడు ధరణి కనంగన్. 20

17. పరుషము:—

క. శ్రుతికటువు లైన పదములు
కృతిఁ బరుషము లనఁగఁ జెలఁగు నిలఁ; గుబ్జాజా
పతిమూర్ధధృతార్ధోడ్వ్ధి
పతిఁ గొల్తు నభీష్టసిద్ధిఫలమున కనఁగన్. 21

ii) వాక్యదోషములు:— 22

సీ. అక్రమంబు విసంధి ప్రక్రమభంగంబు
పునరుక్తియుత మసంపూర్ణ తరము
వాక్యసంకీర్ణంబు వ్యాకీర్ణ మధికప
దంబు వాచ్యవివర్జి తం బరీతి
న్యూనోపమం బధికోపమంబు సమాప్త
పునరాత్త మస్థానఘనసమాస
మనియతచ్ఛందంబు యతిభంగము పతత్ప్ర
కర్షంబు భిన్నలింగంబు భిన్న

తే. వచన మక్రియసంబంధవర్జి తములు
వాక్యగర్భితమును నన వాక్యదోష
వితతు లిరువదిరెం డయి వినుతిఁ గాంచు;
వీనిలక్షణలక్ష్యము ల్విస్తరింతు. 22

, అక్రమము:—

క. క్రమహీన మక్రమం బగు;
సమధిక మగు నితసికీర్తిశౌర్యచ్ఛాయా
సముదయమునకుఁ దినకర
హిమకరకిరణోత్కరంబు లెనయే యనఁగన్. 23

, విసంధి:—

క. అపగతలక్షణమును, గ్రా
మ్యాపుసంధియుఁ దగ విసంధి యనఁ దగు; నరిగె
న్నపరగిరి కినుఁ డనంగా,
నృపు లొప్పుదు రధికగుణవినిద్రతనంగన్. 24

3. ప్రక్రమభంగము:—

ఆ. ప్రక్రమంబు విడువఁ బ్రక్రమభంగంబు;
శౌరి దానవారిఁ జక్రధారి
నభవు నమితవిభవు ననవద్యచారిత్రు
విష్ణుఁ గొల్తు జిష్ణుఁ గృష్ణు ననఁగ. 25

4. పునరుక్తియుతము:—

క. ఎవయఁగ శబ్దార్థంబులు
పునరుక్తము లైన నదియె పునరుక్తియుతం
బనఁదగుఁ; జక్రాంచలమున
దనుజావళిఁ ద్రుంచుఁ జక్రధరుఁ డితఁ డనఁగన్. 26

5. అపూర్ణము:—

క. ధరలోఁ గ్రియాన్వయంబుల
సరిపోని దపూర్ణ మనఁగ సన్నుతి కెక్కున్;
నరపతి యొసఁగును ద్రవ్యము
పరఁగఁగ నౌదార్యశాలి బహుళము ననఁగన్. 27

6. వాక్యసంకీర్ణము:—

క. ఏకడ వాక్యాంతరితప
దాకీర్ణము వాక్యకీర్ణ మగుఁ; బొగడుదు రీ
భూకాంతుఁడు జను లెల్ల న
నేకగుణాన్వితుఁ డటంచు నిలలో ననఁగన్. 28

7. వ్యాకీర్ణము:—

క. భ్రాంతికరం బగు నన్వయ
మెంతయు వ్యాకీర్ణ మయ్యె; నిడుఁడు తిలకమున్

గుంతలములఁ గాంతకును ల
తాంతంబులు సెరువుఁ డిప్పు డంగన! లనఁగన్. 29

6. అధికపదము:—

క. తలఁపఁగ మిక్కిలి పదములు
గలిసినయది యధికపదము; కమలారికలా
కలితవిలాససముల్లస
దలఘుయశోవిభవశాలి యగు నితఁ డనఁగన్. 30

7. వాచ్యవివర్జితము:—

ఆ. వాచ్య ముజ్జగింప వాచ్యవివర్జితం
బనఁగ నెగడు; నాజి నభవు నైనఁ
దెగడు నితనిబాహుదీప్తాసి యనునెడ
'నాజి నభవుఁ దెగడు' ననుచుఁ బలుక. 31

8. రీతి:—

క. రసమున కనుచితమగు పద
విసర మరీతి యనఁ బొల్చు; విటజనహృదయ
గ్రసనాగ్రహగ్రహిళదృ
ష్టిసమగ్రోదగ్ర మతివశ్యంగార మనన్. 32

9. న్యూనోపమము; 10. అధికోపమము:—

తే. ఉపమ చాలకున్న న్యూనోపమం; బధి
కోపమాఖ్య మధిక ముపమ యైన;
హైమవసనుఁడైన హరి మేఘనిభుఁ డన,
నతివ పల్లవితలతాభ యనఁగ. 33

13. సమాప్తపునరాత్తము:—

క. క్రమ ముడిగి మగుడఁ బూనిన
సమాప్తపునరాత్త మయ్యె; శాశ్వతు నభవుం
గమలాక్షుఁ గమలనాభుం
గమలాపతిఁ గొల్తు ము క్తికై విభు ననఁగన్. 34

14. అస్థానసమాసము:—

క. అపచసమాసం బస్థా
నపటుసమాసంబు; రిపుల ననిఁ దునిమెద నే
నిపు డని వికటభ్రుకుటీ
విపులక్రోధాంధుఁ డయ్యె వీరుం డనఁగన్. 35

15. ఛందోభంగము, యతిభంగము:—

క. ఛందము యతియుం దప్పిన
ఛందోయతిభంగము లగుసు; ంగతి నితఁడు
కుందేందువిశదయశుఁడై
ముందుగఁ బూజించినాఁడు నస్త్రహరి ననఁగన్. 36

17. పతత్ప్రకర్షము:—

క. ఖీతి నుత్కర్షము దక్కినఁ
బతత్ప్రకర్షఁబు; గవయ భల్లూకమ్ము గీ
వితతివి భేదనగర్వా
యతసింహాభీల మీమహాటవి యనఁగన్. 37

18. భిన్నలింగము, భిన్నవచనము:—

ఆ. ఉవిదఁ బురుషుఁ బోల్పఁ, నొకని బల్వారఁ బోల్పఁ
భిన్నలింగమనఁగ, భిన్నవచన

మునఁగఁ జెలఁగు; నింతి వనజారివలె నన,
ఖడ్గ మురగవరులకరణి ననఁగ. 38

* అక్రియము లేక అశరీరము:—
క. తుదలఁ గ్రియాశూన్యము లగు
పదంబు లశరీర మనఁగఁ బరఁగు; న్విభవా
స్పద మగుమధుమాసంబునఁ
బొదలు తరూత్కరము కుసుమపూర్ణమయి యన్. 39

సంబంధవర్జితము:—
క. సంబంధవర్జితం బగు
సంబంధము విడువఁ; గరులు శైలములు తురం
గంబులు భంగంబులు సమ
రాంబుధివరతరణి యితనియసిలత యనఁగన్. 40

వాక్యగర్భితము:—
క. నడుమ నొకవాక్యపద్ధతి
తొడరిన నది వాక్యగర్భదోషము; ఖలులౌ
వెడమతులతోడిసంగతి-
కడుహిత మిది-నీ కొనర్పఁ గా వల దనఁగన్. 41

III అర్థదోషములు:— 17.
క. క్రమమున నిఁక నర్థజదో
షముల నెఱింగింతు సుకవిజనులకుఁ హీనో
పమ మధికోపమ మసమో
పమ మఖ్యాతోపమంబు పరుషము మఱియున్. 42
తే. వ్యర్థ మేకార్థము ససంశయం బపక్ర
మము విరుద్ధంబు విరసాతిమాత్ర హేతు

రహిత నిరలంకృతాశ్లీల సహచరచ్యు
తములు భిన్నంబు నన వీనిక్రమ మెనర్తు. 43

1. హీనోపమము,2అధికోపమము:—

తే. ఉర్వి ఘను నల్పుఁ బోల్ప హీనోపమంబు;
శ్వానమునుఁబోలె నితఁడు విశ్వాసియనఁగ:
నరయ నధికోపమం బల్పు నధికుఁ బోల్పఁ;
బునుకవట్టినపే నీశుఁ బోలు ననఁగ. 44

3. అసమోపమము,4అఖ్యాతోపమము:—

తే. ఉపమ సరివోని దిల నసమోపమంబు;
హలధరుఁడు మేరుగిరివోలె నలరు ననఁగ;
విను ప్రసిద్ధంబు గాని దవిశ్రుతోప
మంబు; వదనంబు కుముదంబుమాడ్కి యనఁగ. 45

5 పరుషము:—

క. పరుషార్థంబులు గలయది
పరుషం బను దోష మయ్యెఁ; బరఁగెడు నీభూ
వరుసౌందర్యమునకు వే
మఱు సరియా మంటఁ బడ్డ మదనుం డనఁగన్. 46

6 వ్యర్థము,7ఏకార్థము:—

తే. అప్రయోజనంబు వ్యర్థమా; ఫేనిలం
బైన జలధి దాఁటె ననిలతనయుఁ
డన; నభిన్నవాక్య మరయ నేకార్థమా;
సుగుణఖని చరిత్రశోభి యనఁగ. 47

10. ససంశయము:—

క. క్రమమతి పదములు నంది
ధ్ధమ్ము లైన ససంశయంబు; ధరణీవరుధై
ర్యము నగము గెల్చు ననఁగా,
నమరెడు సతిమేను మించు వసియించు ననన్. 48

11. విరుద్ధము:—

క. క్రమ మెడలి దేశకాలా
సముచితము విరుద్ధ మన్యో; సమదవిలోల
భ్రమరము చంపకవన మన,
సముదంచితకైతకంబు చైత్రం బనఁగన్. 49

12. విరసము:—

క. ధర ననుచితరసభావము
విరసం బగు; నితనిసమదవిద్వేషితలో
దరులు దరులందుఁ గుందఁగ
సరసము లాడుదురు ప్రేమ శబరు లఁటన్నన్. 50

13. అతిమాత్రము, 14. హేతుగహితము:—

క. క్షితిలో లోకాతీతం
బతిమాత్రము; నింగి నిండె నబ్జాక్షీకుచ
ద్వితయ మన; హేతుశూన్యము
సతిఁ గనుఁగొని భృంగపంక్తి చనుదెంచె ననన్. 51

15. నిరలంకృతి, 16. అశ్లీలము:—

క. ధర జాతిమాత్రశూన్యము
నిరలంకృతి; బాహ్యయుతుఁడు నృపుఁ డన; లజ్జా

కర మమ్లీలము; పద్మిని
సరసాంగజగృహము పద్మసౌరభ మనఁగన్. 52

4.సహచరచ్యుతము:—

క. సరిగా సరి గానిది యు
ర్వరపైఁ బొందింప సహచరభ్రష్టం బౌ;
బరఁగు నెలచేత గగనం,
బరుదుగ ఫేనంబుచేత నంబుధి యనఁగన్. 53

5.భిన్నము:—

క. భిన్నం బగు సంబంధవి
భిన్నం; బీతనివిరోధపృథివీశ్వరుఁ డా
పన్నుం డై తననుదురున
న్నలినజు వ్రాత శూన్య మని పల్కు ననన్. 54

6.రసవాక్యము:—

క. రసములు వాచ్యము లైనను
వెస నదియును దోష మయ్యె; విపులోగ్రరణం
బసదృశబీభత్సరసో
ల్లసితము శృంగారసహితలలన యనంగన్. 55

గుణములు:— 10

తే. ఇంక గుణముల వివరింతు; నివియుఁ గృతుల
దొరసి శ్లేష ప్రసాద మాధుర్య సౌకు
మార్య సమతార్థదీపనౌదార్య కాంతు
లనఁగ నోజస్సమాధులు ననఁ జెలంగు. 56

క. ఇల సంధిఁ గూడి పదములు
నెలకొని యొకపదమురీతి నిలిచిన శ్లేషం

బలరుఁ; బ్రసిద్ధపదంబుల
నలఘూక్తి ప్రసాద మయ్యె; నది యొట్లన్నన్. 57

శ్లేషము:—

శా. ఆలావణ్య మగణ్య; మాగుణగణం బవ్యాజ; మాతేజ ము
ద్వేలం; బావినయం బమేయతర; మావీర్యం బనిర్వాచ్య;మా
యాలాపం బతిసత్య; మావితరణం బాశ్రాంతవిశ్రాంత; మా
శీలం బార్జవమూల; మెన్నఁదరమే శ్రీనారసింహాధిపున్. 58

ప్రసాదము:—

ఉ. ముంగిటిపెన్నిధాన; మిలుముందటికల్పక; మర్థికోటిముం
గొంగుపసిండి; చెంగటిన కూడిన బంగరుకొండ; దొడ్డిలో
నం గల కామధేను వదనం; బెర యిూఁగలు లేనిచొక్కపు
ద్దంగెటిజున్ను నీవితరణంబు; నృసింహనృపాలశేఖరా. 59

క. సరసము లగు వాక్యంబులు
వరుసను వేర్వేఱ మించువగ మాధుర్యం;
బరయఁగ బొట్లు పిఱుందుల
నరుదగునది సౌకుమార్య; మది యొట్లన్నన్. 60

౫. మాధుర్యము:—

చ. అనయము యంత్రమత్స్యము నొకమ్మున శ్రీనరసింహుఁడే
యఁగా, వెసుకకుఁ బొఁతి పుల్గఱచి వేషము మార్చి బిలంబు
దూఱి కా,ననమున కేఁగి సిగ్గున నణంగి భరంపడి వీఁగి తా
విషం,బెనసి నతి న్బజించి నదఁ లీఁది భ్రమించెను రాసు లన్ని
యున్. 61

4. సౌకుమార్యము:—

ఉ. చెందొవవిందు మందువలెఁ జిందు రుచిం దగఁ జందనంబు వె
చ్చందన మొందు నిందుముఖిచందము డెందమునం దలంపనీ
యందమునఁ దె నందనమునందు మిళిందము పొందు పొంది
కం, జేందె న్నసింహ! కౌఁగిటను జేర్పుము ముందుగ మంద
గామినిన్. 62

క. లలితార్థభంగిఁ బాదం
బులు నాల్గిట నేకసరణిఁ బొదువ సమత యౌ;
నిల నర్థము వ్యక్తంబై
నలు వొందిన నర్థదీపనం; బెట్లన్నన్. 63

5. సమత:—

సీ. శరవేగములు లేవె చలయంత్రపాతీన
పాటనక్రియకు నేర్పడవు గాక;
చాతుర్యములు లేవె శారదాభండార
చూరకారశ్రీకిఁ జొరవు గాక;
వితరణంబులు లేవె వివిధయాచకన్యపా
లకకంఠదఘ్నము ల్కావుగాక;
సామర్థ్యములు లేవె సరిపన్యపథయాన
శాసనప్రౌఢికిఁ జనవు గాక;

తే. తొలుత గడిదుర్గముల నున్న దొరలు లేరె?
మహిమ నీమూడ్కిఁ గదనదుర్దసపాద
సారసస్తాంగహరణులు లేరు గాక;
నరనుతాటోప! యౌబయనరసభూప. 64

6. అగస్త్యుఁడు:—

సీ. నలువొందు నమరేంద్రునాగంబుసాటిగా
సామజంబుల నెల్ల సంతరించి
విఖ్యాతి కెక్కిన వెలిమావుసాటిగా గుఱ్ఱమ్ము.
సైంధవముల నెల్ల సవరణించి
మహిమ మించిన మింటిమ్రాఁకులసాటిగాఁ
బాదపంబుల నెల్లఁ బాదుకొల్పి
వన్నె కెక్కిన దేవవాహినిసాటిగా
నిల నెల్లయేఱుల నిరవుకొల్పి

తే. స్వర్గసృష్టికిఁ బ్రతిసృష్టి సలుపుకీర్తి
వసుధఁ గౌశికగోత్రపావనుఁడవైన
నీక తగుఁగాక! మఱి యన్యనృపులకగునె?
సరసగుణహార! యోబయనరసధీర. 65

క. కతిపయసంయుక్తాక్షర
వితతం బౌదార్య మయ్యె; విమలవిచిత్రా
యతవర్ణావృత్తులు గల
యతిమృదుబంధంబు కాంతి యగు; నెట్లన్నన్. 66

7. ఔదార్యము:—

చ. ఎదిరినయోబశౌరి నరసేంద్రునికీర్తినిజాంశుపంక్తికిఁ
మదనవిరోధి భీతుఁడయి మార్కొన కేఁగినఁ దద్రథంబు ద
త్పదనము నాక్రమించి రభసంబున నావృషభాధిపధ్వజుఁ
వెదకఁ జుమీ యజాండముల వేవెడలెం గడిలేనియీసునన్.

ళ. కాంతి:—

సీ. నెలవంకతోడి వెన్నెలవంక గలమేటి
నెలవంక రహితాంశునియతిఁ దెగడి
నన యమ్మువానిఁ గన్ననయమ్ము గలయింతి
ననయమ్ము దాల్చువానన్నఁ జెనకి
కడలేక తరిగొండ కడలేకడలఁ ద్రోయు
కడ లేకమైనమీఁగడల గెల్చి
కపురాలవన్నె చొక్కపురాల నగుమేని
కపురాలపోతు బింకంబు నణఁచి

తే. తనరుచులు లోకములు నిండఁ దనరుచుండు
లాటకరహాటలలనాలలాటఫలక
మలయజము లైన నీదునిర్మలయశంబు
లమితగుణసాంద్ర! నారసింహక్షితీంద్ర. 68

క. విలసితసమాసభరితో
జ్జ్వలబంధం బోజ మయ్యె సరి; యన్యగుణం
బులు మఱి వేఱొక్కటిపై
నలరింప సమాధి యయ్యె; నది యెట్లన్నన్. 69

ఴ. ఓజము:—

సీ. మందారబిసకుందకుందాదినిధిబృంద
బృందారకాస్థానశోభితయశుండు
హేలావిజితహాలహాలాశనోత్తాల
తాలాంకభుజదండతాండవుండు
దీనావననిదాన దానాంబుజనదీన
దీనాథపరిణయస్థితివిధాయి

భీమాసురవిరామరామాతిశయధామ
ధామాంబకనిభాసిదారితారి
తే. రాజమాత్రుండె వసుధాధిరాజమకుట
నికటవికటమహానీలనికరసుకర
మధుకరకరంభితాంఘ్రిపద్మద్వయుండు
సరసగుణహారి యోబయనరసశౌరి. 70

1), సమాధిः—

సీ. అల బలీంద్రునిచేత నడుగు వెట్టంగ నేర్చి
ధారాధరముచేత నీరు మోచి
కానీనుచేఁ గంచుకముఁ బూనఁగా నేర్చి
యెలమి దధీచిచే నెమ్ము బలిసి
క్షీరాంబురాశి ద్రచ్చినవెన్న నీడేరి
నైలింపగవిచన్నుఁబాలఁ బెరిఁగి
కల్పపాదపఫలోత్కరములఁ జవిగాంచి
వనజారి నెమ్మేన ననఁగి పెనఁగి
తే. ధరణిఁ బ్రోది వహించిన దానకన్య
సకలయాచకబాంధవు ల్సంతసిల్ల
నీకర గ్రహణావాప్తి నెరసె నోర!
వైరిగజసింహ! యోబయనారసింహ. 71

శబాలాంకారములు:—

తే. ఇఁక నలంకారనికరంబు లేర్పరింతు
నవియుఁ గవితాలతాంగికి హారకటక
కంకణాదులక్రియ నలంకరణకరణ
పరిణతులచే నలంకారభావ మొందు. 72

క. ఇవియును శబ్దాంబుల
ద్వివిధములై క్రమముతోడ పెలయు ననుప్రా
సవిశేషంబుల నుపమా
దివిశేషమ్ములను గావ్యదీపితసరణిన్. 73

తే. అం దనుప్రాసభేదంబు లైనశబ్ద
భవదలంకారముల మున్ను ప్రస్తుతింతు;
నడర నెడ లేక రెండు రెండక్షరంబు
లైనయు నియమంబు చేకమా; నె ట్లంటిన్న. 74

ఛేకము:—
పంచచామరము:—

స్ఫురత్కృపాబలప్రతాపభూతిధైర్యభూభరా
ర్చిరంగదానబుద్ధివైఖరి న్హరిస్హరి న్సుధా
హరు న్హరు న్గిరి గ్గిరి న్మహోనలు న్నలు న్రమా
గురు న్గురు జ్జయింతు వౌ; దగు న్నృసింహభూవరా. 75

తే. ఒక్కవర్ణంబు కడదాక నుద్ధరింప
బరఁగు జృంభణ వృత్త్యనుప్రాస మయ్యె;
దలఁప బునరుక్తి యయ్యెఁ దాత్పర్యభేద
మెనయు నియమంబు లాట మా; నె ట్లంటిన్న. 76

వృత్త్యనుపాసము:—

చ. సమదవిపక్షశిక్షణవిచక్షణదక్షిణాదోరనుక్షణ
భ్రమదసిదుర్ణిరీక్ష సమరక్షుపితక్షితిపక్షతక్షర
త్సమధికశోణితక్షురకృతక్షణరక్షితపక్షిలోక నిక్ష
గమలదళాక్షుఁ డేలు బలగౌరవసింహ! నృసింహభూవరా.

3. లాటానుప్రాసము:—

చ. ఘనతన్నృసింహుఁ జూడఁ గలకన్నులు కన్నులు;వానికౌఁగిటం
జనువున నేపు చూపఁగల చన్నులు చన్నులు; వానిమోవికిం
జొనిపిన పాటలాధరముజున్నులు జున్నులు; వానిమేనఁ జే
ర్చిన సరసాంగవల్లికలచెన్నులు చెన్నులువో తలోదరీ. 78

క. సమవర్ణయుగాధిక్యై
యమరిన నియమంబు యమక మగుఁ గృతులం; దా
యమకం బనేకవిధ మగుఁ;
గ్రమమున నొకరెండుమూఁడుగతు లెఱిఁగింతున్. 79

క. మేలిమి రెండవపాదము,
నాలవపాదంబు నొక్కఁనలువునఁ దనరం
జాలిన యమకము కృతులం
దాలింపఁగఁ బాదయమక మగు; నెట్లన్నన్. 80

4. పాదయమకము:—

క. ఔరా! యోబన్యపాలకు
మారా! మను మదనసమరమాధుర్యుఁడవై
ధీరా! న్యసింహా! కూడితి
మా రామను మదనసమరమాధుర్యుఁడ వై. 81

క. ప్రస్తుత మగు ముక్తపద
గ్రస్తం బన; నదియుఁ గృతులఁ బరఁగు బదాంతో
దస్తము పాదాద్యంతసు
విస్తృతము, పదాంతసింహవీక్షణ మనఁగన్. 82

పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము:—

క. సుదతీనూతనమదనా!
మదనాగతురంగపూర్ణమణిమయసదనా!
సదనామయగజరదనా
రదనాగేంద్రనిభకీర్తిరసనరసింహా. 83

సింహావలోకనముక్తపదగ్రస్తకము:—

క. మన వేటికి నూతనమా,
తనమాయెడఁ బ్రేమ? దనకుఁ దక్కితి ననుమా!
నను మానక దయ దనరం
దనరంతులు మాని నరసధవు రమ్మనవే. 84

పద్మబంధము:—

చ. కనుఁగొన రేకు లెన్మిదియుఁ గర్ణిక చుట్టిడి స్రగ్ధరాంస్రుల
న్మనుపటియేడువర్ణములునుం గడయేడుఁ బ్రవేశనిర్గతు
ల్మనుపడ నాల్గు దిగ్దళముల న్లిఖియించి విదిగ్దళంబులం
దెనయఁగ బాదమధ్యగము లేడును వ్రాయఁగ బద్మబంధమా.

స్రగ్ధర:—

రామాకశ్రీసమగ్రారణకృతభయముద్రాససక్తారమారా
రామారక్తాససద్రాప్రభరణపటిమాత్రాసకుస్తీకుమారా
రామాకుస్తీకుసత్రాప్రకటితరవిచిత్రాపవిత్రాసమారా
రామాసత్రాపవిత్రాశ్రయనరసరుచిగ్రామసశ్రీకమారా. 86

చక్రబంధము:—

క. పదిచుట్లు నాఱు రేకులు
పదిలపఱిచి సుకవి పేరు, పతి పేరును లోఁ

బొదలఁగ నేవంవిధగుణ
విదితంబగు చక్రబంధవిధమా; నెటనన్. 87

శా. రక్తౌనాకపమూర్తిభాసురగభీరావిక్రమోహాస్పదా
డక్తౌరమ్యమతిస్థిరాభరణవిద్యాకృత్యశజ్ఞిక్ష్వా
వక్షస్సింధుపకన్యకా నరసభవ్యా తిగ్మధీతంత్రదా
దాక్షిణ్యారతనాదవైభవవినోదాహామనాగాశ్వదా. 88

వృత్తకందగర్భపీసము:—

మహితవిద్వజ్జనమండలీవినుతసా
హిత్యప్రియంభవుకాత్యుదార
విితతభీమాహావవిక్రమక్రమసము
ద్యద్వైరినిర్భేదనాభిరామ
వినుతవిశ్రాణనవిభ్రమాపహసితా
నూనామరక్ష్మారుహా నృపేంద్ర
వినతభూపాలకవిస్ఫురన్మకుటర
త్నద్యోతితాంచత్పదా మహోత్మ.

తే. 'నిరుపమదయాపయోనిధినిరతభరిత
చారుచరితనిర్మలతరసత్యరుచిక
తరణికులమణీనరసింహధరణిరమణ
ఘనతరగుణానిధీ' మను జనులు వొగడ. 89

ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము:—

శా. భూనాథోత్తమ! జంభభంజనమహాభోగాభిరామక్రియా!
దానోజ్జృంభితవారిపూరభరితోద్యద్వార్ధివీచివ్రజా!

మానామేయ! సుధాబ్ధినిర్మలగుణా! మావర్మ్మ హాయూథప
శ్రీనూత్నప్రథమానభాగ్యవర! వైరివ్రాతభేదివ్రతా. 90

క. నీహారశిఖరిశిఖర
వ్యూహామితతుహినకణమహామహిమ! మహా
మోహావహావిమతవరా
కోహామణిహారినయన రూఢవిహారా. 91

లయగ్రాహి:—

మిత్రకులభూషణ! యమిత్రకులభీషణ! వి
చిత్రమ్మదుభాషణ! చరిత్రమణిహారా!
జైత్రవిశిఖాసన! బలిత్రిపురశాసన! ప
విత్రగుణభాసన! సగోత్రభృతిధీరా!
నేత్రశుభలక్షణ! సుపాత్రజనరక్షణ! కు
శాత్రవవిశిక్షణ! యకృత్రిమవిహారా!
గోత్రసమసింధుర! కళత్రితవసుంధర! ప
తత్రిరథబంధుర తనుత్రభుజసారా. 92

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసాధస్వతా
లంకార నిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపఠనరచనాధు
రంధర ప్రబంధాంక వేంకటరాయభూషణసుపుత్ర తిమ్మ
రాజపౌత్ర సకలభాషావిశేషనిరుపమావధాన శారదా
మూర్తి మూర్తిప్రణీతంబైన కావ్యాలంకారసంగ్రహం
బనుమహాప్రబంధంబునందుఁ ద్రివిధదోషనిర్ణయంబును,
గుణప్రకరణంబును, శబ్దాలంకారసంగ్రహంబు నన్నది చతుర్థా
శ్వాసము.

శ్రీరస్తు

కావ్యాలంకారసంగ్రహము

• నరసభూపాలీయము

పంచమాశ్వాసము

క. శ్రీనందనసౌందర్య! బు
ధానందనకీర్తివిజితహరిచందన! మే
ధానయనిధాన! దానే
దానీంతనకర్ణ! నరసధరణిశమణీ. 1

తే. అవధరింపుము లక్ష్మలక్ష్యముల నెల్ల
ననఘ! భవదీయనామధేయాంకితముగ
బహువిభక్తుల నొనరింతుఁ బద్యవితతి;
నింకఁ జతురార్థభవదలంకృతులు వరస. 2

వ. ఉప మానన్వ యోపమే యోపమా స్మరణ రూపక పరిణామ
సందేహ భ్రాంతిమదపహ్న వోల్లే ఖోత్ప్రే క్షాతిశయో క్తి
సహో క్తి వినో క్తి సమాసో క్తి వక్రో క్తి స్వభావో క్తి
వ్యాజో క్తి మీలన సామాన్య తద్గు ణాతద్గుణ విరోధా
భాస విశేషోపాధిక విభావనా విశేషో క్త్యసంగతి విచిత్రాన్యోన్య
విషమ సమతుల్య యోగితా దీపక ప్రతివస్తూపమా దృష్టాంత
నిదర్శనా వ్యతిరేక శ్లేష పరిక రాక్షేప వ్యాజస్తుత్యప్రస్తుత

ప్రశంసా పర్యాయోక్తి ప్రతీ పానుమాన కావ్యలిం
గార్థాంతరన్యాస యథాసం ఖ్యార్థాపత్తి పరిసం ఖ్యోత్తర
వికల్ప సముచ్చయ సమాధి భావిక ప్రత్యనీక వ్యాఘాత
పర్యాయ సూక్ష్మోదాత్త పరివృత్తి కారణమా లైకావళీ
మాలాదీపక సార రసవ త్ప్రేయ ఊర్జస్వి సమాహితంబు లన
డెబ్బది యలంకారంబులు. అందు రూపక పరిణామ సందేహ
భ్రాంతిమ దుల్లే ఖాపహ్న వోత్ప్రేక్షా స్మరణ తుల్య
యోగితా దీపక ప్రతివస్తూపమా దృష్టాంత సహోక్తి వ్యతిరేక
నిదర్శనా శ్లేషంబులు పదియాఱును ప్రతీయమానోపమ్యం
బులు; సమాసోక్తి పర్యాయో క్తాక్షేప వ్యాజస్తు త్యుపమే
యోపమానన్యాయాతిశయోక్తి పరికరా ప్రస్తుతప్రశం
సానుక్తనిమిత్తవిశేషోక్తులు పదియును ప్రతీయమానవస్తు
కంబులు; రసవత్ప్రేయఊర్జస్వి సమాహిత భావికంబు లేనును
ప్రతీయమానరసభావంబు లగు; కడమ యుక్తనిమిత్తవిశే
షోక్తిసహితంబు లగు నుపమాద్యలంకారంబులు నలువదియు
నస్ఫుటప్రతీయమానోపమ్యరసభావంబు లగు; నందు. 3

సీ. అవని సాధర్మ్యంబు త్రివిధమా; భేదప్ర
ధాన మభేదప్రధాన మరయ
నుభయప్రధాన మై; యొగి దీపకము తుల్య
యోగితయుఁ బ్రతివస్తూపమయును
దృష్టాంతమును సహోక్తియు నిదర్శన ప్రతీ
పము వ్యతిరేకంబు ప్రబలు భిన్న
సామ్యము; ల్రూపక సందేహ పరిణామ
ములు భ్రాంతిమదపహ్నుతులు నభిన్న

తే. సామ్యధర్మంబు లుల్లేఖసంగతముగ;
నుపమ యుపమేయకోపమయును ననన్వ
యంబు స్మరణంబుఁదలఁపభేదావిభేద
సహితసాధర్మ్యగుణవిశిష్టములు; మఱియు. 4

సీ. అతిశయోక్త్యుత్ప్రేక్ష లధ్యవసితమూల;
లొగి విభావన విశేషోక్తివిషమ
ములు నసంగతిచిత్రము లతద్గుణాన్యోన్య
ములు భావికవిశేషములు విరోధ
జన్యము; ల్వ్యాఘాతసహితంబుగాఁగ స
ముచ్చయంబు వికల్పము: బరిసంఖ్య
మల యథాసంఖ్య మర్థాపత్తి పర్యాయ
భవములు; పరివృత్తి ప్రత్యనీక

తే. తద్గుణసమాధులు వినోక్త్యుదాత్తసమము
లును స్వభావోక్తి లోకవర్తనభవములు;
గరిమ ననుమానకావ్యలింగములు తర్క
జంబు లర్థాంతరన్యాససంగతముగ. 5

సీ. కారణమాలికై కావళ్యిసార మా
లాదీపకంబు లుల్లసితశృంఖ
లావిచిత్రత్వమూలములు; వ్యాజోక్తి వ
క్రోక్తి మీలన మపహ్నుతిభవములు;
పరఁగు సమాసోక్తిపరికరంబులు విశే
షణజాతచాతుర్యసంభవములు;
కడమ శ్లేషాదర్థాలంకారము ల్వ్యాఘోది
తన్యాయనిరపేక్షతాయుతంబు;

తే. లీయలంకారముల కెల్ల నిలఁ బ్రధాన
మైన యుపమయ ముందుగా ననువు కొల్పి
యొకటి కొకటికి భేదము ల్వ్యక్తికటములుగ
సకవి నెఱిఁగింతు లక్ష్మలక్ష్యమ్ము లెలమి. 6

సీ. ఉత్ప్రేక్షవలె నసిద్ధోపమకా కన
న్యాయముకైవడి నభిన్నంబు గాక
హీనోపమయుఁబోలె నిల నహ్యాద్యము గాక
యుపమాన మనఘమై యుండెనేని
శ్లేషంబువలెఁ బదశ్లిష్టమాత్రము గాక
సార్థమై యల రూపకాదుల క్రియ
వ్యంగ్యంబు గాక సామ్యము వాచ్య మగునేని
యాపమ్యము ప్రతీప మట్లు తలఁప

తే. గ్రమవిపర్యాససహితంబు గాక యున్న
నలరు నుపమేయకోపమయట్లు సామ్య
ధర్మమిరుమాఱు వరుసలఁ దడవ కున్న
నుపమ యగు; దీనిభేదంబు లుగ్గడింతు. 7

తే. ఒనరు నది పూర్ణయును లుప్తయును ననంగ;
నందు నుపమాన ముపమేయ మలరు సమత
సామ్యవాచకమును గూర్పఁ జాలుఁ బూర్ణ;
గొన్నికడ మైన లుప్తయై కొమరుమిగులు. 8

తే. అందు నుభయాఖ్య యగుఁ బూర్ణ యార్థి శ్రౌతి
యనఁగ; రఘురామసన్నిభుఁ డనెడిచోట
నార్థి; కందర్పుఁడునుబోలె నలరుచుండు
నధిపుఁ డనుచోట శ్రౌతియై యతిశయిల్లు. 9

క. ధరయం దార్థియుఁ ద్రివిధాం
తర మయ్యె సమాసవాక్యతద్ధితగతయై;
తిరముగ వాక్యసమాసా
చరణంబుల ద్వివిధ యగుచు శ్రోతియుఁ దనరున్. 10

క. అల తద్ధితములయందుం
దెలియ వతిప్రత్యయంబు తెలుఁగున లేమిం
గలిగిన కల్పప్రత్యయ
మలరుచు నయ్యార్థియంద యది గనుపట్టున్. 11

ఉ. కావునఁ బూర్ణ పంచవిధ; కన్గొన లుప్తయు సామ్యధర్మ మీ
రీవిధిఁ గూర్ప కున్నయెడ శ్రోతియునార్థియునై యథోక్తసం
భావనవాక్యయుక్తయు సమస్తయు వాక్యసమాసతద్ధిత
శ్రీవిశదాత్మయై ధరణిఁ జెన్నగు సాయకసంఖ్య; నెట్లనన్. 12

సమాసగతపూర్ణార్థి:—

క. ఈవియుఁ జల్లఁదనంబును
గేవలసౌందర్యగుణము గిటికొనఁగఁ గళా
భావుకుఁడైన న్నసింహా
వ్హావల్లభుఁ డమరుఁ బూర్ణచంద్రోపముఁడై. 13

వాక్యగతపూర్ణార్థి:—

క. వెలయుజవరాంధ్ర తలఁపుల
వలపును నిలుపంగఁ జాలు వరరూపమునం
జెలఁగుచు నృసింహుఁ డలరుల
విలుకానికి సాటి యయ్యె విశ్రుతలీలన్. 14

తద్ధితగతపూర్ణోక్తి:—

క. ఏయెడల నియ్యనియ్యం
గాయలు గాచిన నృసింహనాకర మర్థులకుం
బాయనివేడ్క ఫలించుచు
నాయతగతిఁ గల్పకల్పమై విలసిల్లున్. 15

వాక్యగతపూర్ణశ్రౌతి:—

క. దివియును భువియు భుజంగమ
భువనంబును నిండి విమలభూరిప్రభతో
దివిజేంద్రతటినియో యన
నవిరళగతిఁ జొల్చు నీదుయశము నృసింహా. 16

సమాసగతపూర్ణశ్రౌతి:—

క. కరముల శంఖము చక్రము
నిరవుగ నురమందుఁ జెంది యిందిర దనరఁ
హరివలె వెలయుదు వౌరా!
నరసాహసయోబరాజనరసింహన్యపా. 17

పంచవిధానుపాత్తధర్మలుప్తోపమలు:—

శా. నీదోఃఖడ్గవిహీంద్రుఁడో యనఁ దగు; నీ దివ్యతేజోభరం
బాదిత్యుండునుబోలెఁ బొల్చు; భవదీయాలాపము ల్వల్లకీ
నాదబ్రహ్మమునాటి; నీకరము మందారోపమానంబు; నీ
ప్రాదుర్భావము మాధవాభ్యుదయకల్పంబౌ నృసింహాధిపా.

అనుపాత్తోపమానలుప్త:—

సీ. జలదంబుగతి నిచ్చి వెలవెలఁ బోఁటక
కలశాంబునిధిరీతిఁ గసరుకొనక

యీగిమ్రాన్వాలె ఫలం బిడి జిగి దప్పక
సురభికైవడిఁ గొలు వరసి యీక
కమలారివలె నిచ్చి క్రమ్మఱఁ గైకోక
బలిమాడ్కి నర్థిచే భంగపడక
చండాంశుసుతుష్టోల్కిఁ గుండమార్పులు గాక
వాసవమణిభాతిఁ ద్రాసమంద
తే. కొసఁగనేర్తువు యాచకవ్యూహమునకు
భూనుతానూనదానవిద్యానిరూఢిఁ;
బొసఁగ నీతోడ నెవ్వానిఁ బోల్ప వచ్చు?
సరసగుణహార! యోబయనరసధీర. 19

ఆనుపాత్తవాచకలుప్త:—

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నెదిరింపఁ
గలరె ధీరోత్తమగండబిరుద!
విమతకీర్తిప్రతాపములు నీచే సమ
కట్టునే యుభయచరగండబిరుద!
యరివధూతాటంకగరిమంబు నీచేతఁ
గలుగునే గండరగండబిరుద!
పరిపంథిగంధసింధురపంక్తి నీమ్రోల
నుండునే గండభేరుండబిరుద!
తే. యరుణపరిణతధామ! రామాభిరామ!
రామణీయకనిర్జితప్రసవబాణ!
బాణసాహిత్యపరిపాక! పాకవైరి
విభవసౌభాగ్య! యోబభూవిభున్నసింహ. 20

తే. 'అరుణపరిణతధామ రామాభిరామ'
యనెడిచో భానుకైవడి నలరుకాంతి
పంక్తి గలవాఁడు, రామునిపగిదిఁ బొల్చు
వాఁడు నను వాచకం బవివక్షితంబు. 21

అనుపత్తవాచకధర్మోపాదానలుప్తోపమ:—

సీ. ఇటు బేసితేజిల నెనయు మిన్నులతేరి
జోదు పుట్టినకొండఁ జూచినాఁడ;
నిటు నేలజేజేల కెఱుకైన చెంగావి
సుదసంజఁ దగు కొండఁ జూచినాఁడ;
నిటు కోడరాతు మైనిడ్డ సొమ్ములమేఁత
సొంపు లీనెడుకొండఁ జూచినాఁడ;
నిటు నల్లదేవరయింట నంటినకైల్ల
జోటి వా యని కొండఁ జూచినాఁడ;

తే. నిండు నందును సీతోడియీడువానిఁ
గడకతోఁ గానఁగానను గాన ననుచు
నిక్క మేబాస కైనను నిల్చువాఁడ
నరనుతాటోప! యోబయనరసభూప. 22

అనుపత్తవాచకధర్మోపమానలుప్తోపమ:—

మ. మహితస్ప్రాభవమానధుర్య! మితవాఙ్మార్యద! మీనాంకవి
గ్రహ!ముఖ్యాన్వయమూర్తి!శౌర్యరసమేఘుతాగ్య!మైత్రీసుధూ
ద్వహ! మేధాన్విత! మాత్రికాభరణ! మంత్రప్రౌఢ!మస్తాగ్రస
త్కహరిశ్రీచరణాబ్జ! వర్ధిలు గుణాధారా! నృసింహాధిపా. 23

తే. అలర 'మీనాంకవిగ్రహుం' డనెడిచోట
నిందు మీనాంకుమైనలె నింపు మీఱు

విగ్రహము గల్గువాఁడన వెలయు సామ్య
వాచకోపమానంబు లసూచితములు. 24

క. ద్వివిధం బగు సాధర్మ్యము
భువి నుపమానోపమేయముల కొక్కటియై
తవుటయు, రెంటికి ద్వివిధం
బవుట యన; ద్వితీయగతియు నలరు ద్వివిధమై. 25

క. ఘటి నేకార్థము శబ్ద
ద్వితయంబున సంఘటింప వెలయును వస్తు
ప్రతివస్తుత; యగు బింబ
ప్రతిబింబత యర్థశబ్దసార్థక్యమునన్. 26

వస్తుప్రతివస్తూపమ:—

క. అవనిఁ బరిష్కృత మయ్యెఁ
రవివంశం బోబశ్రౌరినరసింహునిచే
దివిచరతరుభూషితమై
నవనవగతిఁ బొల్చు నందనవనం బనఁగన్. 27

బింబప్రతిబింబోపమ:—

క. గురుశౌర్యయుతము నాయత
కరవాలము నగు నృసింహఘునభుజ మలరుఁ
దరళఫణామణికిరణ
స్ఫురణము జిహ్వాలమైన భోగియుఁ బోలెన్. 28

అనన్వయము:—

క. సరసం బగు నొక్కటికే
ధర నుపమానోపమేయధర్మము దిరమై

పరఁగిన ననన్వయం బగు;
నరయంగా దీనిలక్ష్య మూహింతున్. 29

క. నీదయకు నీమ జో డగు
నీదయ; నీజయమునాటి నీజయ; మిలలో
నీదానమునకు నెన యగు
నీదానము; నీకు సాటి నీవె నృసింహా. 30

ఉపమేయోపమ:—

క. నిపుణస్థితి నుపమేయం
బుపమానముఁ బోల, మఱేయు నుపమానం బా
యుపమేయముఁ బోలఁగఁ దగు
నుపమేయోపమ యనంగ నొగి; నెట్లన్నన్. 31

క. శరణాగతభరణంబున
నరసింహునిసాటి వచ్చు నరసాహసుఁ డీ
నరసింహుఁ; డితని కెన యా
నరసింహుఁడె కాక యితరనరులకు వశమే. 32

స్మరణము:—

క. ధర నొకవస్తువుఁ గనుఁగొని
వసుసం దత్సదృశమైన వస్తువు దలఁపన్
స్మరణం బని పాటింపుదు
రరయ నలంకారవేత్త; లది యె ట్లన్నన్. 33

క. ఇల యంత్రమత్స్యమేయను
విలు పూనిన శ్రీనృసింహవిభుఁ గాంచి జనుల్
తలఁపుమురు ద్రుపదకన్యా
కలితకరగ్రహణనమితకార్ముకుఁ బార్థున్. 34

రూపకము:—

మ. అల సందేహాముమాడ్కిఁ గాక యుపమేయం బెన్న
నచ్చన్నమై, యలఘూత్ప్రేక్షయునా నభిన్నమతిజంబై
యుండ కారోప మిం,పలరంగాఁ బ్రకృతోపమోగిపరిణా
మారోపతుల్యంబుగా, కల యారోపిత మిందు రంజనము
సేయ రూపకంబై తగున్. 35

క. అరయ రసజ్ఞులమతమున
నరు దగు నీరూపకంబు సావయవంబు
న్నిరవయవంబును వరుసం
బరంపరిత మనఁగఁ ద్రివిధభావము నొందున్. 36

చ. అరయ సమస్తవస్తువిషయంబును నేకతలప్రవర్తియై
యరుదుగఁ బొల్చుసావయవ; మవ్వలఁ గేవలమాలికాఖ్య
మా, నిరవయవంబు; శ్లిష్టమును నేర్పున శ్లేషవిహీనమా పరం
పరితము; తత్ప్రభేదములఁ బాయక కేవలమాలికాఖ్యమా.

క. కావున రూపక మష్టవి
ధావహ మగు; లక్షణంబు లల లక్ష్యంబుల్
వావిరి నొనర్తు వీనికి
భావజధనురసమరసవిభాసితఫణితిన్. 38

క. అవయవియు నవయవంబులు
వివరింప సమస్తవస్తువిషయం బిలలో;
నవయవి యవయవగమ్యం
బవునది యేకతలవర్తి యగు; నెట్లన్నన్. 39

సమస్తవస్తువిషయసావయవరూపకము:—

మహాస్రగ్ధర:—

హిమశైలద్వీపదీప్తం; బినమణిమహితం; బిందుశంఖాభిరామం;
బమరాంభోమత్స్యయుక్తం; బహిపలహారికం; బభ్రశైవాల
జాలం, బమితాశ్చాకుంఛినక్రం; బజహాదుడుకణం; బొత్తసం
ధ్యాప్రవాళం, బమరున్ శ్రీనారసింహోద్యతవిశదయశో
హారిదుగ్ధాబ్ధి వేడ్కన్. 40

ఏకదేశవివర్తిసావయవరూపకము:—

క. ధర నొఱ యను వల్లీకము
సరభసగతి వెడలి నీదుచటులాసి మదో
ద్ధురచరదరిధరణిధురం
ధరజీవానిలముఁ గ్రోలు నరసింహన్నృపా. 41

క. అవయవిమాత్రంబుననే
కవిమతి విశ్రాంతమైనఁ గన నిరవయవం;
బవని నిది కేవలంబును
ద్వివిధత మాలికయు నయ్యె; విను మెట్లన్నన్. 42

కేవలనిరవయవరూపకము:—

క. ఇల నీదుకీర్తిచంద్రిక
యలఘుతరస్ఫూర్తి నలినజాండకరండం
బులు నిండి వెల్లివిరిసె
న్నలనవఘసమానశీల! నరసన్నృపాలా. 43

మాలానిరవయవరూపకము:—

క. హరశిఖరిదరుల భాషా
తరుణీకుచగిరుల నమిరతరులం జెలఁగున్

ఝురులై సరులై విరులై
నరనుతమగు నీదుకీర్తి నరసింహన్నృపా. 44

క. రూపక కారణమై తగు
రూపకము పరంపరితము రూపింపఁగ; నిం
దేపగు నాల్గు విభేదము
లాపాదించెద నుదించితాయతఫణితిన్. 45

శ్లిష్టకేవలపరంపరితరూపకము:—

క. నిరతంబు రాజహంసలఁ
బరువెత్తఁగఁ జేయు నౌర! ఘటుచటులభవ
త్కరకరవాలకరాళ
స్ఫురితాంభోదము నృసింహభూపాలమణీ. 46

శిష్టమాలాపరంపరితరూపకము:—

క. కువలయవికసనహిమకరుఁ,
డవిరళదానాంబుదిగ్గజాగ్రణి, పద్మో
ద్భవసౌభాగ్యదివాకరుఁ
డవనిని నరసింహుఁ; డితని కన్యులు సరియే. 47

అశ్లిష్టకేవలపరంపరితరూపకము:—

క. కాతరతర విమతధ్వజి
నీతతకాంతారతతికి నీచేతిమహా
హేతి దవజ్వలనోజ్జ్వల
హేతి సుమీ యోబధారుణీశ్వరునరసా. 48

అశ్లిష్టమాలాపరంపరితరూపకము:—

మ. వనితానేత్రచకోరచంద్రిక; యశోవల్లీవసంతోదయం;
బనిదంపూర్వకథాసుధాబ్ధి; భుజగర్వాదిత్యపూర్వాచలం;

బనఘూోద్యద్గుణరత్నరోహణము నీయూకాక; మెవ్వారికిన్
వినుతింప న్వశమే? నృసింహ కరుణావిన్యాసధన్యాత్మ కా.49

పరిణామము:—

క. ధరలో నుపమేయమునను
నరుదుగ నారోప్యమాణ మగు నుపమానం
బరయఁ బ్రకృతోపయోగా
కరముగఁ బరిణామ మయ్యెఁ; గను మెట్లన్నన్. 50

క. నైలింపసతులకొఁగిఁట
దేలుటకై దివికి నేఁగు దృప్తారులకున్
నీలాల నిచ్చె నాయెను
నీలాలిత హేతి యోబన్నృపనరసింహా. 51

సందేహము:—

తే. విషయి విషయంబుఁ గవిమతి విహితసామ్య
దీప్తసందేహ మొంద సందేహ; మదియు
గరిమ శుద్ధంబు, నిశ్చయగర్భితంబు,
నిశ్చయాంతంబు నగు; దీని నిశ్చయింతు. 52

శుద్ధసందేహము:—

ఉ. ఇంద్రుఁడొ? యాయుపేంద్రుఁడొ? బలీంద్రుఁడొ? చాక్షుణ
చంద్రుఁడొ? హరిశ్చంద్రుఁడొ? రామచంద్రుఁడొ? రసాభ
రణప్రవణాత్ముఁడైన నా, గేంద్రుఁడొ? యానగేంద్రుఁడొ?
మృగేంద్రుఁడొ? యంచుఁ దలంతు ధార్య లీ, సాంద్రభుజ
ప్రతాపరణసాహసు నోబయనారసింహునిన్. 53

నిశ్చయగర్భసందేహము:—

మ. హరుఁడో యాఘనుఁ! డైన మౌళిధృతతోయంబెద్ది? దై తే
యసం,హరుఁడో యీనృపుఁ! డైన నవ్విహగవాహం బెద్ది?
వాణీమనో,హరుఁడో యివ్విభుఁ! డైన సారసనివాసాథ్యా
సనం బెద్ది? యం,చు రసజ్ఞుల్ వినుతింతు రాత్మ నరసజ్ఞోణీశు
వీక్షించుచున్. 54

నిశ్చయాంతసందేహము:—

సీ. తలపోయ వల్లీమతల్లికేగతిఁ గల్గె
నలసాలసానూనయానకలన?
భావింప మణిసాలభంజిక కెటు లబ్బె
లాలితాలాపలీలాకలాప?
మూహింప విమలవిద్యుల్లేఖ కేలీల
నొదవె ధాత్రీభాగయోగగరిమ?
మరయంగ మదనమంత్రాధిదేవతకు నే
గతిఁ గల్గె నంగసంగప్రసంగ?

తే. మనుచు శబరులు సందియం బంది యుంది
రెలియుదురు; తోనె నీధాటి కలికి తలఁకి
యహితవనితలు వనవాటి నడలుచునికి
నరనుతాటోప! యోబయనరసభూప. 55

భ్రాంతిమంతము:—

క. అల యుపమేయము ఛన్నత
నలరఁగ నారోప్యమాణ మగు నుపమానం
బిల నెఱుకపడఁగ భ్రాంతిమ
దలంకరణ మయ్యె; దీని నాపాదింతున్. 56

శా. చూడం జూడ నృసింహకీర్తిచయ మిూమ్మోణీనభోమధ్యమం
దేడం జూచినఁ దానయై నెగడఁగా నీక్షించి మిన్నేట నీ
రాడంబోయెడి బేసితాపసులు మే లా! మ్రొ్రాల సిద్ధించెఁగా
యూడం బోయినతీర్థమంచు మదిలో హర్షింతు రశ్రాంతమున్

అపహ్నవము:—

క. ఉపమేయము గా దని యిది
యుపమానమె యనఁగ నెంతయు నపహ్నవమౌ;
నపు డది ప్రాగారోపము,
నపహ్నవారోపమును, ఛలాదియు నయ్యెన్. 58

త్రివిధాపహ్నవములు:—

మ. గురుచక్రప్రభగాని శౌర్యసుషమాంకూరంబుగా; దిందుభా
స్వరకీర్తిద్యుతిపంక్తి గాదు నిబిడాంచత్కాంచజన్యప్రభా
భర మౌఁగా; నటుగాన విశ్వభరణప్రారంభముం గోరి యీ
నరసేంద్రాకృతి నుద్భవించెఁ గమలానాథుండు విశ్వంభరన్.

ఉల్లేఖము:—

క. అలరఁగ గృహీత్వభేదం
బుల నొకటియె పెక్కురూపముల నెడ నెడలం
దలపోయఁగ నుల్లేఖం
బలంకరణరాజ మయ్యె; నది యొ ట్లన్నన్. 60

క. బౌణుఁ డని బుధులు, మురజి
ద్బాణుం డని విమతభూమిపాలురు, సుమనో
బౌణుఁ డని సతులు తలఁపుదు
రేణాంకసమానుఁ డోబళేంద్రనృసింహున్. 61

ఉత్ప్రేక్ష:—

క. ఉపమేయమునకుఁ గలిగిన
యుపమానగుణక్రియాదియోగముచే నా
యుపమానమె యని తలఁచిన
నది యపు డుత్ప్రేక్ష యయ్యె; నదియును ధరణిన్. 62

క. క్రమమున వాచ్యయును, బ్రతీ
యమానయును నగుచు ద్వివిధ యగు; వాచకశ
బ్దము గలుగ వాచ్య యినఁదగు,
నమరఁగ లేనియెడల గమ్య యనఁదగు వరుసన్. 63

సీ. అలరెడు నీరెంటియందు జాతి గుణక్రి
యాద్రవ్యముల వాచ్య యబ్ధిసంఖ్య;
యవి నాల్గు వరుస భావాభావములఁ జెంద
నిల వసుసంఖ్య; యాయెనిమిదియును
నిరువదినాలుగౌ హేతు, ఫల, స్వరూ
పముల వేర్వేఱఁ ద్రిభంగిఁ జెంద;
నందు నెన్నిది, యెన్నిదగు హేతువు,ఫలంబు
నలరు వాచ్య,గుణ,క్రియానిమిత్త
తే. ములఁ బదాఱు బదాఱునౌ; నలస్వరూప
గతనిమిత్తంబులకు వాచ్య,గమ్యగతులు
గానఁ బదియాఱు నగు వాచ్యగస్వరూప;
మరయ గమ్యస్వరూప మష్టాఖ్యమయ్యె. 64

క. అల హేతు, ఫలనిమిత్తం
బులకుఁ గమ్యత్వమైన భువి హేతుఫలం

బులులేక రుచిర మగు నని
యలవడ గమ్యత్వ మిందు నగదిత మయ్యెన్. 65

క. కావున నేఁబదియా ఱగు
నా వాచ్యోత్ప్రేక్ష;గమ్య యటువలెనే భే
దావహ మగుచు నిమిత్త
ద్వైవిధ్యము నందు గమ్యతాస్థితి లేమిన్. 66

క. హేతు,స్వరూప,ఫలములు
నాతతగతి నెన్మి దెన్మి దయి యవియు నిమి
త్తాతివ్యాప్తిఁ బదాఱుగ
నేతఱి గమ్యయును నల్వదెనిమిది యయ్యెన్. 67

వ. ఇందు నేఁబదియాఱు భేదంబులం బొల్చువాచ్యోత్ప్రేక్షకుం
గొన్ని నామధేయంబు లెఱింగించెద. ఉపాత్తగుణనిమిత్త
జాతిభావస్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతి
భావస్వరూపత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావ
స్వరూపోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావ
స్వరూపోత్ప్రేక్షయు, అనుపాత్తనిమిత్తజాతిభావస్వరూపో
త్ప్రేక్షయు, ననుపాత్తనిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రే
క్షయు, నుపాత్తగుణనిమిత్తజాత్యభావహేతూత్ప్రేక్షయు,
నుపాత్తగుణనిమిత్తజాత్యభావహేతూత్ప్రేక్షయు, నుపాత్త
గుణనిమిత్తజాతిభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తగుణనిమిత్త
జాత్యభావఫలోత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతి
భావహేతూత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావ
హేతూత్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాతిభావఫలో
త్ప్రేక్షయు, నుపాత్తక్రియానిమిత్తజాత్యభావఫలోత్ప్రే

టయు ననఁ జతుర్దశభేదంబులఁబొల్చు జాత్యుత్ప్రేక్ష.
ఇట్లు గుణోత్ప్రేక్షయుఁ, గ్రియోత్ప్రేక్షయు, ద్రవ్యో
త్ప్రేక్షయుఁ బరస్పరచతుర్దశభేదంబులంబొంద వాచ్యో
త్ప్రేక్ష యేఁబదియాఱగు; జాతి యనఁగ సముదాయంబును,
క్రియ యనఁగఁ గృత్యంబును, గుణం బనఁగ రూపాదియు,
ద్రవ్యం బనఁగ నొకవస్తువు నగు; నేతదధికాధ్యవసాయ
మూలంబు లగు నేఁబదియాఱు భేదంబులకు నుదాహరణంబు
లొనరించినఁ జాల యగు ననుభయంబున దిఙ్మాత్రంబుగ
లక్ష్యంబులు నిరూపించెద; నెట్లనిన. 68

ఉపాత్తగుణనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. భవదీయబాహుపీఠిం
దవిలిన భూదేవి యుచితధనలాభమహో
త్సవకృతకుంకుమరుచివై
భవ మన నీశౌర్యశోభ పరఁగు నృసింహా! 69

ఉపాత్తక్రియానిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. నిరుపమరణదీక్షావ్రత
విరచిత మగు విజయలక్ష్మివేణియుఁ బోలెం
బరఁగుఁ గరాళభవత్కర
కరవాలమతల్లి యోబఘున నరసింహా! 70

అనుపాత్తనిమిత్తజాతిభావస్వరూపోత్ప్రేక్ష:—

క. నీచరణకమలనఖరుచి
వీచికలు నతారివీరవిభవము మగుడం
బ్రోచు సమీచీనసుధా
వీచికలనఁ బొల్చు, నోబవిభునరసింహా! 71

అనుపాత్తనిమిత్తజాత్యభావస్వరూపోత్ప్రేక్షలు:—

క. ఇల నసముద్రమువలె నీ
బలధూళి యొనర్చి సమదపరిపంథినధూ
విలసితబాష్పోదకముల
జలనిధిశతకము ఘటించు జగతి నృసింహా! 72

జాతిహేతూత్ప్రేక్షలు:—

క. పొందిన నృసింహానృపసం
క్రందనుసత్కీర్తిచేత గడఁగి త్రిలోకీ
మందస్మితంబుచే బలెఁ
జెందొవచెలియంకరుచివిశేష మడంగెన్. 73

జాత్యభావహేతూత్ప్రేక్షలు:—

క. రేల రవిలేమి నిరులౌఁ
బ్రిలోక్యం బనియుఁ బోలె ధాత సృజించెఁ
లాలితనిరుపమతేజో
నాళీకవనాప్తుఁడైన నరసింహేంద్రున్. 74

జాతిగుణోత్ప్రేక్షలు:—

క. ప్రమదమునఁ జెలఁగు జయమయ
కమలకు రంగస్థలంబు గావలసి సుమీ !
క్రమమున నరసింహేంద్రుని
సుమధికభుజమధ్య మతివిశాలం బయ్యెన్. 75

జాత్యభావగుణోత్ప్రేక్షలు:—

క. తగవరులు జగతి మగువలఁ
దెగటార్పరు గాన నీదు దృప్తారాతుల్

మగఁటిమి డిగవలసి సుమీ
తగ భీరువు లగుట యోబధరణిపునరసా! 76

క్రియాస్వరూపోత్ప్రేక్ష:—

చ. అనఘ! నృసింహ! నీఘనజయానకజాతభయానకాధిక [లై
ధ్వనులు గుహాగృహాగ్రముల వ్రాలఁ బ్రతిధ్వనిమేదురంబు
తనరె దిగంతశైలములు తమ్ము నెదుర్కొనువైరికోటికిఁ
సిను శరణంబు వేఁడుమని నేర్పున బుద్ధులు నేర్పులైవడిన్. 77

క్రియాభావస్వరూపోత్ప్రేక్ష:—

చ. భవదరిభూమిపాలకులపాలిక చెంచెత కాత్మదుర్దశల్
వివరముగా వచింప వనవీథి దయామతిఁ బల్కనీనియ
ట్లువిరళమందమారుతచలాచలచారుపలాశహస్తముల్
తవిలి విదుర్చు; శౌర్యగుణధామ! నృసింహనృపాలశేఖరా!

క్రియాహేతూత్ప్రేక్ష:— [పుం;

చ. మొగముముడించెఁగచ్ఛపము; మోమరవాంచె భుజంగపుంగ
డగము చలింపఁగా వెఱచె; నాదివరాహము మోరత్రోపునం
దెగువఁ బయోధిఁ జొచ్చె; సుదతీమకరాంక! నృసింహభూప! నీ
జగదభినంద్యభూభరణశక్తికృతాభిభవంబుచేబలెన్. 79

క్రియాభావహేతూత్ప్రేక్ష:—

చ. సరస! నృసింహ! నీయశముఁ జంద్రునిఁ ద్రాసున థాత తూఁచినఁ
సరభసవృత్తి నెత్తుడిగి సామ్యనిరూఢి వహింపలేమినో
యరయ గురుత్వహేతుమలినాంకనిరంకుశలోహటంకసం
కరమునఁ జెందెఁ జంద్రుఁడు, జగంబు మృగంబని చూచుచుండఁగన్. 80

క్రియాశబ్దలోత్ప్రేక్ష:—

చ. నరసుతశౌర్యవైభవసనాథ! నృసింహధరాధినాథ! నీ
వరజయభేరిభాంకృతిరవంబు దివిం బరిపూర్ణమయ్యె; నా
సురగణికాపరంపరకుఁ జోద్యముగా ననురూపనాయక
స్థిరపరిరంభసంభ్రమవిశేషము దెల్పఁగ నేఁగుదెంచెడిన్. 81

క్రియాభావశబ్దలోత్ప్రేక్ష:—

ఉ. గందపుఁగొండపై, నివము గ్రమ్మెడిమాత్తికనిర్ఝరీతటీ
చందనవాటిలోఁ, గనకసైకతసాంద్రగుహాగృహావళిం
జెంది ఫణీంద్రకన్యలు నృసింహనమందయశోమరందని
ష్యందముఁ గ్రోలుచుందురు విషాగ్నివహింపఁగ లేమికింబలెన్.

గుణస్వరూపోత్ప్రేక్ష:—

క. నరసింహభాగ్యసూచక
సురుచిరదృక్కోణశోభ చెలంగెఁ
శరణాగతభరణాయతి
కరుదుగ సాకార మగు దయారస మనఁగన్. 83

గుణాభావస్వరూపోత్ప్రేక్ష:—

క. బల, శశి, హార, భాషల్లకును
బొలుపుగ క్షితిలేనిమాడ్కి మొలబంటై, ఓ
మ్ములబంటై, మెడబంటై,
తలమునుకలు నయ్యె నరసధరణిపుకీర్తుల్. 84

గుణహేతూత్ప్రేక్ష:—

ము. అరయఁ శ్రీనరసింహకీర్తిచయ ముద్యన్ముఖ్యవర్ణోదయా
కరసామ్యంబున ధాతపైఁ గినిసియే కాఁబోలుఁ దత్తైన్యంధవో

త్కరసౌభాగ్యముఁ దన్మహాసనరుచిం గారించి భాషావర
స్థిరరూపం బయి తా సృజించె నరులక్ శ్రీకంఠసంకాశులన్.

గుణాభావహేతూత్ప్రేక్షు:—

క. హరిగరిమఁ దెగడి, సత్పథ
పరిచయలంఘన మొనర్చి భ్రమియించుఁ జుమీ
నరసింహభూమిపాలుని
యరు దగు సత్కీర్తి యవినయంబునఁ బోలెన్. 86

గుణహలోత్ప్రేక్షు:—

క. వడి నీకీర్తులఁ బోలెడి
కడిమిం దన కంచు తెలుపు గావలసి సుమీ
కడకడలియెడల గ్రుంకును
వెడవిల్తునిమామ యోబవిభునరసింహా! 87

గుణాభావహలోత్ప్రేక్షు:—

చ. తెగువరియై చెలంగు భవదీయకృపాణము వైరికోటియం
దగణిత దానకేలిరత మయ్యును జీవన మీ దటన్న లో
భగుణము లేమికిం బలె విపక్షనృపాలుర కెల్ల జీవనం
బొగిఁ దృణవృత్తి నిచ్చువిజయోన్నత! శ్రీనరసింహభూవరా.

ద్రవ్యస్వరూపోత్ప్రేక్షు:—

సీ. సటలేకా నొకకొంత చాలదు పౌరుషం;
బాయుధప్రౌఢి యింతైన లేదు;
జనన మెంచినఁ బ్రదోషంబుపా లౌట; మా
టికిఁ బుట్టినట్టి చోటికిని జేటు;
నెఱిఁ జిన్నవాని కెస్నుకగాని తనబల్మి;
ద్వేషిఁ గన్నను నోరు తెఱచుకొనుట;

పాటింప నోరి బొబ్బాట మేవడిగాని;
ఘోరాజిలో బుసకొట్టుచుంట;
తే. కొదవ దనకంచుఁ గ్రమ్మఱి నుదితుఁడైన
యల్ల నరసింహుఁడునుబోలె నసమసమర
సృమరఘోరప్రతాపుఁడై చెలఁగు దౌర!
సరసగుణహార! యోబయనరసధీర! 89

ద్రవ్యాభావస్వరూపోత్ప్రేక్ష:—

సీ. పొగడొందు చదలేటిపొందామరలు గోసి
శిరసుల నొఅపుగాఁ జెరువువారు;
చలిదేఱు కల్పకాసవరసంబులకుఁ ద
త్కోరకంబుల తావి గూర్చువారు;
వేల్పుఁగన్నియల నేవేళ దేశీయంపు
బిట్టుఁజేతల గాసి పెట్టువారు;
నమరునేజాజల్లు లగు నని బేసితా
పసులకూర్చము లూడ్వఁ బఱచువారు;
తే. నగుచు భవదసివిదళిత యవనన్యపతు
లహరహాము రాయిడి యొనర్ప నమరపురము
వాసవుఁడు లేనికైవడి వఱలుచుండు
నరసనృతాటోప! యోబయనరసభూప! 90

ద్రవ్యహేతూత్ప్రేక్ష:—

క. నరసింహ యోబభూవరు
నరసింహ! భవద్భుజాగ్రనటదసిచే భూ
పరిచితరాహువుచేఁ బలె
నరితేజోభానుబింబ మపహ్నుత మయ్యెన్. 91

ద్రవ్యాభావహేతూత్ప్రేక్ష:—

చ. స్థిరబల! యోబభూవరున్నసింహ! భవన్నవకీర్తిభూనభో2ం
తరముల నిండఁ దద్రుచివితానములోన విలీనమా సుధా
శరనిధి లేమిచే బలెఁ బ్రశాంతసరంతరతావకాశయాం
తరసుఖవాస మందె మురదానవభంజనుఁ డెల్లకాలమున్.

ద్రవ్యఫలోత్ప్రేక్ష:—

ఉ. రాజపురందరుండ వయి రంజిలు నీ కుచితంబు గాఁగ నీ
రాజితకీర్తి యభ్రగజరా జయి యున్కిఁ గాదె తారకా
రాజీకరాంబుశీకరపరంపరలుం దెలిమబ్బుజల్లులుం
దేజముతో ధరించె సుదతీమకరాంక! నృసింహభూవరా! 93

ద్రవ్యాభావఫలోత్ప్రేక్ష:—

చ. తనరు నసంఖ్యవాజిగజదారుణమై తగు నాదుసైన్యాల నేఁ
డెనిమిదిసైంధవేభముల నీడుగఁ దాల్చుట యెట్లుటంచు నా
కినుక నభంబు లే కునికికిఁ బలె శ్రీనరసింహుజైత్రవా
హిని యనిలోన నింగి కెగయించు సుదంచితరేణుపుంజముల్.

క. ధర వాచ్యోత్ప్రేక్ష కుదా
హరణము లివి కొన్ని; కడమ యన్యాకృతులయం
దరయఁగఁ దగు; గమ్యోత్ప్రే
క్ష రచింపఁగ లేదు నేర్పు చాలమి నిందున్. 95

అతిశయోక్తి:—

క. ఉపమేయ మింత దడవక
యుపమానమె నుడువ నతిశయోక్తి; కవిమహా
నిపుణోక్తిమూలమై తగు
నపరిమితప్రౌఢి నదియు నైదువిధములై. 96

తే. పరఁగ సంబంధమం దసంబంధ మనఁగ,
మఱి యసంబంధమందు సంబంధ మనఁగ,
భేదమందు నభేద, మభేదభేద
భావమును, గార్య హేతువిపర్యయ మన. 97

సంబంధాసంబంధాతిశయోక్తిః—

మ. అలఘుప్రౌఢిమ నీదుదానవిభవం బాలించి యాలించి ని
చ్చలు దానస్ఫురణం బడంగె సురభూజశ్రేణికిం; గల్గెనా
బలభిద్వారణగండకాషకలనప్రత్యగ్రలగ్నాధికో
జ్జ్వలదానం బొకవేళ గల్గు, నరసత్కోపాలచూడామణీ! 93

అసంబంధసంబంధాతిశయోక్తిః—

ఉ. చందనశైలసానువులఁ జాలఁ జెలంగు భుజంగబాలికా
బృందము శ్రీనృసింహవిభుఁ బేర్కొని పాడఁ దదీయగానని
ష్యందము లానువేడ్క బెరయంగఁగురంగతురంగమేఁగమిన్
మందగతిప్రసంగములు మానవు దక్షిణగంధవాహముల్.

భేదాభేదాతిశయోక్తిః—

క. అగు నొకటి కర్ణభూషణ,
మగు నొక్కటి కర్ణవైరి, హరిచందనపుం
జిగురును, నీచేఁ జిగురుం
బొగ డొందుట కిదియె భేదము నృసింహనృపా! 100

అభేదభేదాతిశయోక్తిః—

సీ. అమృతమూర్తికిఁ గళంకావాప్తి యెట్లని
మిహికాంశునిఁ గళంకరహితుఁ జేయ,
లోకబాంధవున కుగ్రాకార మెట్లని
భానుఁ బార్వణశీతభానుఁ జేయ,

మృత్యుంజయుని కేల మెడచుట్టు విసమని
గరళకంఠుని సితకంఠుఁ జేయఁ,
దలపోయ నరుఁడైన దాత కీమాలిన్య
మనుచితం బని ఘను నమలుఁ జేయ,
తే. మహితభవదీయసత్కీర్తిమధురవిధుర
వక్రమగు బ్రహ్మసృష్టి నతిక్రమించి
కమలజాండకరండంబు గడచి వెడలె
వైరిగజసింహ! యోబయనారసింహ! 101

కార్యకారణవిపర్యయరూపాతిశయోక్తిః—

సి. వెస నీప్రతాపాగ్ని దెసలఁ బర్వక మున్నె
పొగయు శాత్రవరాజపురవరంబు;
లల పురంబులధూమ మగ్గలింపక మున్నె
ప్రబలు వైరికళత్ర బాష్పవితతు;
లల జలంబులు ధాత్రి నవఘళింపక మున్నె
క్రేళ్ళబ్బు, వారి యకీర్తిపంక;
మాపంకసంకరం బంకురింపక మున్నె
పొడమ నసత్కీర్తిపుండరీక;
తే. మవుర! కవిబుధశుకపికనివహనిరత
ఫలితసురుచిరసురతరుపటిమఘటన
కలితకరతలకుసుమితకరజనికర
గరిమ మను పోచిరాజోబఘుననృసింహ! 102

సహోక్తిః—

క. నిపుణత ముఖ్యాన్వితమా
నుపమేయంబును సహార్థయోగాన్వితమా

నుపమానంబును బెరసినఁ
బ్రపంచితం బగు సహోక్తి రహి; నెట్లన్నన్. 103

సీ. నానారిభూనాథసేనాతతులతోనె
కటకముల్ దూఁటు నీపటహారవము;
భీతారిజాతాసువాతావళులతోనె
దివి కేఁగు నీచమూభవరజంబు;
ధీరాతివీరారిఘోరాంగములతోనె
వడఁకు సీకరతలోజ్జ్వలకృపాణ;
మస్తారిమస్తాగ్రవిస్తారములతోనె
నతిఁ జెందుఁ దావకోన్నతశరాస;

తే. మహితనృపరాజ్యలక్ష్మీమృగాక్షితోనె
వేడ్క నినుఁ జెందు సంగ్రామవిజయలక్ష్మి;
యనఘుతరపోచిరాజవంశాబ్ధిచంద్ర!
నరనుతాటోప! యోబయనరసభూప! 104

వినోక్తి:—

క. సంబంధిఁ బాసి మఱియొక
సంబంధికిఁ జారుతయు, నచారుతయుం బ్రా
ప్తంబుగఁ బ్రజ్ఞాధికులమ
తంబున నది యగు వినోక్తి ధర; నెట్లన్నన్. 105

చారుతావినోక్తి:—

ఉ. క్రూరత లేని చూపు; నెలకొన్నవికారము లేని రూ; పహం
కారము లేని యేపు; కలకాలము వేసట లేని ప్రాపు; సం
ప్రేరితయంత్రమానతనుభేదమునఁ సరిలేని తూపు; ని
ధ్ధారుణి నీకె పొల్చు గుణధామ! నృసింహనృపాలశేఖరా!

అచారుతావినోక్తిః—

క. కవి లేని రాజుకీర్తియు,
రవి లేని నభంబు, రూపరసభావములం
జవి లేని భామపొందును
రవ లేని విభూషణంబురహి నరసింహా! 107

సమాసోక్తిః—

క. ప్రకృతమువిశేషణంబులు
సకలంబును సామ్యధర్మసహితములై య
ప్రకృతముఁ దలఁపింపఁగ నది
య కృతి సమాసోక్తి యయ్యె; నది యొట్లన్నన్. 103

క. కలకంఠరుతులఁ బిలుచును;
ఫలములు చవి చూడుఁడనుచుఁ బదముల బెనఁగున్;
బలమఱి పఱచు భవద్రిపు
లలనాతతిఁ గాంచి వింధ్యలతలు నృసింహా! 109

వక్రోక్తిః—

క. వేరొక వివక్షఁ బలికిన
చాతుర్యకి శ్లేష, కాకుసంబంధముచే
వేరొక యోజన దెచ్చిన
నారయ వక్రోక్తి యయ్యె నది; యొ ట్లన్నన్. 110

ఉ. ఇంతి! భవన్మనోఽబ్జగతుఁ డెవ్వఁ? డినుం; డినుఁడైన బ్రహ్మనీ
కాంతుఁడొ? రాజశేఖరుఁడు గా నితఁ డాతఁడు గాఁడు;
రుద్రుఁడొ?, కాంత! లలాటలోచనుఁడుకాఁడు; నృసింహుఁడు;
మాధవుండొ? ని, న్నింతట మెచ్చితిం జెలి! నిజేశుఁడు మా
ధవుఁడొ శుభాకృతిన్. 111

స్వభావోక్తిః—

క. సహృదయహృదయంగమమై
మహి సున్నది యున్న యట్లు మాటలతేటల్
బహుళంబుగాఁగఁ జెప్పిన
మహితోక్తియె జాతి యయ్యె మది; నెట్లున్నన్. 112

సీ. తలచూపి మోసులై గ్రాసులై తళుకెక్కి
నిక్కి నక్కులవలె నెరసి బెరసి,
గెఱుకట్టి కళుకు లై గెరలి, పో కంతలై
వింతలై చెంతల విరివిఁ జెంది,
జిగిదొట్టి మిట్టులై బిగువులై బుగడలై
మొగడలై నిగనిగన్నిగల నెగడి,
కొనలుబ్బి గబ్బులై గుబ్బలై యపరంజి
కుండలై కొండలై దండ నించి,
తే. దొరసి యొండొంటి నొఱసి క్రిక్కఱిసి మెఱసి,
యగణితస్ఫూర్తి మొగమున కెగయు నీదు
వలుదవలిచన్ను గుబ్బ లోవలపులాఁడి!
నేఁడు నరసింహుకోఁగిట నెఱపఁ గలిగె. 113

వ్యాజోక్తిః—

క. తేజరిలు వేడ్కతోన
వ్యాజసముద్భూతమైన వస్తువు నెలమిన్
వ్యాజంబు చేసి డాఁచిన
వ్యాజోక్తి యనంగఁబొల్చు నది; యెట్లున్నన్. 114

క. బాలామణి నరసింహున్
పాలాగ్రణిఁ జూచి ప్రమదబాష్పావృతయై

లిలాసౌధసముత్థిత
కాలాగురుధూప మెంత ఘనమని పల్కున్. 115

మీలనము:—

క. అవనిం బ్రబలంబగు వ
స్తువుచే వస్త్వంతరంబు సొరిది నడఁగినం
గవులమతంబున మీలన
మవునది యన్వర్థమగుచు; నది యెట్లన్నన్. 116

శా. సీధాటీవిచలద్బలోద్భటభటానీకోదయద్భీతిచే
బాధాహేతువనోగ్రజంతుభయమున్ బాటింపకాత్మారిపు
స్కంధిశాంగన లద్రికందరల వెల్గించుం భుజంగస్ఫటా
సాధూద్యన్మణిపంక్తి గప్పుదురు దోశ్శక్తిన్నృసింహాధిపా! 117

సామాన్యము:—

క. అవిరళగుణసామ్యంబున
నవనిఁ వస్త్వంతరంబునం దేకంబై
ప్రవిమలవస్తువు మెఱసిన
నవు నది సామాన్య మనఁగ; నది యెట్లన్నన్. 118

క. నీకీర్తికాంతిలోపల
శ్రీకంఠుం డేక మైన, శివుఁ గానక యా
నాకనది జలధి కేఁగుం
బాకారిసమాన! యోబపార్థివునరసా! 119

తద్గుణాతద్గుణములు:—

క. తనగుణము విడిచి యన్యము
ననఘగుణముఁ గొనుట తద్గుణాఖ్య; మొరుగుణం

బనయము హేతువు గలిగియు
నెనయమియ యతద్గుణాఖ్య; మివి యెట్లన్నన్. 120

తద్గుణము:—

ఉ. కానల కేగి నీవిమతకాతరలోచన ప్రాణనాథుఁడుం
దాను భుజింపఁగా ఫలవితానము గోసెన నంచుఁ బోయి నా
నానిరవద్యకోకనదనర్మసఖాంగుళి పాటలాంశురే
ఖానిబిడంబులైన కసుగాయలె కోయు నృసింహభూవరా!

అతద్గుణము:—

చ. బలరిపురోగ! యోబనరపాలనృసింహ! భవద్యశంబుచేఁ
దెలుపగునిందులాంఛనము; దెల్పగుఁబ్రాక్తనభోగిభోగముఁ;
దెలుపగు రుద్రకంధరము; దెల్పగు భారతికోప్పు; గానిత్వ
త్ఖలరిపుదుర్యశోరుచివితానము తెల్పయి యుండ దెన్నడున్.

విరోధాభాసము:—

క. అమరవిరోధం బాభా
సము గాఁగ విరోధ మయ్యె; జగతి నదియునుం
గ్రమమునఁ జాత్యాదివిభే
దముల బహుత్వంబుఁ జెంది తగు; నెట్లన్నన్. 123

తే. జాతి జాత్యాదికముతోడ, జగతిఁ గ్రియ క్రి
యాదికముతోడ, గుణము గుణాదితోడ,
ద్రవ్యమును ద్రవ్యమున విరోధంబుఁ జెందఁ;
బది విరోధంబు లగువీనిఁ బదిలపఱుతు. 124

జాత్యాదివిరోధ, క్రియాదివిరోధములు:—

సీ. ధారాధరం బయ్యెఁ దనరు నీకాక్షేయ
మనతవాహిని కజీవనద మయ్యె;

కమలాకరం బయ్యె నమరు నీశౌర్యంబు
ఘనరాజహంసభీకరతఁ దాల్చె;
నీరంధ్రగతిమహావారణం బయ్యె నీ
సతీ-ర్తి హరిఘటాసఖ్య మొందె;
నవనిఁ బ్రభానిధి యయ్యె నీ నెమ్మేను
జైవాతృకత్వంబు సంఘటించె;
తే. ధర్మకర మయ్యెఁ బ్రతిపక్షధర్మ భేది;
నరనుతవిహార మయ్యెఁ గర్ణప్రమోద
శీల; మురుగోత్రభృతి యయ్యె జిష్ణువగుచుఁ
జెలఁగు నీబాహాయుగము నృసింహభూప! 125

గుణాధివిరోధ, ద్రవ్యవిరోధములు:—

మ. తలిరుంబోఁడి సరాగ యయ్యె ధవళత్వం బొందు, నుచ్చైఃస్తనా,చలభారాసహ యయ్యెఁ దా నచల యౌఁ;జర్చింపఁగా
నార్యయై, చెలువం బందియు నన్యభాష యగు; నీచేతో
జనస్రోహతక, నలినాక్షీమణి నేలు మింక నరసేంద్రా! సాంద్ర
తేజోనిధీ. 126

విశేషము:— (అలంకారము) -

క. ధారణి నాధేయము నా
ధారముగా, నొకటి నేకతరకలితముగా,
సారెకు నశక్యకరణం
బారూఢముగా విశేష మగు; నెట్లన్నన్. 127

ఆధారరహితాధేయము:—

చ. దురమున శ్రీనృసింహుఁ డతిదుర్మదవీరవిరోధిపంక్తిపై
సరభసవృత్తి నత్తలము సాఁపఁ బ్రదీప్తము లయ్యెఁ దన్మహా

మరకత, పుష్యరాగ, నవమౌక్తిక, విద్రుమ, నీలకాంతిచే
సురపదవీథిపై జనులచూడ్కి కభిత్తికచిత్రకర్మముల్. 128

ఏకానేకగోచరము:—

క. కలఁడు కలఁ, డన్నచోటం
గలుగు నృసింహుఁడవుగానఁ గానల, గిరులం
గలలోన, మ్రోలఁ, బిమ్మట
నలఘుస్థితి నీవ యగుదు వరికి, నృసింహా! 129

అశక్యకరణము:—

సీ. దారుణాఖండమార్తాండమండలము ను
ప్పొంగి గుటుక్కున మ్రింగవచ్చు;
గంభీరఘుమఘుమారంభసంరంభదు
గ్ధపయోధి చంగున దాటవచ్చుఁ;
జండికాజానేయుగండప్రకాండముల్
వీఁకఁ జివాలున ద్రేయవచ్చుఁ;
గుటిలోగ్రశతకోటికోటిసంఘాతముల్
కినిసి ఘణిల్లునఁ దునుమవచ్చుఁ

తే. గాని పశ్యదలీకభీకరదృగగ్ర
జాగ్రదుగ్రానలోజ్జ్వలజ్వాలనైనయు
గురుభుజాశౌర్య! నినుఁ జెక్కుఁదరమె యరుల
కౌబలేంద్రుని నారసింహాక్షితీంద్ర! 130

అధికము:— (లంకె రము)

క. ఆధారం బల్పంబై
యాధేయం బధికమైన, నది యల్పంబై

యాధారంబును నధికం
బైధర రంజిల్ల నధిక మగు; నెట్లన్నన్. 131

అధికాధేయము:—

క. ఘనరోమకూపవాతా
యనమల కణుపంక్తులగు నజాండంబులచేఁ
దనరు హరికుక్షి నడఁగక
యనఘోద్ధిత వెడలె నీదుయశము నృసింహా! 132

అధికాధారము:—

క. నీదునిరవద్యకీర్తి మ
హోదుగ్ధపయోధిలోన నాదిమరాజ
ప్రాదుర్భూతయశంబులు
ప్రోదిం బుద్బుదములట్లు పొల్చు నృసింహా! 133

విభావనా, విశేషోక్తులు:—

క. కారణము లేక కార్యము
ప్రారూఢం బైన నది విభావన; పెక్కుల్
కారణము లయ్యఁ గార్యము
చేరక యుండుట మహిత విశేషోక్తి యగున్. 134

విభావన:—

సీ. నలినారి లేని వెన్నెలలు; రాత్రులు లేని
తారలు; లత లేని కోరకములు;
కొలను లేని సితాబ్జములు; స్వాతిచినుకులు
లేని ముత్తెము; లేఱు లేని నురువు;

గ. లలరు వెల్తురు లేని వెలిమబ్బులు; హిమాద్రి
లేని మంచులు; వార్ధి లేని సుధలు;

గని లేని వజ్రముల్; గంధాద్రి లేని గం
ధములు; నభము లేని తారవితతు;
తే. హార! నీకీ_క్తిరుచులు మహానుభావ!
భావజాకార! కారుణ్యభాసపూన!
మానకురురాజ! రాజన్యమకుటనిహిత
చరణరాజీవ! యోబభూవరున్నసింహా! • 135

విశేషోక్తిః—

క. అని నీచాపఘనాఘన
ఘనము శరోత్క_రముఁ గురియఁ గపటాహితరా
డ్వనితలకు నెట్టి చోద్యమొ!
యనువొందవు కంకణంబు లౌబళనరసా! 136

అసంగతిః—

క. నేరుపుతోఁ గార్యంబును
గారణమును భిన్న దేశగతములుగా ని
ర్ధారుణిలోన నసంగతి
యై రంజిలు నంద్ర సుకవు; లది యొట్లన్నన్. 137

క. అనిలోన నీభుజాగ్రం
బనుపమతరవారిధార నందిన నేలా
యనయంబుఁ దాము వడఁకుదు
రనతారులు క్రిన్నసింహ! యతిబలసింహా! 138

విచిత్రాన్యోన్యములుః—

క. స్వవిరుద్ధఫలంబున్నకై
యవిరళయత్నము విచిత్ర; మన్యోన్యము భూ

వ్యవిభూషణభావంబునఁ
దవులుట యన్యోన్య మయ్యె ధర; నెట్లన్నన్. 139

విచిత్రము:—

క. నతిఁ జెందుదు రున్నతికై
ప్రతీపభూపతులు; నీదుభవనాగ్రబహిఃస్థితిఁ జెందుదురు గృహాంతఃస్థితికై, నరసింహ! శౌర్యజితనరసింహా! 140

అన్యోన్యము:—

క. లలన నృసింహునిఁ జెందెడి
తలఁపున మోదొడవు లిడఁగఁ దనులత చెలఁగెఁ
గలితవిభూషణములచే
లలితవిభూషణము లంగలతచేఁ జెలఁగెన్. 141

విషమము:—

క. అవిరళవిరుద్ధకార్యో
ద్భవము, ననర్థాంకురాభిపతనవిధానం
బు, విరూపఘటన మనఁగా
నవనిం ద్రివిధంబు విషమ; మది యొప్పున్నన్. 142

విరుద్ధకార్యవిషమము:—

క. కాలాహినీల మగు నీ
వా లాహవభూమియందు వఱలుచు రిపుభూ
పాలాననవైవర్ణ్యవి
భాలాభ మొనర్చు నోబపార్థివునరసా! 143

అనర్థవిషమము:—

చ. అమరుభవత్ప్రితాపతపనాతప మంబరవీథిఁ బర్వఁగా
సమదవిరోధిభూరమఁచంద్రముఖీవదనారవిందముల్
క్రమమున హర్ష మొందమియ కా,దనయంబు దృగంబునిర్ఝరీ
హిమజలదూషితంబు లగు నెంతయు శ్రీనరసింహభూవరా!

విరూపఘటనవిషమము:—

సీ. హయగజారూఢులై యలరురాజన్యపుం
గవులేడ? గవు లేడ? కంబుకంఠి!
ఘనభోగభాగ్యసంగతులైన మంత్రికే
సరులేడ? సరులేడ? చంద్రవదన!
సౌధవీథికలలోఁ జరియించు పుష్పకో
మలలేడ? మలలేడ? తలిరుబోఁడి!
చీనిచీనాంబరశ్రీఁ జెందు బాలికా
వలులేడ? వలులేడ? వామనయన!

తే. యనుచు నీదాడి కోడి కాఱడవిఁ బడిన
వైరిభూపాలకుల దురవస్థఁ జూచి
కాంతతోఁబల్కు వింధ్యపక్ష్మణకిరాతుఁ
డరిజయాటోప! తొరగంటినరసభూప! 145

సమము:—

క. అనురూపము లగు వస్తువు
ననయము నెనయంగ నది సమాలంకృతియై
ఘనత రసజ్ఞులమతమునఁ
దనరుం గావ్యంబులందు ధర; నెట్లన్నన్. 146

చ. అలరు రతిక్రతీశు,దమయంతి నలుక్,నలువొంద ముందుగా
నలువ సృజించి యందుకతన్ దనచే యళుకెల్లఁ దీఱి నే
ర్పలవడ నోలతాంగి! నరసాధిపు నిన్నును, గూర్చి ప్రేమసం
కలితముగాఁగ దంపతులఁగా నొనరింపఁగఁబోలు; మెచ్చితిన్.

తుల్యయోగిత:—

క. ప్రకృతంబులకైనను న
ప్రకృతంబులకైనఁ దుల్యభావము కలుగం
బ్రకట మగుఁ దుల్యయోగిత
యకలంకోపమ్యగమ్యమై; యెట్లున్నన్. 148

ప్రకృతతుల్యయోగిత:—

క. నరసింహారాజశేఖర !
నరసుత మగు నీదువితరణంబును, రణముల్
నిరతస్వాస్థ్యంబుగఁ గ్ర
మ్మఱి డేహి యనంగనీక మనుచుం బరులన్. 149

అప్రకృతతుల్యయోగిత:—

క. కొండలు, రంభాదులచనుఁ
గొండలు వడి నదరుచుండు ఘోరాజుల నీ
చండజయపటహారవము ల
జ్జాండంబులు నిండ, నోబయప్రభునరసా! 150

దీపకము:—

క. ప్రకృతము, లప్రకృతంబులుఁ
బ్రకటంబుగఁ గూడి తుల్యభావముఁ జెందన్
సుకవీంద్రుల మతమున దీ
పక మగు; నది గమ్యసామ్యపర; మెట్లున్నన్. 151

క. ధారుణి సదాలిసన్నుత
సారస్యం బగుచు విమలజలజము, రాకా
నీరేజవైరిబింబము
నీరమ్యయశంబుఁ బొల్చు నెమ్మి నృసింహా! 152

ప్రతివస్తూపమ:—

క. వేర్వేఱి వాక్యయుగమునఁ
బర్విన సాధర్మ్య మమరఁ బ్రఖ్యాతంబై
యుర్వీం ప్రతివస్తూపమ
సర్వజ్ఞుల మతమునందుఁ జను; నెట్లన్నన్. 153

క. రవి యొకఁడె ధురంధరుఁడో.
కవిసి తమోవితతి నడఁప, గవిదైన్యతమో
నివహంబు నడఁప నీవే
యవనిని ధూర్వహుఁడవ్ ఓబయప్రభునరసా! 154

దృష్టాంతము:—

క. బింబప్రతిబింబత్వము
నం బరఁగిన వాక్యయుగమునం గల సాధ
ర్మ్యంబు చెలంగిన దృష్టాం
తం బగు నది కృతులయందు; ధర నెట్లన్నన్. 155

క. అసదసురవిసరవిశసన
రసవిస్మరసాహసుండు రాముఁడె; ధరలో
నసమసమరతలసమదా
రిసమూహావిభేది వీవె, శ్రీనరసింహా; 156

నిదర్శన:—

క. ధర నన్వయంబు గూడక,
గరిమలు సామ్యంబు నెచట గమ్యముఁ జేయం
బరఁగునది నిదర్శన యన
నిరవొందును గృతులయందు; నిది యెట్లన్నన్. 157

క. బలవదరిరాజసేనా
జలధిఁ జీవనముఁ గ్రోలి జలధరశోభా
విలసనముఁ దాల్చె నీయసి
యలఘురణోత్సాహనరస! యాబళనరసా! 158

వ్యతిరేకము:—

క. ధర నుపమానముకన్నను
నరుదగు నుపమేయ మధిక మానన సామ్యం
బురుభేదకారణంబై
యిరవుగ వ్యతిరేక మయ్యె; నిది యెట్లన్నన్. 159

సీ. బహుతరాశాభ్రాంతి బయలు వ్రాకక యున్నఁ,
గువలయద్వేషంబుఁ గోరకున్న,
నీటితమ్ముల విరివోటు సేయకయున్న,
దోషాభిభూతుఁడై తొలఁగకున్న,
జగతి నందఱకును బగ లొనర్పక యున్న,
వారుణీసక్తిని బాఱకున్న,
ద్విజరాజపరిభవోద్వృత్తి చేకొనకున్న,
సరసుల నింకింపఁ జాలకున్న,
తే. సాటి యగు విశ్వవినుతశశ్వత్ప్రతాప
వైభవధ్వస్తదుర్వారవైరివీరుఁ

ప్రైన యోబయనరసింహానమితభువన
భవనభృతతేజమున కబ్జబాంధవుండు. 160

శ్లేషము:—

క. ప్రకృతము ప్రకృతంబులు
ప్రకృతాప్రకృతములు శబ్దపాటవమాత్ర
ప్రకటితసామ్యమునఁ జెందిన
నకలంకశ్లేష మయ్యె; నదియును వరుసన్. 161

క. నిరతము శ్లిష్టవిశేష్యత
నరుదందును ప్రకృతములును నప్రకృతములున్;
ధర నశ్లిష్టవిశేష్యము
లరయం బ్రకృతాప్రకృతము; లవి యెట్లన్నన్. 162

ప్రకృతశ్లేషము:—

క. పరిణతగుణభరితములై,
నిరుపమతరశాస్త్రకలన నిర్మిద్రములై
యిరవగు నీధర్మంబులు
నరనుత! యోబక్షితీంద్రనరసింహన్నృపా! 163

అప్రకృతశ్లేషము:—

క. అసదృశకాంతాశ్లేషో
ల్లసితుల, నుగ్రకరయోగలక్షితుల విభా
వసుల నగు నీదు తేజో
విసరము నరసింహ! యోబవిభునరసింహా! 164

ప్రకృతాప్రకృతశ్లేషము:—

క. అరిదరకరుఁడై సుమనో
వరభరణధురీణుఁడై యవారితలక్ష్మీ

స్థిరవాసభాసురుండై
నరసింహుఁడు పొల్చు నాజి నరసింహుఁ డనన్. 165

పరికరము:—

క. సాకూతమునై సఫలత
చేకొన్నవిశేషణములు చెలఁగఁ బరికరం
బై కృతుల వెలయుచుండు మ
హాకవిసంస్తుత్య మగుచు; నది యొట్లన్నన్. 166

సీ. దర్పితాహితనృపోత్తమములు నిన్నెదిరింపఁ
గలరె? ధీరోత్తమగండబిరుద!
వినుతకీర్తిప్రతాపములు నీచే సమ
కట్టునే? యుభయరగండబిరుద!
అరివధూతాటంకగరిమంబు నీచేతఁ
గలుగునే? గండరగండబిరుద!
పరిపంథిగంధసింధురపంక్తి నీమ్రోల
నుండునే? గండభేరుండబిరుద!
తే. అరుణపరిణతధామ! రామాభిరామ!
రామణీయకనిర్జితప్రసవబాణ!
బాణసాహిత్యపరిపాక! పాకవైరి
విభవసౌభాగ్య! యోబభూవిభున్యసింహా! 167

ఆక్షేపము:—

క. ధర నిష్ట మపరమార్థ
స్ఫురణం గా దన, ననిష్టమున పరమార్థ
స్ఫురణ విధింపఁగ రెండై
యరయఁగ నాక్షేప మమరు; నది యొట్లన్నన్. 168

ఇష్టనిషేధాభాసము:—

సీ. మదిలోనఁ బాయకుండుదు నన్నఁ బునరు క్తి;
నీసొమ్ము నన్న గాణిక్యవృత్తి;
నినుఁ బాసి నిలువ లే నన నసంభావ్యంబు;
పతి నీ వనఁగ నభఃప్రసవవాంఛ;
అతనుఁడు గారించు నన నసాత్మీకసూ క్తి;
చలిగాలి వేఁ డన్న జనవిరుద్ధ;
మెలమి నిచ్చటికి రావలయు నన్న మదోక్తి;
చనుదెంతు నే నన్నఁ జాపలంబు;

తే. వెలయఁ ద్వాదధీన యగు నన్ను వేఁచు నల క
లాధరుం డన్న భవదుపాలంభసరణి;
గాన నేయుక్తులు నెఱుంగఁ; గరుణఁ జూడు
సరసగుణహార! యోబయనరసధీర. 169

అనిష్టవిధ్యాభాసము:—

చ. అలుగఁగ నేల? మీరు వసుధాధిపు; లెన్న స్వతంత్రులై
మముఁ, వల దనవచ్చు; మీమనసు వచ్చినచోటికి నేఁగుఁ;
డేఁగినఁ, నెలకొను నీప్రియాంగనకు నీకును మార్మొన లేఁ
యుండ న,ర్మిలి సుకరంబు గాఁగ నొనరించెదఁ గాక నృసింహా
భూవరా! 170

వ్యాజస్తుతి:—

క. సతతంబు నిందచేతను
స్తుతియుఁ, స్తుతిచేత నింద చొప్పడ వ్యాజ
స్తుతియై చెలువగుఁ గృతులం
దతులితకవివినుత మగుచు; నది యెట్లన్నన్.

నిందాకృతస్తుతి:—

సీ. నెఱి జీవనము లేక నింగిపై భ్రమియించు
మత్స్యంబు దునుము టే మాటవాసి?
త్రిజగతీమాతవా గ్దేవిభండారంబు
చూఱఁగాఁగొనుట యే సుగుణితనము?
వేఁడినవారికి వ్రేఁడియు నొకమాఱు
విత్త మీకుంట యే వితరణంబు?
అల యనాదిప్రవాహములైన యేళ్లవం
కలు దిద్దు టేవివేకంబు కలిమి?
తే. వఱలు నీకీర్తి ద్విజరాజవైభవంబు
లపహరింపఁగ నీయాజ్ఞ యలరు టెంత?
పోచిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర!
నరనుతాటోప! తొరగంటినరసభూప! 172

స్తుతినింద:—

క. అసమరణరంగముల నీ
యసినటి నటియింపఁ గరుల, హారుల, సిరుల
వెస నొసఁగు నౌర! యెంతటి
రసికుఁడు నీవైరి, యోబరాజన్యసింహా! 173

అప్రస్తుతప్రసంశ:—

క. ఋతి నప్రస్తుతమునఁ బ్ర
స్తుతవస్తువు గమ్య మగుచు సొంపొందిన నీ
శ్రుతులఁ దలపోయ నప్ర
స్తుతప్రశంసాఖ్య మయ్యెఁ దుది; యెట్లన్నన్. 174

M. Sri Purantiplam.

క. ననలు మొనలెత్తెఁ; దేనెలు
చినికెం; జిగురాకు గందెఁ; జెదరె నవితతుల్
చనువున నీపూఁదీఁగకు
ఘనమైన నృసింహుపొందు గలుగఁగఁ బోలున్. 175

పర్యాయోక్తి:—
క. ప్రస్తుతకార్యస్తుతిచేఁ
బ్రస్తుతకారణము తోఁపఁ బర్యాయోక్తం
బస్తోకసుకవికావ్య
ప్రస్తుతమై చెలఁగుచుండు రహిఁ; నెట్లన్నన్. 176

ఉ. చక్కెర పెట్టవే వికచసారసలోచన! మాట నేర్పవే
చొక్కపుగుబ్బలాఁడి! ననుఁ జొప్పడఁ బాణితలంబుఁ జేర్పవే,
చెక్కుల నిగ్గులాఁడి! యని చిల్కలువల్కు, నృసింహ! పూర్వపు
న్మక్కువ నీవిరోధినృపమందిరచిత్రవధూపరంపరన్. 177

ప్రతీపము:—
క. ఉపమేయమె చాలుఁ ధర
నుపమానం బేల? యనఁగ నొనరుఁ బ్రతీపం
బపరిమితసుకవికృతులం
దపారవిస్ఫూర్తిఁ జెంది; యది యెట్లన్నన్. 178

సీ. సత్పథక్రమకళాచాతురి నెఱపదో
కమలాధికామోదకరముకాదో
వివిధచక్రానందవిభవం బొనర్పదో
సతతంబు నుదయసంగతముకాదో
యిల మహాగ్రహరాజజృంభణం బలమదో
యమితదోషోన్మేషహరము కాదో

మహితగాంగేయథామస్ఫూర్తి జెలఁగదో
యచ్యుతాగ్రాకారహారి గాదో

తే. నీప్రతాపంబు తనవలె నిఖిలతమము
నడఁపఁగా లేదొ, తా నేల యరుగుదెంచుఁ,
గుంటిసారథితో నల్ల కుముదవైరి,
వరనుతాటోప! యోబయనరసభూప! 179

అనుమానము:—

క. భువి సాధనసంపదచే
నవిరళవిస్ఫూర్తి సాధ్య మనుమేయముగా
వివిధశ్లేషవిశేషా
ద్వ్యవియుత మనుమాన మయ్యె; నది యెట్లన్నన్. 180

సీ. కమలాప్తుఁ డీమేటి కాఁబోలుఁ, గాకున్నఁ
గరముల శంఖచక్రములు గలవె?
కమలారి యీరాజు కాఁబోలుఁ, గాకున్న
సకలకలావిలాసములు కలవె?
కమలాప్తుఁ డీప్రౌఢ కాఁబోలుఁ, గాకున్న
నధిగతమండలవ్యాప్తి గలదె?
కమలజుం డీస్వామి కాఁబోలుఁ, గాకున్నఁ
జతురాననవచఃప్రశస్తి కలదె?

తే. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నంగ, వంగ,
మాళ, వావంతి, గౌళ, నేపాళ, చోళ,
కుకురు, కురు, పాండ్య, శక ముఖక్ష్మోణిపతులు
వరనుతాటోప! యోబయనరసభూప! 181

కావ్యలింగము:—

క. హేతువు వాక్యార్థంబై
యాతతవిస్ఫూర్తితోఁ బదార్థంబునునై
ఖ్యాతిఁ గనఁ గావ్యలింగం
బై తగు సత్కృతులయందు; నది యెట్లన్నన్. 182

వాక్యార్థహేతుకము:—

మ. అరుదై పొల్పగు'పోచిరాజునరసింహా' యన్న యష్టాక్షరీ
వరమంత్రం బది యెల్ల కాలము నరుల్ వాక్రువ్వసిద్ధించుఁ బో
కరు, లాందోళిక, లశ్వముల్, భవముల్, గ్రారుంబు, లత్యుజ్జ్వ
లాం, బరముల్, సొమ్ములు, పల్లకీల్, పరిణయప్రారంభసంరం
భముల్. 183

పదార్థహేతుకము:—

క. గురునఖదళితప్రతిమా
కరిచిత్రితభిత్తికలితఘనమణివీక్షా
పరితోషయుతములై నీ
యరిపురములఁ గినుక మాను హరులు నృసింహా! 184

అర్థాంతరన్యాసము:—

తే. మహి విశేషంబుచేత సామాన్యమును, బ్ర
సక్తసామాన్యమున విశేషము సమర్థి
తముగ నర్థాంతరన్యాస మమరుచుండు
నెలమి రెండువిధంబులై; యెట్లటన్న. 185

విశేషసమర్థితసామాన్యార్థాంతరన్యాసము:—

శ. విమలాత్తుఁ డెచట నుండిన
విమలుం డగు, నెట్లఁటన్న వినుము సుకాగా

రమునఁ జరించియు నీయశ
మమలస్థితి గాదె యోబయప్రభునరసా! 186

సామాన్యసమర్థితవిశేషార్థాంతరన్యాసము:—

చ. జలనిధిరాజకన్య కనుసన్న మెలంగుచు నుండు, వాణియుఁ
మెలఁగును మాటలోన, నెలమిం జెయిసన్నఁ జరించుఁగీర్తి,నీ
లలితభుజోపగూహనవిలాసము మానదు ధాత్రి, సద్గుణో
జ్జ్వల!నరసింహ!మంత్రబలవంతుల కింతులు చిక్కుటబ్రమే?

యథాసంఖ్యము:—

క. సమముగ నేవరుసఁ బదా
ర్థము లుద్దిష్టంబు లయ్యెఁ దగ నాపర్యా
యమున ననూద్దిష్టము లై
యమర యథాసంఖ్య మయ్యె; నది యెట్లన్నన్. 188

చ. వరకరుణా, ధరాభరణవైభవ, సద్గుణ, బుద్ధిచాతురీ,
పరమవిభుత్వ, పావనవిభా, బల, ధైర్యవిజృంభణంబుల
వరుస హరిం, గిరిం, గలశవార్ధి, గీర్ధి, శూలిఁ, గీలి, నా
కరిఁ, గిరి గెల్తు వౌర! త్రిజగన్నుత! శ్రీనరసింహభూవరా!.

✓ అర్థాపత్తి:—

క. వరుస నొకానొకవస్తువు
గిరికొన వస్త్వంతరంబు కిముతన్యాయ
స్ఫురితంబై చనుదేఱఁగ
ధర నర్థాపత్తి యయ్యెఁ దగ; నెట్లన్నన్. 190

సీ. అమరశైలము చిన్నమంతగాఁ దలపోసి,
ఈశాచలము దారమెత్తుఁ జేసి,

వెలయ మంథానాద్రి ప్రేళ్ళతోఁ బెకలించి,
మైనాక మబ్ధిలో మ్రగ్గఁ జేసి,
అనుపమావంధ్యవింధ్యసూ్ఫర్తి నిలఁ బ్రామి,
మలయాగ ముర్వికి వెలి యొనర్చి,
యల క్రౌంచగిరికి రంధ్రాన్వేష మొనరించి,
వలిగుబ్బలికి వింత వడఁకుఁ గూర్చి

తే. యడరు నీధైర్య మనినచో నపరగిరులు
సాటిరావని మఱే వేఱ చాటనేల?
పోచిరాజాన్వయాంభోధిపూర్ణచంద్ర!
వైరిగజసింహ! యోబయనారసింహ! 191

పరిసంఖ్య:—

క. తలఁపఁగ నొకటి యనేక
స్థలముల సంబంధసంగతం బగునెడలన్
బలిమి నొకయొడనె నిలుపుట
వెలయుం బరిసంఖ్య యగుచు; వినుమెట్లన్నన్. 192

సీ. అందమై, త్రిభువనానందమై, జితకుంద
బృందమై నభమున బెరయు నెద్ది?
పొంకమై, భృతరక్తపంకమై, సమరని
శ్శంకమై వినుతింపఁ జాలు నెద్ది?
తోరమై, దానైకధీరమై, సజ్జనా
ధారమై ధారుణిఁ దనరు నెద్ది?
తండమై, చండిమాఖండమై, సంభృతా
జాండమై దండిమై నలరు నెద్ది?

తే. వినుము నీకీర్తి, నీభుజాన్వితకృపాణి,
నీకరము, నీరుచియ కాని నెఱయఁ గాదు
విధుపొడుపు,గాదు పవి,గాదు వేల్పువ్రాను,
గాదు రవిబింబ, మోబభూకాంతునరస. 193

ఉత్తరము:—

క. ఎత్తఱి నున్నేయంబౌ
నుత్తరమునఁ బ్రశ్న, మదియు నుత్తరము; వెసన్
మొత్తమయి పొల్చు నెత్తఱి
నత్తఱి నుత్తరము నెగడు; నది యెట్లన్నన్. 194

ఉత్తరోన్నేయప్రశ్నోత్తరము:—

సీ. అలరారు పూఁదీవ యని తలంచితిఁ గాని,
యబల! నీతనువల్లి యగుట యెఱుఁగ,
నాలోలపల్లవంబని భ్రమించితిఁ గాని,
చెలువ! నీచేసన్న సేయు టెఱుఁగ;
నలిబాలికాజాల మనుచుఁ జూచితిఁ గాని,
సుదతి! నీచికురముల్ సెదరు టెఱుఁగ;
నల కోకిలాలాప మనుచు నుండితిఁ గాని,
పడఁతి! నీవెలుఁగెత్తి పలుకు టెఱుఁగ;

తే. నలుక చాలింపు మనుచు నీయహితనృపతి
తావకోద్భటధాటికిఁ దల్లడిల్లి
యడవులకు నేఁగి కులకాంత నాదరించు
నరనుతాటోప! యోబయనరసభూప! 195

ప్రశ్నోత్తరమాలికోత్తరము:—

ఉ. ఎవ్వఁడు దేవతాగురుఁ? డహీనశయానుఁ; డవక్రవిక్రముం
డెవ్వఁడు? రామభద్రుఁడు; మహీవలయైకధురాధురంధరుం
డెవ్వఁడు? భోగిభర్త; జగదేకవిజృంభితదానదీక్షితుం
డెవ్వఁడు? పోచిరాజునరసేంద్రుఁడె వార్ధిపరీతమేదినిన్. 196

వికల్పము:—

క. సమబలయుతవస్తువులకు
నమితవికల్పన మొనర్ప ననఘూలంకా
రము తర్జ్ఞులమతమున నది
యమరు వికల్పం బనంగ; నది యొట్లన్నన్. 197

సీ. 'అలసుకాంచనమయసలనివాసము మేలొ?
కాంచనస్థలవాసకలన మేలొ?
పుండరీకంబుల దండ నుండుట మేలొ?
పుండరీకంబుల దండ మేలొ?
మహనీయవాహినీమధ్యసంస్థితి మేలొ?
వాహినీశ్వరమధ్యవసతి మేలొ?
మహిషసహావాసవిహరణంబులు మేలొ?
మహిషీసహావాసమహిమ మేలొ?

తే. శైలకటకాశ్రయంబులు మేలొ! యతని
యంప్రికటకాశ్రయము మేలొ! యధిపులార !'
యనుచు నీశాత్రవులమంత్రులనునయింతు,
రరిజయాటోప! తొరగంటినరసభూప! 198

సముచ్చయము:—

క. మిగుల గుణక్రియ లెక్కడ
యుగపత్ప్రాప్తంబులుగ సముచ్చయము కృతిం
బొగడఁ దగుఁ ద్వివిధంబై
యగణితకవివినుత మగుచు; నది యొట్లున్నన్. 199

గుణసముచ్చయము:—

క. నరసింహశౌర్యశోభా
స్ఫురణంబున జగము లెల్ల శోణము లయ్యెన్,
బరరాజవదనవితతులు
హరినీలనిభంబు లయ్యె ననవరతంబున్. 200

క్రియాసముచ్చయము:—

చ. అలకలు ముట్టి ముట్టి, జఘనాంబరపంక్తికిఁ గిట్టి కిట్టి, గు
బ్బలు రతిఁ బట్టి పట్టి, కరపల్లవముల్ నులిపెట్టి పెట్టియుం
జెలువగుతారహారములు చిక్కులుపెట్టు; నృసింహ! నీద్విష
ల్లలన వనాలి కేఁగ, విటలక్షణలక్ష్యములై మహీజములో.

ద్వితీయసముచ్చయము:—

క. పాయక ఖలేకపోత
న్యాయమున ననేకకారణము లొకకార్యం
బేయెడ సాధింపఁగ నుత
మై యపరసముచ్చయాఖ్య మగు; నెట్లున్నన్. 202

క. శూరతయును, ధీరతయు, ను
దారతయు, గభీరతయును, ధార్మికతయు నీ
కారణజన్మస్ఫురదవ
తారము సూచించె నోబధరణిపునరసా! 203

సమాధి:—

క. కారణ మొక్కటి కార్యము
ధారుణి సాధింపఁ గాక తాళనయమునం
గారణము వేఱొకటి రా
నారూఢి సమాధి యయ్యె; నది యెట్లన్నన్. 204

చ. అనిమొన శ్రీనృసింహవసుధాధిపుతీవ్రచమూసమూహమున్
గనుఁగొని యద్భుతం బొదవ ఘానవజీరులు వ్రేళ్లు నోళ్లకుం
జొనుపఁగఁగాక తాళనయశోభఁ దదీయ నఖాంగుళీనివే
శనములు ప్రాణరక్షణవిచారధురీణము లయ్యె వారికిన్. 205

భావికము:—

క. శ్రుతిలోన నతీత మనా
గతమును బ్రత్యక్షమువలెఁ గన్పట్టుట న
ద్భుతనిరుపమార్థకథనం
బతిశయముగ భావికాఖ్య మగు; నెట్లన్నన్. 206

మ. వరవల్గావిభవంబు దప్తభుజగవ్రాతంబుగా, సింగిణుల్
గురుపక్షద్వితయంబు గాఁగ నరసత్రోణీశ్వరారూఢమా
తురగోత్తంసము,నిందిరాహృదయనాథుండాల్చుప్రత్యక్షబం
ధురపక్షీంద్రునిలీలఁ జూచు నహితస్తోమంబు భీమంబుగన్.

ప్రత్యనీకము:—

క. పగవాఁడు సమర్థుఁడుగా
మగఁటిమి వెస నతనిమీఁద మార్కొన కిల నా
పగవానిహితుల నొంచుట
యగుఁ గృతులం బ్రత్యనీక; మది యెట్లన్నన్. 208

క. నీదురవగాహశౌర్యము
భేదింపఁగ లేక విమతపృథివీశుఁ డనిఁ
భేదించు నృసింహా! భవ
న్నేదురభయదప్రతాపమిత్రునిమిత్రున్. 209

వ్యాఘాతము:—

క. ఒకఁ డొకటిచేతఁ నొకపని
నకలంకతఁ జేయ, దాని నాహేతుహృచే
నొకఁడు మఱి వేఱె చేయఁగఁ
బ్రకటవ్యాఘాత మెన్నఁబడు; నెట్లన్నన్. 210

క. రాజీవబాంధవుఁడు నిజ
తేజమున నొనర్చుఁ ద్రిజగతీతాపము, న
వ్యాజవిరాజితతేజో
రాజిఁ హరియింతు వోబరాజున్యసింహా! 211

పర్యాయము:—

క. ఏకాధేయం బరయ న
నేకాధారంబులందు నిర వై క్రమముం
జేకొనఁ బర్యాయంబు మ
హాకవిసంస్తుత్య మయ్యె; నది యెట్లన్నన్. 212

సీ. కందర్పహారునందుఁ గనువిప్పఁగా నేర్చి,
శరవణోద్భవునందు శక్తి యెఱిఁగి,
రామునం దచలాంబకముఁ గట్టఁగా నేర్చి,
జలధిలంఘనునందు జంగ యెఱిఁగి,
ఘటజునం దుభయపక్షములఁ బొర్లఁగ నేర్చి,
పెస ద్రౌణియెడఁ బాలు వేఁడనెఱిఁగి,

మొగి వ్యకోదరునందు ముష్టి పూనఁగ నేర్చి,
విజయునియెడఁ గర్ణ వేధ యొఁగి,
తే. యనుదినంబును నభివృద్ధిఁ దనరు శౌర్య
శిశువు భవదీయదోఃస్తంభజృంభమాణ
ఖురళిఁ గొత్తేయచాలనస్ఫురణ మెఱఁగె,
వైరిగజసింహ! యోబయనారసింహ! • 213

సూక్ష్మము:—

క. ఈక్షితిఁ దలపోయ నసం
లక్షితసూక్ష్మార్థకౌశలప్రకటనవై
చక్షణ్యము సూక్ష్మం బగు
నక్షీణకవిప్రశస్తి; మది యొట్లున్నన్. 214

ఉ. ప్రాణమువంటి నాకు నిజభావము దాఁపఁగఁ జెల్లు నమ్మ! నీ
ప్రాణవిభుం బ్రభూతగుణబంధురుఁ; దెల్పఁగదమ్మ! యంచు వి
న్నాణముగా సఖీజనులు నల్గడలం గదియంగ సైకత
శ్రోణి యురంబుమీఁద నఖసూచిక సేర్చె నృసింహభూవరా!

ఉదాత్తము:—

క. విశ్వోన్నతమై చెలఁగెడు
నైశ్వర్యము గలుగువస్తు వభినుతిచేయ
శాశ్వత మగుచు నుదాత్తము
విశ్వంభరలోనఁ బొల్చు;విను మెట్లున్నన్. 216

మ. నృపు లర్పించినఁ జేడె లూడ్చి వెలిక్ నేరొప్పఁగాఁగుప్పఁగా
నెపుడుం జల్లినముగ్గుము త్తైములు, ధాత్రీకాంగదస్వర్ణచూ
ర్ణపుబ్రోవుల్ దగునీగృహాంగణములం దారాద్రిధాత్రీధరా
ధిపముల్ స్వవ్యయభీతి నిక్ గొలుచురీతిక్ శ్రీనృసింహాధిపా!

పరివృత్తి:—

క. సమ మిచ్చి సమము గొన, న
ల్పము నిచ్చి యనల్పముఁ గొన, భావింప నన
ల్పము నిచ్చి యల్పముం గొన
నమరుం బరివృత్తి త్రివిధమై; యొప్పున్నన్. 218

సమపరివృత్తి:—

క. శ్రుతి, హృదయ, రత్నభూషా,
కృతులు కృతుల్ నీకు నొసఁగి కృతులు నృసింహా
క్షితివర! నీచేఁ గాంతురు
శ్రుతిహృదయాభరణములు విశోభితలీలన్. 219

అధికదానా, ల్పాదానపరివృత్తి:—

క. నరసింహా! నీదువైరులు
కరి, సింహా, లులాయ, భల్ల, గవయా, హిపరం
పరకుఁ దమగృహము లొసఁగుచు
వరుస భజింతురు తదీయవనకుందిరమున్. 220

అల్పదానాధికాదానపరివృత్తి:—

క. నరతనువు నీకరాసికి
నరి యొసఁగి నృసింహభూప! యనుపమరంభా
పరిరంభగుంభసంభ్రమ
భరితామకతాశుభప్రభావముఁ జెందున్. 221

కారణమాల:—

క. ఇల నుత్తరోత్తరములకుఁ
బొలుపొందఁగఁ బూర్వపూర్వములు హేతువులై

యలరఁగఁ గారణమాలిక
యలంకరణ రాజమయ్యె; నది యొట్లన్నన్. 222

మ. హరిపాదాంబుజపూజనాభిరతిచే నైశ్వర్య, మైశ్వర్యచా
తురిచే సజ్జనరక్షణంబు, సుజనస్తోమావనస్ఫూర్తిచేఁ
జిరపుణ్యంబులు,పుణ్యవాసనలచేఁజెన్నొందు సత్కీర్తియున్
నరసింహాధిప! నీకె పొల్చు బుధసంతానైకచింతామణీ. 223

ఏకావళి:—

క. ధరఁ బూర్వపూర్వమున కు
త్తరోత్తరము క్రమసమగ్రత విశేషణమై
పరఁగిన నేకావళి యన
నరుదగు సత్కృతులయందు; నది యొట్లన్నన్. 224

క. అవనిధవాస్థానంబులు
కవియుతములు; కవులు రచితకావ్యులు; కావ్య
వ్యవహారము లమితభవ
న్నవనవగుణభూషితములు నరసింహన్నృపా! 225

మాలాదీపకము:—

క. మహిఁ బూర్వపూర్వమునకుఁ
రహి మీఱఁగ నుత్తరోత్తరము రమ్యగుణా
వహముగ మాలాదీపక
మహీనవిఖ్యాతిఁ జెందు; నది యొట్లన్నన్. 226

క. గురుచాపముచే శరతతి,
శరతతిచే శత్రుశిరము, శత్రుశిరముచే
ధర, ధరచే నీబాహువు
పరిలబ్ధం బయ్యె నోబపార్థివునరసా! 227

పారము:—

క. నిరవధిక ముత్తరోత్తర
నిరతోత్కర్షంబు దెలుప నిఖిలకృతులయం
దరుదై తగు సారాలం
కరణము కవివినుత మగుచుఁ గడు; నెట్లన్నన్. 228

సీ. స్థావరజంగమాధారముల్ త్రిజగంబు,
లల డగంబు లజాండములఁ జెలంగు,
నాయజాండము లుండు హరిరోమకూపమం
దాశౌరియును భోగిపై శయించు,
నాభోగి జలధికోణావాస మొందు, నా
కడలి కుంభజుచులుకంబుఁ జెందు,
నాకుంభజుఁడు నింగి కేకఖద్యోతాభుఁ,
డానింగికబరిపై యతిశయిల్లు!

తే. నీయశోలక్ష్మి, కక్షీణనీతిచతుర!
చతురుదధిమేఖలావృతక్షితిధురీణ
చటులభుజదండ! దండితోత్కటమదారి
వీరపరివార! మోబభూవిభున్నసింహ! 229

క. రసవత్ప్రియము, లూర్జ
స్వీసమాహితములును నిచట వివరింపఁగ లే
దసమరసప్రకరణమున
రసభావాద్యుపనిబద్ధరసములు గానన్. 230

ఉ. సొమ్ములు సొమ్ములుం గలయ సొంపులు పుట్టెడురీతిఁ గావ్యజా
లమ్ములయం దలంకృతు లలంకృతులుం గలయంగ శోభమై

నిమ్మపిం బొల్చుఁ దద్ఘటన మెన్నికతోఁ దిలతండులా స్థిరూ
పమ్మునఁ, బొలుసీ రెనయుభాతిఁదగుఁ ద్వివిధత్వ మొందుచున్.
క. తిలతండులరూపమ్మున
నలరుఁ సంసృష్టి; సంకరాఖ్యము పాల్ సీ
రిల నేకమైనకైవడిఁ
దెలుపుం; దత్సంకరంబు త్రివిధము కృతులన్. 232
తే. ఎలమి నంగాంగిభావంబు, నేకవాచ
కానుబంధంబు, సందేహ మనఁగ; నిట్లు
పొలుచు సంసృష్టి, సంకరములకు వరుస
లక్ష్యముల నేర్పరించెద లలితఫణితి. 233

సంసృష్టి:—

క. హరిదబలాకులగిరికుచ
వరచందనరజములగు భవత్కీర్తిరుచుల్
నిరవద్యసుధాంభోధి
స్ఫురణంబు వహించె నోబభూవరునరసా! 234

క. 'హరిదబలా చందనమయి
యరుదగు'నను రూపకంబు నమృతాంభోధి
స్ఫురణంబుఁ దాల్చె ననియెడి
సరసనిదర్శనముఁ బొల్చు సంసృష్టి యనన్. 235

అంగాంగిభావసంకరము:—

క. అసిజిహ్వాభయదంబై,
యసమమహాబలవిశేషహారియునై, యి
వ్వసుధ భవద్భుజదండము
పాసంగుఁ ఫణీమాడ్కి నోబభూవరునరసా! 236

క. 'అసిజిహ్విక' యను రూపక
మసమమహాబలవిశేషహారిశ్లేషం
బెసఁగు ఫణిమూడ్కిభుజమను
దెస నంగాంగిత్వ మొందఁ దెలియ నుపమతోన్. 237

ఏకవాచకానుప్రవేశసంకరము:—

క. విశ్వామిత్రమదాసహా
శాశ్వతసౌభాగ్య మగుచు సతతోన్నతమై
విశ్వనుత! శ్రీనృసింహమ
హీశ్వర! నీయసి వసిష్ఠునీడనఁబొల్చున్. 238

క. 'నీవాలు వసిష్ఠునివలె
నేవేళఁ జెలంగు' నన్న నేకపదవిశే
షావిర్భూతము లగుచుఁ
శ్రీవెలయఁ శ్లేష, ముపమ చెలఁగును నిచటన్. 239

సందేహసంకరము:—

క. పాకారితురగ, రాకా
కోకారికళానుకారి, కోమలరుచియై
యేకాలము రంజిల్లును
నీకీర్తిమరాళి యోబన్యపనరసింహా! 240

క. ఇలఁ 'గీర్తి హంసి' యనుచో
సలలితగతి హంసివంటి సత్కీర్తియొ కా
కిల కీర్తి యనెడు హంసియొ
తెలియ దుపమ, రూపకంబు తేటఁగ నిచటన్. 241

క. ఈరీతిం గొన్ని యలం
కారము లేర్పఱిచినాఁడఁ; గడమ తడవనే

నేరక వర్ణించుట గా;
దారయ విస్తారభీతి నాపాదింపన్. 242

శా. మక్కామండువపండువాభయదదోర్మాహాత్మ్య! ఖాటీమహా
తుక్కారప్రతిరుద్ధభూభువన! హిందూరాజ్యసంస్థాపనా!
ప్రాక్ఖద్యోతకులోత్థితధ్వజపట! ప్రాయఃప్రసర్పద్యశః
ప్రక్షీరీకృతశర్వకంకణసమస్యాజాలకోలాహలా! 243

క. సాహిత్యభోజ! భూజన
సాహిత్యనిదాన! దానసంతాన! మహా
బాహావదానవాహా
రోహణరేవంత! లలితరూపజయంతా! 244

వర్గపంచకరహితసుగంధివృత్తము:—
హార, హీర, సారసారి, హారశైల, వాసవో
ర్వీరుహా, హిహార, శేషవేషహాసలాలస
శ్రీరసోరుయాశసాంశుశీల! వైరివీరసం
హార! సారశౌర్యసూర్య హార్యవార్యసాహసా. 245

గద్యము. ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసారసారస్వతాలం
కారనిరంకుశప్రతిభాధురంధర ప్రబంధపఠనరచనాధురంధర
ప్రబోధాంక వేంకటరాయభూషణసుపుత్త్ర తిమ్మరాజపౌత్త్ర
సకలభాషావిశేషనిరుపమావధానశారదామూర్తి మూర్తి
ప్రణీతం బైన నరసభూపాలీయం బనఁ దద్రాజనామధేయాంకి
తంబై పొల్చుకావ్యాలంకారసంగ్రహం బను మహాప్రబం
ధంబునం దర్థాలంకారవిభాగంబును, సంకర సంసృష్టి నిర్ణ
యంబు నన్నది సర్వంబును బంచమాశ్వాసము సంపూర్ణము.

30-3-55
సమాప్తము.

లఘు టీక

ప్రథమాశ్వాసము

* 1. హరి తాను లక్ష్మి నెడఁబాసి యుండనోపక మోహాతిశయం బున గౌఁగిటఁ జేర్చుకొని యుండుటను, నామెయెదురఁ గొంత యెడముగాఁ గూర్చున్నచోఁ దన యురమందలి కౌస్తుభమణియందు నామె తన నీడను జూచి 'నన్నుఁదక్క నీవు వేఱొక్కఁ తెనుగూడ వక్షమున ధరించినావా?' యని పదరునను భయముచేతఁ గలిగినదిగాఁ గవి యుత్పే క్షించినాడు.

* 2. నీలమేఘశ్యాముఁడైన విష్ణువుయొక్క భార్య గనుక నీపెయు నీలోత్పలనేత్ర యయ్యె ననుట; భువనము=లోకము, ఉదకమును.

కవులు వళులను తరంగములతోను, మోమును చంద్రునితోను, కరమును కమలముతోను, కన్నులను నల్లకలువలతోను పోల్చుదురు. వీనికన్నిటికిని నీరే ఆశ్రయము.

* 3. బ్రహ్మపీఠమైన కమలము సరస్వతీదేవియొక్క ముఖమును జూచి చంద్రుఁడని యెంచుటాని ముకుళించునను భావముచేత నా సరస్వతిని ముఖమున ధరించినాఁడని కవి యుత్పే క్షించినాఁడు. ఆననము చంద్రునివలెనున్నదనియు, బ్రహ్మకుఁ గమలము పీఠమనియు, విద్యాప్రపంచము బ్రహ్మముఖమునం దున్నదనియు భావము. ముఖంబులు = నోళ్లు.

* 4. 'సంగీతమపి సాహిత్యం సరస్వత్యాఃస్తనద్వయ' మ్మను శ్లోకాంతిం దనుసంధేయము. అక్షరవిలాసోల్లాసమున ననుచో క్షతిలేని విలాసమని స్తనం

---

* ఈ గురుతుగల భాగము ప్రాచీనసంగృహీతము; అది మొదటిపేరాలోఁ జూపఁబడును. తక్కినది పరిష్కర్తృగ్రథితము.

పరమైన యర్థము; వర్ణముల విలాసమని సాహిత్యపరమైన యర్థము. తాళప్రాప్తి యనుచోటఁ దాళశబ్దమునకుఁ దాటిపండని స్తనపరమైన యర్థము. నారికేళము= నారికేళఫలము, నారికేళ పాకమును. గోస్తని=ద్రాక్షాలతయు, ద్రాక్షాపాకమును. వృత్తము = వర్తులము, శార్దూలాదివృత్తమును. ఉన్మేషము=ఆధిక్యము. వల్లకీ తుంబికలన=వీణకాయవిధము, వీణావాదనమును. భారము, భారవి యనిచ్ఛేదము. గిరీశమతానుకారి = పర్వతానుకారి, ఈశ్వరమతానుకారియు.

* 5. అర్ధాంగీకారము = అర్ధశరీరముగాఁ జేయుట పరమార్థము. వామము = ఉత్తమము, ఎడమది.

* 6. కరిణికి దంతములు లేవు; కాఁబట్టి యేకదంతుఁడని చెప్పుటచే దంతవిహీనముఖభాగము స్త్రీభాగ మగుచున్నది. స్త్రీపురుషభావములు రెండును గలవాఁ డగుటచే నీతఁ డర్ధనారీశ్వరుఁడైన తండ్రితోఁ దుల్యుఁడని గ్రహింప వలయును.

అలంకారము చేకానుప్రాసము.

* 7. ఖద్యోతుఁడు = సూర్యుఁడు; ఖద్యోతము = మిణుఁగురుఁ పురుగు. గంధమాదనము = ఒక పర్వతము, వాసనాసంపదచే మదించునది. అనఁగా భ్రమరమును.

కర్బురగోత్రము = రాక్షసులమూఁక, నీటియందు దాఁగియున్న పర్వతము [మైనాకుఁడు] ను. ఇందు హనుమంతుఁడు వర్ణింపఁబడినాఁడు. అలంకారములు యమకము, రూపకమును.

* 8. వాల్మీకి మొట్టమొదట భూమియందుఁ గావ్యముఁ గలుగఁజేసెనని భావము. కాళిదాసుఁడు దండికిని, దనకును వాదు వచ్చినప్పుడు సరస్వతిచే నేనే నీవని చెప్పించెనని భావము. సుబంధుఁడు వృత్తములు లేక గద్యరూపముగా శ్లేషమయకావ్యము సేసెనని భావము. మయూరుఁడు సూర్యునిఁగూర్చి యొక శతకముఁ జెప్పి యతని మెప్పించి భూమికి రప్పించెనని భావము. విశ్రుతమనునది గనుగొనుటకుఁ గర్మము. పురాణముల యర్థమనెడు నర్థమని శిష్టరూప

కము. అర్థమనఁగా వాచ్యము; ధనమును. నిధిని దెలిసిన సిద్ధాంజనము సాధన మని యెఱుఁగునది.

భ్రమరకీటన్యాయము = తుమ్మెద యొక పురుగును తెచ్చి గూటిలో నుంచి, ఝుంకారము చేయుచు నా గూటిచుట్టునను తిరుగుచుండును. కొన్ని నాళ్లకు గూటిలోని పురుగుకూడ తుమ్మెదగ మాఱిపోవును. ఝుంకారశ్రవణము, సాహచర్యము దానికిఁ గారణములు. కాళిదాసు సరస్వతి నుపాసించుటచే అతఁడు సరస్వతిగనే మాఱిపోయెనఁట!

* 9. ఏమహాత్ములు - ఇత్యాదులయందు వ్యతిరేకలక్షణ. దుష్కవులు లేనినాఁడు సుకవులకుఁ బ్రసిద్ధి లేదుగాన, వీరిచే సుకవుల కధికవిఖ్యాతి గల్గె నని చెప్పెను. ఇట్లు మీఁదను విమర్శించునది.

వ్యతిరేకలక్షణ = చెప్పినదానికి విరుద్ధమగు నర్థమును తెలియఁజేయు లక్షణ. లక్షణాస్వరూపము మునుముందు వివరింపఁబడును. వ్యతిరేకలక్షణలో స్తుతి వాచ్యముగ నుండును. అది నిందాగర్భితము.

కుకవులు - పామరులు హర్షింపఁదగిన గ్రంథములను, బూతులబుంగలనఁ బ్రాయుదురని, వారి రచనలు ఆలంకారికులు చేర్కొను దోషముల కుదాహరణము లగునని, కుకవుల నోళ్లు పండితు లామోదింపని దుష్టపదములతో నిండి యుండుననియు నిందు చెప్పఁబడినది.

* 10. సంప్రదాయావిచ్ఛేదము = అవిచ్ఛిన్న సంప్రదాయము. రసమనఁగా శృంగారాదిరసము, ఊదకమును. కవిత యనెడు సముద్రమును దాఁటుటకు నీ ప్రబంధము మేటియోడ యని యర్థము. హంస నీర, క్షీరములనుఁ వేఱుపఱిచిన ట్లీ ప్రబంధము గుణ, దోషములను వేర్వాటు చేయుచున్నది అనఁగాఁ దజ్ఞానజనకమనుట.

ప్రారీప్సితము = ప్రారంభింపఁ గోరఁబడినది. ఇచటి ప్రబంధపదమ గ్రంథమను అర్థమును తెలుపునది. 'కావ్యము' అని దాని కిచట అర్థము గ్రహింపరాదు.

* 11. తామేలు = కూర్మము; ఈసడించుట = ఈర్ష్యచేయుట. శౌరిశబ్దము రాజపరము, విష్ణుపరమును. రాజు విష్ణ్వంశసంభూతుఁడని తెలియునది. 'నావిష్ణు=పృథివీపతి' యని ప్రమాణము.

భోగి = సర్పము, భోగముల ననుభవించువాఁడు. రిపురాడఖర్వ..... ధురంధరుండు = రిపురాట్ = శత్రురాజులయొక్క; అఖర్వ = వంకరలేని- అనఁగా గొప్పదయిన; గర్వాంధకారగంధ = గర్వమనెడి చీకటివాసనను; నిర్ధంధన = నశింపఁజేయుటయందు; అంభోజబంధు = సూర్యునకు; బంధు = ఈడయిన; బంధుర=గొప్పదగు; అవార్యశౌర్య ధురంధరుండు=అడ్డులేని శౌర్యము కలవాఁడు.

* 12. ఖండపరశుకుండలము = ఆదిశేషుఁడు. దేవేంద్రునిచేతి వజ్రాయుధముచేతఁ దెగనఱుకఁబడిన మహాపర్వతములయొక్క కలకలధ్వనుల ననుకరించుచున్న యీ నృసింహభూపాలుని జయభేరీధ్వని సమస్తదిక్కులయందును వ్యాపించినదనుట; ఈ నృసింహభూపతి రాక్షసాధీశ్వరుండైన హిరణ్యకశిపుని సంహరించుటకు జనించిన నృసింహమూర్తియొక్క భయంకరమయిన నేత్రాగ్నిజ్వాల ననుకరించుచున్న ప్రతాపము కలవాఁడనుట; ఈ రాజు సమస్తదిగంతవ్యాప్తమైన నిత్యదానముచేఁ దనకు సాటి యీ లోకంబున నెవరు లే రనునట్టి గెలుపు కొన్నాఁడనియు, బుద్ధికుశలతచే బ్రహ్మను మీఱియున్న పండితోత్తముల యిండ్లకడ నీ రాజుచే సమ్మానముగా నిప్పింపఁబడి, కట్టింపఁబడియుండు మదపుటేనుంగుల మదజల గంధమునకు మూఁగియున్న మొకరితుమ్మెదల మోఁత యీ గెలుపునెడ మోఁగించు తప్పెటల మోఁతగా నున్నదనియు నర్థము.

* 13. శతలేఖనీపద్యసంధానధౌరేయుఁడు = శతావధానము చేయుటలో నేర్పు కలవాఁడు; అచలజిహ్వోక్తినిపుణుఁడు = నాలుక కదుపకయే యుచ్చరింపఁదగిన మాటలఁ గూర్చుటలో మేటి. వ్యస్తాక్షరీధురీణుఁడు = పద్యములలోని అక్షరముల స్థానములను తారుమారుచేసి, యిచ్చి

నను పద్యమును చెప్పుటలో దిట్ట; ఏకసంధోచిత్శ్లోక, భాషాకృత్యుఁడు = ఒక సారి చెప్పినచో శ్లోకమునేని, పద్యమునేని ఒప్పగింపఁగలవాఁడు.

* 15. బాణశబ్దమునకు బాణుఁడను కవియు, బాణము నర్థము. భవ భూతి=ఒక కవియు, ఈశ్వరైశ్వర్యమును; సుకుమారత=గోము, సుకుమారస్వామి భావమును. మాఘశబ్దమునకు మాఘకవి, మాఘమాసము నర్థము. మయూర శబ్దమునకు మయూరకవి, నెమిలియు; వర్ణము = అక్షరము, శుక్లపీతాదులును; చోరుఁడు=ఒకానొకకవి, తస్కరుఁడును; అర్థము = అభిధేయము, ధనమును. మురారి=ఒకకవి, మురాసురవిరోధియగు విష్ణువును; శయ్య=శబ్దవిన్యాస విశేషము, పఱిపును. మురారిశయ్య=ఆదిశేషుఁడు; సోముఁడు = సోముఁడను కవి-అనఁగా-నాచనసోమనగారు, చంద్రుఁడును; ప్రసాదము=ఓజఃకాంత్యాది గుణములలో నొకటి, ప్రసన్నభావమును; శయ్య, గుణము ఇవి మొదలగువాని లక్షణము మీఁదఁ దెలుపఁబడును: సోమయాజి = తిక్కనసోమయాజికవి, దీక్షితుఁడును; నియమము = పదనియమము, వ్రతమును; భాస్కరుఁడు = ఒక కవి, సూర్యుఁడును; సన్మార్గము = సజ్జనమార్గము, నక్షత్రమార్గము - అనఁగా నాకాశము; సూర్యపరముగా సుకర్మమనియుఁ జెప్పవచ్చును. శ్రీనాథుఁడు = ఒక కవి, విష్ణువును; పదము = శబ్దము, చరణమును; ధార = కవిత్వధార, జలధారయు; అమరేశ్వరుఁడు = ఒకానొక కవి, దేవేంద్రుఁడును; సహస్రముఖదృష్టి = అనేకవిధ దృగ్వ్యాప్తి, సహస్రనేత్రత్వమును.

దండి = ఒక కవి, (దండమును ధరించిన) యోగి; సమత = ఒక గుణము, సర్వసామ్యము.

16. ఇచటి కావ్యపదము గ్రంథ సామాన్యపరము.

* 17. చతురంతయానము = పల్లకి.

* 18. ఇచట నిజశబ్దమునకు శబ్దార్థాలంకారమును, నాభరణము నర్థము. ధ్వని = వ్యంగ్యవిశేషము, శింజితమును; గ్రంథపరమున ధ్వని యనియెడు హీర కళిక యని రూపకము; ఆభరణపరమున ధ్వనిచేత నని తృతీయ. ఛాయ =

ప్రాకృతాదిభాషార్థవివేచన సాంస్కృతికవాక్యము, నీడయు. తేజము=ఔత్కృష్ట్యము, ప్రకాశమును; లక్షణము = వ్యాకరణాది శాసనగ్రంథము, చిహ్నమును. ఒకట లక్షణము లనెడు వైదూర్యము లనియు, ఒకట లక్షణయుక్తమైన వైదూర్యములనియు; రతి = శృంగారరస స్థాయిభావము, రత్నపరిమాణమును; రసము = శృంగారాదిరసము, రత్నములయందలి ద్రవరూప కాంతియు; రస విశేషము లనియెడు గారుత్మతము లనియు, రసవిశేషముల చేత ననియు ఛేదము; సువర్ణము = శుభస్తుతి, కాంచనమును; ఒకట నాయకుఁడు, ఒకట అయకము; నాయకశబ్దమునకు రసాలంబనవిభావరూపుఁడగు పురుషుఁ డర్థము; అయక శబ్దమునకు శుభగుణావహమని యర్థము. రెండవ నాయకశబ్దమునకు హారమధ్య రత్న మర్థము. మొదటియర్థము-నాయకుఁడనెడు నాయకమణి యనియు; రెండవది శుభగుణావహమైన నాయకమణియనియు గ్రహించునది.

ఇచట 'భామహాదుల ననిశంబు ప్రస్తుతింతు' ననునది 'పూర్వేభ్యో భామహాదిభ్యః సాదరం విహితాంజలిః' అను మూలము ననుసరించి యున్నది. క్రమ మిచట అవివక్షితము. ధ్వని అర్వాచీనము; తక్కినవి ప్రాచీనములు. అలంకారశాస్త్రమునకు సంబంధించిన విషయ మిచట వివరింపఁబడినది.

* 19. వారిప్రసాద మనుచోట ఊదకప్రసాదమువంటి యీ భామహాదుల యనుగ్రహమని శిష్టరూపకము. ఒకటి మిశ్రసమాసము, ఒకటి సాధ్య సమాసము.

20. దీనికి మూలము—'రసప్రధానాః శబ్దార్థాః గుణాలంకార వృత్తయః, రీతయశ్చేయతీ శాస్త్రప్రమేయం కావ్యపద్ధతిః' అనునది.

21. ఈ గ్రంథమును రచించుటకుఁ గారణములు-తక్కినగ్రంథములలో నాయఁకుఁడొకఁడు లేకుండుట, అట్టి గ్రంథములు సంస్కృతమునఁనే రచింపఁబడుటయు.

దీనికి మూలము—'యద్యప్యసౌ ప్రబంధేషు ప్రాచాం సాధు నిరూపితా, తథాప్యస్యాః సమం నేతు రోన్మేదాహరణ మాదృతమ్' అనునది.

* 23. 'ప్రబంధానాం ప్రబంధ్యానామపి కీర్తిప్రతిష్ఠయోః, మూలం విషయభూతస్య నేతుర్గుణనిరూపణమ్' ఈ శ్లోకార్ధ మిట ననుసంధేయము.

గ్రంథమున నాయకుని యుత్తమగుణములు వర్ణింపఁబడినపుడే దానికిని, తత్కర్తకును కీర్తిప్రతిష్ఠలు కలుగునని భావము.

24. 'వైశేషికాదినానాశాస్త్రములు శివప్రతిపాదనమున సన్నుతి వహించె' ననుచోట శివపదము భగవత్సామాన్యార్థపరము.

ఇందలి గీతపద్యమునకు—'ప్రబంధరాశే ర్మహాపురుషగుణవర్ణనం హేమ్నః పర మామోదః' అనునది మూలము.

* 25. లోకంబునం బ్రమాణము త్రివిధము; ప్రభుసమ్మితము, సుహృత్సమ్మితము, కాంతాసమ్మితమని. అందు వేదారులు ప్రభుసమ్మితములు; పురాణములు సుహృత్సమ్మితములు; కావ్యాదులు కాన్తాసమ్మితములని సంప్రదాయము.

ప్రభుసమ్మితములగు వేదశాస్త్రములందు ప్రధానము శబ్దము. ప్రభువు శాసించునట్లే వేదశాస్త్రములు 'సత్యం వద, ధర్మం చర' మొదలగు శబ్దములచే జనులను శాసించును. సుహృత్సమ్మితములగు పురాణేతిహాసములందు ప్రధానమర్థము. అవి మిత్రునివలె మంచి చెడుగులను శాసనముకంటె మృదువగురీతిని తెలుపును. కాంతాసమ్మితమగు కావ్యమున శబ్దార్థములు రెండు నప్రధానములు; వ్యంగ్యము ప్రధానము. అది కాంతవలె కర్తవ్యాకర్తవ్యములను వ్యంగ్యపద్ధతిని సచమత్కారముగ తెలుపును. ఈపద్ధతియే సరసమగునది.

ఈపద్యమునకు మూలము—"యద్వేదాత్ప్రభుసమ్మితా దధిగతం శబ్దప్రధానాచ్చిరం, యచ్చార్థ ప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్; కాన్తాసమ్మితయా యయా సరసతా మాపాద్య కావ్యశ్రియా, కర్తవ్యే కుతుకీ ముఖో విరచితః తస్యై స్పృహాం కుర్మహే.' అనునది.

26. 'కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే, సద్యః పరనిర్వృతయే కాన్తాసమ్మితతయోపదేశయుజే' అనునది దీనిమూలము.

* 29. ఇనుఁడు = పెనిమిటి; తరణి = ఓడ; మిత్రుఁడు = స్నేహితుఁడు; ఒకట వని, ఒకట సవని; విభావసుఁడు = అగ్నిహోత్రుఁడు; తపనుఁడు = తపింపఁజేయువాఁడు; సవిత = పుట్టించువాఁడు; సహస్రకరుఁడు = వేయిచేతులవాఁడు; ద్యుమణి = చింతామణి; ఇన, తరణి, మిత్ర, విభావసు, తపన, సవిత్ర, సహస్రకర, ద్యుమణిశబ్దములు సూర్యనామములనియుఁ దెలియునది. మందేహులు కొంద అసురలు; సంధ్యాకాలములయందు సూర్యబింబమును భక్షింపఁగోరువారు.


30. ఈ పద్యము మొదలు ఆఱు పద్యములలో సూర్యవంశపు పూర్వపురుషుల వంశక్రమము వర్ణితము, ఆ క్రమ మిచటఁ జూపఁబడును.

సూర్యుఁడు - వైవస్వతమనువు - ఇక్ష్వాకువు - కుక్షి-వికుక్షి - బాణుఁడు-అనరణ్యుఁడు - పృథువు - త్రిశంకువు - దుందుమారుఁడు - మాంధాత - సుసంధి-ధ్రువసంది - భరతుఁడు - అసితుఁడు - సగరుఁడు - అసమంజుఁడు - అంశుమంతుఁడు - దిలీపుఁడు - భగీరథుఁడు - కకుత్స్థుఁడు - రఘువు (ఁ)-సునాభాగుఁడు-నాభాగుఁడు(ఁ)-అంబరీషుఁడు '(ఁ)-అయుతాయువు - ఋతుపర్ణుఁడు - సత్యకామువఁడు - సుదాముఁడు - అస్తికుఁడు - మూలకుఁడు - శతరథుఁడు - ఐలబిలుఁడు - పృథుశర్ముఁడు - విశ్వమహుఁడు - ఖట్వాంగుఁడు - దీర్ఘబాహువు - రఘువు (ఁఁ) - పురుషాదుఁడు - కల్మాషపాదుఁడు - శంఖనుఁడు-సుదర్శనుఁడు - అగ్నివర్ణుఁడు - శీఘ్రగుఁడు - మరుఁడు - శుకుఁడు - అంబరీషుఁడు (ఁఁ)-నహుషుఁడు - యయాతి - నాభాగుఁడు (ఁఁ) - అజుఁడు - దశరథుఁడు - రామభద్రుఁడు. ఇ ట్లేబదిమ్గురి క్రమము చెప్పఁబడినది. కలియుగమున ఆ వంశపురుషుఁడై కరికాలచోళుఁడు పుట్టెను.

* 35. పాటు = శ్రమము; దేవేరి = పట్టపుదేవి.

* 36. సూర్యాదిగ్రహ సహజభ్రమణమును నీ రాజు తన జయానక మును లిఖించుట కతివేగమున మేరుపర్వతమును ద్రిప్పుటచే దిరుగుటయగాఁ గవి యుత్ప్రేక్షించినాఁడు.

నరసరాజు వంశవృక్షము



* 38. ఓజబంతి = అగ్రేసరుఁడు. అజరవాహిని = దేవనది (గంగ). ప్రతాపమునకు సూర్యుఁడు సాటిగామికిఁ గారణము చనిపోయినవారి యాత్మ సూర్యమండలద్వారమున నూర్ధ్వలోకమునకుఁ బోవుట. అట్లు పోవునను టకు 'స యావత్ క్షిప్యేన్మనస్తావ దాదిత్యం గచ్ఛతీతి స వాయుమాగచ్ఛతి స తత్ర విజిహీతే, యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వ మాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతీతి' అను శ్రుతి ప్రమాణము. ఒజ్జబంతి – మేలుబంతి - ఒరవడి ప్రాచీనపాఠము 'ఓజబంతి-' అది పెక్కుప్రతులలో లేదు.రాజరాజు = దుర్యోధనుఁడు.

40. పవి = వజ్రాయుధము. వితతాపదాతపావృతులు = ఎక్కువైన ఆపదలనెడి ఎండచే బాధితులయిసవారు.

* 43. శిలీముఖము = బాణము, భృంగమును.

* 49. కనకము = బంగారు, ఉష్మ్రేత్తచెట్టును (శత్రుపరమునందు); ఈరాజునకు శత్రువులు భయపడి వలసపోయిరిగనుక నిండ్లు పాడువడి వానిలోఁ జెట్లు మొలచెనని భావము. ధర్మము = పుణ్యము, ధనుస్సును; గుణము = సత్త్వాది, మౌర్వీయఁ; విగ్రహము = దేహము, యుద్ధమును; విషమాంబకుఁడు= పంచబాణుఁడు, త్రినేత్రుఁడును; కువలయను = భూమండలము, కలువయు; రాజు = పాలకుఁడు, చంద్రుఁడును.

52. ఓబరా జిందు ఆశ్రితపారిజాతమని రూపకము. నఖములు ప్రసూ నములు; భుజములు కొమ్మలు; మాటలు మకరందము; కీర్తి పరిమళదళములు; పండితులే చిలుకలు; కోరికలే ఫలములు. ఇది సమస్తవస్తు రూపకము.

* 53. నమ్ములుకాక ఖడ్గపాణులై యెదిరించిన శత్రురాజులహస్తము లను నీ రాజు ఖండింపగా వారు ముందితనిపై ప్రేయనుంకించియున్నందున నా ఖడ్గము లా వేగముచేఁ గొంత పైకెగసి పిమ్మట వారిచేతినుండి క్రిందఁ బడుచున్నవఁట! అట్లు పైకిఁ గొంతదూరము పోవుట వెంబడి వీరు సిద్ధముగా.

యుద్ధమందు మృతులయి యూర్ధ్వలోకగతులు కాఁబోవుచున్నారుగనుక, దానికిఁ బర్యాప్తమని కవి చెప్పినాఁడు. రాజులకు ఖడ్గమును బరసానము చేయించుట సంప్రదాయము.

* 57. గంగడోలు = గళకంబళము - అనఁగా నాఁబోతుయొక్క వ్రేలెడు పెడక్రిందివైపు.

గొరిజపట్టులు = కాళ్లు. రాజశేఖరుఁడు = గొప్పరాజు, చంద్రుని తలఁ దాల్చిన శంకరుఁడును.

* 58. ద్విజశబ్దమునకు కంక, గృధ్రాదిపక్షులు, బ్రాహ్మణులు నర్థము.

* 61. కమలాప్తుఁడు = సూర్యుఁడు, విష్ణువు, శివుఁడును; గోరాజు = బ్రహ్మ, ఇంద్రుఁడు, బృహస్పతియు; హరిపుత్రుఁడు = అర్జునుడు, మన్మథుఁడు, కర్ణుఁడును; నాగారి = ఇంద్రుఁడు, గరుత్మంతుఁడు, సింహమును.

* 64. భోగి మట్టినవాఁడు విష్ణువు; భోగిఁ జుట్టినవాఁడు శివుఁడు; భోగిఁ బట్టినవాఁడు గరుత్మంతుఁడు; తమ్మిఁదాల్చినవాఁడు సూర్యుఁడు—శ్లో. 'ఉదయగిరిముపేతం భాస్కరం పద్మహస్త' మ్మని సూర్యస్తవమునందుఁ బ్రయోగము; తమ్మి దొల్చినవాఁడు అభిమన్యుఁడు; తమ్మి మొల్చినవాఁడు బ్రహ్మ; మృగము నుంచినవాఁడు చంద్రుఁడు; మృగముఁ ద్రుంచినవాఁడు రుద్రుఁడు; మృగముఁ బొంచినవాఁడు రాఘవుఁడు; కొండ నొక్కినవాఁడు అగస్త్యుఁడు; కొండఁ జేకొక్కినవాఁడు ఇంద్రుఁడు; కొండఁ గ్రుక్కినవాఁడు సముద్రుఁడు; తారసించుట = ఎదిరించుట.

అలం. క్రమము.

* 67. అప్పు = ఋణము, ఉదకమును; మాట = నింద, సందేశవాక్కును; నీరు = ఉదకము, ఇచ్చట గంగయును; తమ్ములు = అనుజులు, కమలములును; పండ్లిగిలించుట = దంతములు వెళ్లఁబెట్టుట, ఇది కార్శ్యసూచకము. ఫలములు పండి వ్రీలుటయును; విరియుటయందు నిందాస్వభావకథనములు. విచికిల = మల్లె.

అలం. క్రమము.

* 68. అవని యను పద 'మవ—రక్షణే' యను ధాతువువలనఁ గలిగినది; అంతరీపము = ద్వీపము; అంధకారి = అంధకారము గలవాఁడు, అంధకుఁడనెడు రాక్షసునకు శత్రువును; నారము=ఉదకము-ఆదిస్థానముగాఁ గలవాఁడు నారాయణుఁడు.

* 70. చతురాననుఁడు = బ్రహ్మ, చతుర్మైనవాక్కు కలవాఁడును; శ్రుతి = వేదము, వినికియు; విబుధుఁడు = దేవత, పండితుఁడును; వసుమతీ భార ధూర్వహుఁడు = కూర్మరాజు, రాజును; నరసింహత = నరసింహస్వామి భావము, మానవశ్రేష్ఠత్వమును; బలి = దానవభర్త, బలవంతుఁడును; అర్జునుఁడు = కార్తవీర్యార్జునుఁడు, పాండవమధ్యముఁడును; కామపాలుఁడు = బలరాముఁడు, కామపాలుఁడను పేరు గలవాఁడును; సర్వజ్ఞుఁడు = శివుఁడు, సర్వమును దెలిసినవాఁడును.

ఇందు క్రమముగ పది యవతారములు వర్ణింపఁబడినవి. విష్ణువు మత్స్యావతారమున సోమకుఁడు హరించిన నాల్గువేదములను దెచ్చి బ్రహ్మకిచ్చినట్లు, మూర్తిరాజు చతురములగు మాటలచే మంచి వినికి కలవాఁడయ్యెను; ఆదికూర్మము విబుధులకు అమృతము నొసఁగినట్లు ఇతఁడును పండితులను పోషించుచుండెను; ఆదివరాహము భూమిని మోసినట్లు ఇతఁడును రాజ్యమును పాలించుచుండెను; [ప్రాచీనటీకాకారులు "వసుమతీభారధూర్వహు'డనుదానిని కూర్మావతారపరముగ సమన్వయించిరి; అది సరికాదు.] విష్ణువు నృసింహుఁడైనట్లు మూర్తిరాజును పురుషులలో శ్రేష్ఠుఁడయ్యెను; వామనుఁడు బలిచక్రవర్తిశిరస్సున రత్నమువలె నుండఁగా నితఁడు బలవంతులకు తలమానిక మయినాఁడు; పరశురాముఁడు కార్తవీర్యార్జునుని కరగర్వము బడఁచినాఁడు; మూర్తిరాజు అర్జునునిగర్వము నడంచు కీర్తిని సంపాదించెను. శ్రీరాముండు మన్మథునికి వైరి యగు శివునిధనుస్సును విఱిచెను; అట్లే మూర్తిరాజు పెక్కురు శత్రువులను భంగపఱిచెను; బలరాముఁడు కామపాలుఁడను పేరు పొందెను; మూర్తిరాజు కామపాలునివంటి (బలరాముని

వంటి) తెల్లని కీర్తిని పొందెను; [ప్రాచీనవ్యాఖ్యాతలు "కామపాలాఖ్యుఁడు" అనుదానికి కామపాలుఁడను పేరు కలవాఁడును" అని వ్రాయుట యుక్త ముగ లేదు.] విష్ణువు బుద్ధావతారమున సర్వజ్ఞుఁడని పేరు పొందెను; మూర్తి రాజు సర్వవిషయముల నెఱిఁగినవాఁడు. [ప్రాచ్యటీకాకారులు "సర్వజ్ఞుఁడనఁగా శివుఁడని యర్థము వ్రాయుట ప్రకృతాసంగతము.] కలికి అశ్వారోహణ మెఱిఁగి శత్రుసంహారమెఱిఁగి రాజులకు తగిన కర్మ చేసినాఁడు; మూర్తిరాజును నరవరుల కుచితమగునట్లు ప్రవర్తించుచుండువాఁడు.

* 72. వనీపకుఁడు = యాచకుఁడు, ఆటవికుఁడును; ఆదరము = సమ్మానము, మిక్కిలి భయమును; కొండు+అని, కొండని ఛేదములు; వే+మారు అని భేదము; వేరొకట వేమారు అని యేకపదము; సరసి = కొలను, రసికుఁడును; ఆడుట = క్రుంకుట నిందించుట - అనఁగాఁ దిరస్కరించుట.

* 73. సులభప్రతిబింబిత మనుచోఁ బదును పెట్టిన ఖడ్గము మలినము గాక తద్దర్శదనమాత్రమునచే శత్రుసైన్యము భ్రమవడి స్వవశ మగుటచేఁ దద్రక్షాదు లిందు సులభముగాఁ బ్రతిబింబించెనని తాత్పర్యము.

* 78. లాటీ, బోటీ, గౌళీ, చౌ, ళ్యంగీ, కలింగీ, భోజీ, కాంభోజీ, కుంతలీ శబ్దములకుఁ గ్రమముగా లాటాదిదేశస్త్రీ లర్థము.

* 83. ఖరుఁడు, దూషణుఁడని రాక్షసులు; ఖరదూషణుడు = దూషకుఁడు; తారావరుఁడు = తారపెనిమిటియైన వాలి; తారము = వెండి; అవరము = అతిశయము; అరిశబ్దమునకు సందర్భముచే రామపరమున రాక్షసులర్థము; పౌలస్త్యుఁడు = రావణుఁడు, కుబేరుఁడును; ఆధ్రౌకితము = ప్రపర్తితము; చారిత్రముయొక్క మనోజ్ఞభూతి యనియు నర్థద్వయమునుఁ గ్రముగా సమాసభేదము నెఱుంగునది.

* 84. కోదండము=విల్లు, సందర్భముచేత నింద్రధనుస్సును; శరము=బాణము, ఉదకమును; ప్రతిపక్షుఁడు = విరోధి, ఇచటఁ బర్వతమును; విగ్ర

హము = యుద్ధము, దేహమును ; మంజుఘూోషము = మనోజ్ఞధ్వని, అనఁగా జయభేరీ, సింహనాదాదినాదము ; మంజుఘూోష = ఒక యప్సర్‌స్త్రీ ; సురభి= ధేనువు, పరిమళమును.

85. బదరీసప్తాంగహరణుఁడు = బదరీఖానునిసప్తాంగరాజ్యమును హరించినవాఁడు. ప్రభువు, అమాత్యుఁడు, మిత్రుఁడు, ధనము, రాష్ట్రము, దుర్గము, సైన్యము అనునవి రాజ్యముయొక్క సప్తాంగములు.

* 86. కృష్ణశబ్దమునకుఁ గృష్ణస్వామియు, నీలవర్ణము నర్థములు.

కృష్ణస్వామియను నర్థ మిచట అనావశ్యకము.

* 87. సపాదుఁడు = పాదచారి, ఒక మ్లేచ్ఛుఁడును. భీమరథి యొక నది; తలఁ దత్పాదముఁ దాల్చె ననఁగా వేంకటేంద్రునికి లొంగెనని భావము.

* 88. రాజశిఖావతంసుఁడు = చంద్రశేఖరుఁడైన శివుఁడు, రాజశ్రేష్ఠుఁడును; సపాదము = ప్రత్యంతపర్వతయుక్తము; ఇది పర్వతమునకు విశేషణము. సపాదుఁడు = ఒకానొక మ్లేచ్ఛుఁడు; క్ష్మోణిభృత్తు = పర్వతము- అనఁగా హిమవంతము, రాజును; దుర్గ = పార్వతి; దుర్గము = శత్రులు పొందశక్యముగాని రాజనివాసస్థానము; భవుఁడు = శివుఁడు; భవము = పుట్టుక.

ఇచటఁ గావలసిన పర్వతము కైలాసము; హిమవంతము కాదు.

* 90. వ్యాసులు కాశికిఁ బోయి యన్నము లేక యేఁడుదినము లుపవసించుచున్నట్లు భీమేశ్వరఖండమునం దితిహాసము కలదు. ప్రజ = సంతతి, జనమును.

తాఁగ = జారిణి.

* 92. ధాత్రి=దాది, భూమియు; పయస్సు = పాలు, ఉదకమును; తనకు = తనయందు, తనకొఱకు; ఆదిభూదారము = ఆదివరాహము.

క్ష్మాకోదరస్వామి = ఆదిశేషుఁడు. కర్ణకంబు = దూడ. అలం క్రమము.

* 94. రుక్మిణి = భీష్మపుత్రి, కనకమయయు; సత్య = సత్యభామ, తథ్యమయినదియు; జనకనందిని = జనకమహారాజుకూఁతురు, తండ్రిని సంతోష

పెట్టునదియు; భద్ర = భద్రాదేవి - కృష్ణునిభార్య, మంగళమైనదియు; అనసూయ = అనసూయాదేవి - అత్రిమహాముని భార్య, ఈర్ష్యలేనిదియు; సర్వమంగళ = పార్వతి, సమస్తశుభములు గలదియు; సుదక్షిణ = సుదక్షిణాదేవి - దిలీపమహారాజుభార్య, మంచి దక్షిణలు గలదియు—అనగా బారితోషికములను బొందించునది యని భావము. సంపత్కాంత = లక్ష్మీదేవి; సంపదచేత నొప్పునదియు.

ఇచట 'సుదక్షిణ' పదమునకు రెండవ యర్థము మంచి సమర్థురాలు అనుట మేలు.

95. రసికసారంగరాజు = రసికశ్రేష్ఠుడు.

96. హేవాకము=అపేక్ష కలది - అనగా నుత్సాహముగలదియనుట.

100. ప్రథ = ప్రఖ్యాతి; వదాన్యంమన్యులు=త్యాగుల మని తలచుకొనువారు.

101. అజరగజము = ఐరావతము; రజతము = వెండి; రజనికృత్తు = చంద్రుడు; అజతనయుడు = నారదుడు; ద్యుకుజము = కల్పవృక్షము; పురజిత్తు = శివుడు; అజుడు = బ్రహ్మ; భుజగము = సర్పరాజు; జ = (వీని వలనపుట్టిన) రుగ్వ్రజము = కాంతిసమూహము: ఇచట మూలమున 'పురజద దజభుజగజరుగ్వ్రజ' అని సరిచేసికొనవలెను.

108. ప్రతిదినకనకవసంతార్తిక కృతికాంతుడు = ప్రతిదినము కనకము, వసంతములచే సంపాదింపబడిన కృతులు (కన్యలు - గ్రంథములు-) కలవాడు. వసంతరాగముతోగూడిన కృతులయెడ ఇష్టముకలవాడు.

* 111. కులమనగా గొప్పకులమందుఁ బుట్టుట; అదియె కులీనత యనంబడు; మహాభాగ్య మన నఖండ భూమండలాధిపత్యము; ఔజ్వల్య మన శ్లాఘనీయగుణసంపద; ఔదార్య మన నిరతిశయదానశీలత్వము; మహోవిశాలత యనఁ దేజస్వితత్వము; యదియు లోకప్రకాశకత్వము; ధర్మాకలన యన ధార్మికత్వము;—అట్లనఁగా సదా ధర్మమునందే తలఁపు గలిగియుండుట; వైదగ్ధ్య మనఁ జేయఁదగిన పనులయెడ నేర్పు.

చక్కఁదనముగల దేహము కలిగియుండుట దేజోజ్వల్యమని ప్రతాప రుద్రయశోభూషణము.

* 113. "సత్యయశుఁడైన భానువంశమునఁ బుట్టి - అను-చోట సత్యయశుఁడైన భానుని (సూర్యునియొక్క) వంశమునఁ బుట్టి" అని అన్వయము.

* 115. ఇందు మన్మథుఁడే నరసరాజేంద్రుఁడుగా జనించె ననుటచే రూపసంపన్నత్వము నిరూపింపఁబడియె.

116. ఇందు దానమను కన్య సుప్రసిద్ధులగు మహోదాత్తలచే సుశిక్షణ పొందినట్లు వర్ణింపఁబడినది. బలి ప్రహ్లాదుని అమృతము పెట్టించెను; మేనును నీరొసగెను; కానీనుఁడు (కర్ణుఁడు) కంచుకము నిచ్చెను; దధీచి ఎముక నొసఁగెను; పాలకడలి అమృతము నిచ్చెను; కామధేనువు పాల నిచ్చెను; కల్పవృక్షము ఫలముల (కోరికల) నిచ్చెను; చంద్రుఁడు దేవత్రలకు తన దేహమును ఆహారముగ నొసంగెను.

117. బహుత్తరాశాభ్రాన్తి = దిక్కులనన్నిటఁ దిరుగుట, ఎక్కువ ఆశల భ్రాంతితో; బయలువ్రాఁకుట = ఆకాశమునకుఁ బ్రాఁకుట, బయటిస్థలములందు తిరుగుటయు; కువలయద్వేషంబు = కలువలపయి పగ, భూమియందు అసూయము; తన్ములు = తామరలు, అనుజులును; వారుణీసక్తి = పడమటి దిక్కును చేరుట, మద్యమునం దాసక్తియు; పగలు = పగటిభాగము, వైరములును; దోషాభిభూతుఁడు = రాత్రియందు కనుపింపనివాఁడు, దోషియు; ద్విజరాజు = చంద్రుఁడు, ఉత్తమబ్రాహ్మణుఁడును; సరసులు = కొలఁకులు, రసికులును; సూర్యునిలోపము లిట వర్ణితములు—అలం. వ్యతిరేకము.

* 119. దానకన్యత్రమకుఁ గొఱఁగాఁ గలాదు లొసఁగిన చంద్రాదులను రోసి, తనకుఁ గొఱంత కలుగక దానమొసంగుచున్న నరసరాజేంద్రుని వరియించె ననుటఁజేసి, రాజునందు వైదగ్ధ్యము చెప్పఁబడియె.

నరసరాజును వరించినది కీర్తికామిని; దానకన్య కాదు. పద్యమున 'కీర్తికామిని' అనియే యున్నది.

వనజారి = పద్మములకు శత్రువగు చంద్రుఁడు; ఖేచరుఁడు = గరుడు నికిఁ బ్రాణమిచ్చిన గంధర్వుఁడు—జీమూతవాహనుఁడు; వనదంబు= మేఘము; జీవనము = జలము, ప్రాణమును; ఈఁగిమాను = కల్పతరువు; సురమణి = చింతామణి యను రత్నము; భంగపడుట = అలలు కలిగి యుండుట, శ్రమ పడుటయు.

* 120. ఇవియకాక మహామహిమత్వ, పాండిత్యాదులగు నాయక గుణంబులుం గలవు. అందు మహామహిమత్వమునా దేవతాస్వరూపుఁడగుట; పాండిత్యమునా నెల్ల విద్యలయందును నెక్కుడు నేర్పు. వీని కుదాహరణంబు లూహ్యంబులు. యథాసంభవముగా నీ గుణములు స్త్రీపుంససాధారణములు. పురుషమాత్రగుణములు శోభాదు లెనిమిది; శ్లో. శోభా, విలాసో, మాధుర్యం, గాంభీర్యం, స్థైర్య, తేజసీ; లలి, తౌదార్యమి త్యష్టౌ సాత్త్వికాః పౌరుషా గుణాః' యనుదానం జెప్పఁబడినవి యని యెఱుంగునది.

* 121. కీర్తి ప్రతాపసుభగత్వాదులు గుణగణాధ్యపదగృహీతములయ్యు నవి యావశ్యకము లని తెలుపం బ్రత్యేకముగా గ్రహింపంబడియె.

124. కజ్జలము = సిరా; విరించిగేహిని = సరస్వతి;

127. అమరశైధరము = మేరు పర్వతము; పాంచాలజాతిపురుషులు మగువల కనురాగమును కల్గించుటలో నేర్పరులని కవిసమయము.

128. పరిపాటితము = బద్దలగునట్లు చేయఁబడినది. భూతపతి మణి హారము = శివునికి మణిహారమైన ఆదిశేషుఁడు.

ద్వితీయాశ్వాసము

2. లక్ష్మ = లక్షణము.

* 4. ధీరోత్తుఁడు = ధైర్యవంతుఁడు. ధైర్యము = అడ్డపాట్లు వెక్కుఁలయ్యేఁ బూనికి వదలమి. అవికత్థనుఁడు = శ్రుఁ దాన పొగడుకొొననివాఁడు; కరుణోద్వేలుఁడు = చాలఁ గరుణ కలవాఁడు. సత్వాఢ్యుఁడు = సుఖదుఃఖాదులకు లోఁబడని స్వభావము గలవాఁడు; ఈ ధైర్యాదిగుణములు గాక గ్రంథాంతరములయందు క్షమా, గాంభీర్య, నిగూఢమానత్వాదిగుణములును జెప్పఁబడియె. గాంభీర్యము = భయ, శోక, క్రోధ, హర్షాదులచే బహిర్వికారము నొందమి; నిగూఢమానత్వము = వినయముచే మఱుఁగుచేయఁబడిన గర్వము గలవాఁడగుట; శౌర్యదర్పకుహనాధీనుఁడు = శౌర్యము, దర్పము, కుహనయుఁగలవాఁడు; కుహన = మాయ; చపలత్వ, వికత్థనత్వాదులుం గలవు. భోగము = స్రక్చందనాదికము.

దీని మూలమునందును, తక్కిన యలంకారగ్రంథములందును ధీరోదాత్త, ధీరోద్ధత, ధీరలలిత, ధీరశాంతనాయకులు క్రమముగ నుద్దేశింపఁబడిరి; ఉదాహృతులును ఉద్దేశానుసారులు. ఇచట క్రమము మార్పఁబడినది; ధీరలలితుఁడు చివఱ చెప్పఁబడినాఁడు.

* 5. ఇందుఁ బెద్దపాదములు నాల్గిటఁ గ్రమముగా - కరుణ, అవికత్థనత, గాంభీర్యము, మహాసత్వత - మొదటి చిన్నపాదమున ధైర్యము; అవ్యంబు లిట్లూహ్యములు.

* 6. ఇందు మొదటి మూఁడు పాదములయందుఁ గ్రమముగా - దర్పము, శౌర్యము, కుహనయు.

* 7. ఇందు నరసరాజప్రతిష్ఠితాగ్రహారములయందలి బ్రాహ్మణుల యందు ధీరశాంతత. శాఖ = హ్మ, యజురాదియు; శుకశబ్దమునకు కీరము. వ్యాసపుత్రుఁడు నర్థము. ప్రసవము=పుష్పము, ప్రసూతియు.

8. ధీరోదాత్తుఁడు మొదలగు నలుగురు నాయకుల స్వభావము వేఱు విధము. ధీరోదాత్తుఁడెన్నఁడును ధీరోద్ధతాదులలోఁ జేరఁడు; మఱికొన్నవారు నట్లే ఇతరులలోఁ జేరరు. తొలుత ధీరోదాత్తుఁడుగ వర్ణింపఁబడిన నరసరాజే యిందు ధీరలలితుఁడుగ వర్ణింపబడినాఁడు; అది సరికాదు. ధీరోద్ధత, ధీర శాంతుల ఉదాహరణములందు వలె ఇందును నరసరాజుకంటె విభిన్నుఁడగు వానినే కవి వర్ణింపవలసినది. మూలమున రాజుగారిత్రండ్రి ధీరలలితుఁడుగ వర్ణింపఁబడినాఁడు.

* 9. క్రిందటఁ దెలుపఁబడిన ధీరోదాత్తాదినాయకులు నలుగురు ప్రత్యేక మనుకూలత్వాదిభేదములు నాల్గింటిచేఁ బదునాల్గు రయ్యెదరు.

* 10. సాపరాధుఁడనఁగాఁ దప్పు బయలుపడినవాఁడని యాశయము.

తన భార్యలందఱియందును సమానమగు ప్రేమ కలవాఁడు దక్షిణుఁడు; పెక్కుమంది భార్య లున్నను వారిలో నొక్కతెయందే ఎక్కువ మక్కువ కలవాఁ డనుకూలుఁడు; తన తప్పు బయలుపడినను భయపడనివాఁడు ధృష్టుఁడు; ఇతరులు కాక తన ప్రియురాలుమాత్రమే యెఱుఁగునట్లు తప్పు చేయు వాఁడు శఠుఁడు.

11. నరసరాజు భూభరమును భుజములపైని, వాక్కులందు విద్యను, శౌర్యమును విశాలవక్షమునను వహించెనని భావము. ముఖమనఁగా సంస్కృతమున మొగము, నోరు. తెలుఁగున 'మొగము' అను పదమునకు 'నోరు' అను నర్థము కానరాదు. ఇట 'ముఖమిచ్చె' అనుట మేలు.

12. నాయకుఁడు వదాన్యుఁడని భావము. తొలుత దక్షిణుఁడుగ నుండి రాజే యిచట అనుకూలుఁ డయినాఁడు. ముందు అతఁడే ధృష్టుఁడుగను, శఠుఁడుగను కూడ వర్ణింపఁబడును. ఇట్టి వర్ణనము విరుద్ధము కాదు. నాయకునికి దక్షిణత, అనుకూలత, ధృష్టత, శఠత అవస్థలనుబట్టి కలుగునవి. అవస్థలనుబట్టి, వ్యక్తులు మాఱనక్కరలేదు. ధీరోదాత్తత మొదలగునవి వీనికి అత్యంతము విలక్షణములు.

* 14. సట = మోసము, కపటము.

బచ్చెనమాటలు = ఇచ్చకపుమాటలు. 'నీసటలు = నీనడకలు; 'బచ్చెన సేఁతలు = మాయాచేష్టలు' అని శ్రీవెల్లాలవారి వివరణము.

* 15. విటాదులు నాయకులకు నాయికలఁ దార్చుటకు సహాయ భూతులని యర్థము.

* 16. ఏకవిద్యగలవాఁ డనఁగా నాయకోపయోగులగు గీతాదివిద్యల యం దొకటి ఎఱిఁగినవాఁడు. 'నాయకోల్లసనమకన్న' ననుచో నాయకుఁ డనఁగాఁ బ్రధాననాయకుఁడు. హాస్యరసహేతువనఁగా వాక్యాంగవేషవికా రాదులచేత హాసమును బుట్టించువాఁడు.

* 17. అన్యనాఁ బరకీయ.

ఈమత్రమున = ఈశృంగారపద్ధతియందు; స్వీయ = తాను పెండ్లియాడిన స్త్రీ. అన్య = పరపరిణీతయు, పెండ్లికానిదియు. సామాన్య = వేశ్య.

19. కీర్తికాంత యిచట స్వీయ. కీర్తి అమృతమువలెను, చంద్రిక వలెను, కైలాసమువలెను తెల్లనిదాంతి కలిగి యున్నదని భావము.

20. పారసీకులను మోహమున ముంచియు, యవనుల బలము నణఁచియు, మల్లఖానుని అపకీర్తిపాలు సేసియు, తురకలు జయించిన దేశముల నడుగైన ఇడకయు వారివారి రాజ్యలక్ష్మి యుద్ధమున నరసరాజును పొందెను; ఆ రాజ్యలక్ష్మియే యిచట జారకాంతగా వర్ణింపఁబడినది.

* 21. ఆజానేయము = ఉత్తమాశ్వము. వాహ్యాళి = పయ్యాళి.

22. స్ఫటికపుబొమ్మ కెదురుగ నే రంగులవారు, ఏ రంగులవస్త్రములతో నిలిచిన ఆ రంగులే యా బొమ్మయందు కల్పించును; అదే రీతిని వారాంగన వారివారికిఁ దగినట్లు విటులను గౌరవించును.

ఇందు వర్ణింపఁబడునది వారకాంత యగుటచే నరసరాజును కవి నాయకుని చేయలేదు. అం వ పద్యమున నాయిక జారిణి యయ్యును ఆమె వ్యక్తికాక రాజ్యసంపద యగుటచే నాయకుఁడు నరసరాఁడగుట తప్పు కాదు.

23. మీఁది మూఁడు విధముల నాయికలలో మొదటిదగు స్వీయ ముగ్ధ, మధ్య, ప్రౌఢ యని మూఁడు విధములు. ఆ భేదములు వయస్సును, భావములను బట్టి కలిగినవి.

* 24. నవనవకామయౌవన సనాథ యనుటచే నధికలజ్జయు, సదృశో దిత్తయౌవనకామ యనుటచే సమలజ్జయు, సత్తత్ప్రథితోల్బణకామ యనుటచే స్వల్పలజ్జయు సూచింపఁబడియెడు.

కొలఁదిజవ్వనము, గొప్పసిగ్గు కలది ముగ్ధ; లజ్జయు, యౌవనము సమ ముగ కలది మధ్య; కొలఁదిలజ్జయు సంపూర్ణ యౌవనము కలది ప్రౌఢ.

పరోఢను, కన్యను, సామాన్యను కావ్యమున నాయికలను చేయరాదు; ప్రసంగవశమున వారు వర్ణింపఁబడినను వారికి పయిరీతి భేదములు కలుగవు. కన్య ఎల్లపుడును ముగ్ధయే; పరోఢా, సామాన్యలెప్పుడును ప్రౌఢలే.

* 25. మాటకు జబాబియ్యకుండుట, చూడకుండుట, కౌఁగిలింపకుం డుట, లజ్జాలక్షణములు. ఆధరాస్వాదనమును సంబాళించుకొనకుండుట నవ యౌవనలక్షణము.

26. మణిత్రము = రతికూజితము. ఇచట రతిప్రీతి, ఆయాసము వర్ణితములగుటచే నాయిక మధ్య.

* 27. ఇచటి 'విట' శబ్దముచే జారుని గ్రహింపరాదు; నాయకునే గ్రహింపవలయును. ఇచట పురుషాయితము వర్ణింపఁబడినది. లజ్జ లేమి, రతి ప్రౌఢిమ, వర్ణింపఁబడుటచే నాయిక ప్రౌఢ.

28. మధ్యయు, ప్రౌఢయు, ప్రత్యేకముగ ధీర, అధీర, ధీరాధీర, అను భేదములచే మూఁడేసి విధములు; ముగ్ధ యెప్పుడును అధీరయే; ప్రతాప రుద్రయశోభూషణమున ఈ భేదములు లేవు.

* 29. కేరడము = పరిహాసము.

మగఁడు తప్పుచేసెనని తెల్సియు, తెలియనట్లు నటించి, ధైర్యము వహించి మాటలచేఁ తిప్పొడుచునది మధ్యధీర; కన్నీరు నించుచు, పరుసపుమాట లాడునది మధ్య అధీర; కన్నుల నీరునించుచు, వంకరమాట లాడునది మధ్య ధీరాధీర.

30. మగ డపరాధియైనచో అది ఎఱిగియు, ఎఱిఁగినట్లు తోఁచనీ యక రతివేళ అలయించునది ప్రౌఢ ధీర; కోపము పట్టజాలక ప్రహరించునది ప్రౌఢ అధీర; ఎక్కువ వంకరమాట లాడునది ప్రౌఢ ధీరాధీర.

32. పిసాళిసేత్రలు = ఇచ్చకపుఁబనులు. ఇచటి బాలా శబ్దము నాయికామాత్రవాచకము. గోళ్ళ గీరులు గల గుండె నేలకు దాఁకినచో నొప్పి కలుగునని యెత్తిపొడుపు; 'బాలాసంగమసౌఖ్యవైభవముఁ జూపవ్వచ్చితివా?' అనుచోట అధీరత్ర గోచరించుచున్నది.

33. 'ఎన్నఁడు తప్పు నీయెడం గలుగ' దనుచోట ధీరత; 'నించుఁ డెలిగన్నుల నీరు' అనుచో అధీరత.


34. తనకుఁ గలిగిన కోపమును గప్పిపుచ్చి, వేఱునెపములచే మగనితోఁ గలసి యుండుటను, మాటలాడుటను నాయిక మానినట్లు వర్ణితము.

35. భుజాగుణము = బాహువనెడి త్రాడు (రూపకము); నాయిక పద్మముతో నాయకుని గొట్టుటచే అధీర.

36. తప్పెఱిఁగినను నాయిక 'అపరాధలేశమును దాల్పలే'దని మగనితోఁ బల్కుట ధీరతను, 'మదీయమనంబు ఎంత మ్రొక్కినన్ దెమలదు; శాంతిఁబొందదు' అనుట అధీరతను సూచించును.

37. ధీరాదిభేదములచే మధ్య ముద్విధములు; ధీరాదులు మువ్వురును మఱల జ్యేష్ఠ, కనిష్ఠ అను భేదములఁ బ్రత్యేకము రెండేసి విధములు; కాఁగా మధ్య యాఱు విధములు; ఇట్లే ప్రౌఢయు నాఱు తెఱఁగులు.

38. ముగ్ధ యొకే విధము గనుక ఆ భేదమును కలిపినచో స్వీయ ఁ3 విధము లగును, నవోఢ, కన్యక యను పరకీయభేదములు రెండును, సామాన్యను కలిపినచో మొత్తముపయి నాయిక పదునాఱు విధములు.



క = కనిష్ఠ (౧౭)

౧+౨+౧౭+౧ = ౧౬.

39. శృంగార, శంభువులకును, అష్ట నాయికా, తనువులకును అభేద రూపకము.

* 40. వాసకమనఁగా వాసగృహముగాని, వంతుదినముగాని యగును. 'పతిరాక తడవుండ' ననుచో ననపరాధియైన పతి యని యర్థము ఆర్త యన స్మరార్త. వేకువ రా ననుచో నన్యాసంభోగ చిహ్నములతో రాఁగా ననుట. అధిపుఁ దెగడి యనుచోఁ బాద ప్రణామాదులచేత ననునయించు నధిపు నని యర్థము. కాంతు నభిసరించునది గాని దూతికాదులచేతఁ గాంతు నభిసరింపించు నది యభిసారిక యనఁబడు.

ప్రియుని స్వాధీనముచేసికొన్న వనిత స్వాధీనపతిక; తన పడుకటింటిని, తన్ను అలంకరించుకొని ప్రియు నెదురుచూచునది వాసకసజ్జ; ప్రియుడు వచ్చుట కాలసించిన తహతహపడునది విరహోత్కంఠిత (విరహోత్కంఠిత);

సంకేతస్థలమునకు ప్రియుఁడు రాకుండుటచే విత్తాకుఁజెందునది విప్రలబ్ధ; భర్త రాత్రి వేరొకస్త్రీతో గడపి యుదయమున రాఁగా, అతనితప్పెఱిఁగి కోపించు నది ఖండిత; తొలుత ప్రియునిఁ గోపముతో తూలనాడి, పశ్చాత్తాపపడునది కలహాంతరిత; మగఁడు వేఱుస్థలమున కేగుటచే విచారించునది ప్రోషితభర్తృక; మగనికడకుఁ బోవునది కాని, అత్తనిని తనయొద్దకు రప్పించుకొనునది కాని అభిసారిక. ఈ లక్షణములు ప్రతాపరుద్రీయానుసారులు.

42. యశోజలజాక్షి యిచట స్వాధీనపతికయగు నాయిక. వైమానిక వాహిని = ఆకాశగంగ. నరసరాజుకీర్తి ఆకాశగంగవలె స్వచ్ఛమై, లోకము నిండినదని భావము.

43. ఇచట 'త్వరలక్ష్మి' వాసకసజ్జికగా వర్ణింపఁబడినది.

44. అలరంపగుంపులు = పూవుటమ్ముల సమూహములు. ఇచట మన్మథుని సంబోధించు నాయిక విరహోత్కంఠిత.

47.' అనతుఁ గాంతుని ధిక్కరించుచో' అను పాఠము సరసమైనదని వెల్లాలవారు. అనఁగరాని = అడఁచుకొనలేని; మానదురాగ్రహగ్రహమును అను ద్వితీయావిభక్త్యర్థము గ్రాహ్యము.

48. ఈపద్యమున 'కాననాంతరమున కేగి యందు—' అనుటకు బదులుగా 'కాననాంతరమున కేగియుండు' అను పాఠమును గ్రహింపవలెను. ప్రియుఁడు దేశాంతరగతుఁడు కాఁగా ఖేదము నొందునది ప్రోషితభర్తృక; కాని తాను దేశాంతరమునకుఁ బోయి దుఃఖించునది కాదు. శ్రీవెల్లాలవారీ పాఠమునే గ్రహించియున్నారు. రిపుభామ ప్రోషితభర్తృక.

49. చెల్మికత్తె యభిసారికతోఁ జెప్పెడి మాట యిది. చంద్రాస్తమము= వెన్నెల; వలసేన్ = కావలెనంటే; (తప్పక వెళ్లవలెనంటే). ఒకవన్నెగాఁగ= తెలుపులో తెలుపు కలిసిపోయి ఒరులు గుర్తింపక యుండుటకని భావము.

50. పదార్వురు = వెనుకఁ జెప్పఁబడిన నాయికలు.

51. నూటయిరువదియెనమండ్రును ప్రత్యేకమొక్కొక్కరు ఉత్తమ, మధ్యమ, అధమ అనుభేదములచే 384 గురు అగుదురు.

52. శబ్దార్థములు కావ్యము; అవి దోషములు లేక, గుణాలంకార ములతోఁగూడి యుండవలెను.

* 53. అలంక్రియావిధానమునా రుపమాద్యలంకారములు. సొమ్ములు హారాదులు. గుణములు శ్లేషాదులు, శౌర్యాదులును. వృత్తులు కైశిక్యాదులు, వర్తనములును. ఇది యుపలక్షణము. వైదర్భ్యాదిరీతులు జాతిధర్మాదిరీతుల వంటివి. ఈ కావ్యసామగ్రి లోకసామగ్రివంటిది.

ఇందు 'కావ్యేందిరకున్' అని చెప్పఁబడుటచే కావ్యము ఒకస్త్రీగా వర్ణింపఁబడుచున్నదని గ్రహింపవలెను. శబ్దార్థములే శరీరము; ధ్వనియే (వ్యం గ్యమే) ఆత్మకి ఉపమ, అనుప్రాసము మొదలగునలంకారములే నగలు; శ్లేషాది గుణములే సౌజన్యాదులు; కైశికీ మొదలగు వృత్తులే నడతలు.

54. శబ్దము వాచకము, లక్షకము, వ్యంజకము నని మూఁడువిధములు; అర్థము వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యము నని మూఁడు విధములు.

ప్రసిద్ధమగు నర్థము వాచ్యము; దానిఁదెలుపు శబ్దము వాచకము; లేని యర్థమును కారణాంతరములచేఁ జెప్పు శబ్దము లక్షకము; దానిచేఁ జెప్పఁ బడు నర్థము లక్ష్యము; మూఁది రెండర్థములకంటెను వేరగు నర్థము వ్యంగ్యము; దానిని చెప్పు శబ్దము వ్యంజకము. వీనిస్వరూపము ముందుముందు విశదముగ తెలియఁగలదు.

* 55. సంకేతితంబులగు పదపదార్థముల సంబంధం బభిధ.

ఏదేని శబ్దము అర్థము తెలియఁజేయునపుడు నడుమ నొక వ్యాపారము ఆవశ్యకము. ఆవ్యాపార మిచట మూఁడు విధములని చెప్పఁబడినది. అభిధ వాచకవ్యాపారము; లక్షణ లక్షకవ్యాపారము. వ్యంజన వ్యంజక వ్యాపారము.

సంజ్ఞారూపమగు నర్థమును తెలియఁజేయు శబ్దవ్యాపారము అభిధ. అది యోగము, రూఢియని రెండు విధములు. వ్యుత్పత్త్యర్థము లేక కేవలము సంజ్ఞా రూపమగు నర్థము కలది రూఢి; వ్యుత్పత్త్యర్థము కలది యోగము.

* 56. ఇందు 'మేదినీతలబలవై' రీత్యాదులయందు యోగమూ లాభిధ యని యెఱుంగునది. ఇచట 'బలవైరి' వాహినీశులనునవి యౌణికములు. నరసరాజుగారి వానజలధారలును, వారిశత్రువాహినుల (సేనల) శోణితనదములు (వాహినులు)ను క్రమలోఁ గలియుటచే మొదట జలధులని పేరుపడిన సముద్రములకు 'వాహినీశు'లను పేరు కలిగినదని భావము.

* 57. ఇందుఁ గులాదిశబ్దములయందు రూఢిమూలాభిధ.

58. అభిధ, లక్షణ, వ్యంజన యను మీఁది మూఁడు వృత్తుల (వ్యాపారముల) కంటెను వేఱుగు 'గౌణవృత్తి' కలదని కొందఱి మత్రము. అది గుణములు నిమిత్తముగఁ గలిగినది. 'శోణిసురుండు అగ్ని' అని దానికి ఉదాహృతి. బ్రాహ్మణుఁడు అగ్నివంటివాఁ డగునుగాని అగ్నికాఁడుగదా! అతఁడగ్నికంటె వేఱుగ నున్నను వేఱుకానట్లు చెప్పుటకు అతనియెడ శుచిగుణముండుటయే కారణము.

ముందు చెప్పఁబోవులక్షణాస్వరూపమునుబట్టి అందు వాచ్యార్థము కుదురకుండుట, వాచ్యార్థపు సంబంధమును ఆవశ్యకములని తెలియనగును. 'గంగయందు గొల్లపల్లె కల'దని లక్షణోదాహృతి; గంగలో పల్లెయుండుట అసంభవము; గంగకు, పల్లెకు ఒకదాని నొకటి సమీపముననుండుట సంబంధము. ఆరీతినే 'శోణిసురుఁడు అగ్ని' అనునపుడు వాచ్యార్థమునకు విరోధము; శౌచమిచటిముఖ్యార్థసంబంధము; 'అగ్నివంటివాఁడు' అను నర్థము 'గంగయొడ్డున' అనుచెడవలె వాచ్యార్థమువల్ల ఊహింపఁబడుచున్నది. కావున గుణవృత్తి లక్షణయందే చేరును; దానిని వేఱుగ లెక్కింప నక్కఱలేదు.

లక్షణ సంబంధనిబంధన, సామ్యనిబంధన యని రెండువిధములని తరువాతి పద్యమునఁ జెప్పఁబడును. సామ్యనిబంధనయే గౌణవృత్తి.

* 59. వాచ్యార్థం బొడఁగూడమిసి దత్సంబంధి యగు నర్థమునందు నారోపిత్రమయిన శబ్దవ్యాపారంబు లక్షణ.

పద్యమున లక్షణకు లక్షణము స్పష్టముగ లేదు.

* 60. జహదర్థయనఁగా వాచ్యార్థమును విడుచునది; అజహదర్థ యనఁగా వాచ్యార్థమును విడువనిది; ఎందు విషయి, విషయములు స్వరూప ములతోడ సమానాధికరణంబులుగా నిర్దేశింపబడునో యందు సారోప; ఎందు విషయిచే విషయము దాఁచఁబడునో యందు సాధ్యవసాయ.

విషయము = ప్రస్తుత్రము; (వర్ణింపఁబడునది;) విషయి = అప్రస్తుత్రము. అప్రస్తుత్రమొక్కటే ప్రస్తుతార్థమును తెల్పిన సాధ్యవసాయ.

* 61. 'అవనిపాలుఁడు సింహ' మను సారోపలక్షణోదాహరణవాక్య మునందు నవనిపాలుఁడను పదమును విడనాడి 'యిత్రఁడు సింహ' మని నొడువ సాధ్యవసాయలక్షణ కుదాహరణంబగు.

'గంగలో ఘోషము' అనుచోట గంగాపదము స్వార్థమగు 'ప్రవాహ' రూపార్థమును విడిచి 'తట' మను నర్థము చెప్పుటచే జహదర్థ; 'గంగాతీరమున గొల్లపల్లె' యనునది ఇచట లక్ష్యార్థము; 'మంచెలు అఱిచెను'. అనునదియును జహదర్థ కుదాహరణములు. 'మంచెలమీఁది మనుష్య లఱిచుచున్నా' రని యిచటి లక్ష్యార్థము. 'కోదండపంక్తులు వచ్చె' ననునది అజదర్థ కుదాహృతి. 'కోదండధరులు వచ్చుచున్నా' రను నచటి లక్ష్యార్థమున కోదండములకును ప్రవేశము కలదు.

* 62. 'జగములు సంతసిల్లె, రిపుపట్టణావళుల్ వడంకె' ననునవి యుదాహరణములు.

జగములు సంతసిల్లె = జగములోని ప్రజలు సంతసిల్లిరి; రిపుపట్టణా వళుల్ వడంకె = రిపుపట్టణములలోని జనులు వడఁకిరి.

* 63. 'అసినటి నటియింప' ననునది యుదాహరణము.

'అసినటి నటియింప = నటివంటి కత్తి నాట్యమాడఁగా' అని యర్థము గ్రహింపవలెను. అప్పుడే కత్తి నటించుట అసంభవముకాన లక్షణ ఆవశ్యకమగును. అసి యను నటి యని రూపకము గ్రహింపరాదు; అట్లు గ్రహించినచో నాట్యమాడుట సంభవమే యగును.

* 64. 'నీరాంబుపూరము సూర్యాత్మజగా' ననునది యుదాహరణము.

గంగాప్రవాహమునఁ గలియు నల్లని యమున అపకీర్తిగా పోల్చబడుటచే ఇది సారోపయని అభిప్రాయము. ఈయుదాహృతియందు యమున ఉపమేయము; అపకీర్తి యుపమానము, ఈరెండు నిచట వేర్వేఱుగా చెప్పఁబడినవి.

* 65. నృసింహుఁడనునది యుదాహరణము.

ఇచటి 'నృసింహుఁడు' అను పదము ఉపమానోపమేయములు రెండింటిని తెలుపఁజాలియున్నది; కాన సాధ్యవసాయకు తగిన లక్ష్యము కాకున్నది. మఱియు నిది శబ్దశక్తిమూలవ్యంజన కెంతయు తగియున్నది. బుధప్రహ్లాదాదరకరుఁడు = బుధుఁడగు ప్రహ్లాదుని గౌరవించువాఁడు, పండితులకు సంతోషము కల్గించువాఁడును; హిరణ్యకశిపుదానోన్నతుఁడు = హిరణ్యకశిపుని చీల్చినవాఁడు, కాంచన, అన్నవస్త్రాదిదానములు చేయువాఁడును; పోచిరాజవంశస్థిరరత్నస్తంభమీ = పోచిరాజవంశమను రత్నస్తంభము, రత్నస్తంభమువంటి పోచిరాజవంశమును; నృసింహుఁడు = నృసింహావతారము, నరసరాజును.

* 66. పదంబు లన్వితంబుగాగాఁ శోభారంబుగ నర్థాంతరవిషయమైన శబ్దవ్యాపారము వ్యంజన.

పద, పదార్థము లన్వయము పొంది యొక వాక్యార్థమును తెలియఁజేయును; ఆవాక్యార్థమునకు చక్కఁదనము కలుగుట కింకొక యర్థము జతకూర్పఁబడును; ఆ రెండవయర్థమును బోధించు వ్యాపారము వ్యంజన. శ్రీ వెల్లాల సదాశివశాస్త్రులుగారు తమ 'కావ్యాలంకారసంగ్రహ' తృతీయాశ్వాస వివరణ పీఠికలో ఈ పద్యమును విమర్శించుచు 'దీనిచే నర్థవిశేషరూపమే వ్యంజన యని వచింపఁబడినది. ××× గీ. శబ్దవృత్తులు నభిధ లక్షణ యనంగ వ్యంజన

యనఁగ'నను పద్యమున శబ్దవ్యాపారవిశేషరూపముగాఁ జెప్పఁబడిన వ్యంజన కీ లక్ష ణము సంభవింపదు గావున నసంభవదోషగ్రస్తముగా దీని నెఱుంగునది.' అని వ్రాసియున్నారు. కాని 'వ్యంగ్యమగుచుఁ జెలంగున్' అను పాఠమును గ్రహించుటచే ఆ దోషము అపాస్తము. వాక్యార్థమునకు = వాచ్యార్థమునకు, లక్ష్యార్థమునకును.

67. అభిధ ప్రస్తుతమగు నర్థమునే చెప్పును; లక్షణ ప్రస్తుతార్థము కుదురకపోఁగా లక్ష్యమగునర్థమును దెలుపును; వ్యంజన ప్రస్తుతార్థమును, అప్రస్తుతార్థమునుకూడ దెలుపును. కాన ఇది అభిధా, లక్షణములకంటె విలక్ష ణము.

68. వ్యంజన శబ్దశక్తిమూల, అర్థశక్తిమూల, ఉభయశక్తిమూల అని మూఁడు విధములు. శబ్దములవల్లనే రెండవయర్థము స్ఫురించిన శబ్దమూల; అర్థమే వేఱొక యర్థమును స్ఫురింపఁజేసిన అర్థశక్తిమూల; శబ్దార్థములు రెండిటివలనను వేఱగు నర్థము స్ఫురించిన ఉభయశక్తిమూల యగును.

* 69. ప్రకృతమత్స్యబోధకమగు ననిమిషత్వమునం దప్రకృతదేవతా బోధకవృత్తి శబ్దశక్తిమూలవ్యంజన యని యెఱుఁగునది.

నరసరాజుగారిచేతిలోనికత్తి తన దారునకు గుఱికాఁదలఁచిన శత్రువు లకు (నిమజ్జనత్వరులగునట్టి అరులకు) జెప్పపాటులేమిని కలిగించును. అనఁగా వారు నరసరాజుగారికత్తిని చూచి, జెప్పవాల్చక చూచుచు, కొయ్య బాఱిపోవుదురనిభావము. ఇది ప్రస్తుతమగు వాచ్యార్థము. 'అసి యనునది తన ప్రవాహమున మునిఁగినవారికి పుణ్యములద్వారా దేవత్వము నొసంగునని అప్రకృతమగు వ్యంగ్యము. ఈ వ్యంగార్థమున 'నరసింహునికరమునఁ దనరెడు' అనునది కుదురకున్నది.

70. మేఘములు 'వెలవెలఁబాఱె' నిత్యాద్యర్థశక్తిచేత నృసింహుని యౌదార్యము సరోత్కృష్టమని తోఁచుటంజేసి యర్థశక్తిమూలవ్యంజన.

ఇచట వెలవెలఁబోఁటు, కందువాఁటు, ఆకులపడుట, గడ్డికఱచుటయు ప్రస్తుతార్థములు; అవి ప్రస్తుతముల సహజగుణములఁ దెల్పును. ఈ యర్థము లన్నిటివలనను 'సిగ్గుపాటు' అను నర్థాంతరము వ్యంగ్యము.

* 71. అరిదరకరుఁడనుచో నర్థశక్తిమూల; కడమచోట్ల శబ్దశక్తిమూల.

అరిదరకరుఁడు = శత్రువులకు భయము కలిగించువాఁడు, శంఖ చక్రాయుధములు కరములందు కలవాఁడును; సుమనోవరులు = మంచిమనస్సు కలవారు, దేవతలును; లక్ష్మీస్థిరవాసభూసురుఁడు = రాజ్యసంపదచేఁ బ్రకాశించువాఁడు, భార్యయగు లక్ష్మిచే ప్రకాశించువాఁడును; నరసింహుఁడు = నరసరాజు, నృసింహావతారమూర్తియు.

73. సుకుమారమగు నర్థముకల రచనతోడిది కైశికి; ఉద్ధతమగు నర్థము కూర్పు కలది ఆరభటి; కొంత ప్రౌఢమగు కూర్పు కలది సాత్వతి; కొంత సుకుమారమగు రచన కలది భారతి యగును. వెనుకటి క్రమ మిట తప్పినది.

76. నరసరాజుగారి చేతియందలి కత్తి శత్రురాజుల గుండెలు చీల్చుటయందు నేర్పు కలిగి, కల్పాంతసూర్యునివలె జ్వాలలఁ గురియుచు భయమును గొల్పుచున్నదని భావము; ఇచటి యర్థము ప్రౌఢము.

77. ఏనుఁగుశ్రల ద్విధా భిన్నముగ నుండుట, చంద్రుఁడు కళలఁబట్టి పదాఱు విధములగుట, అనంతునికి వేయి తల లుండుట, తామరపూవునకు నూఱు దళము లుండుట ప్రసిద్ధము. ఇవి యన్నియు కీర్తికి ఉపమానములు.

గిరి, గిందుఁడు, గీతి, గీలు నచునవి నిందయం దాస్పదార్థములు.

73 = విభుల్ = భర్తలు.

79. గుణములతోఁగూడిన పదముల కూరుపు రీతి. రీతులు పదముల కూర్పు ననుసరించినవి; వీని కర్థముతో సంబంధము లేదు. వృత్తులలో అర్థమే ప్రధానము; కూర్పు ప్రధానము కాదు.

81. కఠినములగు పదములు, పెద్దపెద్ద సమాసములు, లేక, మృదువగు కూర్పు గలది వైదర్భి; కఠినపదములు, దీర్ఘసమాసములు కలది గౌడి; పయి రెండిటి సమ్మేళనము కలది పాంచాలి.

83. నీరణో...దుర్గ = యుద్ధమున ఎత్తిన నీచేతియందలి లతవంటి కత్తియొక్క విజృంభణ గౌరవమును పొందిన దుర్గ—[ఆసియను కాళి]; ధృష్టులు = తెగువకలవారు; శుంభ, నిశుంభులు = కాళిచే జంపబడిన రాక్షసులు; ఇచట కత్తి కాళిగను, దుష్టులు ధృష్టులు నగు శత్రురాజులు శుంభ నిశుంభాదిరాక్షసులుగను రూపింపబడిరి.

85. గోస్తనీపాకము = ద్రాక్షాపాకము. అసంవృతార్థపరిపాకనివేద్యము = గూఢముగాక సుబోధమగు రస, భావగాంభీర్యము కలది. నారికేళపాకమున నర్థము గూఢముగ నుండును.

88. ఒక పదమున కింకొక పదముతోడి కలయిక శయ్య; శయ్య యందు పదములను తారుమారుచేయ వీలుపడదు. రీతులలో పదములను మార్పు వచ్చును; రీతి, శయ్యల కిదియే భేదము.

కావ్యవిశేషములు

91. వ్యంగ్యము ప్రధానముగా గల కావ్య ముత్తమము; అదియే ధ్వని; వ్యంగ్యము అప్రధానముగా (వాచ్యము ప్రధానముగా) కలది మధ్యమ కావ్యము; ఇది గుణీభూతవ్యంగ్యము; వ్యంగ్యము స్ఫుటముగ లేనిది అధమ కావ్యము; ఇదియే చిత్రము; దీనిని కావ్యాభాసమనియు నందురు.

92. అనంతుడు తలలపై భూమినిధరించియున్నాడని పురాణ ప్రసిద్ధి; నరసరాజు భూభారమును వహించుటచే అనంతునికి విశ్రాంతి కల్గినది. ఎల్లపుడు లోకములకు వెలుగు నిచ్చు పనియందే మునిగియున్న సూర్యుని భార్యయగు ఛాయాదేవితో కలిసి తిరుగుటకు వీలేర్పడినది; సూర్యునిపనిని నరసరాజే చేయుచున్నాడని భావము; తనపనియగు లోకరక్షణమును నర

రాజు చేయుటచే విష్ణువునకు నిద్రింప సమయము చిక్కినదని భావము; తన పనియగు చల్లఁదనము నిచ్చుటను నరసరాజే ఒనరించుటచే చంద్రునికి విశ్రాంతి గొని శివుజటాజూటము నాశ్రయింప సమయము లభించెననియు భావము.

* 93. ఆదిపదముచేతఁ దేజంబును, లోకపాలనమును, కీర్తియును, వరుసఁ గ్రాహ్యంములు.

94. కొలువాసయొసఁగి, వెలికిలఁబడున్ = తన్ను సేవింతురను కోరికచే కోరికల నొసఁగి - ఆ పిదప విచారించునని భావము.

95. ఇచట కామధేను, కల్పవృక్షములు నిన్ను పోలలేవను వ్యంగ్యము కంటె 'పోలఁగలవా?' అను ప్రశ్నరూపమగు వాచ్యమే చమత్కారాధాయకము, ప్రధానము.

96. శబ్దచిత్రము, అర్థచిత్రము, ఉభయచిత్రము నని చిత్రము మూఁడు విధములు. కవి 'చిత్రాలంకారత్వతులు చెప్పెడి చోటన్ ముందటి నది సంసూత్రిత మగు' నని చెప్పెనేగాని గ్రంథమున వేటఁజెప్పటను దాని ప్రస్తియే కాన్పించదు. మూలమున ఈ సందర్భమునసే సంగ్రహముగ మూఁడుదాహరణము లీయఁబడినవి.

97. ధ్వనియను పదమునకు వ్యంగ్యము, వ్యంగ్యము ప్రధానముగఁ గల కావ్యము నను రెండర్థములు కలవు. సందర్భము ననుసరించి ఆ యా యర్థములను గ్రహింపవలెను.

ధ్వని తొలుత లక్షణామూలము, అభిధామూలము అని రెండు విధములు; లక్షణామూలమునకు అవివక్షితవాచ్యమని పేరు; అభిధామూలమునకు వివక్షితాన్యపరవాచ్యమని పేరు. లక్షణామూలధ్వనిలో వాచ్యార్థము కుదురదు; (వాచ్యార్థమునకు వివక్ష లేదు) కాన అది అవివక్షితవాచ్య మైనది; అభిధామూలధ్వనిలో వాచ్యార్థమున్నను, అది వ్యంగ్యమును చమత్కరింపఁజేయును; అనఁగా అది వివక్షితమయ్యు, (అన్య) వ్యంగ్య పరమగుచున్నది కాన ఆ ధ్వని వివక్షితాన్యపరవాచ్య మగుచున్నది.

98. అవివక్షితవాచ్యధ్వని అత్యంతతిరస్కృతము, అర్థాంతరసంక్రమితము నని రెండు విధములు. అత్యంతతిరస్కృతమున వాచ్యార్థము కుదురనే కుదురదు. ఉ. 'గంగయందు గొల్లపల్లె.' ఇచట వాచ్యము అత్యంతమును తిరస్కృతమయి యుండును; అర్థాంతరసంక్రమితమున వాచ్యార్థము కుదురు పాటు కలిగియే యుండును. కాని అందు పదములు కొన్ని అనావశ్యములుగ తోచును. ఆ పదములు వ్యంగ్యమును కలిగించుట కుపయోగించును. ఉ. రాముడు తన్నుగూర్చి తెలిపినపుడు 'నేను రాముడను' అనుట. ఇచట వాచకమగు రామపదము అర్థాంతరమున (వ్యంగ్యమున) సంక్రమిత మయి యున్నది.

[ఈపద్యమున 'అర్థాంతరసంక్రమిత' మనుటకు బదులుగ 'అర్థాంతరసమేతము' అని కలదు. అట్లనుట సరికాదు. అర్థాంతరసమేతత్వము [రెండవ యర్థముతో కూడి యుండుట] వ్యంగ్యసామాన్యధర్మము.]

పయి రెండు భేదములలోను ఒక్కొక్కటి పదగతము, వాక్యగతము అని రెండేసి విధములు. అచటి వ్యంగ్యము పదమునుబట్టియే కలిగిన పదగతము; వాక్యమునుబట్టి కలిగిన వాక్యగతము; ఇట్లు అవివక్షితవాచ్యధ్వని నాల్గు విధములు.

* 99. తిరుడనుచోఁ బదగతమనియు, యావనుల్ మనమునఁ గ్రొవ్వ మానుఁడనుచో వాక్యగతమనియు నెఱుంగునది.

ఇందు మొదటిది అత్యంతతిరస్కృతమునకు, రెండవది అర్థాంతరసంక్రమితమునకు నుదాహృతులని చెప్పఁబడినది. 'ధృతిని స్థిరుఁడు' అనుచోట వాచ్యార్థమునకు బాధలేదు కాన లక్షణ అనావశ్యకము. 'ఓయవనులారా! మీ క్రొవ్వును విడువుఁ' డనునపుడు అర్థము కుదురును గాన లక్షణ అక్కఱ లేదు. కావున మీఁది ధ్వనుల కివి లక్ష్యములు కావు.

సరియగు నుదాహరణములు 98 ప. టీకలో కలవు.

100. అభిధామూలమగు ధ్వని (వివక్షితాన్యపరవాచ్యము) లక్ష్యక్రమవ్యంగ్యము, అలక్ష్యక్రమవ్యంగ్యము నని రెండు విధములు. వాచ్యార్థమ-

తెలిసిన పిదపనే వ్యంగ్యార్థము తోఁచును. కాన మొదటిది వాచ్యప్రతీతి; తరువాతిది వ్యంగ్యప్రతీతి. కాని ఈ క్రమము లొన్నిచోట్ల తెలియదు; అట్టిచోట్ల వాచ్యార్థముతో కలిసియే వ్యంగ్యము గోచరించునట్లు తోఁచును:

వాచ్య, వ్యంగ్యార్థముల క్రమము స్పష్టముగ కలది లక్ష్యక్రమము; ఆ క్రమము తెలియనిది అలక్ష్యక్రమము. రస, భావాదిధ్వని అలక్ష్యక్రమము.

101. 'ఇతఁడు నరసింహుఁడు' అనునపుడు నరసరాజు అనునది తొలి యర్థము; నరసింహావతారమూర్తి యను భావము గల 'ధృష్టుఁడు' అనునది వ్యంగ్యార్థము. ఇచట క్రమము బాగుగ తెలియుచున్నది.

'అలక్షిక్రమవ్యంగ్య మిట్లవేద్యక్రమంబు' అనుచో 'ఇ, ట్లవేద్య క్రమంబు' అని విడఁదీసి 'అలక్ష్యక్రమవ్యంగ్యమున ఇట్లు వాచ్య,వ్యంగ్య ములకుఁ గల క్రమము తెలియకుండును' అని అర్థము చెప్పవలెను. విభావాది భావములవలన రసము ప్రతీక్రమగుచున్నది; కాన విభావాదిప్రతీతికి మొద విది; రసప్రతీతి తరువాతిది. కాని రసము అనుభవించునపుడు ఆ క్రమము తెలియదు. విభావాదులతోఁగూడ రసము కలుగుచున్నట్లు తోఁచును. అచట క్రమము లేకపోలేదు. తామరపూరేకులను దొంతరపెట్టి ఒక సూదిని దానిలో గ్రుచ్చినచో వెంటనే అది రెండవవైపునకు వచ్చును. సూది ఒకేసారి గ్రుచ్చు నినట్లు మనకు తోఁచును. కాని ఒకదాని వెంబడి నొక దళమును గ్రుచ్చు నినయేగదా అది క్రిందివైపునకు వచ్చినది! ఆ క్రమము లేదని చెప్పగలమా? ఈ పద్ధతియే రసధ్వనియెడ అనువర్తించును.

102. సలక్ష్యక్రమవ్యంగ్యము శబ్దశక్తిమూలము, అర్థశక్తిమూలము, ఉభయశక్తిమూలము అని మూఁడు విధములు.

103. అందు శబ్దశక్తిమూలధ్వని వస్తుధ్వని, అలంకారధ్వని అని రెండు విధములు. ఆ రెండు భేదములును ప్రత్యేకముగ వాక్యగతము, పద గతము అని రెండేసి విధములు. ఇట్లు శబ్దశక్తిమూలధ్వని నాలుగు విధములు.

104. అర్థశక్తిమూలధ్వని స్వతఃసిద్ధము, కవిప్రౌఢోక్తిసిద్ధము, కవి ప్రౌఢోక్తిసిద్ధము అని మూఁడు విధములు. [స్వతఃసిద్ధము = కవి


కల్పన అక్కఱలేక లోకమున నుండు అర్థము కలది; కవిప్రౌఢోక్తిసిద్ధము = కవి కల్పించిన యర్థము కలది; కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధము = కవి ఒక వక్తను కల్పించి, వానిచేఁజెప్పించు కల్పితార్థముకలది.]

ఈమూఁడును ఒక్కటొక్కటి ప్రత్యేకముగ వస్తుధ్వని, అలంకార ధ్వని అని రెండేసి విధములు; అందు వస్తుధ్వని వస్తుకృతవస్తుధ్వని, వస్తుకృతా లంకారధ్వని యని రెండు విధములు; అట్లే అలంకారధ్వనియు అలంకార కృతవస్తుధ్వని, అలంకారకృతాలంకారధ్వని యని రెండువిధములు. ఇ ట్లొక్కొక్క భేదమునకు నాల్గేసి భేదములు; మొత్తమునపు మూఁడర్థముల కును పండ్రెండుభేదములు కలిగినవి. ఈభేదము లన్నియు నొక్కొక్కటి వేర్వేఱుగ వాక్యగతము, పదగతము, ప్రబంధగతము నని మూఁడేసి భేదములు. ఇట్లు అర్థశక్తిమూలధ్వని ముప్పదియాఱు విధములు. ఉభయశక్తిమూల మొకే విధము.

* 105. నలువదియొకటి యనుచో శబ్దశక్తిమూలసంలక్ష్యక్రమ వ్యంగ్యములు నాలుగు; అర్థశక్తిమూలసంలక్ష్యక్రమవ్యంగ్యములు ముప్పది యాఱు. ఉభయశక్తిమూలసంలక్ష్యక్రమవ్యంగ్య మొకటి.

107. అసంలక్ష్యక్రమవ్యంగ్యము వర్ణగతము, పదైకదేశగతము, పద గతము, వాక్యగతము, రచనాగతము, ప్రబంధగతము నని యాఱు విధములు.

* 108. ఇందు శుద్ధంబులగు నేఁబదియొక్క ధ్వనిభేదంబులు. ఁ పదగతార్థాంతర సంక్రమితావివక్షితవాచ్యము: ఁ. వాక్యగతార్థాంతర సంక్ర మితావివక్షితవాచ్యము; 3. పదగతాత్యంత తిరస్కృతావివక్షితవాచ్యము; ౪. వాక్యగతాత్యంతతిరస్కృతావివక్షితవాచ్యము; ౫. పదగత శబ్దశక్తిమూల సంలక్ష్యక్రమవ్యంగ్య వస్తుధ్వని; ౬. వాక్యగత శబ్దశక్తిమూల సంలక్ష్య క్రమవ్యంగ్యాలంకారధ్వని; ౭. పదగతశబ్దశక్తిమూల సంలక్ష్యక్రమవ్యం గ్యాలంకారధ్వని; ౮. వాక్యగత శబ్దశక్తిమూల సంలక్ష్యక్రమవ్యంగ్య వస్తు ధ్వని - ఇత్యాదు లూహ్యంబులు; గ్రంథవిస్తరభీతిచే శేషం బిట విస్తరింప బడదయ్యె.


ధ్వని
(4) అవివక్షితవాచ్యము
వివక్షితాన్యపరవాచ్యము
అర్థాంతరసంక్రమితము
అత్యంతరతిరస్కృతము
సంలక్ష్యక్రమవ్యంగ్యము
అసంలక్ష్యక్రమవ్యంగ్యము
వాక్యగతము
పదగతము
వాక్యగతము
పదగతము
వర్ణగత
పదైకగత
పదగత
వాక్యగత
రచనగత
ప్రబంధగత(6)
(4) శబ్దశక్తిమూలము
అర్థశక్తిమూలము (36)
ఉభయశక్తిమూలము (1)
వస్తుధ్వని
అలంకారధ్వని
వాక్యగతము
పదగతము
వాక్యగతము
పదగతము
స్వతఃసంభవి
కవిప్రౌఢోక్తిసిద్ధము
కవినిబద్ధవక్తృప్రౌఢోక్తిసిద్ధము
వస్తుధ్వని
అలంకారధ్వని
వస్తుధ్వని
అలంకారధ్వని
వస్తుధ్వని
అలంకారధ్వని
వస్తు
అలం
వస్తు
అలం
వస్తు
అలం
వస్తు
అలం
వస్తు
అలం
వస్తు
అలం
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ
ప్రవాహ

109. పయి యేఁబదియొక్క భేదములలోను ఒక్కొక్కదానితో వేఱొక్కొక్కదానికి సంబంధము కల్పించిన-చో ఎక్కువ భేదములు కలుగును; అపుడు మొదటి భేదమునకు ౫౧ విధములు, రెండవదానికి ౫౦. ఇట్లు ఒక్కొక్క భేదము తగ్గుచు చివఱిది ఒక్కొవిధమే యగును.

110. అవివక్షితవాచ్యధ్వనికి వివక్షితాన్యపరవాచ్యధ్వనితో సంబంధమున్నపుడు కలుగు భేదములే వివక్షితాన్యపరవాచ్యధ్వనికి అవివక్షితవాచ్యధ్వనితో సంబంధమున్నపుడును కలుగును; వేఱు భేదములు కలుగవు; ఆరీతినే వస్తుధ్వనికి అలంకారధ్వనితో సంబంధమున్నపుడు కలిగిన భేదములు, అలంకారధ్వనికి వస్తుధ్వనితో సంబంధమున్నపుడు కలిగినభేదములును అభిన్నములు. కావున నీ మొత్తపుభేదములు (౫౧×౫౧ =) ౨౬౦౧ కావు; ౧౩౨౬ మాత్రమే అగును.

111. పయి ధ్వనిభేదములకు కల పయి మిశ్రణము సంసృష్టి రూపముగాని, సంకరరూపముగాని కావచ్చును. వేరుచేయుటకు వీలుకాని సంబంధము సంకరము; వేరుచేయ వీలయినది సంసృష్టి; సంకరము అంగాంగిభావము, ఏకవాచకానుప్రవేశము, సందేహము అని మూఁడు విధములు. [ఈ భేదములు అలంకారప్రకరణమున వివరింపఁబడును.] సంసృష్టి ఒకే విధము; మొత్తముపై మిశ్రణము నాల్గు విధములు. కాఁగా మిశ్రణభేదములం బట్టి ధ్వనులు (౧౩౨౬×౪ =) ౫౩౦౪ విధము లగుచున్నవి.

113. 'సూర్యుని యశ్వములు తామ నరసరాజుగారి యుద్ధాశ్వములతో సమానమయినట్లు గర్వించి తిరుగుచున్నవి; ఆ సామ్యమున క్రోర్వక రాజుగారిగుఱ్ఱము తన వాడిగిట్టలచే భూమిదుమ్ము ఎగురఁగొట్టి, ఆ దుమ్ముచే సూర్యుని గుఱ్ఱములను కప్పివైచి, వానిగర్వమును పరిహరించినది,' అని భావము.

114. వాచ్యమగు నర్థము కుదురునపుడు వేఱొక యర్థమును గ్రహించి, దానివలన నేపయిన వ్యంగ్యార్థమును ప్రధానముగ వివరించినప్పుడే అత్యంత

తిరస్కృతావివక్షితవాచ్యధ్వనియుండును. మోది పద్యమునందలి ధ్వని యిచట 'తిరస్కృతస్వార్థమగునది బహువ్రీహిన్' అని సమన్వయింపఁబడినది. ఇచట వాచ్యార్థము అబాధితము; కాన లక్షణ అనావశ్యకము. లక్షణ లేనందున దానితోడిదగు అత్యంతతిరస్కృతవాచ్యధ్వని కిచట అవకాశము లేదు. ['గంగయందు గొల్లపల్లె' అనునది దీని కుదాహృతి అగును. ఇచట వాచ్యార్థము కుదురదు; 'గంగయొడ్డున గొల్లపల్లె' అనునది ఉక్తమగు నర్థము; తన్మూలమున తెలియు 'పల్లెయొక్క చల్లదనము, పవిత్రత' వ్యంగ్యమగును.]

'—ఖరకరతురగోత్కరమై' అచునది బహువ్రీహిసమాసము; కాన 'సూర్యుని తురగోత్కరము కలది' అను నర్థము వాచ్యపద్ధతినే యిచట సిద్ధించును. బహువ్రీహిలో లక్షణ అక్కఱలేదు.

115. 'నరసేంద్రుఁడు అర్జునునివలె మత్స్యయంత్రమును తెగనేయఁగా, మత్స్యేంద్రుఁడు యోగముద్రనుదాల్చి అడవులకు పాఱిపోయె' నని భావము.

116. వాచ్యార్థమును తెలుపుట కనావశ్యకములగు పదములు కూడ ఉండి, వానివలన విశేషార్థము గోచరించినచో అర్థాంతరసంక్రమితమగును. ఉదాహరణములలోని 'మత్స్యేంద్ర'పదము వాచ్యార్థమున ఆవశ్యకమే; ఆ పదమనావశ్యకము కాదు కనుక, దానివలన వ్యంగ్యరూపమగు విశేషార్థము కలుగదు.

ఈ వివృతిలో 'ఆత్మమత్స్యశబ్దసామ్యంబుచేఁ గల్గు శంకఁ దనరు వ్యంగ్య మర్థాంతరసమేత (?) వాచ్యమగును' అని యున్నది. ఆ వ్యంగ్యమిట కానరాదు.

118. 'పద్మిని యగు కోమలిని, ఏకాలమునను ప్రోచు నిపుఁడు నరసింహుఁ'డని శబ్దశక్తిమూలాలంకారధ్వని కుదాహరణము. 'ఇందుఁ బ్రకృతము లగు వధూ, నృపతివాచకంబులు' 'పద్మినీ, న శబ్దంబులు' 'కమలినీ, భాస్క-

రుల'ను తెల్పుచుటచే, సాదృశ్యప్రతిపాదకమగు ఉపమాలంకారము వ్యంగ్య మని వివరణమునఁ గలదు.

నానార్థకములగు శబ్దములు ప్రస్తుతసందర్భము ననుసరించి యొక అర్థమును తెలిపినపిదప తోఁచు రెండవయర్థము (అప్రస్తుతము) ప్రధానమగుచో శబ్దశక్తిమూలధ్వని యగును. ఆ రెండవ యర్థము కలుగవలెనసిన శబ్దములన్నియు ప్రస్తుతాప్రస్తుతములగు నర్థములను తెలుపుటకు సమర్థములు కావలెను. ఏ కొన్ని పదములు అనేకార్థకములు కాకున్నను ధ్వని యన వీలు కాదు. పయి ఉదాహరణ పద్యమునఁ గల 'కోమలి, సతి, నృసింహా!, ఘనబలసింహా!' అను పదములు అప్రస్తుతార్థమున సమన్వయింపవు. కావున ఈ యుదాహృతి సరిపడకున్నది.

120. 'ఆపన్నులార! మీ రాత్మలలో నృసింహశ్రీపాదకమలసేవా వ్యాపారము మఱువకుండుఁడు' అనునెడ శబ్దశక్తివలన 'నరసరాజుపాదములఁ గొలిచిన ఆపదలు నశించు'ననుఁ వస్తువు వ్యంగ్యము. నృసింహుఁడు = రాజు; అవతారమూర్తి.

121. పేర్కొనివల్కున్ = పిలిచి చెప్పును.

* 122. చందురుమామ = చంద్రుఁడు. అయల్లకము = విరహము.

123. గుఱిఁచి = గుఱిచేసి, రాహు = రాహువు.

'నీటియందు ప్రతిబింబించు మత్స్యయంత్రమును గురిచేసి నరసరాజు కొట్టెను. అతనివంశమునకు మూలపురుషుడగు సూర్యుని ప్రతిచుగ తాను పట్టి నచో రాజు కోపంబున సలిలచ్ఛాయనే గుఱిచేసి కొట్టునని భయముచే రాహువు చంద్రుని పట్టునన్నిసారులు సూర్యుని పట్టఁడు.' అని భావము.

124. 'యంత్రమీనమును భేదించినట్లు తన్ను చంపునేమో యని భయపడెనో యనునట్లు రాహువు సూర్యుని గ్రహింపలేదు. ఈయుత్ప్రేక్షయిచట వ్యంగ్యము.

125. నరసరాజుకీర్తియను కాంతకు చంద్రుడు ముఖము; చుక్కలు గోళ్లు; కైలాస, హిమవంత్రములు పయోరుహములు: తెల్లతామరలు లోచనములు.

'లోచనపంకజాత్రముల్' అనుచోట 'పంకజాత్ర'పదము ఎక్కువగా పడినది. అది లేకుండుట మేలు.

126. 'ఆరోపవిషయమగు నుపమేయము ఆరోప్యమాణమగు నుపమానముగ వర్ణింపఁబడుట రూపకాలంకార'మను లక్షణమున కిది తగిన లక్ష్యమగుచున్నది. ఇచట కీర్తి కాంత్రగా వర్ణింపఁబడినది. ఇచటి అలంకారము పరిణామమని వివరణమునఁ గలదు. దాని లక్షణ మిచట సమన్వయింపదు.

127. సరసరాజుకీర్తి గంగను పోలియున్నది; విష్ణుపాదమునుండి పుట్టుట, ముల్లోకముల నిండుట, (తీరమున త్రపమాచరించు) యోగుల తేజస్సుతో కూడియుండుట గంగధర్మములు; ఎక్కువగుట, అంత్రరిక్షమునంటుట, ముల్లోకముల వ్యాపించుట, హంసల కాంతులతో కూడియుండుట కీర్తిధర్మములు. 'హరిపదసంగసంకలిత, నిరంత్రతరహంసజాంశుసముదాయసమన్విత'అనునవి శ్లేషచే ఉభయసాధారణధర్మము లగుచున్నవి.

* 129. మడికాసు = రజత్రము. కచ్చడము = కౌపీనము.

నరసవిభుని కీర్తితో సామ్యము పొందుటకే శివుఁడు త్రపస్సు చేయుచున్నాఁడను విషయము కవికల్పిత్రము; యథార్థము కాదు.

131. 'నరసరాజుప్రత్రాపాగ్ని దిక్కుల వ్యాపింపఁగా, దవానలము అడవులపా లయ్యెను; బడబానలము సముద్రములో పడెను.' అనునది కవికల్పిత్రము. అవి 'భయపడినవో యనునట్లుగా అట్లొనర్చిన' వను ఉత్ప్రేక్షాలంకారము ఇచటి వ్యంగ్యము.

133. 'నరసరాజుకత్తి యుద్ధమూలలో శత్రురాజుల కంఠములను నఱికియు, సమర్ప్రత్రదీక్షచేత ఉపవాసమున్నదో యన రక్తమును చవిచూడలే-

చని యిచటి వర్ణన కవికల్పితము; ఉత్ప్రేక్ష వాచ్యము; దానివల్ల 'రక్తమును కూడ అంటనంతటివేగమున రాజులఁ జంపుచున్న' దను వస్తువు వ్యంగ్యము.

135. 'నరసరాజు దానమొసర్చునపుడు విడుచు నీరు ఏఱులై పాఱి, సముద్రములో కలియఁగా విష్ణువు వసి వర్షాకాలమనుకొని నిద్రించెను; నరసరాజుకీర్తి ఆకాశము నంటి అన్ని మేఘములను తెల్లవానిఁజేయఁగా శరత్కాల మనుకొని మేల్కొనెను.' అని పద్యభావము. ఈవర్ణన కవికల్పితము; ఇచటి వాచ్యాలంకారము భ్రాంతిమాత్రము. 'నిద్రయు, తెల్లదియు (రెండును) ఉండు నట్లు విష్ణువు యోగనిద్రను వహించెనేమో' అను ఉత్ప్రేక్ష వ్యంగ్యము.

137. 'కోమలి యొక్తె నరసరాజును సానురాగమునఁ జూచె' వను వర్ణనము కవికల్పించిన వ్యక్తి నరసరాజుతో చెప్పినది. 'ఆ కోమలి నీ విరహముచే శ్రమించుచున్న' దను వస్తువు వ్యంగ్యము.

139. 'దేవతల ధనము నిలువయుండు మేరువుచుట్టును ధనరక్షణార్థము సూర్యుఁడు తిరుగనక్కఱలేదు; విబుధులకు (దేవతలకు) కావలసిన దంతయు ఇచ్చుచున్నాఁడు.' అని కల్పించిన వ్యక్తి సూర్యునితో పల్కుచున్నాఁడు. 'నరసరాజు మేరుగిరివంటివాఁడు' అను ఉపమాలంకారము వ్యంగ్యము. విబుధులు = దేవతలు, పండితులు.

['కావలసినదంతయు కోరినవారికి నరసరాజే యిచ్చుచున్నాఁడు; ఇచటికి వచ్చి దొంగిలింపవలసినంత అవశ్యకత ఎవ్వరికిని లేదు' అనియు వాచ్యముగ చెప్పవచ్చును.]

141. కీర్తిప్రతాపములు కల నరసరాజును హృదయమున ధరించుట చేతనో యన ఆరాజును వలచిన కాంత్రకు వెల్లబొఱుట, తాపము కలిగినవని యిచటి వాక్యార్థము. కవికల్పించిన దూతిక నరసరాజుతో చెప్పుచున్న మాటలివి;

* 142. వెలరు = ధావళ్యము.

143. నరసరాజురూపమును చిత్రించుచున్న యొక నాయికను చూచి, యొకయువిద యింగితాకారితతో పలుకు మాటలివి. 'ఆ మగువ నరసరాజును చిత్రించునపుడు గడగడ వడంకుచున్నది; దేహము చెమర్చుచు, పులకరించుచున్నది; ఆచిత్రము మన్మథునిదని భ్రమసి భయపడినదేమో!'

ఇచట భ్రాంతిమదలంకారము'వాచ్యము; దానివల్ల 'నరసరాజు మన్మథుని వలె నున్నాడను ఉపమాలంకారము వ్యంగ్యము.

144. ఇచట మొదిపద్యములోని వాచ్యము నందేహాలంకారమని చెప్పబడినది; కాని యిచటి అలంకారము భ్రాంతిమంతము.

147. వ్యంగ్యము గూఢముగ లేనిది అగూఢము; రస, భావాదులకు రసభావాదు లంగమయినచో అపరాంగము; వాచ్యార్థము కుదురుటకయి వ్యంగ్య మంగమయిన వాచ్యసిద్ధ్యంగము; వ్యంగ్యము స్పష్టముగ లేకున్న అస్ఫుటము; అదియో, ఇదియో నిశ్చయింప వీలుకానిది సందిగ్ధము; వాచ్య, వ్యంగ్యముల ప్రాధాన్యము సరిసమానముగ నుండిన తుల్యప్రాధాన్యము. కాకుస్వరమువలన వ్యంగ్య మూహింపబడినచో కాక్వాక్షిప్తము; వ్యంగ్యము వాచ్యముకంటె చమత్కారముకలది కానిచో అరుచిరము.

148. గుణీభూతవ్యంగ్యము మధ్యమ కావ్యము; ఇందు వ్యంగ్యము గుణీభూతము (అప్రధానము) గ నుండును. మొది యెనిమిది భేదములం దును వ్యంగ్య మప్రధానముగ ఉండును. 'కామినీకుచకలశముగతి వ్యంగ్యము గూఢముగ నున్నచే చమత్కారము కలుగును.' అను నీ పద్యమునందలి వివరణము 'అగూఢ' మను గుణీభూతవ్యంగ్యమునకు సంబంధించినది; ఇచట మాత్రము గుణీభూతవ్యంగ్యము లన్ని భేదములకును సంబంధించినట్లు చెప్పబడినది.

149. కనకకూటపటవాటములై = హేమకూటమునందు గుడారముల వరుసలు (ఇండ్లు) కలవయి.

151. ఖడ్గపుత్రిక = ఖడ్గమనెడి కన్య.

154. నరసరాజుగారి ధనస్సను కారుమబ్బు శరధారచే శత్రువుల శౌర్యమనెడు సూర్యుని వైభవమును అడఁచునని వాచ్యము. 'శరధార' పదము వలన 'జలధార' అనునర్థము ఇచట వ్యంగ్యము. ఆ వ్యంగ్యము లేనిచో ధనుస్సు కారుమబ్బను రూపకము కుదురదు. కాన ఇచటి వ్యంగ్యము వాచ్యమున కంగమైనది.

156. నరసరాజుకత్తి శత్రువుల కీర్తియనెడి పాలను త్రాఁగివేయఁ జనుచో 'ఆ కత్తి పామువలెనున్న' దను వ్యంగ్యము స్ఫుటముగ లేదు.

164. 'నాయిక మన్మథుని బాధకు తాళకపోఁగా, ఆమెప్రాణములు కన్నులవెంబడి పోఁజూచినవి. కాని యచట కన్నీటియేఱు అడ్డమై వానిని పోనీయలేదు; ఆ నాయికను రక్షించుట నీకు న్యాయము' అని వాచ్యము. ఆమెప్రాణములు కన్నులలో మాత్ర మున్నవని భావము. 'నీవు రాకపోయినచో ఆమె ప్రాణములను విడుచు' నని వ్యంగ్యము. ఈ వ్యంగ్యము రుచిరముగ లేదు; కాస అరుచిరము.

168. మొదట 'జయతి' అను పదములతోఁగూడిన మాలినీవృత్తము, పిదప కవిరోత్క్రవికలతోను, [ప్రథమాదివిభక్తులలోను,విభక్త్యాభాసములతోను] కూడిన గద్య, పద్యములు కలది ఉదాహరణము. కళికలు, ఉత్క్రళికలు గేయ రూపములు. విభక్త్యాభాసములు = విభక్తులవలె కల్పించునవి.

169. అందు చతుర్థీవిభక్తి తెలుఁగుదాహరణము తాళముతోఁగూడి యుండును. ఈలక్షణము స్పష్టముగలేదు.

170. మొదట సంబోధనప్రథమావిభక్తులతోఁగూడిన పద్యము, పిదప గద్యమునుండి, విడిచినపదమును మరల గ్రహించి చెప్పునట్టిది (చెప్పినపదమును తిరిగి చెప్పునది) చక్రవాళమగును.

171. చక్రవాళము బిరుదపదములతోఁగూడియున్న బిరుదావళి.

173. ఇ౭. పద్యములలోను నక్షత్రముల పేళ్లు వచ్చునట్లు చెప్పిన తారావళి యగును.

174. కారణసంతత్యవతార! = కొన్ని కారణములచే భూలోకమున అవతరించినవాఁడా! తారగిరిధైర్యస్థేమదుర్వార! = పెండ్లిఁగాండవలె నుండు ధీరతచే అనివార్యుఁడగువాఁడా!

ఇయ్యది ముక్తపదగ్రస్తము.

175. భూమిసుమనోఽమరద్రుమ = భూమిదేవు (బ్రాహ్మణు) లను కల్పవృక్షమైనవాఁడా! భీమోపభీమ! = శివున కీడగు ఉజ్జ్వలరూపముకలవాఁడా!

176. ఘనా...రంజనా! = ఘనాఘన = వర్షాకాలమందలి మేఘము వలె నల్లనగు, అఘ = పాపములను; నాశన = నాశనముచేతను, అధికప్రదాన= లెక్కకు మిక్కిలియగు దానములచేతను రంజనా! = సంతోషపఱిచువాఁడా! జనావ...ధనా! = జన = జనులను; అవన = రక్షించుటయందు; ఆదినాగతల్ప = ఆదిశేషుఁడు తల్పముగా గల విష్ణువయి, సత్కవి = సత్కవులకు; ప్రసాధనా! = అలంకారమైనవాఁడా! ధనాధి...వాసనా! ధనాధినాథనందన = నలకూబరునియొక్కయు; అబ్జ = చంద్రునియొక్కయు; దర్పక = మన్మథునియొక్కయు; అంగవాసనా! = అంగములవంటి అంగముచే ఒప్పువాఁడా! సనాత...లంఘనా! సనాతన = ప్రాచీనులను; అధునాతన = ఇప్పటివారిని; అతి = అధికమగు; శౌర్యధుర్య = గొప్పశౌర్యముచే, లంఘనా! = అతిక్రమించువాఁడా!

తృతీయాశ్వాసము

2. లక్ష్మలక్ష్యములనెల్లన్ = లక్షణములకుఁ గల లక్ష్యముల సన్నిఁటిని.

4. విభావము, అనుభావము, సాత్త్వికభావము, వ్యభిచారిభావమును నాల్గు విధములగు భావములచే ఆనందానుభవమును కల్గించు స్థాయిభావము

రసము. పులకండము మొదలగు మధురపదార్థముల కూడికచే నీరు పానకమునుగు ప
నట్లు విభావాదులతోఁగూడిన స్థాయిభావము రసమగును. [విభావాదులలక్ష
ణము మున్ముందు వివరింపఁబడును.]

5. ఎన్ని రంగుల నీటివెల్లువలు తనలోఁ గలిసినను సముద్రము తానే వాని నావరించును. అట్లే ఎన్ని భావములు తనతోఁ జేరినను, వానికంటె ఎక్కువగ నుండి, ఆనందానుభవము కల్గు పర్యంతము స్థిరముగ నుండుఁ భావము స్థాయిభావము. కప్పుఁగొనుచు = ఆవరించుచు.

"లవణసముద్రము తనలో మంచినీటినదు లెన్ని గలిసినను, వాని మంచి గుణమును మించనీక తన క్షారగుణమునే ప్రకాశింపఁజేయునట్లు విరుద్ధావిరుద్ధ భావము లెన్ని గలసినను, వాని నణఁచి తా నొకటియే వెలయు భావము స్థాయి యనఁబడునని తాత్పర్యము" [శ్రీ. వెల్లాల సదాశివశాస్త్రిగారి వివరణము.]

* 7. యత్నము = ఉత్సాహము, అచ్చెరవు = విస్మయము.

9. సంభోగవిషయకమగు కోరిక రతి.

11. వికారము కల చేష్టలు, మాటలు, ఆకారము. కనుగొనుటవలన కలుగు మనోవికారము హాసము.

12. పాళెములో = సేనల విడుదులు. బరీదుఁడు = ఒక తురుష్కవీరుఁడు.

తమ్ము పట్టుకొనుటకు నరసరాజుగారి పటాలము వచ్చుచున్నదని విని మహమ్మదీయులు తొందరలో గుఱ్ఱములకు ముందువెనుకలుగా ఎక్కిరి; వారికి ఆ పృష్ఠముపైపు గుఱ్ఱపుతల కనఁబడలేదు; తల నింతకుముందే శత్రువులు నటికిరని భానులు భ్రాంతిపడిరి.

ఇచట తారుమారుగ గుఱ్ఱముల నెక్కుట వికృతపుచేష్ట.

13. ఇష్టజనుల ఎడబాటు మొదలగువానివల్ల ఎక్కువ దుఃఖము కలు కం
గుట శోకము.

14. 'అయ్యో! పాడుదైవమా! మా భర్తలను నరసరాజుగారి శౌర్యాగ్ని పాలుచేసినది చాలదా? మమ్మును అడవులలోని దావాగ్ని పాలు చేయుచున్నావే!' అని నరసరాజుశత్రుభార్యలు అడవులలో విలపించు చున్నారు. దావాగ్నిని చల్లార్చుటకు వారు విడుచు కన్నీరే చాలును. ఇచటి స్త్రీలదుఃఖము అతిమాత్రము.

15. గొప్పగొప్ప పనులయెడ స్థిరమగు ప్రయత్నము ఉత్సాహము.

16. 'సస్యములు ఫలించుటకు తొలుత నేలమోదిచెట్లు నఱికి, మొదళ్లను, ప్రేళ్లను కాల్చి, నాగటితో భూమిని దున్ని (చదునుచేసి,) పదునుచేసి, విత్తవలెను. అట్లే కీర్తి కలుగవలెనన్న కత్తిచే శత్రువులను చెండాడి, శౌర్యాగ్నిచే కాల్చి, యుద్ధభూమిని శస్త్రములచే నులగగగొట్టి, రక్తముతో తడుపవలెను.' అని నరసరాజుగారి యోధులు పలుకుచుందురు' అని భావము. ఇచటి అలంకారము స. వ రూపకము. యోధులు యుద్ధోత్సాహ మిచట వర్ణితము.

17. 'ఆరయగా జనుని హృదయమందు' అని పాఠాంతరము. ఈ పాఠమున సాకాంక్షత్వదోషము నివారితమగును. కాని యది మూలాభిప్రేత మైనట్లు తోచదు.

రౌద్రకార్యములను చూచి, అనర్థము కలుగునని మనస్సున శంకించుట భయము.

18. నిషాదులు=బోయవాండ్రు. చాపహస్తులు=విండ్లు ధరించినవారు.

19. ఏవ్యాములగు రక్తము, మాంసము, మెదడు, క్రొవ్వు మొదలగు వానిం గూర్చి విన్నను, వానిం జూచినను కలుగు మనోవికారము జుగుప్స.

20. నరసరాజుగారి శత్రువుల మెదడును త్రాగి మత్తెక్కిన భూతములు నెత్రుటేళ్లలో విహరించుచున్నవి. చచ్చినవారి కపాలములే అచట తామర పూలు; మెదడే నురువు; ప్రేగులే నీటిపాములు; ఎముకలే శంఖములు; పీనుగుల కపాలములే నావలు.

21. శత్రువులు మొదలగువారు చేసిన అపకారములవలన మనస్సు నెడమీట క్రోధము.

21. 'ఒనర్వఁగా మహామహునివనంబు పరిజ్వలితం బగు, నది' అని శ్రీ వెల్లాలవా రంగీకరించిన పాఠము. అది సాకాంక్షత్వదోష నివారక మగును కాని 'ఏమహామహుని మనంబు పరిజ్వలితం బగు, (బగు, నది) నని' అను మూలకారుని వచనమును కూడ సమన్వితము కాఁగలదు.

22. 'నరసరాజుకత్తి యను సిద్ధుఁడు కీర్తి యను రససిద్ధిని కోరి, రణ దుర్గకు మదించిన రాజులను, వారి గజాశ్వములను బలిపెట్టు'నని భావము.

ఈ యుదాహరణము ఉత్సాహమునకు ఎంతయు తగియున్నది. 'మదించినరాజులను బలిపెట్టెననుటచే వారి మదమే అపచారము చేసి కత్తికి కోపముకల్గించెనని తృప్తిపడినచో ఇది క్రోధమున కుదాహృతి కావచ్చును.

23. ప్రమోదవిస్తరము = ఎక్కువ సంతోషము. ఇయ్యెడ విస్తార మగునర్థమున 'విస్తరము' అని వాడుట సరికా దని [శబ్దప్రపంచమునందు విస్తరమనియు, తదితరవిషయమందు విస్తార మనియుఁదెల్పి] శ్రీ వెల్లాలవారు వ్రాసి యున్నారు.

23. లోకోత్తరములగు వస్తువులఁ జూచిన కలుగు మనోవికాసము విస్మయము.

24. 'నరసరాజుగారి ప్రతాప మను నెండ మూఁడులోకములను వ్యాపించి, తీవ్రముకాఁగా శత్రురాజులు గొడుగులు వీవనలు విడిచి పరు గెత్తుదురు; వారి కన్నులు చీఁకటిగ్రమ్మును; వారు వడవడ వడఁకుదురు.'

ఎండయున్నపుడు వడఁకుట, వీవనలు గొడుగులు విడుచుట, కన్నులు తెలెయకుండుటయు ఆశ్చర్యకరములు.

25. వైరాగ్యము, మొద్దలగువానివలన మనస్సున ఎట్టి వికారము లేకుండుట శమము.

26. 'సంసారదుఃఖములలో పడనీక, వైరాగ్యసుఖమును, వననివాస ముసు నరసింహరాజు కలిగించెనని అతనిశత్రువులు సంతసించి, అతనినే గురు

వచుకొని, మునులవృత్తి నవలంబించి 'నరసింహ' అను సత్రని నామాక్షరములనే జపించుచుదురు.'

27. రసోత్పత్తికి కారణమగునది విభావము. ఆలంబనము, ఉద్దీపనము అని అది రెండు విధములు.

28. ఇందు 'మదనాదులు' అని యుండుట పొసగదని శ్రీవెల్లాల వారు గర పుటలవిమర్శన వ్రాసినారు. ఇచ్చవచ్చినట్లు పాఠములను కల్పించు వీరు 'చంద్రాదులు' అని యేల సవరింపలేదో?

రసమునకు సమవాయకారణము (ఏది లేనిచో రసము కలుగదో అకారణము) ఆలంబనవిభావము. తక్కినకారణములు ఉద్దీపనవిభావములు. శృంగారమునకు నాయికా, నాయకులు ఆలంబనవిభావము. వారు లేనిచో రసమే లేదు. సర్వరససాధారణములగు నుద్దీపనవిభావములు ఆలంబనగుణము, ఆలంబనచేష్ట, ఆలంబనాలంకారము, తటస్థము అని నాలుగువిధములు. శృంగారమునకు ఆలంబనగుణము రూప, యౌవనాదికము; యౌవనమునందుఁ గలుగు హావభావాదులు చేష్టలు. హారములు, భుజకీర్తులు, అందెలు మొదలగునవి నగలు; మలయానిలము, చంద్రుఁడు మొదలగునవి తటస్థములు.

*28. ప్రాయమనునది రూపాదుల కుపలక్షణము; నూపురాంగదహారాదులు సొమ్ములు; యౌవనముచేఁగల్గిన హావభావాదులు చేష్టలు; మదనాదు లనుచో నాదిపదముచేత మలయానిల, చంద్రోదయ, కోకిలాలాపాదులు గ్రాహ్యంబులు.

29. 'ఈ లతాంగి' అనుపాఠము ఒప్పు. 'ఓలతాంగి!' అనుట తప్పు. ఓలయన ఇచట నాయికాసంబోధన మనసుగుణము.

30. చంద్రునికి విలాసమును కల్గించు శరత్కాలమున నదులింకి, నటిలో నుండు గండశిలలు క్రమక్రమముగ బైటఁబడును, ఆ నదీగోళ్ళు తెలుపు ఆనవాళ్లు (రేఖలు) ఇంపును కూర్చును. అటులే నాయికముఖము విలాసముఁగూర్చుకొను నవయౌవనోదయకాలమున ఆపెసహితనము కడచి

పోఁగా, చన్నుదోయి అంతకంతకు వృద్ధిపొందినది. చక్కఁదనము కల్గించు వలు లేర్పడినవి.

31. నాయిక ధరించిన కమ్మలు, ఆమెచూపులను ముంగికిఅలుగులను వాడిగా సానపట్టుటకు మన్మథుఁడు గ్రహించిన యంత్రములవలె నున్నవి.

32. నాయిక నరసరాజును వెనుదిరిగి విలాసముతోఁ జూచినది; అప్పు డామె వాలుఁజూపు ముందు వ్రాలి చన్నులపయి పడినది. అట్లు పడుట 'ముఖ మును చంద్రుఁడు తన్ను వెంటనంటి వచ్చుచున్నాఁడని భయపడి చీఁకటి గిరి దుర్గముల నాశ్రయించినట్లున్నది. ఇచట నాపూనకు, చీకటికిని సామ్యము. ఇందు విలాసమను చేష్ట వర్ణితము.

33. సింగిణి = విల్లు; ఆలరంపగుంపు = భూవృటుమ్మల గుంపు; నేజము = చిల్లగోల. కాహళుల్ = బాకాలు.

* 34. కటాక్షాదికము శరీరజము.

అనుభావములు కార్యరూపములు.

* 35. ఆకేకర = గుడ్డుతిరుగుడుగల యోరచూపు.

36. ఇతరుల సుఖ, దుఃఖములను తన హృదయమునందు భావించి, అట్లే యనుభవించుట సత్త్వము; దానివలన పుట్టు భావములు సాత్త్వికములు.

* 37. స్తంభము రాగ, భీత్యాదులచే సంభవించునది. ప్రళయము సుఖదుఃఖాదులచేఁ గలుగునది. అశ్రువు హర్ష, రోషాదిజన్యము. స్వేదము రతి శ్రమాదులచే జనించునది. వైస్వర్యము రోషేర్ష్యాదులచే నుద్భవించునది. రోమాంచము సుఖాద్యాధిక్యంబులచేఁ బుట్టునది. కంపము రాగ, రోష, భయాదులచేఁ బొడమునది. వైవర్ణ్యము విషాద, రోషాదులచే నావిర్భవించునది.

ఈ భావములు నాయికా, నాయకసాధారణములు; కాని యొక్క 'రామ' కే (స్త్రీకే) యుండునవి కావు.

వివర్ణత వెలవెలపాటే కాక, నల్లఁబాఱుట మొదలగునవియు కావచ్చును. రంగుమాఱుట వివర్ణత.

38. జలజాక్షులయందు = స్త్రీలయందును, పురుషులయందును.

39. 'ఏవిలాసచేష్టలను నటింపఁజేసి, వలపులను పుట్టించు మన్మథుఁడే నరసరాజుగారి చక్కఁదనము చూచి నిశ్చేష్టుడయ్యెను; అతని యధీనమునన్న నాయిక కదలలేని జంత్రపుబొమ్మవలె నిశ్చేష్టయై నిలిచిపోయెను.'

40. నరసరాజు సరస్వతియందే (విద్యయందే) ఎక్కువ మక్కువగల వాఁడు. ఆతనిని వలచిన నాయిక అతని మనస్సు నాకర్షింపఁదలఁచి, వియోగ మునే తెల్లఁబాఱి సరస్వతివలె తయారయినది. కాని రాజున కామెపయి వలపు కలిగినది. ఆ సుఖపారవశ్యమున నాయిక అచేతనవృత్తిని (ప్రలయమును) వహించినది.

41. మదనాగ్నివలనఁ గలిగిన వేఁడి నిట్టూర్పుపొగ లెక్కువయి, ముత్యపుఁజిప్పలవంటి కనురెప్పలలో అశ్రుపూరములు పుట్టినవి; నాయికకన్నుల నుండి జారు నా పూరములు నేత్రకమలమునకు నాళమురీతిని ధారగా పడు చున్నవి. [ఎండవేడిమికి మేఘము లేర్పడి, వాన కురియుట లోకప్రసిద్ధము; అనుభవసిద్ధము.]

42. భూవలయమునకు ప్రభువైన నరసరాజును ప్రతిదినమును భావమున ధరించుటవలనఁ గలుగు నాయాసమునఁగాని, మన్మథుఁడు ప్రయోగించు వాడిబాణముల వేఁడిమివలనఁగాని నాయిక మేను చెమర్చి యుండవలెను.

43. విభుఁడగు నరసరాజు పరవనితాసక్తుఁడగుట యెఱిఁగి, నాయిక అతనిని నిందింపఁదలచెను గాని నోట మాట రాలేదు; మనసులో నాతనిపయి గల ప్రేమ అత్రసిని దూఱవలదని ఆమెను అడ్డినదేమో !

44. మన్మథుఁడను కర్షకుఁడు కస్తూరిచే పంకిలమగు నాయికాశరీర మను పొలమున కోరికలను విత్తులను నాటఁగా పులకము లను అంకురములు మొలచినవి.

45. మన్మథుఁడు కత్తిపట్టుకొని జళిపించినందున కాఁబోలు కాంత వడఁకినది.

46. నాయిక మనస్సున నున్న నరసరాజుముఖచంద్రుని వెన్నెల పైపయిని వ్యాపించుటవల్లనే కాఁబోలు ఆమెదేహము తెల్లఁబాఱినది.

47. రసాభివ్యక్తిని సహకారులగు కారణములు సంచారిభావములు; లేస్సఁగ అంతటను చరించునవి కావున ఇవి సంచారులయినవి. వ్యభిచారి భావము అన్నది సంచారిభావమునకు నామాంతరము.

48. రుట్ = రోషము; అంతర్వ్యక్తబ్యము = విషాదము; అంత = మృతి; ముత్ = ముదము; అసహత్వము = అసూయ; అధ్యాన = చింత; భ్రమ = ఉన్మాదము.

49. లక్షణములు రసములన్నింటికిని సంబంధించి యుండును; ఉదాహరణములు మాత్రము శృంగారరసము ననుసరించును.

50. దుఃఖము, అసూయ, తత్త్వజ్ఞానము మొదలగువానివలన నిష్ఫలత్వబుద్ధి నిర్వేదము; ప్రయాణము, సురతము మొదలగువానివల్లఁ గలుగు దుఃఖము శ్రమ; ఇంచెకుక్కవగ స్వేదము కలుగఁజుండును.

'స్వేదాంబులహరి శ్రమ'మని ఈలక్షణమునఁ గలదు. స్వేదము సాత్త్వికభావము. శ్రమవల్ల స్వేదము పుట్టునుగాన ఇచట ఇట్లు వర్ణింపఁబడినది.

51. నరసరాజు దయ తలఁపనియెడల భూషణములు తనకు నిష్ఫలము లని నాయిక తలఁచుచున్నది.

53. 'బలము నళించుటచే తన శత్రువునకు దయ కలుగునట్లు పలుకుట దైన్యము; తన కోరిక నెఱవేఱినపిదప ఏమి చేయఁటకును తెలియకుండుట జాడ్యము' అని పద్యభావము.

బలము నళించుటచే ఉద్ధతను విడుచుట దైన్యమగును; శత్రువును ప్రార్థింపకున్నను దైన్యము కావచ్చును. అట్లే కోరిక నేఱవేఱికున్నపుడుకూడ ఏమిచేయుటకును తోఁచకున్నచో జాడ్యము కావచ్చును.

54. నీళ్లు మోయించిన = బాధపెట్టిన; భార్యయగు గంగను తలపై పెట్టుకొనునట్లు చేసిన; కూర్పు=కూర్చుము.

56. బలము నశింపఁగా బడలికచేఁ బాధపడుట గ్లాని; (దౌర్బల్యము). తటాలున కలుగు భయమువలన మనస్సు క్షోభించుట త్రాసము.

57. గండరగండాంక ! = గండరగండఁడను బిరుదు కలవాఁడా !

58. చిత్తరువున నున్న మన్మథుని చూచి నాయిక భయపడఁగా, చెలులు పుష్పాడి యను బూది దేహమున పూసి, చిగురుటాకులు దిగఁదుడిచి, తుమ్మెదలకు పూలయన్నమును బలిపెట్టిరి; అపుడామెభయము నశించెను.

ఎవరికైన జడుపు తగిలినపుడు విభూతి పూయుట, దిగదుడుచుట, రంగు, రంగుల యన్నము పాఱఁబోయుట లోకమున సంప్రదాయము.

59. తన కనిష్టము కలుగునేమో యని సందేహించుట శంక; హృదయములోని తాపము ఎక్కువయి జ్వరము మొదలగునవి కలుగుట ఆర్తి; దీనికే వ్యాధి యను పేరు ప్రసిద్ధము.

61. హారలతలు మరుని కోలలవలె వక్షముపయి పడుచున్నవని భావము.

62. అపరాధముచేసినవారిఁ జూచి మనస్సుమండుట రోషము; ఇదియే యుగ్రత అని ప్రసిద్ధి; ఇతరులను ధిక్కరించి తన్ను కొనియాడుకొనుట గర్వము.

63. అలరు = ఒప్పుచున్న; కలుగానుగ = రాతిగానుగ.

64. ఇష్టము కలిగినపుడుగాని, అనిష్టము కలిగినపుడు గాని, మనస్సు తత్తరపడుట ఆవేగము; కార్యము సిద్ధించుటచే మనస్సున కోరిక లేకుండుట ధృతి.

66. హారమును ధరింపకయే చేతితోఁ బట్టుకొని నరసరాజుంజూడ తత్తరముపడి వెడలుట, మన్మథునికి తిరిగి శరీరము కలుగవలెనని వ్రతముపూని రతి చేతితో జపమాల పట్టుకొనినట్లుండెను. ఇచటి ఆవేగము ఇష్టాగమమువలన కలిగినది.

63. 'పూర్వానుభవ స్మృతి' అనుచోట 'పూర్వానుభవము' అని యుండినఁ జాలును; 'స్మృతి' పద మధికము, అసంగతము.

పూర్వ మనుభవించినదానిని తలఁచుకొనుట స్మృతి; రాగ, ద్వేషాదులవలన చేష్టలు స్థైర్యము తప్పియుండుట చాపలము; అపరాధము తెలియఁగా క్రూరత వహించుట ఉగ్రత.

72. హర్షము మొదలగు భావములను కప్పియుంచుట అవహిత్థ; మదనాభిలాషాదులచే మనస్సును సంకోచపఱచుట త్రప; కార్యము నెఱవేఱుటకు ఉపాయములు తోఁచకపోగా, మనస్సు భంగపడుట విషాదము.

76. మద్యపానాదులవలనఁ గలిగిన సంతోష, వికారముల సాంకర్యము మదము; మనస్తాపము, తొందరపాటు మొదలగువానివలనఁ గల్గిన సమయాశ్రమత (సమయమును కాచియుండకుండుట) ఔత్సుక్యము; ఊహాపోహాదులచే అర్థమును (అంశమును) నిర్ణయించుట మతి.

80. మనస్సునకు బాహ్యేంద్రియములతో సంబంధము లేకుండుట నిద్ర; భయాదులవలన మనసు వికృతిని పొందుట మోహము; ఆవులింత, ఒడలు విఱుపు, కన్నులు తెఱచుట మొదలగు పనులు సాధారణముగాఁ గల మెలకువ బోధము; మరణముకొఱకు ప్రయత్నించుట అంతము.

83. నరసరాజుకీర్తి యిచట స్త్రీగా వర్ణింపఁబడినది. జడత్వము = ఒక చోటనే నిలిచియుండుట, మత్తత. సంఫుల్లసితాంబురుహాక్షి = వికసించిన తెల్లతామరలె కన్నులుగా కలది, వికసించిన తామరలవంటి కన్నులు కలది; జృంభిత = విస్తరించినది, ఆవులించినది; 'మేల్కొనియె' అనుచో వ్యాపించెనను వ్యంగ్యము.

84. నాయిక మరణించుటకు నిశ్చయించి, దానికగు ప్రయత్నము చేసెనను వ్యంగ్యము.

85. ప్రియాగమనము, పుత్రజననము మొదలగు నిష్ప్రకార్యలాభమున మనస్సునకు సంతోషము కలుగుట ముదము; చేయవలసిన పనియెడ ప్రయ

త్నము మందముగ నుండుట ఆలస్యము; సందేహామువలన పెక్కులాలోచనలు తోచుట విత్రర్కము.

86. తొల్లి తుమ్మెదలగుంపయి మోదుగుటడవిలో తపస్సు చేయుటచే చెలిజుట్టు చెంగల్వల చేరువ పొందగల్గెను.

87. కుంభినీత్వము = ఆడుయేనుగుతనము.

* 89. ఆధ్యానము = చింత.

ఎక్కువగు నిద్ర (గురుకతోడి నిద్ర) సుప్తి; ఇతరుల గొప్పతనమును సహింపకుండుట ఈర్ష్య; ఇష్టమగు పని నెఱవేఱికపోవుటచే ఎక్కువ ధ్యానించుట చింత.

91. పాండుశోభ, = తెల్లశోభ యను రోగముతోడగూడినది, కీర్త్యంగన=కీర్తి యను కాంత.

93. మోహ, దుఃఖాదులవలన గలుగు భూతాద్యావేశము అపస్మారము; చేతనాచేతనములందును సమానరీతిని ప్రవర్తించుట ఉన్మాదము.

98. శృంగారచేష్టలు పదునెనిమిదింటిలో భావ, హావ, హేలా, మాధుర్య, ధైర్యములు మనస్సున పుట్టునవి; తక్కినవి అంగజములు.

99. బాల్య, యౌవనావస్థల నడుమ కలిగిన మనోవికారము శృంగార రసవిషయకమగుచో భావము.

100. భావమే కొంచెము వ్యక్తముగ ఉండిన హావము; ఆ భావమే మిక్కిలి వ్యక్తముగ నున్నచో హేల.

101. ప్రియాంగనానుకృతిభావన = చెలికత్తెల ననుకరించుటను భావించుట;

103. మేలములు = ఎకసక్కములు; సమేలములు = ఒద్దికగలవారు.

ఇచట నరసరాజుపయి గల అభిలాష వ్యక్తముగ నున్నది.

104. దయితుని చూచిన వెంటనే గలుగు వికారము విలాసము; నగలు లేకున్నను రమ్యముగ నుండుట మాధుర్యము.

* 105. రునాళము = విలాసవిశేషము.

108. కుల, శీలముల నతిక్రమింపకుండుట ధైర్యము; తొందర పాటుచే నగలను తారుమారుగ ధరించుట విభ్రమము; గతిచేతను, మాటచేతను, చేష్టలచేతను ప్రియుని అనుకరించుట లీల.

109. చుక్కలపేరిటి కంఠమాల = తారహారము

110. నరసరాజీ మచ్చ లేనివాఁడు; హరిపదసక్తుఁడు. [విష్ణుపాద ముల నాశ్రయించినవాఁడు.] భూమియందలి కల్పవృక్షశోభను (దానముచే) ఒనర్చును; కావున ఆతనిని వరించిన కీర్తికాంతయు అతనిని ననుకరించుచు మచ్చ లేక స్వచ్ఛమయి యున్నది; హరిపదనక్త (ఆకాశము నంటునది) యైనది; కల్పవృక్షమువలె తెల్లనిది; కల్పవృక్షము తెల్లనిదని కవిసమయము.

* 111. అళుకు = భయము.

భయము, కోపము, సంతోషము, కన్నీరు కలసియుండుట కిలికించితము; ప్రియుని గుణములు ఉగ్గడించు కథలందు తన భాషమును వెల్లడించుట మోట్టాయిత్రము.

* 112. మత్తకరి = వంచకుఁడు.

114. సుకుమారముగ నవయములను విక్షేపించుట (అభినయించుట) లలితము; నగలు అల్పముగ నున్నను రమ్యముగ నుండుట విచ్ఛిత్తి.

116. గణేయతారలు = లెక్కింపదగ్గ చుక్కలు.

117. వరుని కథలు చెప్పుటయందు కొంచెము అనాదరము చూపుట విబ్బోకము; సమయమునకు చెప్పవలసినమాటను సిగ్గుచే చెప్పకుండుట విహృతము.

120. భయముచే తొట్రుపడుట చకితము; ఆకస్మికముగఁ గలిగిన నవ్వు హసితము; రతిలో సమ్మర్దమునను ఎక్కువ సుఖము కల్గుట కుట్టమితము; రమ్యవస్తువును చూచుచపలత కుతూహలము.

125. చెట్టు అంకురించి, చిగిర్చి, పుష్పించి ఫలించునట్లు శృంగార రసము స్త్రీలయందు క్రమముగ వృద్ధిపొందు పది అవస్థలు కలవు.

* 126. చూచుట ఆదరంబునఁగనుఁగొనుట; అది చక్షుఃప్రీతి. చింతించుట నాయకునియందు నిచ్చలు మనంబు నిలుపుట; అది మనస్సంగము. తలఁచుట ప్రియవిషయకమగు కోరిక; అది సంకల్పము. అరతి నాయకేతరవిషయమునందు దరుచి; మూర్ఛ బాహ్యేంద్రియవ్యాపారంబు లడఁగుట.

ప్రియుని గుణములను కొనియాడుట గుణవితతి; ఇదియే ప్రలాపము ఎక్కువ తపించుట తాపము; ఇదియే జ్వరము. సిగ్గు విడుచుట లజ్జాస్ఖలనము (లజ్జాత్యాగము) ప్రియుని నివాసమునకు పోవుట గమనము; కోరిక నెఱవేఱుట ధన్యత్వము.

కొందఱీ యవస్థలు పండ్రెండని చెప్పిరి. అవి చక్షుఃప్రీతి; మనస్సంగము; సంకల్పము; ప్రలాపము; జాగరము; కృశత్వ; అరతి; లజ్జాత్యాగము; జ్వరము; ఉన్మాదము; మూర్ఛ మరణము.

128. నాయిక చెక్కిటిపయి చేయి చేర్చుకొని చింతించుట యిందు వర్ణితము; నాయిక లక్ష్మివలెను, ఆమెముఖము చంద్రునివలెను, హస్తము కమలమువలెను ఉన్నదని భావము. చంద్రకమలములకు పొత్తు కూర్చుటకే ఆమె చెక్కిటిపయి చేయి చేర్చినదని వర్ణింపఁబడినది.

* 130. కాయ = వీణకమ్మిన సొరకాయ. ఊబుసు = సల్లాపము.

నాయిక నరసరాజుంగూర్చి వీణమీఁద గీత్రములు మీటుచున్నపుడు ఆమెసీడ వీణెకాయపయి పడినది. అది వీణలోపలి సరస్వతి నాయికతో త్రమ ప్రియునిగూర్చిన కబురులు చెప్పుటకు వచ్చినదా? అన్నట్లున్నది.

* 131. శరణము = ఇల్లును. ప్రవాళము = చిగురు.

ఇంతవఱకును చిగుళ్లు నాయికకపాతములను, పద్మములు ఆమెయడుగులను, తూండ్లు బాహువులను, పూవులు గోళ్లను సౌందర్యముకోరి శరణు

జొచ్చియున్నవి. ఆ వాయిక విరహావస్థలో తన్ను శరణుజొచ్చిన చిగుళ్లే మొదలగువానినే శరణుపొందుట నీచమని తలఁచి శైతోప్యచారముల నొల్లకున్నది.

132. 'సతిమేను బంగారుతీగ యని కవు లూరక వర్ణింతురని నేను తలఁచితిని; వారిమాట యథార్థము. అసత్యము కాదు. ఏమన – బంగార మగ్నిలో కాలునట్లు మా చెలిమేను విరహాగ్నిలో తప్తమగుచున్నది; అది నీటిచే తడుపఁబడినట్లు ఇదియును కన్నీటిచే తడుపఁబడుచున్నది; బాధ పడియుం బంగారము శోభించునట్లు సతిమేనును శోభించుచున్నది! ఇది నాయికసఖి నరసరాజుతో చెప్పిన మాట.

133. పిచ్ఛిలము = వ్యాప్తమగునది.

136. క్లేశబ్బి = గంతులువైచి.

* 137. సంయుక్తుల శృంగారము సంభోగము. వియుక్తుల శృంగారము విప్రలంభము. బహుభేదముల ననఁ బరస్పరాలోకన, సంభాషణాలింగన, చుంబనాద్యనేక వ్యాపారభేదములచేత నగుట.

138. నాయికపురుషాయిత మిందు నాట్యముగా వర్ణింపఁబడుచున్నది. నాట్యమాడునపుడు ఆచార్యుఁడు సమీపమున నుండుట, ఆఁటకత్తె పూవుల దోసిట చల్లుట, గానము, తాళము ఆవశ్యకములు. ఇచట మన్మథుఁడే ఆచార్యుఁడు; నీడినకొప్పులోని జారుపూలే పుష్పాంజలి; పూలలోని తుమ్మెదల ఝుంకారములే గానము; అందెలచప్పుడే తాళము.

140. సంభోగమునకు పూర్వ ముండు కోరిక అభిలాషము; పర నాయికయెడ నాయకుఁ డాసక్తి కలిగియుండుటచే నాయికకు కలుగు మనో వికారము ఈర్ష్య; ఒకసారి కలిసికొన్న నాయికానాయకుల కేదేని కారణ మున చాలకాలమువఱకు కలయిక లేకుండుట; నాయికానాయకులు వేర్వేఱు చోటులం దుండుట ప్రవాసము.

142. మమున్ = నన్నుఁగూర్చి.

* 145. కెలవు = అనురాగము.

పెక్కుమంది పురుషుల నొక స్త్రీపయి వలపున్నను, ఒకవారస్త్రీకి చాల మందిపై ప్రేమయున్నను, మృగములకు, పక్షులు మొదలగువానికి ఒండొంటిపై అనురాగమున్నను రసాభాసమని లక్షణము. వారస్త్రీకిఁగూడ పలువురిపయి అనురాగ మున్న రసాభాసమే యగును; రసముమాత్రము కాదు.

మూలమునందలి రసాభాసలక్షణము వేఱువిధమున నున్నది. 'నాయికా, నాయికలలో నొక్కరికే ప్రేమయున్నను, పక్షులకు, మృగములకు, ఆటవికుల కును పరస్పరము ప్రేమ యున్నను, ఒక్కస్త్రీకి పెక్కురిపయి వలపున్నను రసాభాస మగునని మూలలక్షణము. ఈమూలలక్షణమే ఉచితముగ నున్నది.

147. భావము శాంతించుట (అణఁగిపోవుట) భావశాంతి; భావము పుట్టుట భావోదయము; రెండు భావములు కలియుట భావసంధి; పెక్కు భావములు, పుట్టుచు, నశించుచు నుండుట భావశబలత.

* 148. ఇందు మానరూపమైన భావంబునకు శాంతి చేపఁబడియె.

రాజశేఖరుఁడు = రాజులలో గొప్పవాఁడు చంద్రుఁడు చూడామణిగా కల శివుఁడు; సర్వమంగళాకలిత్ర = అన్ని శుభములచేతను కూడినది, సర్వమంగళగా (పార్వతిగా) ఉన్నది;

పార్వ్వతీపరమేశ్వరులు ఇరువురికిని ఒకే దేహమని ప్రసిద్ధి. బురద పోయినచో నీరు తేరునట్లు, మానమును కాలుష్యము పోఁగా నాయికకు కన్నుల నీరు నిండినది; తన తప్పునకు పరితపించినదని భావము.

149. ఇచట 'త్రపావృతయైనకైవడిన్' అనుపాఠము సరికాదనియు, దానివలన లజ్జ వాచ్యమగుననియు, 'వినమ్రముఖాంబుజాత్రయై' అనుపాఠమును గ్రహింపవలెననియు శ్రీవెల్లాలవారి వ్యాఖ్య.

* 149. ఇందు లజ్జారూపమైన భావంబున కుదయము గదిత్తం బయ్యె.

* 150. ఇందు రత్యుత్సాహరూపభావంబులకు సంధి వచింపఁ బడియె.

పూర్వటీకాకారులన్నాత్ర గ్రాహ్యము కాదనియు, నిట వీర శృంగార కృత హర్షములకే సంధియనియు శ్రీవెల్లాలవారి వివరణము.

అనంగశరాళి = మరుని బాణముల గుంపు; సత్యారమణి = సత్యభామ. ఇందు కటాక్షములు భర్తయగు హరిఁ గుఱ్ఱి రతిమయములు; శత్రువు నెడ ఉత్సాహమయములయినట్లు వర్ణింపఁబడినవి.

* 151. ఇందు, భయౌత్సుక్యాదిరూపభావంబులకు మిశ్రణము వాక్రువ్వఁబడినది.

ఇచట 'చెల్లు లేమందురో!' అనుచో భయము; 'నారసింహేంద్రుకొఁగిలి నా కెన్నఁడు కల్గునో?' అనుచో ఔత్సుక్యము; 'నృపతితోఁ గ్రీడింపఁగాఁ బోవు చంచలపుంజిత్తము నేమి సేయుదు' ననుచో వైన్యము; 'గురున్ సదక్షిఁ బ్రార్థింతునో!' అనుచో వితర్కము; 'ప్రాణేశ్వరుఁ జూడకున్నఁ బరితాపాటోపముల్ మానునే?' అనునెడ మతి; అను భావములు కలవు.

152. 'జయలక్ష్మీరత' మనుచో శృంగారము; 'ప్రతాపయుత' మనునెడ వీరము; 'శత్రుచ్ఛిదాధుర్య' మనుచో రౌద్రము; 'కపీంద్రగతి' యనునెడ హాస్యము; 'రక్తాద్రి' మన్నచో భయానకము; 'నిర్ఘృణోదయవిద్యున్నిభ' మన్నయెడ అద్భుతము; 'సపవంక' మన్న స్థలమున బీభత్సము; 'వందారుస్వర్ణాధామ్యా' మన్నకెలఁకున శాంతము. ఇందు వర్ణ్యము నరసరాజుగారి ఖడ్గము.

153. నరసరాజుగారు భూమిని పాలించుటచే లోకముల సుఖమున కము కష్టపడుచుండు దేవతలకు కొంతవిశ్రాంతి కలిగి, ఆ యా దేవతలు తమ కిష్టమైన రసము ననుభవించుచుండిరి. తన భువనభరణ కార్యము నరసరాజే యొనర్చుటచే విష్ణువు శృంగార రసమున మునిఁగినాఁడు; రాజు విఘ్నములను పోఁగొట్టుటచే వినాయకుఁడు హాస్యము ననుభవించుచుండెను; ప్రభుత్వమును రాజు నెఱపుటచే శివుఁడు రౌద్రము ననుభవించుచుండెను; భోగమును నరసరాజనుభవించుటచే ఇంద్రుఁడు వీరమున ఆసక్తుఁడయ్యెను; రాజు శత్రువులను చంపుటచే యముఁడు కరుణయం దిష్టుఁడయ్యెను; రాజు యుద్ధమం దాసక్తుఁ డగు

టచే శివుని యవతారమగు మహాకాలుఁడు భీభత్సరసమును ననుభవించుచుం డెను; నరసరాజు కీర్తి సంపాదించుటచే చంద్రుఁడు బీభత్సమును ననుభవించుచుం డెను; రాజు మతిని స్వాధీనపఱచుకొనుటచే బ్రహ్మ అద్భుతమున నిమగ్నుఁడయ్యెను; రాజు తత్త్వబోధ పొందుటచే పరమాత్మ శాంతమును ననుభవించు చుండెను. మీఁది దేవతలు ఆ యా రసముల కధిదేవతలని భావము.

154. నవరసములును తొమ్మిది రంగులతో రత్నముల ఆకారమును దాల్చి నరసరాజుభవనమున నుండినట్లు ఇందు వర్ణింపఁబడుచున్నది. భవనమున నవరత్నములు కలవని తాత్పర్యము.

శృంగారము మరకతము, నల్లకలువరంగు కలది; హాస్యము ముత్యము, తెల్లనిది; కరుణము పుష్యరాగము, గాఢమగు ఎఱుపురంగు కలది; రౌద్రము కురు విందరత్నము, లేఁతయెఱుపు రంగుకలది; వీరము గోమేధికము, గౌరవర్ణము కలది; భయము వైడూర్యము, ధూమ్రవర్ణముది; బీభత్సము నీలము, నల్లనిది; శాంతము హీరము, స్ఫటికవర్ణము కలది; అద్భుతము పుష్యరాగము, పసుపు పచ్చనిది.

155. 'రసాస్వాదనమున కలుగునది ఆనందము; ఆ రసానందము ననుభవించువానికి తక్కిన ప్రపంచమే తెలియకుండును. ఆనందము సుఖము ననుభవించినమీఁదనే కలుగుచుండును. కాన శృంగారాదిరసములవలన ఆనం దము కలుగును. కాని శోకమును కల్గించు కరుణరసమువలనను, భయమును కలిగించు భయానకరసమువల్లను, ఏవను కల్గించు బీభత్సమువలనను ఆనందము కలుగదని కొందఱు తలుఁపవచ్చును. ఆతలఁపు సరికాదు. రసము లన్నింటివల నను ఆనందమే కలుగును. ఆ విషయము ముందుపద్యమున వివరింపఁబడును.' అని యీ పద్యముయొక్క అభిప్రాయము.

'కరుణాభయ భీభత్సముఖ' అనుచోటఁ గల 'ముఖ' పదముచే రౌద్రరసమును గ్రహింపవలెను.

156. విభావాదుల కూడిక కల స్థాయిభావమే రసమని యిదివఱకు పాఠకుల కెఱుక. ఆ విభావాదులు గుణాలంకారములతో కూడి కావ్యమునందు యింపుగా వర్ణింపఁబడినపుడే స్థాయిభావమును రసముగా మార్చుటకు అర్హ్యము లగును. పయిరీతి విభావము మొదలగువానితోఁ గూడిన స్థాయిభావము క్రమ క్రమముగ ఉపచితమయి నాయికానాయకులకు సుఖమునుగాని, దుఃఖమును గాని కలుగఁజేయును. కొన్నిరసములందు దుఃఖము, కొన్నిటియందు సుఖము కలుగును. ఆ సుఖ, దుఃఖముల ననుభవించునపుడు నాయికా, నాయకులకు తక్కిన ప్రపంచమే తెలియకుండును. వారి సుఖ, దుఃఖములను ప్రదర్శనమున చూచినను, వినినను సహృదయునికి ఎక్కువ ఆనందము కలుగును; ఆ యానందము ననుభవించువాఁడే రసము ననుభవించువాఁడు. సహృదయమున కానందమే కాని దుఃఖము కలుగదు. ఆ యానందానుభవసమయమున అత్ఁడు మఱిదేనిని యెఱుఁగడు; అతనికి బాహ్యజ్ఞానమే నశించును. హర్షము = ఆనందము.

157. పదముల యర్థమువలన వాక్యమునొక్క అర్థము తెలియు నట్లు విభావాదులవలన రసము కలుగును. పదార్థము తెలియనిచో వాక్యార్థము తెలియదు; అట్లే విభావాదులు లేనిచో రసము లేదు. విభావాదులు, స్థాయిభావము చేరియే రసమగును. నూలుపోగులు చేరి వస్త్రమగుచున్నవి; దారములు లేనిచో వస్త్రమును లేదు. రసముకూడ అట్టిదే.

158. సముద్రమునందు అలలు పుట్టుచు, అడఁగుచు, మఱల పుట్టుచు, నశించుచు నుండును; ఆ రీతినే స్థాయిభావమగు రత్యాదికము విభావానుభావ సాత్త్వికభావములచే సువ్యక్తము కాఁగా సంచారిభావములు వచ్చుచు, పోవుచు నుఁడును. అట్లుండియే అవి రసమునకు సహాయపడును. ఇట్టి భావములతోకూడిన రసము తొలుత నాయికా, నాయకుల యందుండును. ఆ నాయికా, నాయకుల చరిత్ర నాటకమాడునపుడు రసము ప్రేక్షకునకే కనుగును; నటుఁడు భావములను అనుకరించును కాన రసాస్వాదనమున కన ర్హుఁడు. నాయికా, నాయకులు నాటకమాడుసమయమున లేరుకాన వారియందు రసములేదు.

159. లేఖేశుఁడు = ఇంద్రుఁడు; భవాశ్లిష్టస్రవంతి = శివుఁడు ధరించిన గంగ; మరుచ్ఛాఖి = కల్పతరువు; స్మయము = గర్వము; మహస్సు= తేజస్సు; ఇది ముక్తపదగ్రస్తము.

160. భోగాంబువాహావాహా!=సుఖానుభవమున ఇంద్రుఁడైనవాఁడా! విభాగేహా! = కాంతికి స్థానమైనవాఁడా! భూరికాంగభావభవ! = భవ్యదేహమున మన్మథుఁడైనవాఁడా ! మహాభాగ! = గొప్పవాఁడా! మహీ...భోగా!; మహీభాగ మహాభోగావహా = భూభాగమున గొప్ప భోగములను పొందిన; బాహు = బాహువనెడు; భోగిపుంగవ = పాముయొక్క; భోగా! = భోగము (పడగ)కలవాఁడా!—అనఁగా నరసరాజు అఱచేయి పడగవలెను, అత్తని బాహువు పామువలెను ఉన్నవని భావము.

ఇది అచలజిహ్వాము. దీసిని చదువునపుడు నాలుక కదులనక్కఱలేదు.

చతుర్థాశ్వాసము

2. శబ్దదోషములు, అర్థదోషములు నని దోషములు రెండు విధములు; అందు శబ్దదోషములు పదదోషములు, వాక్యదోషములు నని రెండు విధములు; కాఁగా పద, వాక్య, అర్థభేదములచే దోషములు మూఁడు విధములని తేలినది.

రసమునకు అపకర్షను కల్గించునది దోషము; కావ్యమున రసమే ప్రధానమగుటచే రసాపకర్షను కల్గించు దోషము కావ్యాపకర్షకమును అగును.

5. నిఘంటువులం దున్నను కవులు ప్రయోగింపని పదము అప్రయుక్తము. ఐలబిలుఁడు = కుబేరుఁడు; దుశ్చ్యవనుఁడు = ఇంద్రుఁడు; ఖేటులు = దేవతలు; ఐలబిల, దుశ్చ్యవన, ఖేటపదములు అప్రయుక్తములు.

* 6. ఇందు దశరథనందనుఁడు దశాననుని ననుటకు వింశత్యర్థరథుని నందనుఁడు వింశత్యర్థాననుని నసిచెప్పినది యపుష్టార్థము !

ప్రస్తుతమున కుపయోగింపని అర్థమును చెప్పెడి పదము అపుష్టార్థమగును.

* 7. ఇందు మధుపమనుటకుఁ దేనెటిండి యని, గజ మనుటకు సాగర కర్ణమనియుఁ నన్నది నేయార్థము. ఏనుఁగులకుఁ జెవులయందు బుట్టు మదమును సాగరమని చెప్పుదురు.

స్వయముగ సంజ్ఞను కల్పించి చెప్పు పదము నేయార్థము.

* 8. ఇందు శరధర, పంకజశబ్దములను గేవలయోగంబుచే సముద్ర, శంఖపరములుగాఁ బ్రయోగించుట యసమర్థము.

యోగార్థమును మాత్రము చెప్పుచు, అట్టి యర్థమున ప్రసిద్ధముకాని పదము అసమర్థము.

* 9. ఇందుఁ బలఁపఁగ, వెలయుచు, లలి ననునవి పాదపూరణ మాత్రములు.

10. పామరుల వాడుకయందే ప్రసిద్ధమగు పదము గ్రామ్యము. గలము = చెఁప.

* 11. ఇందుఁ గమలా, కరుణాశబ్దములు హ్రస్వాంతములుగాఁ బ్రయోగించుట చ్యుతసంస్కారము.

* 12. ఇందు రుధిరమునందుఁ బ్రసిద్ధమైన శోణితశబ్దమును బాటల వర్ణపరముగాఁ బ్రయోగించుటంజేసి గూఢము. సమానుఁడను శబ్దమును మాన సహితుఁడను నర్థమునందుఁ బ్రయోగింప నన్యార్థము.

అప్రసిద్ధమగు నర్థమునఁ బ్రయోగింపఁబడినది గూఢార్థము; రూఢ్యర్థమును విడిచినది అన్యార్థము.

13. వ్రీడ = లజ్జ; జుగుప్స = ఏవ;

* 14. ఇందు యోనిశబ్దము వ్రీడాకరము; పీ విసర అనునది జుగుప్సాకరము; కాలిందీర యనునది యమాంగళ్యకరము; కాలిందీర అనుచోఁ దుద ముట్టఁ గాలియు నని తోఁచుచున్నది.

* 15 ఇందు అజా, వృషాకపి శబ్దంబులు మాయా, విష్ణువాచకంబులు శాస్త్ర, పురాణమాత్రప్రసిద్ధంబులని తెలియునది.

* 16. ఇందు హరునకు భూతివిభాధవళిత్రత్వ్యవిశేషణమును, ద్విప మునకు నవనవినహరణత్వ్యవిశేషణము నప్రయోజనములు. విశేషమును విధించ లేని (చెప్పలేని) పదము అప్రయోజకము.

* 17. ఇందుఁ బదనాశనేంద్రాదిప్రక్రియచే మన్మథుని బోధించుట కిష్టము.

పదనాశనేంద్రుఁడు పాములకు రాజయిన వాసుకి; అతనిని ధరించిన వాఁడు శివుఁడు; అత్రనికి మకుటాలంకారమణి యగువాఁడు చంద్రుఁడు; అతని తండ్రి పాలసముద్రము; సముద్రుని పుత్రిక లక్ష్మి; ఆమెకు మగఁడు విష్ణువు; అతని కుమారుఁడు మన్మథుఁడు.

* 18. ఇందు రాముఁడనుచో దాశరథియో, జామదగ్న్యుఁడో యను సందేహము పుట్టుటచే సందిగ్ధము.

19. కోరినదానికంటె విపరీతమగు నర్థమును తెలుపునది విపరీత ధీప్రదము. అకులహీనుఁడనుచో కులహీనుఁడు కాఁడను నర్థమే కాక, కులమత్రక్కువవారిలోను హీనుఁడను నర్థముకూడ కలుగుచున్నది; అంబికావిటుఁడనునెడ పార్వతీపతి అను నర్థమే కాక త్రిల్లిని కామించినవాఁడను నర్థము కూడ కల్గుచున్నది.

* 20. ఇందు విధేయమైన నవపవనసంఫుల్లలతాంత్రత్వ మప్రధానమై నందున నవిమృష్టవిధేయాంశము.

విధేయ మప్రధానముగా నుండినచో అవిమృష్టవిధేయాంశము; వాక్య ములలో విశేషమును తెలియఁజేయు విధేయము ప్రధానముగాను, ఉద్దేశ్యము అప్రధానముగాను ఉండవలెను. ఇచట వసంతము నుద్దేశించి నవవనసంఫుల్ల లతాంత్రత్వము విధింపఁబడుచున్నది; దానికిని, 'వసంత్రము'నకును సమాస

మగటచే పయి విధేయము అప్రధాన మగుచున్నది. అది ప్రధానముగ నుండ వలెనన్న నవవనసంఫుల్లలతాంత్రము, వసంతము అని విడివిడిగా (వ్యస్తముగ) ఉండవలెను.

21. కుధ్రములు (భూమిని భరించునవి) పర్వతములు; వానికి రాజగు హిమవంతుడు కుధ్రేట్టు; అతని కుమార్తె పార్వతి - కుధ్రేజ్ఞ; ఆమెమగడు కుధ్రేజ్ఞాపతి; మూర్ధధృత = తలపై ధరింపబడిన; అర్ధోద్వధిపతి = అర్ధ చంద్రుడు కలవాడు-శివుడు.

23. కీర్తికి చంద్రునితోడను, శౌర్యమునకు సూర్యునితోడను సామ్యము కలదు; ఆ సామ్య మిచట క్రమము నతిక్రమించినది.

24. 'అరిగె నపరగిరికి' అనుటకు బదులుగ 'అరిగె న్నపరగిరికి' అని చెప్పుట వ్యాకరణవిరుద్ధమగు 'సంధి'కుదాహృతి; 'వినిద్రత యనంగన్' అనుటకు మాఱు 'వినిద్రతనంగన్' అనుట 'గ్రామ్యసంధి' కుదాహరణము.

* 25. ఇం దుపక్రాంత్రమైన యంత్యనియమంబునకు ననవద్యచారిత్ర మనుచో భంగము కయిగుటలజేసి ప్రక్రమభంగము.

27. క్రియాన్వయము సంపూర్ణము కానిచో అపూర్ణమగును. ఇచట 'ఔదార్యశాలి యగు నరపతి పరంగత బహుళమగు ద్రవ్యము నొసగు' నని క్రియానమన్వయము; అది ఇచట సంపూర్ణముగ లేదు. విశేషణములగు 'ఔదార్యశాలి, బహుళము' అను పదముల నంటి 'అగు' అను పదము లుండ వలెను.

* 28. ఇందు భూకాంతుడనేకగుణాన్వితుడనుచు నిలలో జను లెల్లం బొగడుదు రను వాక్యములకు సాంకర్యము.

ఒకవాక్యములోని పదము లింకొక వాక్యమున సంకీర్ణము లగుట వాక్య సంకీర్ణము.

29. తప్పుగా అన్వయము చేయుటకు వీలగునట్లు కూర్చుట వ్యాకీర్ణము. అన్వయమున కనుగుణముగ పదములు సంకీర్ణములగుట వ్యాకీర్ణమని భావము. వాక్యసంకీర్ణమున రెండు వాక్యము లుండును; ఇచట ఒకే వాక్యమున సాంకర్యము.

'అంగన లిప్పుడు కాంత్రకును గుంత్రలముల లతాంత్రములు సెరువుఁడు, తిలకము నిడుఁడు' అనుటకు బదులు 'ఇడుఁడు తిలకము గుంత్రలముల, గాంత్ర కును లతాంత్రంబులు సెరువుఁడు' అని యిచట నుండుటచే వ్యాకీర్ణము.

30. అక్కఱ లేకున్నను పదములను అధికముగా చెప్పుట అధిక పదము. 'ఇత్రఁడు కమలారి యశోవిభవశాలి' యనుటకు బదులు 'ఇత్రఁడు కమలారి (కళా, కలిత; విలాస, సమున్లస, దలఘు) యశోవిభవశాలి' అని యుండుట అధికపదము. కుండలీకరణములోని పదము లన్నియును ఇచట అనా వశ్యకములు.

* 31. ఇందు నాజి నభవుఁ డెగడు నను చోట నవ్యక్తమైన 'యైన' నను పదము చెప్పఁబడమిని వాచ్యవర్జిత్రము.

చెప్పవలసినదానిని చెప్పక విడుచుట వాచ్యవర్జిత్రము.

32. రనమున కనుగుణము కాని రీతి యుండిన ఆరీతి; ఇచటి గౌడరీతి శృంగారరసమునకు అనుగుణము కాదు.

గ్రసనము = తినుట; (ఆకర్షించుట) ఆగ్రహము = పట్టువల; గ్రహి ంను = గ్రహించునది.

33. 'సైామవసకుఁడైన (బంగరుబట్ట కట్టుకొనిన)హరి మేఘనిభుఁడు' అనుచోట న్యూనోపమ; నల్లని హరి కారుమబ్బుతో సమానమగునా డగును; అత్రఁడు కట్టుకొనిన బంగారుపుట్టమునకు సమానమగు మెఱుపు (ఉపమానము) ఇందు చెప్పఁబడలేదు.

'అతివ పల్లవిత్రలతాభ' అనునెడ అధికోపమము; అతివ లత్రవంటిదని సామ్యము చెప్పఁబడినది. కాని ఉపమానాంశమగు 'పల్లవిత' పదము ఎక్కఁడగ కలదు.

* 34. ఇందు విభుపదము మరల విశేషణముగా గృహీత్రమయ్యెఁ గావున దోషము.

వాక్యము పూర్తి కాఁగా దానిని, తిరిగి మఱొక విశేషణమును చెప్పి తీసికొనివచ్చుట సమాప్తపునరాత్తము. 'ముక్తికై కమలాక్షుఁ, గమలనాభుం, గమలాపతిఁ గొల్తు'నని వాక్యము పూర్తియైనది; కాని మరల 'విభున్' అను విశేషణముండుటచే నిచట దోషము కలుగుచున్నది.

* 35. ఇందు వీరోక్తియం దుండవలయు ప్రౌఢసమాస మన్యత్ర యున్నందున దోషము.

ఉండవలసినచోట మాని, అక్కఱలేనిచోట సమాసమును చెప్పుట అస్థానసమాసము.

* 36. ఇందు రెండవపాఁదము కడపట ఛందోభంగము; నాలవపాద మునందు యతిభంగము.

* 37. గవయ, భల్లూకేత్యాదివిశేషణముచేఁ బ్రకర్షము తోఁచలేదు.

* 38. ఈ దోషంబులు కొన్నియెడల దోషంబులు గావని యాచార్య దండి యంగీకరించెను.

వేర్వేఱు లింగములు కల పదములకు ఉపమానోపమేయభావమును వర్ణించిన భిన్నలింగము; వేర్వేఱు వచనముల పదముల కుపమానోపమేయభావ ముండిన భిన్నవచనము.

సహృదయులగు పండితు లొప్పుకొనిన కొన్నియెడలమాత్రము ఈ దోషములు దోషములు కావని ఆచార్యదండి అభిప్రాయపడెను. ఉ. ఆమె

ముఖము చంద్రునివలె నున్నది. ఇం దుపమేయము నపుంసకలింగమునను, ఉప మానము పుంలింగమునను ఉన్నవి.

* 39. ఇందు పాదలు అనునది విశేషణము గానఁ గ్రియలేని దయ్యె.

'విభవాస్పదమగు మధుమాసంబునఁ బొదలు తరూత్కరము కుసుమ పూర్ణంబు' అను నీ వాక్యమున క్రియ లేదు; అయినను ఇచట దోషము లేదు. భవనక్రియ ('అగు' అను ధాతువువలన నేర్పడు క్రియ) లేకున్నను బాధ లేదు. ఇట్టి ప్రయోగములు సంస్కృతాంధ్రములందు పెక్కులున్నవి. ఇచటి 'కుసుమపూర్ణంబు' అనుదానిని విడిచినచో మిగిలిన భాగము అశరీరమున కుదాహృతి యగు.

40. చెప్పవలసిన సంబంధమును విడిచిపుచ్చుట సంబంధవర్జిత్రము. 'సమరమే సముద్రము, వీనుఁగులే సముద్రమందలి దిండ్లు, గుట్టములే అలలుకత్తియే పడవ' అని సంబంధనిబంధనపూర్వకముగ నిచట చెప్పవలసి యున్నది. ఈ సంబంధము ఉదాహరణమున చెప్పఁబడలేదు. 'సమరము అంబుధి' అని వ్యస్తపదము లుండినచో సంబంధ మున్నదని అనవచ్చును; ప్రధానమగు సమరపదము సమాసమున నప్రధానముగ నుండుటచే అది సంబం ధమును బోధించుటయందు సమర్థము కాదు.

* 41. సంగతి నీ కొనర్పఁగా వలదను వాక్యమునడుమ వాక్యాంత రము గలిగెను.

ఒకవాక్యమునడుమ నింకొక వాక్య ముండిన వాక్యగర్భిత్రము.

వాక్యదోషనిరూపణసందర్భమున ప్రతాపరుద్రీయములోని శబ్దహీన, లుప్తవిసర్గకము లను రెండు దోషములు ఈ గ్రంథమున విడువఁబడినవి. అందు రెండవది కేవలము సంస్కృతవ్యాకరణసంబద్ధము. ఆంధ్రమున కనావశ్యకము. ఇదటి దావశ్యకము; కాని ఇందువిడువఁబడినది.

44. ఉపమానము నీచమైన దయినచో హీనోపమము; ఉపమాన ముపమేయముకంటె ఉత్కృష్ట మగుచో అధికోపమము.

* 45 కుముదము కవిసమయసిద్ధమైన యుపమానము గాదు.

ఉపమానము తగురీతిని లేకున్నచో అసమోపమ మగును.

'హలధరుఁడు మేరుగిరివోలె నలరు' నన్నది ఈ దోషమున కుదాహృతి కాఁజాలదు. గొప్పవారిని వింధ్య, మేర్వాది పర్వతములతో సరిపోల్చుట కవి సమయసిద్ధము. ప్ర. రు. లో 'గుబురుగా పెరిగిన పొదలనుండి ప్రవహించు నెల యేళ్లకల వింధ్యపర్వతము మూఁడవకంటిచుండి వెలువడు నగ్నిజ్వాలలతోఁ గూడిన శివునివలె నున్నది' అని యీ దోషమున కుదాహరణము కలదు. ఇందు పొదకు-మూఁడవకంటికి, నెలయేటివెల్లువకు - అగ్నిజ్వాలకును సామ్యము సరి పడదు. శివునకు - వింధ్యమునకును సామ్యము సరిపడదని కవి అభిప్రాయపడ లేదు. మూర్తికవి మూలోదాహరణైకదేశమగు 'వింధ్యాచలః ఈశ్వర ఇవ' అను భాగమున్ను అనుసరించి 'హలధరుఁడు మేరుగిరివోలె నలరు' నని యుదాహరించి యుండవలెను.

అప్రసిద్ధమగు నుపమానోపమేయభావమును వర్ణించిన అఖ్యాతోపమ మగును.

ముఖమునకు, కుముదముతోడి సామ్య మప్రసిద్ధము; 'కుముదము కవి సమయసిద్ధమైన యుపమానము' కాదనరాదు.

47. ఇచట 'ఫేనిలంబైన' అను జలధివిశేషణము వ్యర్థము.

చెప్పినదానినే తిరిగి చెప్పుట పీకార్థము; సుగుణఖని యన్నను, చరిత్ర కోభియన్నను అర్థము ఒక్కటియే.

* 48. ఇందుఁ గర్తృకర్మములకు సందేహము.

'ధరణీవరు ధైర్యము నగము గెల్చు' నను చో ధైర్యము నగమును గెల్చునో, నగము ధైర్యమును గెల్చునో నిశ్చయింప వీలుకానియట్లుండుట

ససంశయము. 'సతిమేను మించు హసియించు' ననుచోట కూడ మించు సతి మేనును హసించునో, సతిమేను మించును హసించునో నిశ్చయింప వీలు కాకున్నది.

49. దేశ, కాలాదులకు విరుద్ధముగ నుండుట విరుద్ధము. తుమ్మెద సంపంగిని చేరెననుట దేశవిరుద్ధమున కుదాహృతి; చైత్రమున గేదంగులు ఊన్నట్లు వర్ణించుట కాలవిరుద్ధమునకు ఉదాహరణము.

50. ప్రస్తుతరసమునకు ఉచిత్రములుకాని భావములను కూర్చుట విరసము.

51. లోకాతీతమగు వర్ణనము అతిమాత్రము; హేతువులేని వర్ణనము హేతుశూన్యము.

52. అలంకారము లేనిది నిరలంకృతి; వ్రీడామంగళ జుగుప్సాకర మగు నర్థమును చెప్పుట అశ్లీలము.

'జాతిమాత్రశూన్యము నిరలంకృతి' యని మూర్తికవిలక్షణము. జాతి యనగా స్వభావోక్తి; స్వభావోక్తి లేనంతమాత్రమున నిరలంకృతి దోషము లేదు. వేఱగు నలంకార ముండినచో ఈ దోషము కలుగదు.

'లజ్జాకర మశ్లీల'మని యిచటి లక్షణము; లజ్జాకరమే కాక అమంగళ, జుగుప్సాకరములును అశ్లీలము లగును.

53. సరి కానిదానిని (సరికాని ఉత్కృష్టాపకృష్టములను) కూర్చుట సహచరచ్యుతము. 'చంద్రుడు లేని రాత్రి'యుత్కృష్టము; 'నురుగులేని సముద్రము' అపకృష్టము.

54. సంబంధము లేనిది భిన్నము. ఇచట శత్రువు ఆవన్నుండగుటకును, బ్రహ్మవ్రాత లేకుండుటకును సంబంధము లేదు.

*55. అసంలక్ష్యక్రమవ్యంగ్యంబులగు రసంబులకు వాచ్యత్వము దోష మని యెఱుంగునది.

రసము లెప్పుడును వ్యంగ్యంబులు; కాన వానిని శృంగారము, వీరము, రసము, అను పేళ్లతో నిరూపించుట దోషము. మూలమున స్థాయిభావములు, సంచారిభావములు కూడ స్వశబ్దములచే వాచ్యములుకాఁగూడదని కలదు; కొన్నియెడల సంచారిభావములు వాచ్యములగుట కలదు.

ప్రతాపరుద్రీయమున అర్థదోషములు పదునెనిమిది కలవు; మూర్తి కవి 'అపార్థము'ను విడిచి పదునేడింటినే పేర్కొనెను. 'సముదాయార్థము లేనిది అపార్థము.' అది ఆంధ్రమునకును సంబంధించినదే!

57. పెక్కు పదములు సంధివశమున ఒకే పదముగా కాన్పించుట శ్లేషము. శీఘ్రముగ నర్థమును బోధించు పదనులు కలిగియుండుట ప్రసాదము.

60. వాక్యములోని పదములు వేర్వేఱుగ నుండుట మాధుర్యము. సిందు సున్నలతోఁ గూడిన కోమలాక్షరముల కూరుపు సౌకుమార్యము.

61. రాసులలో నొకటియగు మత్స్యమును నరసరాజు ఒకేయమ్మున కొట్టగా తక్కిన వన్నియును తల్లడిల్లినవి. మేఁక (మేషము) పిరికితనమున మెనుకకుఁ బాఱెను; వృషభము గడ్డికఱచెను; మిథునము వేషము మార్చెను; (పిరికితనమున మగవాఁ డాడువేసము వేసికొనెననుట.) కర్కటము కన్నమున దూఱెను; సింహము అడవికి పోయెను; కన్య సిగ్గుచే తల వంచుకొనెను; తుల (త్రాసు) బరువుపడి ఒకప్రక్క వీఁగిపోయెను; వృశ్చికము విషమును స్వీకరించెను. ధనుస్సు వంగిపోయెను; మకరము నదులందు ఈఁదులాడెను; కుంభము (కుండ) (కుమ్మరిసారెపయి) గిరగిర తిరిగెను. [పయి రీతులు పఱు వానికి స్వాభావికములు.]

62. చెన్ను+తోవ+విందు = ఎట్టికలువకు మిత్రుఁడగు చంద్రుఁడు.

'మందు చల్లినట్లు వ్యాపించు 'వెన్నెల, చందనపు మైపూఁతయు నాయికకు వేఁడిగ నున్నవి; ఆమె నీ విరహమున తపించుచున్నది.' ఇవి చెలి రాజుతోఁ చెప్పెడి మాటలు.

63. నాలుగుపాదములు ఎచ్చుతగ్గులు లేక సమముగ నడచుట సమత; అర్థమును స్పష్టపఱచుట అర్థదీపనము (అర్థవ్యక్తి.)

64. కంతదహ్నుముల్ = పీకబంటియగునవి; సరిద...శాసనప్రాఢికిన్ = నదియొక్క మార్గమును మార్చు నాజ్ఞాక్రమపద్ధతికి;

65. నరసరాజుకీర్తి అన్నిలోకములందును వ్యాపించఁగా దాని తెల్లఁదన ముచే అన్నివస్తువులును తెల్లని వయ్యెను. తాఁగా ఏనుఁగు లన్నియు ఐరావత తుల్యములే. గుఱ్ఱము లన్నియును ఉచ్చైశ్శ్రవసములే; చెట్లన్నియును కల్పవృక్షమునకు సమానములే. ఏఱు లన్నియును ఆకాశగంగకు ఈడయినవే!' నరసరాజు సృష్టికిఁ బ్రతిసృష్టి చేసిన కౌశికుని (విశ్వామిత్రుని) గోత్రమున పుట్టుటచే అత్రసికీర్తియు పయిరీతి సృష్టికి ప్రతిసృష్టి నొనరించినది. భూలోక మంత్రయు నత్రని కీర్తిచే స్వర్గముగా మార్పఁబడిన దని విశేషార్థము.

66. పొన్ని సంయుక్తాక్షరములతోఁ గూడినది ఔదార్యము; 'వికటాక్షరములతోఁడి కూరుపు ఔదార్య'మని ప్రతాపరుద్రీయ లక్షణము.

విచిత్రములగు వర్ణావృత్తులు గల మృదుబంధము కాంతి; 'బంధ ముజ్జ్వలముగ నుండుట కాంతి'యని ప్రతాపరుద్రీయ లక్షణము.

పము సంస్కృతాంధ్రలక్షణముల తీరు వేఱయినను అభిప్రాయ మొక్కటియే.

67. నరసరాజుకీర్తి శివు నెదుర్కొనఁగా నత్రఁడు నిలువలేక భయపడి పాఱిపోయెను; దాని రక్షము అంత్రతో విడువక శివుని వెదకుటకయి కైలాసము

క్రమించి, ప్రపంచమునంతను వ్యాపించెను. నరసరాజుకీర్తి శివునివలెను, కైలాసమువలెను తెల్లనిదని భావము. గడి = హద్దు.

68. ఈ పద్యమునను నరసరాజుగారి కీర్తి వర్ణింపఁబడినది.

వెలవంకతోడి = నెలవంక యను పేరిటి యాఁడువారినగతోఁ గూడిన; వెన్నెలవంక గలమేటినెలవు= అర్ధచంద్రుఁడు (శలపయిని) గల శివుని నివాసమగు కైలాసము; అంకరహితాంశునియతిన్ = మచ్చలేని తెల్లనికాంతి పెల్లువచే; తెగడి=నిరసించి; ననయమ్మువాని=వూవుటమ్ములు గల మన్మథుని; కన్న; నయమ్ము = నేరుపు; గల; ఇంతిని = లక్ష్మిని; అనయమ్ము = ఎల్లపుడును; దాల్చువాని = (ఎదపై) వహించు విష్ణువుయొక్క; అన్నన్ = అన్నయగు బలరాముని; చెనకి = అతిశయించి; కడలేక = హద్దులేక; తరిగొండ = మంధర పర్వతము; కడలేక, అడలఁజేయు = ఎక్కువగా అలజడిపెట్టు; కడలి = పాలసముద్రము; ఏకమైన = ఒకటిగా ముద్దకట్టిన; మోఁగడలన్ = అమృతమును ; గెల్చి = అతిశయించి ; కపురాలవన్నె = కర్పూరపురంగు గల ; చొక్కపురాల = చక్కని చంద్రకాంతశిలలను; నగు = నవ్వు (వానితో సమానమగు); మేని = శరీరముకల; కపురాలపోతు = వెల్లైదుయొక్క; బింకంబును = గర్వమును (తానే తెల్లనిదాననని పొందెడి గర్వమునను.) అణఁచి; లాట, కరహాట లలనా లలాటఫలక మలయజములు = లాట, కరహాట దేశస్త్రీల నొసళ్లపయి చందనము లయినవి——అనఁగా చందనపురూపు పొందినవి; ఆ దేశముల స్త్రీలు భర్తలకొఱకు పరితపించుటచే కలిగిన శిరోవేదనను పోఁగొట్టునొనుటకు లలాటములఁద్ద చందనము నలఁదినారని భావము.

69. ఎక్కువ సమాసములు కలది ఓజము; ఒకదాని ధర్మముల నింకొకదానియం దారోపించుట సమాధి.

70. నరసరాజును వర్ణించు పద్య మిది——మందారము=కల్పవృక్షము; బిసము = తామరతూఁడు; కుందము = మల్లె; కుందాదినిభులు = మహాపద్మ,

పద్మ, శంఖ, మకర, కచ్ఛప, ముకుంద, కుంద, నీల, వరములను నవనిధులు; బృందారకాప్తుఁడు = చంద్రుఁడు:

హేలావిజిత = విలాసముగ జయింపఁబడిన; హాలహాలాశనుఁడు = శివుఁడు; ఉత్తాల = పొడగరియైన; తాలాంకుఁడు = బలరాముఁడు; భుజదండ తాండవుండు = దండమువంటి భుజమునొక్క నాట్యముకలవాఁడు;

దీనావననిదాన = దీనులను రక్షించుటకు ఆదికారణమైన; దానాంబుజ= దానముచేయునపుడు విడుచు నీటివలన పుట్టిన; నదీ = నదులకును; నదీనాథ = సముద్రమునకు అగు; పరిణయ=పెండ్లిని; స్థిరవిధాయి=స్థిరముగా కూర్చువాఁడు;

భీమ = భయంకరులైన; అసుర = రాక్షసులను; విరామ = నశింపఁజేసిన; రామ = రామునికంటె; అతిశయ = ఎక్కువైన; ధామ = తేజస్సును; ధామ = స్థానములగు; అంబక = బాణములయొక్క; విభా = ప్రకాశముచే; విదారితారి = నశింపఁజేయఁబడిన శత్రువులు కలవాఁడు;

వసుధాధిరాజ = రాజులయొక్క; మకుటనికట = కిరీటప్రాంతములు; వికట = చమత్కరించు; మహానీలనికర = ఇంద్రనీలమణుల గుంపనెడి; సుకర మధుకర = సులభములగు తేనెటీఁగలచే; కరంబిత = వ్యాపింపఁబడిన; అంఘ్రి పద్మద్వయుండు = పాదము లను పద్మద్వయము కలవాఁడు.

71. చూ. ప్రథమాశ్వాసము. ప. 116.

73. శబ్దాలంకారములు, అర్థాలంకారములు నని అలంకారములు రెండు విధములు. అనుప్రాసము మొదలగునవి శబ్దాలంకారములు; ఉపమ మొదలగునవి అర్థాలంకారములు.

'ప్రకృష్టమగు ఆసము (ఊంచుట) ప్రాసము; మీఁది పద్ధతి ననుసరించి యుండు ప్రాసము అనుప్రాసము' అను వ్యుత్పత్తిసిబట్టి తొలుత చెప్పిన అక్షరముగాని, పదముగాని, వాక్యముగాని తిరిగి, తిరిగి వచ్చు శబ్దముల చమత్కృతి అనుప్రాసమయినది; కావున యమకము అనుప్రాసవిశేష మగును;

సాధారణముగ అర్థాలంకారములు చాలవఱికిను సామ్యమూలములు; ఔపమ్యము వెక్కలంకారములలో నున్నది; కాన అవి ఉపమాలంకారవిశేషములే కావచ్చును. ఈ యాశయమే ఈ పద్యమున సూచింపఁబడుచున్నది.

74. వ్యవధానము లేకుండ రెండు, రెండు అక్షరము (హల్లు)లకు ఆవృత్తి యుండిన చేకానుప్రాసము.

75. నరసరాజు దయయందు విష్ణువును, బలమున ఇంద్రుని, ప్రతాపమున గరుడుని, ఐశ్వర్యమున (భూతిని) శివుని, స్థైర్యమున పర్వతమును, భూమిని ధరించుటయందు ఆదివరాహమూర్తిని, తేజమున అగ్నిని, దేహ(రూపము)మున నలుని, దానమున సముద్రుని, బుద్ధియందు బృహస్పతిని జయించును.

76. ఒకేవర్ణమునకు పలుమాఱు ఆవృత్తి కలిగిన వృత్త్యనుప్రాసము; శబ్దార్థములు రెండిటికిని పునరుక్తియుండిన లాటానుప్రాసము; ఇందలి పునరుక్తులు అభిప్రాయములో మొదటిదానికంటె విలక్షణములై ఉండవలెను; అనఁగా పునరుక్తికి తగిన ప్రయోజన మావశ్యకమగుట.

77. సమద = మదముతోఁ గూడిన; విపక్ష=శత్రువులను; శిక్షణ = శిక్షించుటలో; విచక్షణ! = పరిశీలన కలవాఁడా! దక్షిణదోస్ = దక్షిణబాహువున; అనుక్షణ = ప్రతిక్షణమునను; భ్రమత్ = తిరుగుచున్న; అసి = ఖడ్గముచే; దుర్నిరీక్ష! = భయంకరుఁడైనవాఁడా! సమర = యుద్ధమున; క్షపిత = ఖండింపఁబడిన; క్షితిప = రాజులయొక్క; క్షత్ర = గాయములనుండి; క్షరత్ = స్రవించుచున్న; సమధికకోణిక్షతక్షర = ఎక్కువైన రక్తప్రవాహముచే; కృత = చేయఁబడిన; క్షణ = విందు (పండుగు) చే; రక్షిత = రక్షింపఁబడిన; పక్షి లోక! = పక్షులగుంపు కలవాఁడా!

ఇందు 'క్ష' అను వర్ణమున కావృత్తి;

*78. ఇందుఁ గన్నులు మొదలగు శబ్దములు పునరుక్తము లయినం దున నా రెండవ పదములు సఫలములగు కన్నులను తాత్పర్యమును దెలియఁ బఱచుచున్నది.

'కన్నులు, చన్నులు' అనునవి గ్రామ్యపదములని ఈ యాశ్వాసమున 10 వ పద్యమునఁ గలదు. ఆ పదములే ఈపద్యముననున్నవి.

79. స్వర, వ్యంజన యుగ్మముల పునరుక్తి యమకము; ఛేక, వృత్త్యను ప్రాసములలో అచ్చులకు పునరుక్తి యుండవలెనని నియమము లేదు; ఇందు హల్లులతోఁబాటు అచ్చులకును పునరుక్తి ఆవశ్యకము. యమక మనేకవిధములు. అందు పాదయమకము, పాదాంత పాదాది ముక్తపదగ్రస్తము, సింహావలోకన ముక్తపదగ్రస్తము నను మూఁడు భేదములుమాత్ర మిచట వివరింపఁబడును.

80. పద్యములోని రెండవ, నాల్గవ పాదములు రెండును ఒకే తీరున నుండిన పాదయమకము.

81. మనుమదనసమరమాధుర్యుఁడవై = మనువును అతిక్రమించిన యుద్ధనైపుణ్యము కలవాఁడవయి; మా రామను = మా చెలికత్తెను; మదనసమర మాధుర్యుఁడవై = మన్మథక్రీడయం దాసక్తి కలవాఁడవయి; మను=మనుము.

దూతిక నరసరాజుతో పలుకు మాట లివి.

82. 'ముక్తపదగ్రస్తము'న విడిచిన పదములే మఱల గ్రహింపఁబడు చుండును. ఒక పాదముచివఱి వర్ణములు, తరువాతిపాదము మొదటివిగా గ్రహింపఁబడుట పాదాంత పాదాది ముక్తపదగ్రస్తము. పయి రీతి ముక్తపద గ్రస్తపద్యముచివఱి సింహావలోకనపద్ధతి [పద్యముచివరివర్ణము లా పద్యము మొదట నుండుట] యుండిన అదియే సింహావలోకనముక్తపదగ్రస్తము. [సింహము తనదారిని పోవుచు, పోవుచు వెనుకకు చూచుననుట ప్రసిద్ధము.]

83. సుదతీ నూత్రన మదనా! = స్త్రీలకు నవమన్మథుఁ డగువాఁడా! మదనాగ తురంగపూర్ణమణిమయసదనా! = మదించిన ఏనుఁగులతోను, గుట్టి ములతోను నిండిన మణిమయగృహములు కలవాఁడా! సదనామయ గజర దనా! = మంచివారికి శుభములు కూర్చుటకు విఘ్నేశ్వరుఁడగువాఁడా? రద, నాగేంద్రనిభ కీర్తిరస! = దంతముతోను, అనంతునితోను సాటి యగు (తెల్ల నై) రసమువలె వ్యాపించు కీర్తి కలవాఁడా!


ఇందు మొదటిపాదముచివఱి అక్షరములు రెండవపాదముతొలుత గ్రహింపఁబడినవి; రెండవపాదముచివఱిఅక్షరములు మూఁడవపాదము తొలుత గ్రహింపఁబడినవి; మూఁడవపాదము చివరివర్ణములు నాల్గవపాదముతొలుత గ్రహింపఁబడినవి.

84. మనవేటికి? = ప్రార్థించుట ఏల? తన మాయెడఁబ్రేమ = తనకు మాయందుఁ గల ప్రేమ; నూతనమా? దయ దనరన్ = దయ మీఱి; తన రంతులు = తన చిక్కములు.

నాయిక తన దూతికను నరసరాజుదగ్గఱకు పంపుచున్నపుడు దానితో పల్కు పలుకు లివి. ఇచట పద్యము చివఱినున్న 'మనవే' అను నది సింహావలోకనపద్ధతిని పద్యముతొలుత కూర్పఁబడినది.

85. నడుమ కర్ణికను వ్రాసి దాని నంటి ఎనిమిది దిక్కులవైపును. ఎనిమిది రేకు లుండునట్లు పద్మమును వ్రాయవలెను. అందు ఉత్తరము, తూర్పు, దక్షిణము, పడమర అను వాలుగు దిక్కులవైపులను గల దళములలో ప్రస్థరా వృత్తము పాదముల మొదటి యేడక్షరములను, చివఱి యేడక్షరములను వ్రాయవలెను; ఆ యేడేసి యక్షరములే ప్రవేశ, నిర్గమన భేదములచే పదునాలు గగుచుండును. నాల్గు మూలలవైపు నుండు దళములలో ప్రస్థరా పాదములందలి నడుమనున్న ఏడక్షరములను వ్రాయవలెను. వ్రాత కర్ణికనుండి మొదలిడవలెను. ఇదియే పద్మబంధ మగును.

పద్మబంధము



86. రామా...సమ్రగా! = రామా = స్త్రీలను; అక=పొందు; శ్రీ= సంపదచే; సమ్రగా! = సమృద్ధుఁడైనవాఁడా! రణ...మారా! = రణ=యుద్ధ మున; కృత = చేయఁబడిన; భయము ద్రా=భయచిహ్నమగు; అస = ఉనికి యందు (జడత్వమున): సక్త = లగ్నమైన; ఆరమారా! = శత్రుసంబంధమగు సమూహము కలవాఁడా! రామాసక్తాస! = స్త్రీలోలురను నిరసించు వాఁడా! సద్రాష్ట్రీభరణ! మంచిరాజ్యములను పాలించువాఁడా! పటిమ+అత్రాసకుంతీకుమారా! = సామర్థ్యమునను, భయాభావమునను అర్జు నుఁడు అయినవాఁడా! రామా, కుంతీ, కు, స్త్రా!=స్త్రీలను (కన్యలను), గోధుమలను, భూమిని ,సదా దానముచేయుచుండువాఁడా! ప్రకటక్షరవిచిత్రా!=


ప్రసిద్ధములగు విచిత్రకార్యములుకలవాఁడా! పవిత్రా! సమారా! = హారియైన వాఁడా! రామాసత్రా!=స్త్రీలను, ఉత్తములను ఆకర్షించువాఁడా! విపత్రాశ్రయ!= విష్ణునాశ్రయించినవాఁడా! నరస! రుచి...మారా!—రుచిగ్రామ = కాంతి పుంజముచే; సశ్రీక...శోభతో కూడిన; మారా!=మన్మథుఁడైనవాఁడా!

87. పది చుట్లు, ఆరు రేకులు ఉండునట్లు చక్రమును గీయవలెను. పాదములందలి పదవ యక్షరము మధ్యవలయము (కుంచము) న వచ్చునట్లు శార్దూలనిక్రీడితవృత్తపాదములను ఆ రేకులలో నింపవలెను. పడమర దిక్కునను నుండి తూర్పు దిక్కునకు వ్యాపించి యుండు రెండు రేకులందును తొలిపాదమును, వాయవ్యదిశనుండి ఆగ్నేయదిశకు వ్యాపించియున్న రెండు రేకులందును రెండవపాదమును, ఈశాన్యదిశనుండి నైఋతిదిశకు వ్యాపించిన రెండు రేకులందును మూఁడవపాదమును పూరించవలెను. ఈ మూఁడు పాదములందు ౧౦ వ వర్ణము అభిన్నమై ఉండవలెను; వేఱు వర్ణము లుండరాదు. నైఋతిదిక్కునను నున్న రేకు మొదలుకొని రేకులకు నడుమనున్న భాగములందు నాల్గవపాదపు ౨, ౩, ౫, ౬, ౮, ౯, ౧౧, ౧౨, ౧౪, ౧౫, ౧౭, ౧౮ వ అక్షరములను అపసవ్యపద్ధతిని పూరించవలెను. మూఁడవ పాదపు చివరి యక్షరము, నాల్గవపాదపు మొదటిది, తుది అక్షరములు రెండును అభిన్నములు. ఇట్లు వ్రాసినచో చక్రమున పద్యము పూర్తిగ ఇమిడి యుండును. పద్యమున కవిపేరు, కృతిపతిపేరును ఇమిడియుండవలెను.

* 88. ఇందు నారసింహోక్తమనియు, మూర్తికవికృతమనియు రెండుద్ధారంబు లున్నయవి.

రక్షోనాకపమూర్తిభాసుర!=రక్షించుటయందుఇంద్రునివలె ప్రకాశించువాఁడా! గభీరా! = గంభీరుఁడైనవాఁడా! విక్రమోహాస్పదా! = విక్రమమునకు, ఊహకును ఊనికిపట్టగువాఁడా! దక్షా! = సమర్థుఁడగువాఁడా! రమ్యా,

చక్రబంధము



మతి, స్థిరాభ! = సుకుమారమగు బుద్ధిచే ఎల్లపుడు ప్రకాశించువాఁడా! రణ విద్యాకృత్యశంకిస్వనా! = యుద్ధవిద్యాక్రియలందు జంకులేని స్వరము కల వాఁడా! వక్షఃసింధుపకన్యకా! = వక్షమున (రాజ్య) లక్ష్మిని వహించినవాఁడా! తిగ్మధీతంత్రదా! = నిశితమగు బుద్ధిచే రాజ్యతంత్రముల భేదించువాఁడా! దాక్షిణ్యారత్న = దయయం దాసక్తుఁడగువాఁడా! నాదవైభవవినోదా! = నాదబ్రహ్మమున వినోదించువాఁడా! హేమ, నాగాశ్వదా! = బంగారమును, ఏనుఁగులను, గుఱ్ఱములను దానముచేయువాఁడా!

* 89. ఇందు నాలుగు పెద్దపాదములయందును ప్రతిపాదంబున మొదట నొక్కొక్క యక్షరంబును, గడపట మూఁడేసి యక్షరంబులును

విడిచి చదువ వృత్త మేర్పడుచున్నది. చిన్న పాదములు నాల్గిటను మొదటి పాదము మొదటియక్షరము మొదలుచేసి కడపటిపాదములో కడ యక్షరము లేనిమిదిటిని వదలి చదువఁ గంద మేర్పడుచున్నది.

ఇందలి వృత్తమును, కందమును వేర్వేరుగ చదివినను అర్థమునకు లోపము లేదు.

90. ప్రతిపదమునందును పవర్గీయాక్షరములు, తక్కిన యక్షరములు కలిసి యుండునట్లు కూర్చిన ఓష్ఠ్య, నిరోష్ఠ్యసంకర మగును. ప - ఫ - బ - భ - మ అనునవైదు వర్ణములును ఓష్ఠ్యములు.

జంభభంజనుఁడు = జంభాసురుని చంపిన ఇంద్రుఁడు. మహా, యూథప, శ్రీ, నూత్న, ప్రథమాన, భాగ్య, వర! = మదించిన గజసంపదచే వృద్ధిపొందు భాగ్యము కలవాఁడా! వైరివ్రాతభేదివ్రతా! = వైరుల గుంపును భేదించు వ్రతము కలవాఁడా!

91. నీహారశిఖరిశిఖరవ్యూహము = మంచుకొండయొక్క శిఖరముల గుంపు; మహోమహిమ! = లేజోమహిమకలవాఁడా! మహామోహావహ! = ఎక్కువ మూర్ఛను పొందిన; విమత్ర = శత్రువులయొక్క; వరారోహామణి = ఉత్తమ స్త్రీలయొక్క; హారి, నయన, రూఢవిహారా! = మనోహరములగు కన్నులయందు స్థిరమగు విహారము కలవాఁడా!

92. సగోత్రభృతిధీరా! = సగోత్రులను పోషించుటలో ధీరుఁడగు వాఁడా! కుశాత్రవవిలిక్షణ! = చెడ్డవారగు శత్రువులను బాగుగ శిక్షించు వాఁడా! గోత్రసమసింధుర! = పర్వతములవంటి ఏనుఁగులు కలవాఁడా! కళత్రితవసుంధర! = భార్యగాఁ జేయఁబడిన భూమి కలవాఁడా! పత్త్రిరథ బంధుర! = పక్షి వాహనముగాఁగల విష్ణునివలె చక్కనగువాఁడా! తనుత్రభుజ సారా! = భుజబలమే కవచముగ కలవాఁడా! (కవచ మక్కఱలేనివాఁడా!)

పంచమాశ్వాసము

* 3. ప్రతీయమానౌపమ్యము లనఁగా వ్యంగ్యమగు సాదృశ్యము గలవి. ఈ యలంకారములయందు సాదృశ్యము వ్యంగ్యము. ప్రతీయమాన వస్తుక మనఁగా వ్యంగ్యమగు వస్తువు కలది. రసములు శృంగారాదులు; భావములు నిర్వేదాదులు.

* బొత్తిగా వ్యంగ్యము లేనియెడలఁ గావ్యత్వము సిద్ధింపదు.

విశేషోక్తి ఉక్తనిమిత్తము, అనుక్తనిమిత్తము నని రెండు విధములు. అనుక్తనిమిత్త విశేషోక్తి ప్రతీయమానవస్తుకములగు నలంకారములందు కలదు; ఉక్తనిమిత్తవిశేషోక్తి అస్ఫుటప్రతీయమానౌపమ్య, రసభావములు గల అలం కారములందుఁ జేర్పఁబడినది. కావుననే అలంకారముల తరగతులను వివరించు సందర్భమున మూర్తికవి డెబ్బదియొక్క అలంకారములను(వయి భాగద్వయము ననుసరించి) పేర్కొనెను.

ఉపమాదులగు నలంకారములందు వ్యంగ్యమగు సామ్యము స్ఫుటముగ నుండదు. "ఆమెముఖము చంద్రునివలె ఆహ్లాదమును గొల్పుచున్నది." ఇచట సాధారణధర్మము వాచ్యముగ నుండుటచే ఆహ్లాదము కల్గించుట వ్యంగ్యమని చెప్ప వీలుపడదు. ఇచట గుండ్రదనము, చల్లదనము మొదలగునవి వ్యంగ్యములు కావచ్చును; కాని అవి స్ఫుటముగా లేవు. ఒకవేళ సాధారణధర్మము ఈ యలంకారములో వాచ్యము (శబ్దప్రతిపాదితము) కానిచో, ఇది లుప్తోపమ యగును. స్ఫుటప్రతీయమానౌపమ్యముకలది మాత్రముకాదు. ప్రతాపరుద్రీయ మున భావికము అస్ఫుటప్రతీయమానార్థముగల అలంకారములలోఁ జేర్పఁబడి ంది. మూర్తికవి దీనిని 'ప్రతీయమానరసభావంబులగు' నలంకారములలో చేర్చి కున్నాఁడు.

4. సామ్యము మూఁడు విధములు - భేదప్రధానము, అభేదప్రధా ము, భేదాభేదప్రధానము నని. భేదప్రధానసామ్యమున ఉపమానోపమేయ

ములకు భేదముండి, సామ్యము కన్పించును. అభేదప్రధానసామ్యమున ఉప మానోపమేయములు రెండును అభిన్నములట్లే భాసించును. భేదాభేదసామ్యమున ఉపమానోపమేయములకు కొంత భేదము, కొంత అభేదము తోఁచుచుండును.

నరసరాజుగారి 'విప్రరణంబును, రణమున్ నిరతస్వాస్థ్యంబుగఁ గ్రమ్మఱు దేహి యనంగనీక మనుచుం బరులన్' అను తుల్యయోగితాలంకారోదాహరణమున ప్రకృతములగు విప్రరణ, రణములకు సామ్య మున్నను, అవి వేఱువేఱుగనే కన్పించుచున్నవి. 'అదియు నిదియు' ననునప్పుడు రెండు పదార్థములును అభిన్నములు కాఁజాలవు; ఇటులనే ప్రతివస్తూపమాదులందును సామ్యము భేదప్రధానము.

'నరసరాజుకీర్తిచంద్రిక నలినజాండకరండంబు నిండి, వెల్లివిరిసె'ను రూపకోదాహృతియందు ప్రస్తుతమగు కీర్తికిని, అప్రస్తుతమగు చంద్రికకును భేదము లేనట్లు వర్ణన కలదు. సందేహాదులందును ఇట్లే సామ్య మభేదప్రధానము.

'నరసరాజుకీర్తి మూఁడు లోకములను నిండి ఆకాశగంగవలె నున్న' దను ఉపమాలంకారమున కీర్తియు, గంగయు వేర్వేఱుగఁ జెప్పఁబడుటచే భిన్నత కలదు; మూఁడు లోకములు నిండి యుండుట రెండిటికిని సాధారణధర్మ మగుటచే అభేదమును కలదు. ఇట్లే యుపమేయోపమ మొదలగు నలంకారములందును సామ్యము భేదాభేదప్రధానము.

కే. విషయి, విషయము (ప్రస్తుతాప్రస్తుతము) లకు అభేదమును పాటించుచు, వానిలో అప్రస్తుతమచే ప్రస్తుతమును కప్పియుంచుట (ఉపమేయమును చెప్పక ఉపమానమునుమాత్రము నిబంధించుట) అధ్యవసాయము. అట్టి అధ్యవసాయము కలవి అధ్యవసితమూలములు. 'పోచిరాజవంశ పారావారమున చంద్రుఁడు పుట్టె'ను అతిశయోక్త్యుదాహరణమున ఉపమేయమగు 'నరసరాజ' పదము లేదు. ఉపమానమునుబట్టియే దాని సూహింపవలెను. ఇట్లే ఉల్లేఖాదియందును కాననగును.

విభావన మొదలగునవి విరోధమూలములు. 'చంద్రుడు లేని వెన్నెలలు' అనుచో కారణమగు చంద్రుడు లేకున్నను కార్యమగు వెన్నెల యున్నట్లు వర్ణింపఁబడినది; ఇది విరుద్ధము.

సముచ్చయము మొదలగు నలంకారములు మీమాంసాశాస్త్రన్యాయ సంబద్ధములు; పరివృత్తి మొదలగునవి లోకన్యాయసిద్ధములు; అనుమానము మున్నగునవి తర్కన్యాయమూలములు.

6. కారణమాలాదులు శృంఖలాన్యాయమూలములు; (అనఁగా గొలుసు వలె పూర్వాపరపదములకు లంకె కలవి.) వ్యాజోక్తి మొదలుగాఁ గలవి అపహ్నవము (కప్పిపుచ్చుట) ప్రధానముగాఁ గలవి; సమాసోక్తి, పరికరములు విశేషణవైచిత్ర్యము మూలముగా కలవి; మిగిలిన శ్లేషాదులు మీఁది న్యాయముల అపేక్ష లేనివి.

7. ప్రసిద్ధమును, ఉపమేయముకంటె వేఱగునదియు, హృద్యమును నగు నుపమానము (అప్రకృతము) తో ఉపమేయము (ప్రకృతము) నకు ఒక్కసారి గుణ, క్రియల ననుసరించిన సామ్యము వాచ్యముగా కూర్చినచో ఉపమాలంకార మగును. ఉదా-'నరసరాజుకీర్తి మూఁడు లోకములను నిండి ఆకాశగంగవలె నున్నది.' ఇచట ఉపమానమగు ఆకాశగంగతో ఉపమేయమగు కీర్తికి సామ్యము 'మల్లోకములను నిండియుండుట' 'యను క్రియ ననుసరించి ఒక్కసారియే కూర్పఁబడినది. ఇచటి ఉపమానము కవి కల్పించినది కాదు; ప్రసిద్ధ మయినది; అది కీర్తికంటె భిన్నము; హృద్యమును.

'నరసరాజుకీర్తి త్రిలోక్యమునొక్క అట్టహాసముకాంతివలె దిగంతముల ప్రకాశించుచున్నది' అను నుత్ప్రేక్షోదాహరణమున ఉపమానము కవి కల్పించినది; లోకమున ఉన్నది కాదు. ఉపమానము అప్రసిద్ధముగ ఉండిన ఉత్ప్రేక్షాలంకారము; స్వతఃసిద్ధమైనచో ఉపమ. ఈ రెండిటికి భేద మిదియే.

'నరసరాజునకు సాటి నరసరాజే' అనునది అనన్వయమున కుదాహృతి. అం దుపమానము ఉపమేయము నొక్కటియే. ఉపమయం దుపమానము ఉపమేయముకంటె వేఱగునది కాపలెను.

'అతఁడు కుక్కవలె విశ్వాసి' అనునది హీనోపమ; అహృద్యము. కాన అలంకారము కాదు; దోషమగును.

'ఈ పట్టణము చంద్రమండలమువలె సకలకలమయి యున్నది' అనునది శ్లేషమున కుదాహృతి. ఇచటి సామ్యము గుణమునుగాని, క్రియనుగాని అనుసరించి వచ్చినది కాదు; శబ్దమునకే ఇచట సామ్యము కలదు. (సకలకలమనఁగా చంద్రమండలముపక్షమునఁ సమస్తకళలతో కూడినదనియు, నగరపక్షమున కలకలధ్వనితో కూడినదనియు నర్థము; ఇచటి సాదృశ్యము విభిన్నము.) ఉపమాలంకారమున అర్థసామ్య మావశ్యకము; శ్లేషాలంకారమున శబ్దసామ్య మపేక్షితము; సామ్యమున నీ రెండలంకారములకు భేద మిదియే.

'నరసింహమూర్తికి నరసరాజు సాటి, నరసరాజునకు నరసింహమూర్తి సాటి' అను ఉపమేయోపమాలంకారమున సామ్యము రెండు సారులు చూపఁబడినది. అది ఉపమలో ఒకసారియే ఉండవలెను. ఈ విషయముననే ఈ రెండలంకారములకును భేదము.

'ముఖచంద్రునిచే తాపము శమించును' అను రూపకోదాహరణమున సామ్యము వ్యంగ్యము. ముఖము, చంద్రుఁడు ఒక్కటి యగుట ఎప్పుడును సంభవించదు కావున 'చంద్రునివంటి ముఖము' అని (ముఖచంద్రుఁడనుచోట) సాదృశ్యము ఊహింపఁబడుచున్నది; కాన అది వ్యంగ్యము. ఇట్లే సందేహాదులందును సామ్యము వ్యంగ్యము; ఉపమాలంకారమున సామ్యము వాచ్యముగ నుండవలెను.

'చంద్రుఁ డామెముఖముతో సమానముగ ఉన్నాఁడు' అనునది మూలము ననుసరించి ప్రతీపాలంకారభేదమునకు నుదాహరణము. ఇచట ఉపమేయమగు ముఖముతో ఉపమానమగు చంద్రునికి సామ్యము కలదు; ఉపమయందట్లుకాక ఉపమానముతో ఉపమేయమునకు సామ్యము ఉండవలయును.

8. సంపూర్ణమగు నుపమాలంకారమున ఉపమానము, ఉపమేయము, ఈ రెండిటికిని సమానముగ నుండు ధర్మము, ఉపమావాచకములు పోలెనే,

వలెన్, మాడ్కిన్, కైవడిన్ మొదలగువానిలో నొకటియు (మొత్తమున నాలుగు) ఉండవలెను. ఇవన్నియు కలది పూర్ణోపమ; పయివానిలో నేది లేకున్నను ఉపమ లుప్తోపమ యగును.

* 9. ఎచట సదృశవాచక సమాదిశబ్దములతో నుపమ చెప్పఁబడు నచట నాథి: ఎచ్చోట సాదృశ్యవాచక వలె ప్రభృతిశబ్దములతో నుపమ చెప్పఁబడు నచట శ్రౌతి యని యెఱుంగుసది.

పూర్ణోపమ శ్రౌతి, ఆర్థి అని రెండు విధములు. పోలెన్, వలెన్ మొదలగు సాదృశ్యము జెప్పు ఉపమావాచకములు కలది శ్రౌతి; సన్నిభ, తుల్య, సమాన, సంకాశాది ధర్మపరములగు ఉపమావాచకము లున్నది ఆర్థి. శ్రౌతిలో సామ్యము స్పష్టముగ నుండును. (వినఁబడుచుండును.) కాన అది శ్రౌతి. ఆర్థిలో ఉపమావాచకము తొలుత ధర్మని తెలిపి, పిదప అర్థముబట్టి సాదృశ్యమును సిద్ధింపఁజేయును. అచటి సాదృశ్యము స్వతంత్రముగ శబ్దమువల్ల రాక అర్థము వల్ల సిద్ధించును. కావుననే అట్టి వాచకము కలది ఆర్థి యగుచున్నది.

10. వాక్యగము, సమాసగము, తద్ధితగము నని ఆర్థి మూఁడు విధములు. వాక్యగము సమాసగము నని శ్రౌతి రెండు విధములు.

11. సంస్కృతమున తద్ధితమగు 'వతి' ప్రత్యయము తెనుఁగున లేదు; కాన తద్ధితగతమగు శ్రౌతి తెలుఁగున లేదు. సంస్కృతమునఁ గల తద్ధిత ప్రత్యయమగు 'కల్పము' తెనుఁగున కలదు; కావున తద్ధితగత యగు ఆర్థ తెనుఁగున కలదు.

ఈ అలంకారభేదములు తెలుఁగున సంస్కృతము ననుసరించియే చెప్పఁబడుచున్నవి. కాన సందర్భము ననుసరించి తెలుఁగులోని భేదములను తెలిసికొనవలెను.

12. పయిరీతిని పూర్ణోపమ ఐదు విధములు; లుప్తోపమయందును ధర్మలోపము కల లుప్తోపమలు పయిరీతినే అయిదు విధములు.

13. 'ఈవియు, చల్లఁదనము, సౌందర్యము గిఱికొనఁగా కళాభావుకుఁడైన నరసింహక్ష్మావల్లభుఁడు పూర్ణచంద్రోపముఁడై అమరును' అను నిచట

పూర్ణచంద్రోపముఁడనఁగా పూర్ణచంద్రునితో సమానుఁడని అర్థము. ఇచటి 'ఉపముఁడను'నది ధర్మ్మవాచకము; సామ్యము అర్థసిద్ధము. ఆ సామ్యము 'పూర్ణ. చంద్రునితో ఉపమకలవాఁడను సమాసమునుండి సిద్ధించుటచే ఇది సమాసగము.

14. 'నృసింహుఁ డలరువిలుకానికి సాటి' యనునపుడు సాటి యనునది సమానుఁడు అను ధర్మ్మని తెలిపి, పిపప సామ్యము అర్థసిద్ధమగునట్లు చేయు చున్నది. అది వ్యస్తముద్వా నుండుటచే వాక్యగత మగును. (ధర్మ్ముతో కూడినది ధర్మ్మ.)

15. 'ఇయ్యఁగా నియ్యగా కాయలుకాచిన నృసింహుని కరము ఫలించుచు కల్పకల్పకమయి విలసిల్లు' నను ఉదాహరణమున కల్పకల్పకమనఁగా కల్పవృక్షసమానమని అర్థము. 'సమాన'మను నర్థమున కల్పప్రత్యయము విధింపఁబడినది; ఇది తెలుఁగునను కలదు. ఇచటి తద్ధితమగు 'కల్పము' తొలుత ధర్మ్మని తెల్పును; సామ్యము పిదప అర్థసిద్ధమగును.

ఈ యుదాహరణమున సామాన్యధర్మ్ము శబ్దరూపముగ (శ్లేషయందు వలె) నున్నది. 'విలసిల్లు' నపునది ఉండును సామాన్యార్థప్రతిపాదకము; ఉపమానోపమేయముల సాధారణధర్మ్మము తెల్పునది కాదు; కల్పవృక్షము కాచు కాయలు వేఱు; నంప్రతదానమున చేతియందు వెలయు కాయలు [మొరటుతనమున గడ్డకట్టిన మాంసమువలన ఏర్పడునవి) వేఱు. అట్లే రెండిటి ఫలములు విభిన్నములు. ఒకవేళ 'విలసిల్లు' ననుదానిని ఎట్లో సాధారణధర్మ్మమని యొప్పించినప్పుడు ఇది శ్లేషతోఁగూడిన ఉపమ యగును; శుద్ధోపమ కాదు.

16. 'నరసరాజుకీర్తి ముల్లోకములను నిండి ఆకాశగంగను బోలుచు, అవిరళగతిఁ బొల్చు' నను నీ యుదాహరణమున ముల్లోకములను నిండి యుండుట కీర్తి, గంగలకుఁ గల సాధారణధర్మ్ము. 'పోలుచు' ననునది వ్యక్త మగు ఉపమావాచకము; అది సామ్యమును స్వతంత్రముగఁ జెప్పుచున్నది.

'దివిజేంద్రకటినియో యన' అను పాఠము సరికాదు. ఆ పాఠమున నిది ఉత్ప్రేక్ష కుదాహరణ మగును; ఉపమకుఁ గాఁజాలదు.

17. నరసరాజు కరమున శంఖ చక్రములను, ఉరమున ఇందిరను ధరించి హరివలె నున్నాఁడని భావము. ఇచట 'వలెన్' అను ఉపమావాచకము హరిశబ్దముతోఁ గలిసి సమాసము పొందినది; అది ధర్మమును తెలుపునది. ఇచటి ఉభయసాధారణధర్మము శంఖ, చక్ర, లక్ష్మిధరణము; అది శబ్దరూపము. శంఖ చక్రములను ధరించువాఁడు నిష్ణువు; నరసరాజు ధరించునవి వాని రేఖలు మాత్రమే. లక్ష్మిని విష్ణువు ధరించును; రాజు సంపదను వహించును.

* 18. ఇందు అనుపాత్తధర్మ వాక్యగత శ్రౌతి, సమాసగత శ్రౌతి, వాక్యగత యార్థి, సమాసగత యార్థి, తద్ధితగత యార్థియును జెప్పంబడియె. ఆదిత్యుండునుబోలె ననుచో 'ఇవేన సహ నిత్యసమాసో విభక్త్యలోపశ్చ' యనుటంజేసి యివశబ్దముతోడి సమాసమట్లు సమాసమని యెఱుంగునది.

'నీదోఃఖడ్గ మహీంద్రుఁడో యనఁదగున్' అనునది వాక్యగత ధర్మలుప్త, శ్రౌతి కుదాహరణముగ నీయఁబడినది. ఇందలి అలంకారము ఉత్ప్రేక్ష యగును. ఉపమ కాదు. 'నీదివ్యతేజోభరం బాదిత్యుండునుబోలె' అనునది సమాసగత ధర్మలుప్తశ్రౌతి కుదాహృతి. 'భవదీయాలాపముల్ వల్లకీనాద బ్రహ్మము సాటి' 'అనుచో ధర్మలుప్త 'వాక్యగత యగు ఆర్థి; 'నీకరము మందా రోపమానంబు'• అనునది ధర్మలుప్త సమాసగతార్థి కుదాహృతి. 'నీప్రాదుర్భావము మాధవాభ్యుదయకల్పంబు' అనునది తద్ధితగత, ధర్మలుప్తయు నగు నార్థి కుదాహరణము.

* 19. ఇందు జలదాదుల కుపమానత్వము లేమింజేసి యనుపాత్తోపమాన యని యెఱుంగునది.

ఈగిమ్రాను = కల్పవృక్షము; చండాంశుసుతుఁడు = కర్ణుఁడు; కుండమార్పు = ఒకటిచ్చి మఱియొకదానిని పుచ్చుకొనుట; వాసవమణి = చింతామణి; శ్రాసము = మణిదోషవిశేషము.

20. 'అరుణపరిణతధామ!' అనుచో కైవడి అనియు, 'రామాభిరామ!' అనుచో 'పగిది' అనియు నుండవలసిన ఉపమావాచకము లిచట లేవు; అవి సమాసములందు లోపించినవి.

* 22. బేసితేజీల నెనయు మిన్నుల తేరిజోదు = సూర్యుఁడు; నేల జేజే = బ్రాహ్మణుఁడు; ఎఱుక = అభిజ్ఞానము; సుదసంజ = సాయంసంధ్య; కోడెరౌతు వృషభవాహనుఁడైన శివుఁడు; అతఁడిడ్డ సొమ్ము సర్పము; దాని మేఁత మలయమారుతము; నల్లదేవరయిల్లు = సముద్రుఁడు; సముద్రు మంటిన తెల్ల జోటి గంగ; అంటుట=కూడుట; బోటి=స్త్రీ.

నరసరాజున కీడగువాఁ డెచ్చటను లేనందున నిచట ఉపమానము లేదు; ఏవిషయమున ఈడు లేదో చెప్పనందున ధర్మము లేదు; కాన ఇది ధర్మోప మాన లుప్త కుదాహరణము,

* 25. సాధారణధర్మముఁ జెప్పుటయందు రెండు భేదములు గలవు; ఏవియన-సాధారణధర్మ ముపమానోపమేయముల కొకతూరిగాఁ జెప్పుట; రెం టినిఁ బ్రత్యేకముగాఁ జెప్పుటయు. ప్రత్యేకముగాఁ జెప్పుట వస్తుప్రతివస్తు భావము, బింబప్రతిబింబభావమని ద్వివిధము; ఒక ధర్మమును భిన్నశబ్దము లతోఁ జెప్పుట వస్తుప్రతివస్తుభావము; భిన్నధర్మములను భిన్నపదములతోఁ జెప్పుట బింబప్రతిబింబభావము.

ఉపమానధర్మము, ఉపమేయధర్మము వేర్వేఅయినను ఒకదాని కిం కొకటి సాటి యగుటవలన నభిన్నములుగ భాసించుట బింబప్రతిబింబభావము.

27. కల్పవృక్షముచేత నందనవనము భూషింపఁబడినట్లే నరసరాజుచేత సూర్యవంశ మలంకరింపఁబడినదని ఉదాహరణముభావము; ఇచట అలంకరింపఁ బడుట ఉభయసాధారణమగు ధర్మము; అది వేర్వేరుపదములచే చెప్పఁబడినది.

28. గొప్ప శౌర్యము కలిగి, గొప్ప కత్తిని ధరించిన నరసరాజుకరము పడగయందలి మణికాంతులు వెదచల్లుచు, పొడుగునాలుకను దీటుచుండు పామువలె నున్నదని ఉదాహరణమున కభిప్రాయము.

ఇం దుపమేయము నరసరాజుకరము; ఉపమానము పాము; గొప్ప శౌర్యము కలిగియుండుట, ఆయత్తకరవాలమును ధరించుట ఉపమేయధర్మ ములు; మణికిరణములను వెదచల్లుట, జిహ్వాలమగుట ఉపమానధర్మములు;

ఈ యుపమానోపమేయధర్మములు వేఱయినను మణికాంతుల వెదచల్లుచు, నాలుక దీటుచు నుండు పాముపెట్లుండునో, అట్లే శౌర్యయుక్తము, ఆయతకర వాలము నగు నరసరాజుకరము భయంకరముగ నుండునను పరస్పరసాదృశ్య మునుబట్టి ధర్మముల కభేదము కలదని తెలిసికొనవలయును.

* 29. ద్వితీయసదృశ వ్యవచ్ఛేదము దీనికి ఫలము; ఉపమానత్వ మన్వయింపమిచేత ననన్వయమని దీనికి సంజ్ఞ.

ఉపమేయముతో సమానమగు వస్తు వింకొకటి లేదని ఈ యలంకా రము చెప్పును.

31. ఒక్క యుపమేయమును, ఒక్క ఉపమానమును చెప్పి, దీని కదియు, దాని కిదియును సాటి యని వివరించిన ఉపమేయోపమ; ఇం దుపమే యముతో సామ్యము వర్ణింపఁబడుటచే ఇది ఉపమేయోపమ అయినది. ఉదా హారణమునం దుండు రెండింటికే (ఉపమానోపమేయములు రెండింటికే) పరస్ప రము సామ్యము కలదనియు, ఈ రెండింటితో సమానమగు వస్తువు (మూఁడ వది) వేఱొకటి లేదనియు నీ యలంకారము తెలియఁజేయును.

ఇంతవఱకుఁ జెప్పఁబడిన ఉపమా, నన్వ, యోపమేయోపమాలంకార ములయందు సాధర్మ్యము ప్రధానము; ఇట్లే తుల్యయోగితా, దీపక, నిదర్శన, వ్యతిరేక, దృష్టాంతములయందును సాధర్మ్యము ప్రధానమయినను అచట అది వ్యంగ్యముగ ఉండును; ఉపమాదులు మూఁడిటియందును సాధర్మ్యము వాచ్యము. ప్రతివస్తూపమయందు సాధర్మ్యము వాచ్యమయ్యును, అది దీర్ఘుక్త మగుటచేతనే అది ఈ ఉపమేయోపమకంటె విభిన్న మగుచున్నది.

33. ఏదేని వస్తువును చూచినచో దానికి సాటియగు మఱియొక వస్తువు తలఁపునకు వచ్చిన స్మరణాలంకారము.

* 34. అభిన్నమతిజ మనుచో నధ్యవసాయగర్భితమని యర్థము; రూపక మారోపగర్భితము; ఉల్లేఖ యధ్యవసాయగర్భితమని భేద మెఱుంగు నది.

ఆరోపవిషయమగు నుపమేయము తిరోహితమగు స్వరూపము కలదిగాక ఉండునపుడు, ఆరోప్యమాణమగు నుపమానము దానికి తనరూపమును (ఉపమేయ ముపమాన మగుటను) కూర్చినచో రూపకాలంకార మగును.

సందేహాలంకారమున విషయము (ఉపమేయము) సందేహముచే కప్పఁబడి యుండును; ఇట్లే భ్రాంతిమదలంకారమున భ్రాంతిచేతను, అపహ్నవాలంకారమున అపహ్నవముచేతను విషయము తిరోహితమగును. ఉత్ప్రేక్ష అధ్యవసాయ గర్భము; రూపకము ఆరోపగర్భముకాన రెండింటికిని భేదము స్పష్టము. పరిణామాలంకారమున ఆరోప్యమాణమగు నుపమానము ప్రకృతమున కుపయోగపడునట్లు ఆన్వయ ముండును. రూపకమందువలె ఉపమానము ఉపమేయమునకు తన రూపము నిచ్చునట్లు వర్ణనము ఉండదు. ఉపమ మొదలగు నలంకారములందు ఆరోపమే లేదు. కాన రూపకము మిగిలిన అలంకారములకంటె విలక్షణ మయినది.

32. ఈ రూపకము తొలుత మూఁడు విధములు-సావయవము, నిరవయము, పరంపరితమునని.

37 సావయవము సమస్తవస్తువిషయము, ఏక (తల) దేశవివర్తి అని రెండు విధములు; నిరవయవము కేవలము, మూలారూపము నని రెండు విధములు; పరంపరితము శ్లిష్టనిబంధనము, అశ్లిష్టనిబంధనము నని తొలుత రెండు విధములయి మఱల నొక్కొక్కటియు కేవల, మాలా రూపములను పొందఁగా నాలుగు విధము లయ్యెను. ఇట్లు రూపకము ఎనిమిది విధములు.

38. భావజధురసమరసవిభాసితక్షణితిన్ = మన్మథుని విడ్డగు చెఱకులకంటెను మధురతరమగు పద్ధతిని.

39. అవయవికిని, దాని అవయవము లన్నింటికిని రూపణము (తాద్రూప్యప్రతిపాదనము) ఉండిన సమస్తవిషయ మగును. ఇందు ఆరోప విషయములవలె నారోప్యమాణములును శబ్దముచే చెప్పఁబడి యుండును. సమస్తములగు వస్తువులకును ఇందు రూపణ ముండుటచేతనే దీని కీ పేరు కలిగినది;

అవయవములకుమాత్రము రూపణ ముండి, అవయవిరూపణ మర్థసిద్ధమైనచో ఏకదేశవివర్తి అగును. ఇం దవయములగు ఆరోప్యమాణములు శబ్దోపాత్తము లగును. అవయవిరూపమగు ఆరోప్యమాణము అర్థసిద్ధమగును. ఏకదేశమున (కొంత భాగమున) రూపణముండి, మఱికొంతభాగమున అది లేకుండుటచేత ఈ భేదమున కీ పేరు కలిగినది.

40. నరసరాజుకీర్తి పాలసముద్రమని యిందు వర్ణితము;దాని కావశ్యములగు నవయములు, వాని రూపణము ఇందు కలదు; కాన ఇది సమస్తవస్తు విషయమగు సావయవ రూపకము.

* 41. ఇందు నొఱి మొదలగు నవయవముల రూపణములచే నవయవి యగు ఖడ్గమునందు సర్వత్వరూపణము గమ్యము.

42. అవయవి కొక్కదానికే రూపణ ముండిన నిరవయవము; నిరవయవ మనఁగా అవయవములకు రూపణము లేనిది. [కేవలము అవయవమునకు రూపణ మున్నను ఈరూపకమగునని ప్ర. రు.]

నిరవయవము కేవలము, మాలిక అని రెండు విధములు; అవయవికి ఒక్కసారియే రూపణ ముండిన కేవలము; చాలసా ర్లుండిన మాలిక యగును.

43. నరసరాజు కీర్తి యను వెన్నెల బ్రహ్మాండములు నిండి వెల్లివిరిసె నను నిచట అవయవి యగు కీర్తికి చంద్రికారూప రూపణము. ఇం దొక్క రూపణమే ఉండుటచే ఇది కేవల నిరవయవ రూపకము.

44. నరసరాజుకీర్తి కైలాసపర్వతపు గుహలందు ప్రవాహములై, సరస్వతీస్తనములందై హారములై, కల్పవృక్షమునందు పుష్పములయి కొనియాడఁ దగి యున్న దని భావము. ఇచట అవయవి కీర్తి ఝరులుగను, సరులుగను, విరులుగను వర్ణింపఁబడుటచే—(పెక్కు రూపణము లుండుటచే) నిచటి రూపకము మాలికారూపముగ నున్న నిరవయవము.

45. ఒక రూపకమున కింకొక రూపకము హేతువైనచో పరంపరిత రూపకము. అది శిష్టనిబంధనము, అశిష్టనిబంధనము నని తొలుత రెండు విధ

ములు. రూపణము శ్లేషమూలమైన శిష్టము; అట్లు కానిది అశిష్టము. పసు రెండు భేదములును మఱల కేవల, మాలా భేదములచే రెండేసి విధములు; మొత్తముపయి పరంపరితము నాల్గు విధములు.

* 46. రాజహంసలు = రాజశ్రేష్ఠ లనెడు రాజహంసము లని శిష్ట రూపకము.

నరసరాజుగారి కత్తి యను మేఘము రాజహంసలను పరుగెత్తించు చున్నదని ఉదాహరణము. ఇచట కత్తి మేఘము కావలెనన్న పరరాజులు హంసలుగ మాఱవలెను. శ్లేషమువలన హంసలకు, రాజులకును రూపకము సిద్ధించును. మేఘములను చూచి హంసలు పాఱిపోయినట్లు నరసరాజుగారి కత్తిని చూచి శత్రువులు పాఱిపోయిరని భావము.

* 47. ఇందుఁ గువలయ, దానాంబు, పద్మోత్సవ శబ్దములయందు శిష్టరూపకములు.

'నరసింహుఁడు కువలయ వికసన హిమకరుఁడు; దానాంబుదిగ్గజాగ్రణి; పద్మోత్సవసౌభాగ్యదివాకరుఁడు.' అని నరసరాజు మువ్విధముల రూపింపఁ బడినాఁడు. నరసరాజు హిమకరుఁడు (చంద్రుఁడు) కావలెనన్న కువలయము (భూమి) కువలయము (నల్లకలువ) కావలెను; రాజు దిగ్గజము కావలె ననిన అత్రఁడు దానముచేయునపుడు విడుచునీరు మదజలము కావలయును; నరసరాజు సూర్యుఁడగుచో అతని రాజ్యశ్రీ సౌభాగ్యము పద్మముల కుత్సవసౌభాగ్యము. కావలయును. ఇ ట్లొక రూపకమున కింకొక రూపక మావశ్యక మగుటచేతను, కారణము లయిన ఆ రూపకములు శ్లేషతోఁ గూడిన వగుటను నిట శిష్ట, మాలా పరంపరితరూపకము.

48. నరసరాజుచేతిలోని కత్తి దవజ్వలనమున ఉజ్జ్వలమగు మంట అను రూపకము కుదురవలెనని శత్రుసేన అడవులగుంపు కావలెను.

49. నరసరాజుగారి ఆకారము వనితల నేత్రము లను చకోరములకు పెన్నెల; యశస్సును తీగకు వసంతర్తువు; కని విని యెఱుఁగని చరిత్రమను

అమృతమునకు సముద్రము; భుజదర్పమను సూర్యునికి తూర్పుకొండ; గుణములకు రత్నములకు రోహణపర్వతము. పయి రూపకములలో నరసరాజునాకార మాయా విధముల రూపించుటకు తొలి రూపణములు హేతువులు.

50. ఆరోప్యమాణమగు (ఉపమానమగు) విషయి ఆరోపవిషయాత్మ ముగ (ఉపమేయరూపముగ) నుండి ప్రస్తుతకార్యమున నుపయోగించుచో పరిణామము.

* 51. ఇందు ఖడ్గము ఆరోప్యమాణమగు నిశ్రేణిరూపమై ఆరోహణ సాధన మగుచున్నది.

52. విషయి, విషయములు (ఉపమానోపమేయములు) రెండును సందేహవిషయము లయిన సందేహాలంకారము. ఇది శుద్ధము, నిశ్చయగర్భము, నిశ్చయాంతము నని మూడు విధములు; నడుమఁ గాని, చివఱఁ గాని ఎట్టి నిశ్చయము లేనిది శుద్ధము; నడుమఁ గొంత నిశ్చయముండి చివఱకు సందేహమే నిలిచియుండిన నిశ్చయగర్భము; నడుమ సందేహములు కలిగియు చివఱకు నిశ్చయము కలిగిన నిశ్చయాంతము.

53. రస్యా, భరణప్రవణాత్ముఁడు = భూలోకమును మోయుటయందు సమర్థుఁడు. నరసరాజును చూచిన యార్య లాత్రఁడు నరసరాజో, లేక ఇంద్రాదులలోఁ నెవ్వఁడో నిశ్చయింపలేకపోవుచున్నారు.

* 54. నరసింహునియందు రుద్రాదిసందేహము కలిగి గంగాదులు లేమింజేసి రుద్రాదిభేదనిశ్చయము కలిగినను నరసింహుఁడను నిశ్చయము లేనందున నిశ్చయగర్భసందేహము.

55. ఇందు శత్రురాజుల వనితలు వల్లికలు, మణిసాలభంజకలు, విద్యుల్లేఖలు, మదనమంత్రాధిదేవతలు కారనుటకు వరుసగ యానము, ఆలాపము, భూమియందుండుట, దేహముతో నుండుట అను కారణములు చూపఁబడి చివఱకు వారు స్త్రీలే యగుట నిశ్చితము; ఇది నిశ్చయాంత సందేహము.

56. కవిసమ్మతమగు సాదృశ్యమున విషయము దాఁగియుండి, విష యియే (ఉపమానమే) గోచరించినచో భ్రాంతిమదలంకారము.

57. జేసితాపసులు = సప్తమహర్షులు; నరసరాజుకీర్తి భూనభోఽంత రాళములు వ్యాపింపఁగా సప్తర్షు లదియే గంగ యని భ్రాంతిపడినట్లు ఇందు వర్ణితము.

58. విషయమును కప్పివైచి, దాని సామ్యమునుఁబట్టి అం దుప మానత్వమును (విషయిత్వ) ఆరోపించిన అపహ్నవమగును; తొలుత ఆరోపణ చేసి పిదప కప్పిపుచ్చుట, తొలుత అపహ్నవముచేసి తరువాత ఆరోపించుట, ఛలాదిశబ్దములచే నసత్యత్వమును ప్రతిపాదించుట అని అపహ్నవము మూఁడు విధములు.

* 59. ఇందు శౌర్యసుషమాంకూరమునందు మొదటఁ జక్రప్రభుత్వ మారోపించి, యావల శౌర్యసుషమాంకూరత్వాపహ్నవము చేసినందునఁ బ్రాగా రోపము; అన్యం బూహ్యంబు; ఆకృతిశబ్దముచేత నిత్తఁడు నరసేంద్రుఁడు గాఁడని యసత్యత్వమును ప్రతిపాదితమయ్యెఁ గాన ఛలాది యయ్యె.

60. ప్రయోజనవశమున పెక్కుమంది గ్రహీతలు ఒకవస్తువును పెక్కు విధములుగ నిర్ధారణచేయుట ఉల్లేఖన మగును.

* 61. బాణుఁడు = బాణకవి; మురడీపాణిఁడు = శివుఁడు.

62. ఉపమానధర్మము లుపమేయమునందుఁ గ్రియాన్వయముడు ఆధర్మముల ననుసరించి, ఉపమేయము నుపమానముగ నూహించుట యుత్ప్రేక్ష యగును.

63. ఉత్ప్రేక్ష రెండు విధములు. వాచ్య, ప్రతీయమాన; 'నిశ్చయము, ఊహించును, అనునట్లు' మొదలగు నుత్ప్రేక్షావాచకములగు శబ్దములు ఉండు నది వాచ్య; అని లేనిది ప్రతీయమాన (గమ్య) యగును.

64. వాచ్యోత్ప్రేక్ష తొలుత జాతి, గుణ, క్రియా, ద్రవ్య భేద ములచే నాల్గు విధములు; ఆ నాల్గును భావము, అభావము నను భేదములచే

రెండేసి విధములు; ఆ యెనిమిదియు హేతు, ఫల, వస్తు భేదములచే మూఁడేసి విధములు కాఁగా 24 భేదము లగును; పయి రీతి ఎనిమిదేసి విధము లయిన హేతు, ఫలాత్పేక్షలు రెండును గుణనిమిత్త, క్రియానిమిత్త భేదములచే ప్రత్యేకముగ పదాఱేసి విధము లగును.


స్వరూపా (వస్తూ)త్పేక్ష లెనిమిదియును వాచ్యనిమిత్త, గమ్యనిమిత్త భేదములచే రెండువిధము లగును; నిమిత్తము వాచ్యమగునపుడు గుణ, క్రియా నిమిత్తభేదములచే పదాఱు విధము లగును; నిమిత్తము గమ్యమైనపుడు ఎనిమిది విధములే యగును; ఇటులు వాచ్యోత్పేక్ష 56 విధములు.

* 65. లేకరుచిరమనుచో లేక, అరుచిరమని భేదము. హేతూత్పేక్షయందు ఫలము నిమిత్తము; ఫలోత్పేక్షయందు హేతువు నిమిత్తము. ఆ రెంటియందును ఫల, హేతువు లుపాత్తములు గానియెడల నవి సాధువులు గావు గనుక ఫల, హేతురూప నిమిత్తోపాదాన మావశ్యకమని భావము.

66. గమ్యోత్పేక్షయందు హేతు, ఫల, స్వరూపోత్పేక్షలు మూఁడిని గుణ, క్రియా నిమిత్తములు వాచ్యములుగనే ఉండవలెను. వీలయన - యందు ఉత్పేక్షావాచకములగు శబ్దములు తొలుతనే లేవు; దానికిఁ దోడు నిమిత్తముకూడ లేనిచో అచట ఉత్పేక్షయే నిరవకాశము గావలసి వచ్చును.

67. గమ్యోత్పేక్షయు వాచ్యోత్పేక్షవలెనే మొదట జాతి, గుణ, క్రియా, ద్రవ్య భేదములచే నాల్గు విధములు; అవి భావాభావ భేదములచే నెనిమిది విధములు; ఆ యెనిమిదియు, హేతు, ఫల, స్వరూపభేదములచే మూఁడేసి భేదములు కాఁగా మొత్త మిరువదినాలుగు విధములు; అవి గుణ, క్రియానిమిత్తభేదములచే 48 విధములు.


68. వస్తువుయొక్క భావము (ఉండుట)ను ఊహించిన భావోత్పేక్ష యగును; వస్తువుయొక్క అభావము (లేకుండుట)ను ఊహించిన అభావోత్పేక్ష యగును.



హే. హేతువు
ఫ. ఫలము
స్వ. స్వరూపము

గు. గుణనిమిత్తము
క్రి. క్రియానిమిత్తము

వా. వాచ్యనిమిత్తము
గ. గమ్యనిమిత్తము



హే. హేతువు.
ఫ. ఫలము.
స్వ. స్వరూపము.
గు. గుణనిమిత్తము.
క్రి. క్రియానిమిత్తము.

* 69. ఇందు రుచిశబ్దము జాతిపరము; ఉత్ప్రేక్షకు నిమిత్తమగు నుత్సవరూపగుణ ముపాత్తమయ్యె.

నరసరాజుబాహుపీఠమున నెలకొన్న భూదేవి తనకు తగిన భర్త లభించుటచే చేయు నుత్సవపు కుంకుమకాంతివైభవమో యనునట్లుగ, అతని శౌర్యశోభ ప్రకాశించుచున్నదని భావము. ఇందు శౌర్యశోభ యను వస్తువు కాంతివైభవ మను వస్తువుగా నూహింపఁబడినది; ఇచటిధర్మము ఎఱుపు;

* 70. ఇందు వేణీశబ్దము జాతిపరము. నిమిత్తము వ్రతరూపక్రియ. అన్యంబు లిట్లూహ్యంబులు.

నరసరాజుచేతిలోని కత్తి విజయలక్ష్మి యుద్ధమను వ్రతమును పూని, జడను ధరించెనో యనున ట్లున్నదని భావము. మోది యుదాహరణమువలె నిదియును స్వరూపోత్ప్రేక్ష కుదాహృతి; ధర్మములు పొడుగుగ నుండుట, నైల్యమును.

71. నరసరాజుకాలిగోరుల కాంతులు అణఁగి, మణఁగియున్న శత్రురాజుల విభవమును రక్షించు అమృతవీచికలో అనున ట్లున్నవని భావము.

ఇందు 'సుధావీచిక'లను పదము జాతివాచకము; నిమిత్త మిందు లేదు.

* 72. అసముద్రమను పదము జాత్యభావవాచకము.

నరసరాజునేనలచే ఎగురఁగొట్టఁబడిన దుమ్ము భూమిమోది సముద్రములన్నింటిని గప్పివైచి - (భూమిపయి సముద్రములు లేకుండునట్లుచేసి) శత్రురాజస్త్రీలకన్నీళ్ళచే వందలకొలఁదిని సముద్రములను నిర్మించెనని భావము.

73. నరసరాజుగారి సత్కీర్తిచేత, మూఁడులోకముల మందస్మితము చేతనో యనునట్లుగ చంద్రుని నల్లనిమచ్చ అణఁగిపోయినది. (అది తెల్లనివైనది) అని భావము; మందస్మితము జాతి; చెందొవచెలియంకము అణంగుటలో అది హేతువుగ చెప్పఁబడినది. హేతువు కానిది హేతువైనచో హేత్వుత్ప్రేక్ష.

74. రాత్రులందు సూర్యుఁడు లేకుండుటచే చీకట్లు వ్యాపించు నని తలఁచినట్లుగా బ్రహ్మ, తేజముచే సూర్యుఁడనఁదగు నరసరాజును సృజించెను.

ఇందు రవి లేకుండుట జాత్యభావము; నరసరాజును సృజించుటలో అది హేతువుగ వర్ణింపఁబడినది.

75. సంతోషముతో నాట్యమాడు జయలక్ష్మికి రంగస్థలము కాఁదలఁచియే కాఁబోలు నరసరాజువక్షము మిక్కిలి విశాలముగ నున్నది.

ఇచట రంగస్థలము జాతివాచకము; నరసరాజు వక్షము విశాల మగుట కది ఫలముగా చెప్పఁబడినది; ఫలముకానిదానిని ఫలముగా వర్ణించిన ఫలోత్ప్రేక్ష యగును.

76. వీరులు మగువలను చంపరని తెలిసికొని, నరసరాజుశత్రువులు మగతనమును వీడుటకో యనునట్లుగా భీరువు లయినారని భావము.

ఇందు మగతనమును విడుచుట జాత్యభావము; శత్రువులు భీరువులగుటలో అది ఫలము.

77. 'నరసరాజుగారి జయభేరిధ్వని అడవులలోని కొండగుహలందు ప్రతిధ్వనింపఁగా, ఆప్రతిధ్వని తమలో దాఁగియుండు శత్రువులకు నరసరాజును శరణము వేడఁగొండలు బుద్ధులు చెప్పుచున్నవా? అనునట్లు ఉన్నవి' అని భావము.

ఇచట బుద్ధులు చెప్పుట క్రియ.

78. అడవులకు పోయిన నరసరాజుశత్రుస్త్రీలు తమ కష్టములను చెంచుస్త్రీలకు చెప్పుచుండఁగా చెప్పవద్దనుచున్నవో అన్నట్లుగా చేతులవంటి చెట్ల చిగుళ్ళు గాలికి కదులుచున్నవి.

ఇందు చెప్పవద్దనుట క్రియాభావము. చిగుళ్ళు, ఆకులు కదలుట చెప్పరాదనుటగా ఉత్ప్రేక్షింపఁబడినది.

76. నరసరాజుగారి భూభరణశక్తిచేత అవమానము పొందినవో యనునట్లుగా ఆదికూర్మము మొగము ముడిచెను; అనంతుఁడు తలను సగము వంచెను;

కొండ (మందరము) కదలక అట్లే నిలిచిపోయెను; ఆదివరాహము మోరతో త్రోసికొనుచు సముద్రమునఁ బ్రవేశించెను.

ఇందు 'అభిభవంబుచేవలెన్' అనునది క్రియ; ఆదికూర్మము మొదలగు నవి మొగము ముడుచుట మొదలగు పనులు చేయుట కీ క్రియ హేతువుగ చెప్పఁబడినది.

[ఆదికూర్మాదుల•కా యా క్రియలు స్వాభావికములు.]

80. బ్రహ్మ ఒక త్రాసులో నొకవైపు సరసరాజుకీర్తిని, వేఱొకవైపు చంద్రుని ఉంచి తూఁచఁగా చంద్రుఁడు తేలికయైపోయెను; ఆ చంద్రుఁడు కీర్తితో ఎట్లైనను సామ్యము పొందలేమిచేతనో అనునట్లు లాంఛనపుటంక మును (బరువు సంపాదింపఁదలఁచి) ధరించెను; దానినే జనులు మృగమని వ్యవహరించుచున్నారు.

ఇందు 'సామ్యనిరూఢి వహింపలేమి' క్రియాభావము; చంద్రునికి అంకము కలుగుటలో అది హేతువుగ వర్ణితము.

82. నరసరాజుగారి జయభేరీధ్వని సురగణికలకు తగిన నాయకులతోడి సంగమము జరుగుటను తెల్పుటకు ఏఁగుచున్నదో యనునట్లు ఆకాశమున వ్యాపించెను.

ఇచట 'తెల్పఁగ నేఁగు' నునది క్రియ; ఆకాశమున వ్యాపించుటలో అది ఫలముగ వర్ణితము.

82. మలయపర్వతముపయి మిక్కిలి చల్లనగు చోట నివసించు నాగ కన్యకలు విషాగ్నిని సహింపలేకో యనునట్లుగ నరసరాజుయశోమకరందనిష్యంద మును పానము చేయుచుందురు.

ఇందు 'సహింపలేమి' క్రియాభావము; నరసరాజుగారి కీర్తిని స్తోలు టకు అది ఫలముగ చెప్పఁబడినది.

83. భాగ్యసూచకమగు నరసరాజు బృక్కాంతి శరణాగతరక్షణమున కయి సాకారమగు దయారసమో యనునట్లు ప్రకాశించును.

ఇందు దయారసము గుణము.

84. నరసరాజుకీర్తులు బల, శశి, హార, సరస్వతులకు ఒక మితి లేదో అనునట్లుగ క్రమముగ మొలబంటియు, ఓమ్ములబంటియు, మెడబంటియు, తలమునుకలు అయినవని భావము. [బలరాముఁడు నీలాంబరమును ధరించును; చంద్రునికి నడుమ మచ్చ కలదు; శివునికి మెడలో కప్పు కలదు; సరస్వతి తెల్లని దేహము కలది.]

ఇచట 'మితిలేమి' గుణాభావము.

85. క్షమతో సమానమగు తెల్లని కాంతిని కలిగియున్నాఁడని బ్రహ్మపైఁ గోపించినచో కాఁబోలు, నరసరాజుకీర్తులు అతని వాహనమగు హంస యొక్కయు, ఆసనమగు తెల్లదామరయొక్కయు కాంతి నోడించి, బ్రహ్మ రూపు పొంది శివునివలె తెల్లనగు మనుష్యులను సృజించెను.

ఇందు 'కినియుట' గుణము; ప్రతిసృష్టిలో అది హేతువు.

86. నరసరాజుకీర్తి అవినయముచేతనో యనునట్లు హరి (వామన) గరిమను నడచి, సర్పగ (తిన్ననిదారి) లంఘనము చేసి తిరుగును. ఇచట అవినయము గుణాభావము; హరిగరిమఁ దెగడుట మున్నగువానిలో అది హేతువు.

87. నరసరాజుకీర్తులతో సామ్యమును పొందఁగోరి, తన మచ్చను తెలుపుచేయ నెంచియే కాఁబోలు చంద్రుఁడు చివటిసముద్రమున (స్నానమాడును) గ్రుంకును! కందు తెలుపగుట గుణము; అది గ్రుంకుటకు ఫలము.

88. యుద్ధములో నరసరాజుకర్తి దాన (ఛేదన) కార్యరతమయి కూడ, జీవనము నీయకున్నదను లోభగుణము లేకుండుటకో యనునట్లు శత్రువులకు జీవనమును (నీటిని), తృణవృత్తిని (దర్భతోనుట) ఇచ్చుచున్నది! గడ్డికఱచితిమనినవారికి నరసరాజు ప్రాణదానముచేసెనని భావము. [చచ్చినపిదప వారి బంధువులు ఆ శత్రువులకు నివాపాంజలుల నిత్తురని భావము.]

ఇచట 'లోభగుణము లేమి' గుణాభావము; జీవనాదుల నిచ్చటలో అది ఫలము.

89. విష్ణువు తనకు నరసింహావతారమున పౌరుషము చాలకుండుట, ఆయుధప్రాప్తి లేకుండుట, ప్రదోషమున (పెద్ద దోషమున) జననము కలుగుట, పుట్టినచోటికి (స్తంభమునకు) చేటు కలిగించుట, చిన్నవానికి (ప్రహ్లాదునికి) తన బలిమి ఎన్నిక గాకుండుట, శత్రువును చూచి నోరు తెఱచుకొనుట, నోరి బొబ్బాటము, బుసకొట్టుట మొదలగు తక్కువగుణములు కలుగుటచే వానిని పోగొట్టుటకయి, మఱియొక అవతార మెత్తిన నరసింహుడో యనునట్లు నరసరాజు ప్రకాశించుచున్నాడు.

ఇందు 'నరసింహుడ' డనునది ద్రవ్య (ప్రత్యేకవ్యక్తి) వాచకము.

90. నరసరాజుచే యుద్ధమున సంహరింపబడిన తురుష్కవీరులు స్వర్గమునకు పోయి దానిని చిందరవందర చేయగా స్వర్గము ఇంద్రుడు లేనిదో అనునట్లుగ ఉన్నది. 'వాసవుడు లేకుండుట' ఇచటి ద్రవ్యాభావము.

91. నరసరాజుహస్తమందలి కత్తిచేత రాహువుచేతనో యనునట్లు శత్రువుల తేజస్సను సూర్యబింబము మ్రింగివేయుబడెను.

ఇచట ద్రవ్యమగు రాహువు అతితేజోభానుబింబాపహరణమున హేతువయినది.

92. నరసరాజుకీర్తియొక్క తెల్లనికాంతులు భూమ్యాకాశమధ్యమున వ్యాపింపగా అందులో కలిసిపోయిన పాలసముద్రము లేకపోవుటచేతనో అనునట్లుగ విష్ణువు నరసరాజుహృదయము నాశ్రయించెను.

ఇచటి ద్రవ్యాభావమగు సుధాబ్ధిలేకుండుట విష్ణువు నరసరాజుహృదయము నాశ్రయించుటలో హేతువయ్యెను.

93. నరసరాజు రాజేంద్రుడగుటచే అతనికిఁ దగిన ట్లుక్తనికీర్తి ఐరావతము (ఇంద్రగజము) కాఁదలఁచియే కాఁబోలు చుక్కలను (తొండము తోఁజల్లఁబడిన) నీటి తుంపురులను, తెలిమబ్బులను నీటిజల్లులను ధరించుచున్నది.

ఇందు అభ్రగజరాజు ద్రవ్యము; నీటి తుంపురులను, మబ్బులను ధరించుటలో అది ఫలము.

94. లెక్కలేని ఏనుగులు, గుఱ్ఱములు కల నరసరాజు సైన్యము ఏడెనిమిది సైంధవేభములు (సూర్యునితేరియొక్క ఏడు గుఱ్ఱములు, ఎనిమిది దిగ్గజములు) గల ఆకాశమును తనతో సాటికాదలచినదానిని లేకుండగ చేయుటకో యనునట్లు దుమ్ముచే దానిని కప్పివేసెను.

ఇందు ద్రవ్యాభావమగు 'నభంబు లేకుండుట' దుమ్ము నెగజిమ్ముటలో ఫలము.

95. గమ్యోత్ప్రేక్షకు ప్రతాపరుద్రీయమునందును ఉదాహరణములు లేవు.

96. విషయ (ఉపమేయ) మునుఁజెప్పక విషయి (ఉపమానము)నే కూర్చి, ఆ రెంటికి ఆభేదమును చెప్పిన అతిశయోక్తి: అది అయిదు విధములు.

97. ఁ. సంబంధమున్నను లేనట్లు వర్ణించుట; ంబ. సంబంధము లేకున్నను ఉన్నట్లు వర్ణించుట; 3. భేదమున్నను అభేదమును చెప్పుట; ర. అభేదమున్నను భేదమును కల్పించుట; ఱ. కార్యకారణభావమును తారుమారు చేయుటయు పసు ఐదు విధములు.

98. నరసరాజుగారి త్యాగమహిమను విని విని, కల్పతరువు తన చాన స్ఫురణను విడిచెను; ఒకవేళ దానికి కలుగుచో, కపోలముల దురదను తీర్చుకొనుటకు ఐరావతము తన్ను రాచుటచే ఆ ఏనుగు దానమును (మదజలము) కలిగియుండవచ్చును.

కల్పతరువునకు త్యాగ సంబంధమున్నను లేనట్లు ఇచట వర్ణితము.

99. కురంగమునకు గానినిష్యందము లాన్ను వేడ్క లేకున్నను ఉన్నట్లు వర్ణింపఁబడుట నిది అసంబంధసబంధాతిశయోక్తి.

100. కర్ణభూషణము = చెవికి అలంకారము; చందనపుఁజీగురు కర్ణభూషణమగుట ప్రసిద్ధము. కర్ణవైరి = దానముచేయుటలో పేరుపొందిన

కర్ణునికి శత్రువు; కర్ణునితో సమానమగునదని భావము. ఇచట కర్ణద్వయము నకు భేద మున్నను అది విడువఁబడి అభేదము (శ్లేషమూలమున) కూర్పఁబడినది.

101. నరసరాజుకీర్తి బ్రహ్మసృష్టికంటె విభిన్నము కాకున్నను వేఱి యిన ట్లిందు వర్ణింపఁబడి యున్నది.

* 102. కార్యకారణవిపర్యయమనఁగా గాలపౌర్వాపర్యము. కార్యోత్పత్తిపూర్వక్షణమునందుఁ గారణ ముండవలయు. పొగ మొదలగు కార్యములకు నిప్పు మొదలగునవి కారణములు. అవి పూర్వక్షణమున లేకయె కార్యోత్పత్తి వర్ణ్యక్రమమయ్యెఁ.

103. భేదాభేదరూపముగాని, కార్యకారణపౌర్వాపర్యవిపర్యయ రూపముగాని యగు నతిశయోక్తిచే ఒకదానికి ప్రధానముగను, వేఱొక దానికి సహార్థయుక్తముగను అన్వయము, ఉపమానోపమేయభావమును కల్పింపఁబడినచో సహోక్తి యగును.

104. ఇది కార్యకారణపౌర్వాపర్యవిపర్యయరూపమున కుదాహృతి.

105. ఒకదాని సంబంధమును విడిచినచో వేఱొకదానికి రమ్యత గాని, అరమ్యత గాని కలిగినచో వినోక్తి యగును.

106. వేసట = అలసట.

107. ఇందు నిదర్శనయును కలదు.

108. ప్రస్తుతముయొక్క విశేషణముల సామ్యమువలన అప్రస్తుతము వ్యక్తమైన (గమ్యమైన)చో సమాసోక్తి యగును.

* 109. ఇందు వింధ్యలతలయందు విశేషణసామ్యముచేఁ బుణ్యవనితాకర్తృకాతిథిసత్కారరూపాప్రకృతవృత్తాంతారోపము చేయఁబడియె.

కలకంఠరుతులు = (లతలపక్షమున) కోకిలల ధ్వనులరూపమున, (పుణ్యస్త్రీలపక్షమున) అవ్యక్తమధురములగు పిలుపులతో; పదములఁబెనఁగున్ = (లతల పక్షమున) కొమ్మలకుఁ జుట్టుకొనును, (పుణ్యస్త్రీలపక్షమున) కాళ్లుపట్టుకొనును.

110. ఒక రీతినిచెప్పిన మాటను శ్లేషచేఁగాని, కాకుస్వరముచేఁగాని వేఱొకరీతిని సమన్వయించుకొనుట వక్రోక్తి.

111. ఇనుఁడు = రాజు, సూర్యుడు; రాజశేఖరుఁడు = గొప్ప రాజు, చంద్రుఁడు శిరోభూషణముగాఁగల శివుఁడు; నృసింహుఁడు = నరస రాజు, విష్ణువు; ఇది శ్లేషమూలవక్రోక్తికుదాహృతి. 'నా వచనంబు లనర్థకంబులా?' అనునది కాకుమూలవక్రోక్తికుదాహరణమ్ము. (ఈ యుదాహరణము ఇందు లేదు.) ఇచట 'అనర్థకంబులు కా వని అర్థాంతరము.

112. ఉన్నదాని నున్నట్లు సహృదయహృదయంగమముగ వర్ణించిన స్వభావోక్తి.

113. మోసులై = మొలకలై; నెరసి, బెరసి = నిండుగ వ్యాపించి; గెలికట్టి = రూపేర్పడి; కెలిలి = అతిశయించి; గబ్బులై = గర్వించినవయి.

114. యథార్థమగుదానిని వ్యాజముచేత కప్పిపేయుట వ్యాజోక్తి. అపహ్నవాలంకారమున నిహ్నవము వాచ్యము; వ్యాజోక్తియం దది గమ్యము.

115. నరసరాజుని చూచుటవలన గలిగిన ఆనందబాష్పములు అగురు ధూపమువలన కలిగిన కన్నీళ్లుగ నాయిక నటించి యథార్థమును కప్పిపేయు చున్నది.

116. ఉత్కృష్టమగు వస్తువుచే అపకృష్టమగు వస్తువు కప్పిపేయఁబడుట మీలనము.

117. ఇచ్చట వెలుఁగను నుత్కృష్టవస్తువుచే మణిపంక్తి యను వస్తువు కప్పఁబడినది.

118. గుణసామ్యముచుబట్టి ఒకవస్తువునకు వేఱొకవస్తువు తోడి అభేదము సామాన్యము.

120. తన గుణమును విడిచి, ఉత్కృష్టమగు వేఱొకగుణమును గ్రహించిన తద్గుణము; కారణ మున్నను ఇతరమయొక్క గుణము కలుగకుండుట అతద్గుణము.

121. ఇచట ఎఱ్ఱని వ్రేళ్ళ కాంతిచే కాయల కసరురంగు పోయి ఎఱ్ఱని పండురంగు కలుగుట హ్రగ్గుణము.

122. ఇచట శత్రువుల దుర్యశస్సునకు నరసరాజుగారికీర్తి తెలుపు సంక్రమించినను, నలుపుగుణము అట్లే నిలిచియుండుట అహ్రగ్గుణము.

123. ఆభాసరూపముగ కనఁబడు విరోధము చివఱకి పరిహరింపఁ బడుచో విరోధాభాసము. ఇఁదు విరోధ మున్నట్లు తొలుత కన్పించును గాని ఆలోచించి చూచిన అది పరిహృత మగును.

124. జాతికి జాతి, క్రియా, గుణ, ద్రవ్యములతోడి విరోధమున నాల్గు భేదములు; క్రియకుఁ గ్రియా, గుణ, ద్రవ్యములతోడి విరోధమున మూఁడు విధములు; గుణమునకు గుణ, ద్రవ్యములతోడి విరోధమున రెండు విధములు; ద్రవ్యమునకు ద్రవ్యముతోడి విరోధ మొకే విధము. ఇట్లు విరోధము పది విధములు.

125. ఇందు జాతికిఁ గల్గు నాల్గు విరోధములు, క్రియకుఁ గల్గు మూఁడు విరోధములు ఉదాహరింపఁబడుచున్నవి. కౌక్షేయము ధారాధర మయ్యును (మేఘమయ్యును), అహితవాహినికి (అహితమను నదికి) అజీవనద (నీటి నీయనిది) అగుట జాతికి జాతితోడి విరోధము; దారు గల కత్తి శత్రు సేనల ప్రాణములను హరించెనఁట దాని పరిహారము.

శౌర్యము కమలాకర (సరోవర) మయ్యును, రాజహంస (హంస) లకు భయముగొల్పెనఁట జాతికి క్రియతో విరోధము. లక్ష్మికి స్థానమగు శౌర్యము శత్రురాజులకు భయముఁగొల్పెనని పరిహారము.

సత్కీర్తి మహావారణ (గొప్ప గజ) మయ్యును, హరిఘటా (సింహముల గుంపుతోడి) సఖ్యమును పొందెనని జాతికి గుణముతో విరోధము; కీర్తి వారింపఁదగనిదయి పెక్కురు చందురులకు సాటియైనదని పరిహారము.

మేను ప్రభానిధి అయ్యును జైచాత్మకత్వము సంఘటించెనని (చంద్ర త్వము కూర్చెనని) జాతికి ద్రవ్యము (చంద్రరూపము) తోడి విరోధము; శరీరము కాంతికలదని దానికి పరిహారము.

నరసరాజుబాహుయుగము ప్రతిపక్షధర్మమును భేదించునదని జాతికి జాతితో విరోధము; శత్రుధర్మమును నశింపఁజేయునదని పరిహృతి.

బాహుయుగము నరసుత (అర్జునునిచేఁ గొనియాడఁబడు) విహారము కలదైనను, కర్ణ (అంగరాజ) ప్రమోద కరమని క్రియకు గుణముతో విరోధము. జనులచే-లేక అర్జునునిచే కొనియాడఁదగి, చెవులకు హర్షము నాపాదించునని తత్పరిహారము.

బాహుయుగము గోత్ర (పర్వత) భృతి యగుచు, జిష్ణువు (ఇంద్రుఁడు) అయినదని క్రియకు ద్రవ్యముతో విరోధము; వంశరక్షకమయి జయశీలమైనదని ఆ విరోధమునకు పరిహారము.

126. ఇందు గుణమునకు గుణ, ద్రవ్యములతోఁ గల రెండు విరోధములు, ద్రవ్యమునకు ద్రవ్యముతోఁ గల విరోధ మొకటియు ఉదాహరింపఁబడుచున్నవి.

తలిరుంబోఁడి సరాగ (ఎఱుపురంగుతోఁ గూడినది) అయ్యును, ధవళత్వము పొందునని గుణమునకు గుణముతో విరోధము; సరాగ యన అనురాగముతోఁ గూడినదని అర్థము చెప్పిన ఆ విరోధము పోవును.

తఁరుఁబోడి స్తనాచల (పర్వతము) భారమును సహింపసిదయ్యును, అచల యని గుణమునకు ద్రవ్యముతో విరోధము. (అచల యన భూమి.) చలించనిది అని 'అచల' శబ్దమున కర్థము చెప్పినచో ఆ విరోధము పోవును. నలినాక్షి యార్య (పార్వతి) యయ్యును, భాష (సరస్వతి) యగునని ద్రవ్యమునకు ద్రవ్యముతో విరోధము; ఉత్తమురాలయ్యి, ప్రలాపములు పల్కుచున్నదని విరోధమున కాభాసము. ఈ విరోధాలంకారము సామాన్యముగ శ్లేషమూలము.

127. ఆధేయమునే ఆధారముగఁ జెప్పుట—అనఁగా ఆధారము లేకుండ ఆధేయమును (దాని నాశ్రయించినదానిని) చెప్పుట ఒక విశేషాలం

కారభేదము; ఒకే వస్తువు చాలచోట్లఁ నుండిన అదియుఁ విశేషభేద మగును; ఇట్లీ యలంకారము మూఁడు విధములు.

128. నరసరాజు శత్రువులను కొట్టుటకై యెత్తిన కత్తిలో తాపఁబడిన మరకతాదుల కాంతులు మిఁట వ్యాపించి స్వర్గవాసులకు గోడలేని చిత్తరువులయి గోచరించినవి. ఇచట ఆధారమగు భిత్తి (గోడ) లేనట్లు వర్ణితము.

129. ఇం దొక్క నరసరాజే శత్రువుల కన్నిచోట్లను కనఁబడు చున్నట్లు వర్ణింపఁబడినది.

130. ఇందు సూర్యుని మ్రింగుట, సముద్రమును దాఁటుట, శక్తి వాహనమగు సింహమును చెంపపెట్టుట, వజ్రాయుధపు టంచులను దునుముట మొదలగు నశక్య కార్యములు, చేయ సాధ్యములని వర్ణితము.

131. ఆధారము చిన్నదిగను, ఆధేయము గొప్పదిగను ఉండిన అధిక మగును; ఆధేయముకంటె ఆధారము మిక్కిలి యెక్కువగ ఉన్నను అధిక మగును. కాఁగా ఆధారాధేయములకు అనురూప్యము లేకుండుట అధికమని తేలినది.

132. గవాక్షములవంటి విష్ణువు రోమకూపములలో బ్రహ్మాండగోళ ములు అణువులవలె నున్నవి; అట్టివాని కుక్షిలో నరసరాజుకీర్తి ఇముడక నాభీ పద్మరూపమున బయటికి వెడలుచున్నది: ఇచట ఆధారమగు కుక్షికంటె ఆధేయమగు కీర్తి అధికము.

133. నరసరాజుకీర్తి యను పాలసముద్రమున ప్రాచీనరాజులకీర్తి బుద్బుదమువలె నున్నది; ఇచట ఆధేయ మల్పము.

134. కారణములేక కార్యము కలిగిన విభావన; కారణమున్నను కార్యము జరుగకుండిన విశేషోక్తి.

* 136. శరము = బాణము, ఉదకమును; కంకణము = ఉదక బిందువు, హస్తకటకము; ఇందు వర్షాకాలమేఘము వర్ణింప, జలబిందురూప కార్యము పుట్టమిచేత విశేషోక్తి.

137. ఒకచోట కారణ ముండి, వేఱొకచో కార్యము జరిగిన అసంగతి.

* 138. అనుపమత్రరవారిధార యనుచో నొక పక్షమునఁ దరవారి ఖడ్గము; పక్షఁబున వారిధార జలధార; 'భుజము జలధార పొంద శత్రువులు కంపము వహించిరి' యనుటచేతఁ గార్య, హేతువులకు వైయధికరణ్యము.

139. ఫలము పొందుటకు విరుద్ధముగఁ బ్రయత్నించిన విచిత్రము; పరస్పరము క్రియామూలమున కార్యకారణభావ ముండిన (పరస్పర సాహాయ్య మున్న) అన్యోన్యము.

142. జరుగవలసినదానికి విరుద్ధమగు కార్య మగుట, అనర్థము కలుగుట, అననుగుణములను కూర్చుట అను భేదములచే విషమాలంకారము మూఁడు విధములు.

143. నల్లని కత్తి తెల్లని వైవర్ణ్యమును కలిగించుట విరుద్ధ కార్యోత్పత్తి.

* 142. ఇష్టానవాప్తిపూర్వకానిష్టావాప్తిరూప మీ విషమము; ఇందుఁ బద్యములకు హర్ష మిష్టము; హిమజలదూషితత్వ మనిష్టము.

*, 145. ఇందు వాహనాద్యర్హులగు రాజాదులకును, గుహాదులకును వైరూప్యము.

సరులు = చరియలు; మలలు = కొండలు; వలులు = చలులు.

* 146. సమము విషమప్రతిరూపకము గనుక సమాంతరములును గలవని యెఱుంగునది.

148. కేవలము ప్రస్తుతములకుఁగాని, కేవలాప్రస్తుతములకుఁగాని ధర్మ సామ్యమును వర్ణించిన తుల్యయోగిత; ఇం దుపమానోపమేయములకు సామ్యము గమ్యముగ నుండును. దీపకమున ఒకటి ప్రస్తుతము, వేఱొకటి అప్రస్తుతము నుండును; ఈ రెం డలంకారములకును భేద మిదియే.

* 149. స్వాస్థ్యమన స్వతంత్రత, స్వర్గస్థితియు; దేహి = దేహవంతుఁడు, ఇమ్మను నర్థముఁ దెలుపు పదము.

ఇందు రణ, విత్తరణములు రెండును ప్రస్తుతములు.

* 150. చచ్చుఁగొండలు వీరస్వర్గముఁ బొందు శత్రురాజులకొఁగిట నదరునని భావము.

కొండలు, చచ్చుఁగొండలు నిందు అప్రస్తుతములు.

151. ప్రస్తుతాప్రస్తుతములు రెండును ధర్మసామ్యమును పొందిన దీపకాలంకార మగును. ఇందును ఔపమ్యము గమ్యము.

* 152. సదాళిసమ్మితసారస్య మనుచో సత్తులు - సాధువులు; మిత్రములుఁ; సదా+అళిసమ్మితమని పుండరీకపరమైన యర్థము.

చంద్రపరముగ సత్తు అన నక్షత్రమర్థము.

ఇందు యశము ప్రస్తుతము; జలజము, చంద్రబింబము అప్రస్తుతములు.

153. సాధారణధర్మము వాక్యద్వయమునందును వేర్వేఱుగా నుండి, ఔపమ్యము• గమ్యమగుచో ప్రతివస్తూపమ. సామ్యమిందు వస్తుప్రతివస్తు భావరూపము; అది బింబప్రతిబింబభావరూప మైనచో దృష్టాంత మగును; ఈ రెండలంకారముల కిదియే భేదము.

154. ఇందు ధురంధర, ధూర్వహ శబ్దములు సామాన్యధర్మవాచకములు వేర్వేఱి నున్నవి.

155. సామాన్యధర్మము రెండు వాక్యములందు బింబప్రతిబింబభావ రూపమున నుండిన దృష్టాంతాలంకారము.

156. రాముఁడే రాక్షసులను చంపుటలో సాహసుఁడు; నరసరాజే శత్రువిభేదనపటిష్ఠుఁడని ఇచటి ధర్మములు విభిన్నములు; అవి బింబప్రతిబింబ భావాపన్నములు.

157. ఉపమానోపమేయములకు అసంభవమగు ధర్మమును కూర్చి, సాదృశ్యమును గమ్యముగ నిబంధించిన నిదర్శనఃఁ

* 158. అసి జలధరశోభావిలసనముఁ దాల్చె ననుచో నన్యధర్మ మన్యమునకు సంభవింపదు గాన శోభానదృశశోభ యని సాదృశ్య మాక్షిప్త మగుచున్నది.

159. ఉపమానముకంటె నుపమేయ మధికమని చెప్పిన వ్యతిరేకము; ఇందు సామ్యము భేదప్రధానమని ముందే చెప్పఁబడినది. ఉపమేయము న్యూనముగ నున్నచు వ్యతిరేక మగునని ప్రతాపరుద్రీయము.

160. చూ. పుట. 211. పద్యము 117. .

161. కేవలప్రస్తుతములకుఁగాని, కేవలాప్రస్తుతములకుఁగాని, ఉభయమునకుఁగాని శబ్దమాత్రసామ్య ముండిన శ్లేషము.

* 162. నానార్థకపదముల యభిధ ప్రకరణాదులచేతఁ బ్రాకరణికార్థములయందు నియంత్రితమై, యప్రాకరణికార్థమును బోధింపనేరదు కనుకఁ బ్రకృతాప్రకృతశ్లేషయందు విశేష్యమును శ్లిష్టముగా నుండిన శబ్దశక్తిమూల ధ్వని యగును; అశ్లిష్టముగా నుండిన నుపమాద్యంగమగు ప్రకృతాప్రకృతశ్లేష మగునని సంప్రదాయము.

కేవల ప్రకృతశ్లేషయందును, కేవలాప్రకృతశ్లేషయందును, విశేషణములును, విశేష్యమును శ్లేషించును; ప్రకృతాప్రకృతశ్లేషయందు విశేషణములు మాత్రము శ్లేషించును.

* 163. గుణము = ఔదార్యాది, వింటినారియు; శాస్త్రము = మన్వాది ధర్మశాస్త్రము, శస్త్రసమూహమును; ధర్మము = పుణ్యము, కోదండమును.

* 164. కాష్ఠ = దిక్కు; కాష్ఠము = కట్టియ; విభావసులు = సూర్యాగ్నులు.

ఇందు తేజోవిసరము ప్రస్తుతము; సూర్యాగ్న లప్రస్తుతులు.

* 165. అరి = శత్రువు, చక్రమును; దరము = భయము, శంఖమును; సుమనస్సులు = దేవతలు, పండితులును.

166. విశేషణము లభిప్రాయగర్భితములయి యున్నచో పరికరము.

167. ఇందు 'ధీరోత్తమగండబిరుద!' మొదలగు విశేషణము లభిప్రాయగర్భితములు; శత్రువులు ఎదిరింపలేకపోవుట మొదలగు కార్యములలో అవి హేతువులు.

168. ఏదైన విశేషమును చెప్పుటకయి ఉక్తమగు (చెప్పఁబడిన) మాటకుఁగాని, వక్ష్యమాణ (చెప్పఁబోవు) వాక్యమునకుఁగాని నిషేధాభాసమును (నిషేధమువలె కనఁబడుదానిని) కూర్చిన అపహ్నవమగును.

ఆ యాభాసము ఇష్టనిషేధరూపము, అనిష్టమును విధించుపద్ధతి అని రెండు విధములు.

169. పునరుక్తి = చెప్పినదే తిరిగి చెప్పుట; గాణిక్యవృత్తి = వేశ్య పద్ధతి; అసంభావ్యము = జరుగనిది; నభఃప్రసవవాంఛ = ఆకాశకుసుమము వాంఛించుట; అసాక్షికసూక్తి = సాక్షిలేనిమాట; ఉపాలంభము = నింద; నాయిక నరసరాజునకు పంపినసందేశపుమాట లివి.

ఇంతు పాయకుండుట మొదలగు పను లిష్టములు; కాని తాపాధిక్య రూపమగు విశేషమును తెలుపుటకయి వాని కాభాసరూపములగు అసంభావ్యములు నిషేధములుగ కూర్పఁబడినవి.

170. మార్కొన = ఎడమొగము, పెడమొగము; అర్మిలి = ప్రేమ; సుసరంబుగాఁగన్ = మాలిక (కూర్చునది) యగునట్లుగా.

నాయిక నాయకునితో పల్కు మాట లివి. వలదనుట, వచ్చిన చోటికి పోవుట మొదలగునవి అనిష్టములు; 'వలదనవచ్చు, ఏఁగుడు' మొదలగునవి విధివలె నాభాసించునవి.

171. వాచ్యమగు స్తుతిచే నింద గమ్యమైనను, వాచ్యమగు నిందచే స్తుతి గమ్యమైనను వ్యాజస్తుతి.

172. జీవనము = నీరు, ప్రాణము; వెండియు, నొకమాఱు = తిరిగి మఱొకసారి; ద్విజరాజు=చంద్రుఁడు, బ్రాహ్మణుఁడు; తొరగంటినరసభూప! = తొరగంటిదుర్గాధిపతి వగు నరసరాజా!

ఇందు నరసరాజునిందవలన ఆతని స్తుతియే గమ్యమగుచున్నది.

173. ఇందు వైరిస్తుతివలన అక్రూడు భీతుడయినాడని నింద గమ్యమగుచున్నది.

174. వాచ్యమగు నప్రస్తుతమువలన ప్రస్తుతము గమ్యమైనచో అప్రస్తుతప్రశంస యగును.

175. ఇందు అప్రస్తుతమగు వసంతాగమన వృత్తాంతముచే ప్రస్తుత మగు నాయికా, నాయకసమాగమరూపవృత్తాంతము గోచరించుచున్నది. కాని యిందు 'నృసింహుపొందు' అను పదము అప్రస్తుతమున కన్వయింపలేదు; ప్రస్తుతమునకే అది సరిపడుచున్నది. కాన ఈ ఉదాహరణము లక్షణమున కనుగుణముగ లేదు.

ససూసోక్తియందు ప్రస్తుతము వాచ్యము, అప్రస్తుతము గమ్యము; అప్రస్తుతప్రశంసయందు ప్రస్తుతము గమ్యము, అప్రస్తుతము వాచ్యము.

176. ప్రస్తుతమగు కార్యమువలన ప్రస్తుతమగు కారణము గమ్యమైనచో పర్యాయోక్తి.

177. నరసరాజుశత్రుపట్టణమున చిలుకలు బొమ్మలలోని స్త్రీలతో మాటలాడుట ప్రస్తుతమగు కార్యము; దానికి కారణము నరసరాజు శత్రునగరములను ధ్వంసముచేయుట, శత్రువులు సకుటుంబముగ అడవులకు పోవుట యును.

178. ఉపమానము నిష్ప్రయోజన మని చెప్పిన ప్రతీపము; లేదా ఉపమాన ముపమేయముగ వర్ణింపబడినను ప్రతీప మగును. ప్ర. రు. మున పయి రెండు భేదములును కలవు. ఇందు తొలిభేదమే చెప్పబడినది.

ఉపమాలక్షణవివరణసందర్భమునుబట్టి చూడ రెండవ ప్రతీపభేదము కూడ గ్రాహ్యము. [చూ. పద్యము ౫-౭]

179. సత్పథము = మంచిమార్గము, ఆకాశమార్గము; కమలాధికా మోదకరము = సంపద కామోదమును కల్గించునది, కమలములకు సంతో

షము కల్గించునది; వివిధచక్రానందవిభవంబు = పెక్కుమండలముల కానందముఁ గూర్చునది, చక్రవాకపక్షుల కానందముకల్గించునది; ఉదయసంగతము = అభ్యుదయముతోఁ గూడినది, ఉదయపర్వతమ్మపై తోఁచునది లేక ఉదయించుట అను గుణముతో కూడినది; మహాగ్రహరాజజృంభణము = ఎక్కువ కోపము కల రాజుల వాక్రమించుట, గ్రహములకు రాజను ప్రతిష్ఠ; దోషోన్మేషహరము = దోషముల హరించునది, రాత్రిని పోఁగొట్టునది; గాంగేయధామము = బంగారుయొక్క కాంతి, గంగకుఁబుట్టినిల్లగు నాకాశము; అచ్యుతోగ్రాకారహారి = విడువని భయంకరాకారముచే ఇంపైనది. విష్ణువు నుగ్రాకార మగుటచే మనోహరమైనది; ఇచట ఉపమానమగు సూర్యునిరాక నిష్ప్రయోజనమని వర్ణితము.

180. సాధ్యసాధనములు రెండును నిర్దేశింపఁబడిన అనుమానాలంకార మగును. కావ్యలింగమునందును హేతు, కార్యము లుండును; అయినను అనుమానమునంధువలె కావ్యలింగమందు వ్యాప్తి, పక్షధర్మతలు ఉండవు; ఈ రెండిటికిని భేదమిదియే.

వ్యాప్తి యన సాధ్యము లేనిచోట సంబంధము లేకుండుట; 'ఈ పర్వతమున అగ్ని కలదు; ఏలయన ఇందుండి పొగ బయలువెడలుచున్నది.' అనుచోట సాధ్యము అగ్ని; అది లేనిచోట లేకుండునది పొగ; పక్షధర్మత అనగా ఇంకమీఁద సాధింపనక్కఱలేని సిద్ధి లేకుండుట; మీఁది యుదాహరణమున పక్షధర్మత పర్వతమునందుఁ గలదు.

ఈ యలంకారము శ్లేషాదులగు తక్కిన అలంకారములతోఁ గూడి యుండుట కలదు.

181. శంఖచక్రములు = ఆయుధములు, వాని చిహ్నములును; సకలకలావిలాసములు = షోడశకళల విలాసములు, సమస్తవిద్యల నేర్పులును మండలవ్యాప్తి = పరివేషము కట్టుట, మండలముల నాక్రమించుటయున

చతురాననవచఃప్రశస్తి=నాల్గు ముఖములందును మాటతీరు, చతురమగు మాట తీరును; ఇందలి అనుమానాలంకారము శ్లేషయుతము.

182. కార్యమును సాధించుటకయి కూర్పఁబడిన హేతువు పద రూపముగాఁ గాని, వాక్యరూపముగాఁ గాని యుండిన కావ్యలింగము.

183. నరులకు సమస్త భోగములును కలుగుటలో హేతువు వారు 'పోచిరాజునరసింహా!' యన్న అష్టాక్షరీమంత్రము నెల్లకాలము జపించు చున్నారు అను వాక్యము; కాన ఇది వాక్యార్థహేతుక భేదమున కుదాహృతి.

184. నరసరాజుశత్రునగరములలో సింహాములు కినుక మానుటకుఁ గారణము అచటి సౌధములగోడలపయి చిత్రింపఁబడిన ఏనుఁగుచిత్తరువుల కుంభభాగములను గొట్టఁగా అందుండి ముత్యములవంటి మణులు రాలుట; ఈ కారణ మిచట సమస్తపదము; కాన ఇది పదార్థహేతుక భేదమున కుదా హరణము.

185. సామాన్యముచే విశేషము గాని, విశేషముచే సామాన్యము గాని, సమర్థింపఁబడినచో అర్థాంతరన్యాసమగును; కార్య, కారణరూప సమర్థన మున్నను అర్థాంతరన్యాస మగునని మూలము; ఆ భేద మిందు విడువఁబడినది.

186. 'నిర్మలు లెచట నున్నను నిర్మలులే' అని సామాన్యము; దీనిని సురాగారము-ఆకాశమున (కల్లుఁగడిలో) ఉన్నను నరసరాజుకీర్తి నిర్మలముగనే 'యున్న' దను విశేషము సమర్థించుచున్నది.

187. నరసరాజుకన్నులసైఁగలలో లక్ష్మి, మాటలో సరస్వతి, చెయి సన్నలో కీర్తి, భుజములందు భూమియు మెలంగుట విశేషము; దీనిని 'మంత్ర బలవంతుల కింతులు చిక్కుదు' రను సామాన్యము సమర్థించుచున్నది.

188. ఉద్దేశింపఁబడిన పదముల క్రమమునను సరించియే వేఱుపదములు కూర్పఁబడిన యథాసంఖ్య మగును.

189. హరి=విష్ణువు; కిరి = ఆది వరాహము; కలశవార్నిధి = పాల సముద్రము; గీర్నిధి = బృహస్పతి; కూలి = శివుఁడు; కీలి = అగ్ని; కరి =

ఏనుఁగు; గిరి = పర్వతము. నరసరాజు పైవాని నన్నింటిని గెలుచుటచే వాని యెడ నింద వ్యక్తము; ఆ నింద హరి - గిరి, వార్నిధి - గీర్నిధి, శూలి - గీలి, కరి - గిరి అను ప్రయోగములచే సూచిత్రము.

190. ఒక యంశమును చెప్పి కైముక్య (వేరే చెప్పవలసినది లేదు అను) న్యాయమున వేఱు సంగతిని సిద్ధింపఁజేసిన అర్థాపత్తియను అలంకారము; మీమాంసాశాస్త్రీయార్థాపత్తికంటె ఇది విలక్షణము.

191. నరసరాజుధైర్యము అన్ని కొండలను అతిక్రమించినదని ఇందు వర్ణింపఁబడుచున్నది; ధైర్యమునకుఁ బర్వతముతోడి సామ్యము ప్రసిద్ధము; ధైర్యముముందు బంగరుకొండ చిన్నమెత్తుదైనది; (బంగారపుతూనికలో చిన్న మొక మానము, ఎత్తు ఒక మానము). మంథరపర్వతము సముద్రమథనమున కయి ఆమూలముగ పెకలించి తేఁబడినది; మైనాకము సముద్రమున (ఇంద్రుని వలని భయముచే) మునిఁగిపోయినది; వింధ్యపర్వతము (అగస్త్యుని శాపమువలన) నేలమట్టమయినది; మలయపర్వతము భూమికి దూరముగా (మలయద్వీపమున) త్రోయఁబడినది; క్రౌంచగిరికి రంధ్రాన్వేషణము (తప్పులు వెదకుట) చేయఁబడినది; (కుమారస్వామి దానికి రంధ్రము పొడిచెనని పురాణప్రసిద్ధి.) హిమవత్పర్వతమునకు (మంచుకొండ యగుటచేత) వణఁకు పుట్టినది. గొప్పపర్వతములే ఇట్లు చిక్కులుపడుచుండఁగా అపరగిరులు అనగా తక్కిన (లేక పడవాటి) కొండలసంగతి చెప్పనేల? యని అర్థాపత్తి.

192. ఒకేసారి పెక్కు స్థలములందు సంభవించు నొక వస్తువును ఒకే స్థలమున నియమించుట పరిసంఖ్యాలంకారము.

193. జిత్రకుందబృంవమై = (తెలుపున) మల్లెలగుంపును జయించినది. తోరమై = అధికమై; తండమై = గుంపై.

అందమై మున్లోకముల కానందము: గూర్చునది నరసరాజుకీర్తి కాని చంద్రబింబము కాదని, ఎట్టినయి వినుతింపఁజాలునది అతని కత్తి గాని, వజ్రాయుధము కాదని, దాతయు సజ్జనాధారము నగునది అతని కరముకాని కల్ప

వృక్షము కాదని, వాడియై బ్రహ్మాండముల నిండినది అతని ప్రచండ ప్రతాపము కాని సూర్యబింబము కాదనియు నిచటి వర్ణనము; ఇందు క్రమాలంకృతియు కలదు.

194. ఉత్తరముచేత ప్రశ్న ఊహింపఁబడిన ఉత్తరాలంకారము తొలిభేదము; ప్రశ్నోత్తరములు మాలికగా కూర్పఁబడిన ఉత్తరాలంకృతి మలిభేదము.

195. ఇందలి నాయకవాక్యములచే 'తన్ను వేక్షించి యలిగిన నాయికను నరనప్రభుని శత్రురాజు ఎట్లూరడించె'ను ప్రశ్నము ఊహ్యోత్తరము.

196. అహీనశయానుఁడు = పాములకు రాజగు ననంతునిపై శయనించిన విష్ణువు.

197. సమానబలము గల రెండొకేసారి ప్రాప్తించినపు డా రెండిటియందు నొకటి అసంభవమగును; అట్టియెడ వికల్పాలంకార మగును.

198. కాంచనమయస్థలము = ఉత్తమోత్తలతో నిండిన చోటు: కాంచనస్థలము = బంగారముతోడి సౌధ ప్రదేశము; పుండరీకంబుల దండనుండుట = పులిలదగ్గఱ నివసించుట; పుండరీకంబుల దండ = తామరపూల మాలిక; వాహినీమధ్యసంస్థితి = ప్రవాహమునడుమ నుండుట; వాహినీశ్వర మధ్యవసతి = సేనాధిపతుల మధ్య (రాజచిహ్నములతో) నివాసము; మహిష సహావాసము = ఆడవిదున్నలతో కలిసిమెలిసి యుండుట; మహిషీసహావాసము =పట్టమహిషి (రాణి)తో సుఖముగ నుండుట; శైలకటకాశ్రయంబులు = కొండచరియల నాశ్రయించి యుండుట; అత్తని యంఘ్రికటకాశ్రయంబులు= నరసరాజుగారి కాలి కడియముల నాశ్రయించుట-అతనికి లొంగియుండుట.

199. సైర్మ్యాదిగుణములు గాని, దర్శనాదిక్రియలు గాని ప్రాప్తించినట్లు (అన్నియు) వర్ణించిన సముచ్చయాలంకారము.

200. ఇచట ఎరుపు, నలుపుగుణము లొకసారి కల్గినట్లు వర్ణింపఁబడినది.

201. కట్టి = డాసి. విటులక్షణలక్ష్యములై = విటులయొక్క లక్షణము. లతో కూడినవయి.

201. ఒక కార్యమును సాధించుట కనేకకారణములు ఖలేక పోతన్యాయమున నొకేసారి వచ్చినట్లు వర్ణించినను నముచ్చయ మగును. కల్లమునం దొక్కమాఱు పావురము లన్నియు గింజల నేఱుకొనుటకు వ్రాలు నట్లు అన్నియు నొక్కసారి తటస్థించుట ఖలేకపోతన్యాయము.

204. ఏదేని కార్యమును సాధించుకారణమొకటి యుండగా— కాకతాళీయన్యాయమున వేఱొకకారణము తటస్థించి కార్యనిష్పత్తికి సాయ. పడుట సమాధ్యలంకారము.

అనుకొనకుండఁ తటస్థించు రీతి కాకతాళీయన్యాయము. పాంథుఁ డొకఁడు తాటిచెట్టు దగ్గఱికిఁ బోవునప్పటికి వ్రాలుటచే తాటిపండు కాకి పట్టుతప్పి జారి యతనితలపైఁ బడెను. అనుకొనకుండఁ బాంథునకుఁ గల్గిన ఆపద యది.

ఒక కార్యమును సాధించుటకు పెక్కు కారణములు 'నేనే వత్తును, నేనే వత్తు' నను అహమహమికచే ఒక్కసారియే వచ్చిపడుట. రెండవ సముచ్చ యపు లక్షణము. అనుకొనకుండ కారణాంతరము తటస్థించి కార్యము జరుగుట సమాధి.

205. నరసరాజుశత్రువు లగు తురుష్కవీరులు యుద్ధభూమియందు లెక్కకు మిక్కిలి యగు నరసరాజుసైన్యమును చూచి ఆశ్చర్యపడి నోటిలో వ్రేళ్లుంచుకొనిరి. (ఆశ్చర్యముకలిగినపుడు నోటిలోను, ముక్కుపయిని వ్రేళ్లుంచు కొనుట లోకమున అలవాటు) ఆలోచన కల్గునపుడును అట్లు నోటిలో వ్రేళ్లుంచు కొనుట కలదు; తురుష్కవీరు లాశ్చర్యముతో నోటిలో) వ్రేళ్లుంచుకొనుట తమ ప్రాణరక్షణకయి వారు ఆలోచించుటకు నుపయోగపడినది.

ఇచట అపజయరూప కార్యమున కాశ్చర్యము కారణము. కారణాం తరము ప్రాణరక్షణాలోచనము. అది కాకతాళీయన్యాయసిద్ధము.

206. జరిగిపోయినదానిని గాని, జరుగఁబోవుదానిని గాని - సాటిలేని దానిని ప్రత్యక్షమగుచున్నట్లు వర్ణించుట భావికము.

207. శత్రువులు గుట్టము నెక్కి-వచ్చు నరసరాజును గరుడారూఢుఁడగు విష్ణునిగఁ జూచుచున్నారు. ఇందు భూతమగు వస్తువు ప్రత్యక్షముగ వర్ణితము.

208. శత్రువు బలవంతుఁడగుటచే అతని నేమియుఁ జేయఁజాలక ఆ శత్రుని హితులను బాధించుట ప్రత్యనీకాలంకారము.

209. మిత్రున్ = సూర్యుని.

210. ఒకఁడొకపని నొక కారణముచే చేయఁగా, మఱియొకఁడా కారణముచేతనే మఱియొకరీతి నొనర్చుట వ్యాఘాతము.

211. సూర్యుఁడు తన తేజముచే ముల్లోకములను త్రపింపఁజేయును; నరసరాజు తన తేజముచేత నీ ముల్లోకముల తాపమును పోఁగొట్టును.

తేజము = వేడికాంతి, ప్రతాపము.

212. ఒకవస్తువు పర్యాయము (క్రమము) గ అనేకములగు నాధారముల నాశ్రయించుట పర్యాయము.

213. కందర్పహరుఁడు = శివుఁడు; శరవణోద్భవుఁడు = కుమార స్వామి; రాముఁడు = బలరాముఁడు; జలధిలంఘనుఁడు = హనుమంతుఁడు; ఘటజుఁడు = అగస్త్యుఁడు; ద్రౌణి = అశ్వత్థామ; పాలు = వంతు; (సైన్యాధిపత్యము), పాలును; వృకోదరుఁడు = భీమసేనుఁడు; విజయుఁడు = అర్జునుఁడు; కర్ణవేధ = కర్ణనిచ్ఛేదించుట, చెవులు కుట్టించుట; ఖురళిన్ = సాము చేత; కాష్ఠేయచాలనము = కత్తిత్రిప్పుట.

ఇందు శివుఁడు మొదలగువారి శౌర్యక్రియలు సూచింపఁబడినవి; వారందరును నరసరాజుగారి శౌర్యశిశువును పోషించిన విధము వర్ణింపఁబడినవి.

శివుఁడు మూఁడవకన్ను విప్పి మన్మథుని భస్మముచేసెను; కుమారుఁడు శక్తిని ధరించెను; శ్రీరాముఁడు సముద్రమునకు వారధి కట్టెను; హనుమం

తుఁడు సముద్రమును దాఁటెను; అగస్త్యుఁ డుత్తర దక్షిణభాగముల సమముగ నిల్పెను; అశ్వత్థామ దుర్యోధుని సేనాధిపత్యమును వేఁడెను; భీముఁడు పిడికిటిపోటున మేటి; అర్జునుఁడు కర్ణుని గెలిచెను.

ఆధేయమగు శౌర్యశీలు విచట అనేకాధారముల నాశ్రయించినట్లు వర్ణింపఁబడినది.

214. అందఱును గుర్తింపఁజాలని సూక్ష్మార్థమును ఆకారేంగితము లచేఁ ప్రకాశింపఁజేయుట సూక్ష్మము;

215. చెలి యురంబున నఖసూచిక సేర్చుటచేత ఉరము చీల్చినది నరసింహావతారమనియు, తన్నామసామ్యముగ నరసరాజే తన ప్రాణవిభుండనియు సూచించినది; ఈ యంశమును విదగ్ధులు కాని చెలిమికత్తెలు తెలిసికొనఁజాలరు కాన సూక్ష్మము.

216. ఏదైన వస్తువును సమృద్ధిగ నున్నట్లు వర్ణించిన ఉదాత్తాలంకార మగును.

217. ముత్తెముల ప్రోవు హిమవత్పర్వతమువలెను, బంగారుచూర్ణపుఁ బ్రోవు మేరుపర్వతమువలెను ఉన్నవని, తమకు త్వరగు వచ్చునేమో యనుభీతిచేనవి స్వరక్షణార్థము నరసరాజు నాశ్రయించి యున్నవనియు నిచటి పర్ణనాంశము; ఇచట నరసరాజుగారి రాజ్యవైభవసమృద్ధి వర్ణింపఁబడినది.

218. సమమిచ్చి సమము పుచ్చుకొనుట, తక్కువగ నిచ్చి ఎక్కువగ గ్రహించుట, ఎక్కువగ ఇచ్చి తక్కువగ గ్రహించుట పరివృత్తి; ఇట్లిది మూఁడువిధములు.

219. శ్రుతి = చెవి; హృదయము = మనస్సు; కృతులు = నేర్పరులు, గ్రంథములు. ఇచట శ్రుత్యాదుల నొసఁగి వానినే పుచ్చుకొనుట సమసరివృత్తి.

220. లులాయము = అడవిదున్న; ఇచ్చట అడవిమృగములకు తమ గృహాములు నిచ్చి వాని మందిరరూపమైన అడవిని నరసరాజుగారి శత్రువు లాక్రమించుట వర్ణితము; ఇది ఎక్కువ ఇచ్చి తక్కువ పుచ్చుకొనుట.

221. శత్రురాజు నరసరాజుగారికత్తికి తన దేహము నర్పించి, రంభాపరిరంభమును, దేవత్వమును పొందుననుటచే పరివృత్తి; తక్కువ ఇచ్చి ఎక్కువ గ్రహించుట ఇచట గలదు.

222. పూర్వపూర్వ ముత్తరోత్తరమునుగూర్చి కారణమైనచో కారణమాల యగును; [ఇందు మొదటిది రెండవదానికిని, రెండవది మూడవదానికిని-ఇట్లే తక్కినవియు కారణము లగుచుండును.]

223. విష్ణుపాదపూజ ఐశ్వర్యమునకును, ఐశ్వర్యము సజ్జనరక్షకును, అది పుణ్యమునకును, పుణ్యము సత్కీర్తికిని కారణములుగ నిట వర్ణితములు.

224. పూర్వపూర్వమున కుత్తరోత్తరము విశేషణమైన ఏకావళి; ఇందు మొదటిదానికి రెండవది, దానికి మూడవది ఇట్లే తరువాతివి విశేషణము లగుచుండును. విశేషణమనగా అప్రధానమగునది.

225. రాజాస్థానములకు 'కవులు'ను, కవులకు కావ్యములును, వానికి నరసరాజగుణములును విశేషణములు.

226. పూర్వపూర్వమున కుత్తరోత్తరము ఉత్కర్షాధాయకమయి ఉండిన మాలాదీపకమగునని ఇందలి లక్షణము; ఉత్తరోత్తరము పూర్వపూర్వమున కుత్కర్షాధాయకమగుచో ఏకావళి యగునని, పూర్వపూర్వమున కుత్తరోత్తరము గుణాధాయక మయిన మాలాదీపక మగు ననియు ప్ర. రు. లక్షణములు. అనువాసము మూలమున కత్యంతము విలక్షణము.

227. ఈ యుదాహృతి ప్ర. రు. లక్షణమున కనుగుణము.

228. పూర్వపూర్వముకంటె నుత్తరోత్తరము ఉత్కృష్టమయి యుండిన సారాలంకారము.

229. ఇందు స్థాపర, జంగమ, లోక, బ్రహ్మాండ, హరిరోమకూప, భోగి, జలధి, చుళుక, కుంభజ, వ్యోమ, కీర్తి లొకదానికంటె నింకొకటి యుత్కృష్టములని వర్ణింపఁబడినవి.

230. రసవదాద్యలంకారముల లక్షణము రసప్రకరణములోని రస భావాదులనుబట్టి తెలియున ట్లిచటఁ గలదు; కాని వానిలక్షణ మచటను లేదు; రస మింకొకదానికంగమైన రసవదలంకారము; భావ మిశ్రరమున కంగమైన ప్రేయోఽలంకారము; రసాభాస, భావాభాసము లన్యాంగము లైనచో ఊర్జస్వి అలంకారము; భావశాంతి అన్యాంగమైన సమాహితాలంకారము.

232. నువ్వులును, బియ్యమును కలిసిపోయిన రీతిని కలిసియుండి, వేఱుచేయుటకు వీలగురీతి నుండుట తిలతండులన్యాయము; సంసృష్టి అట్టిది; అందు రెండలంకారములు కలిసి ఉన్నను 'ఇచట - ఇది కలదు; ఇచట ఇది కలదు' అని వేఱుపఱచుట సాధ్యము.

పాలును, నీళ్లును కలిసియుండునట్లు ఒకదానిలో నింకొకటి కలిసిపోయి వేఱుచేయుటకు సాధ్యముకాని రీతి సంకరము; ఇందుఁ గల యలంకారములు పరస్పరసాపేక్షములు; ఒకటి పోయిన తక్కినదియు పోవును.

233. సంకరము అంగాంగిభావము, ఏకవాచకానుప్రవేశము, సందేహము నని మూఁడు విధములు; అవయవావయిసంబంధము కలది అంగాంగిభావము; రెండలంకారములను ఒకే పదము (వాచకము) చెప్పినచో ఏకవాచకానుప్రవేశము (ఏకవాచకానుబంధము); 'రెండలంకారములలో నేదియో?' అను సందేహము కలిగించునది సందేహసంకరము.

234. దిక్కులను స్త్రీలయొక్క కులపర్వతములను కుచములందు చందనరజమయిన నరసరాజుకీర్తి పాలసముద్రపు తేజమును వహించెనని అర్థము.

235. దిక్కులను స్త్రీలగను, పర్వతములను కుచములగను, కీర్తిని చందనముగను వర్ణించుట రూపకము.

కీర్తి సముద్రముయొక్క కాంతినిపోలు కాంతిని వహించెనని చెప్పుటకు బదులుగ సముద్రపుకాంతినే వహించెననుట నిదర్శన; ఈ రూపక, నిదర్శనలు పరస్పర నిరపేక్షములు; అనఁగా నిదర్శన లేక రూపకము గాని, రూపకమును విడిచి నిదర్శనగాని యిచట ఉండవచ్చును. కాన ఇచటి మిశ్ర సంకారము సంసృష్టి.

236. అసిజిహ్వచే భయముఁ గొల్పునది, మహాబలహారియు నగు నరసరాజుభుజము పామువలె నున్నది. భుజమునకును, పామునకును సమానధర్ములు-అసిజిహ్వచే భయనుఁగొల్పుట, మహాబలమును హరించుటయును;

237. భుజము పామువలె నుండు ననునపుడు పామునకు ఉండవలసిన నాలుక కావలెను; ఇచట కత్తియనెడు నాలుక అని రూపకమును చెప్పవలెను. ఇంకను పాము మహాబలహారి - అనఁగా - వాయువును భక్షించునది. భుజము పదమున అర్థమును చెప్పినపుడు 'అసిజిహ్వభయదంబై' అనుచోట 'జిహ్వ వంటి కత్తిచే భయముఁగొల్పున' దని ఉపమానసమాసమును గ్రహింపవలెను. అట్లే 'మహాబలహారి' అనుచో 'గొప్ప బలమును నశింపఁజేయునది' అని శ్లేష మూలమగు నర్థమును తీసికొనవలెను.

పయి యుదాహరణమున 'కత్తి యను నాలుకచే భయముఁగొల్పున'దను రూపకము లేకున్నచో భుజము పామువలె నున్నదను ఉపమాలంకారము కుదురదు; ఇచటి అంగి ఉపమ; అంగము రూపకాలంకారము.

238. విశ్వామిత్రమదము (విశ్వామిత్రుని మదము, సమస్తశత్రువుల మదము)ను పోఁగొట్టు నరసరాజుకత్తి వసిష్ఠునివలె నున్నది. ఇచట విశ్వామిత్ర మద'మనుచోట శ్లేష, వసిష్ఠునివలె ననుచో నుపమయు నలంకారములు.

239. పయి ఉదాహరణములో 'వసిష్ఠునివలె'అన్న పద మొక్కటి తీసివేసినచో అచటి యుపమాలంకారము నశించును; అంతేకాక వసిష్ఠ సంబంధము లేకపోవుటచే 'విశ్వామిత్ర' పదమునకు 'విశ్వామిత్రఋషి' అను

అర్థాంతరమును గ్రహింప వీలు లేకపోఁగా శ్లేషయు నశించును ; ఇచట ఏక వాచకముచే రెం డలంకారములకు, సాంకర్యము కలిగినది; అది లేనిచో అవి యును లేవు.

243. మక్ఖామండువపండువా ? = మక్ఖా, మండుసలకు పండుగయైన వాఁడా ! భయదదోర్దాహత్థ్య ! = భయముగొల్పు భుజబలము కలవాఁడా ! ధాటీమహాతుక్ఖారప్రతిరుద్ధభూభువన ! = యుద్ధమున గొప్ప అశ్వములచే ఎదిరింపఁబడిన భూమి కలవాఁడా ! ప్రాక్ఖద్యోత్తకులోత్థితధ్వజపటప్రాయ ! = ప్రాచీనులగు సూర్యవంశరాజులచే నెలకొల్పఁబడిన (విజయ) ధ్వజమునకు వస్త్రమువంటివాఁడా ! ప్రసర్పద్యశఃప్రక్ఖర్వీకృతశర్వకంకణ ! = వ్యాపించు చున్న కీర్తియను మాలలచే తిరస్కరింపఁబడిన శివాభరణములు (పాములు) కలవాఁడా ! సమస్యాజాలకోలాహలా ! = పూజలగమిచే కోలాహలము కలవాఁడా !

244. దానసంతాన ! = త్యాగమున కల్పవృక్షమగువాఁడా ! మహా బాహావదాన ! = గొప్పబాహువులచే (శత్రువులను) ఖండించువాఁడా ! వాహా రోహణకేవంత ! = అశ్వారోహణమున నైపుణ్యము కలవాఁడా !

245. హీరము = మణి; సారసారి = చంద్రుఁడు; హార్నైలము = కైలాసము; అహిహారుఁడు = శివుఁడు; యాశసాంశుశీల ! = కీర్తికాంతులచే ఒప్పువాఁడా ! సూర్యహర్యవార్య సాహసా ! = సూర్యుని యశ్వములచేతను వారింపరాని (చొఱవగల) సాహసము కలవాఁడా !

ఈ యాశ్వాసాంత్యగద్యమున మాత్రము 'నరసభూపాలీయము' అను నామాంతర మీ గ్రంథమున కున్నట్లు చెప్పఁబడినది.

1

తప్పొప్పులపట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
12	23	దాత్మజుడు	దాత్మజుఁడు
24	22	భోజీర	భోజీకర
30	10	మోఁదఁ	మోఁద
31	6	దభుజగగజభు	దజభుజగజరు
33	22	క్ష్మాతల	క్ష్మాతల
34	4	క్షోణిపాలేం	క్షోణిపాలేం
40	7	నవ్వునో	నవ్వీనో
44	23	లజావతి	లజ్జావతి
48	1	విరహోత్క!	విరహోత్క;
55	11	జాయలుఁ	జాయలు
60	6	చోటిన్.	చోటన్.
63	15	రజస్సగిత	రజోస్థగిత
64	3	దనరుశంక	శంకఁదనరు
64	17	నేవా	సేవా
66	7	గంగఁ	గంగ
66	14	వస్తుధ్వని	వస్తుధ్వని
84	5	సుతీష్ణ	సుతీక్ష్ణ
85	14	పతికి	సతికి
86	23	ల్సర్వాలస్య	త్సర్వాలస్య
92	24	నుగునను	మగునను
93	13	వథమున	పథమున
100	18	గుణాభిరాము:	గుణాభిరాముఁ
105	12	యెడఁబాయ;	యెడఁబాయ
105	18	కసకవల్లిక	కనకవల్లకి
107	18	బొవుచం	బోవుచం

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
108	12	బ్రహ్మాంబు	బ్రహ్మాంబుఁ
110	23	విశేషంబును	విశేషంబును
113	19	శ్రీకమల	శ్రీకమల
119	13	లగుసఁగతి	లగుఃసంగతి
122	5	వసియించు	హసియించు
128	20	శబ్దాల్ఁ	శబ్దాలం
129	2	వెలయ్ము	వెలయు
129	10	ధైర్య	ధైర్య
131	12	స్రద్ధరాం	స్రగ్ధరాం
132	3	గభ్ధిరా	గభీరా
132	6	రతనాదవైభవ	వదనాదవైభర
133	4	మహామహిమ	మహోమహిమ
134	17	విశేషాధిక	విశేషాధిక
135	24	బ్రాంతిమ	భ్రాంతిమ
149	16	గృహీత్ర	గ్రహీత్ర
151	1	లేక రుచిర	లే కరుచిర
154	22	కరమునఁ	కరమును
157	23	చేఁబలె	చేబలె
162	12	బదముల	బదములఁ
164	11	దోశ్నక్తి	దోస్నక్తి
165	9	రిపురోగ!	రిపుభోగ!
165	19	గుణాదితోడ	గుణాదితోడ
166	11	గుణాధి	గుణాది
171	21	ననయము	లనయము
174	3	గరిమలు	గరిమన్

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
180	2	తాగ్రాకార	తోగ్రాకార
192	17	మోబభూ	యోబభూ
195	6	స్రీక్షుర్వికృత	స్రక్షుర్వికృత
204	5	జౌబళరాజు	ఓబళరాజు
206	3	పరసానము	వరస్థానము
210	7	సమర్థురాలు	దయ కలది
210	16	పురజద	పురజి
210	19	(కన్యలు-గ్రంథము లు) కలవాడు)	గ్రంథములకు భర్తయైనవాడు.
212	18	క్షాధరము	క్ష్మాధరము
216	24	ైర్యము	ధైర్యము
218	16	నది	నదిగాని
220	11	ఆతక్కి	ఆత్మ;
220	12	క్ష్మైశికీ	క్ష్మైశికి
221	5	యాణికముల	యాగికములు
222	3	కుదాహరణములు	కుదాహరణము
224	3	వ్యంగ్యమగుచుc	వ్యంజనాఖ్యc
224	11	శబ్దమూల;	శబ్దశక్తిమూల;
224	21	వ్యాగార్థమున	వ్యంగ్యార్థమున
229	12	ప్రతీతికి	ప్రతీతి
231	4	పదైకగత	పదైకదేశగత
	,,	రచనగత	రచనాగత
	,,	ప్రబళగత	ప్రబంధగత
233	4	తవాచ్యధ్వని	తావివక్షితవాచ్యధ్వని
234	1	తెల్పుచుటచే	తెల్పుటచే
234	20	పురుషుడగు	పురుషుఁడగు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
234	21	కొపమున	కోపమున
236	14	దంతయు	దంతయు నరసరాజు
241	12	యోధులు	యోధుల
242	4	వచనమును	వచనము
246	3	రసాభివ్యక్తిని	రసాభివ్యక్తికి
247	1	బడలిక చేఁ	బడలిక చే
251	6	బాహ్యేంద్రయ	బాహ్యేంద్రియ
251	16	ఊన్నదనీ	ఊన్నవని
252	23	లేకుండుట;	లేకుండుట విరహము;
253	18	పార్వ్వతీ	పార్వతీ
254	25	ఇషుఁడయ్యెను.	ఇష్టుఁడయ్యెను.
258	8	అసమర్థము	అసమర్థము
259	8	పదనాశ	పవనాశ
263	5	పూర్ణంబు	పూర్ణము
263	8	అనుదానిని విడిచినచో మిగిలినభాగము	అనుదానికిఁ బిదప 'అయి' అని యున్నందున నిది
293	6	హె.	హే.
298	1	నిచ్చటలో	నిచ్చటలో
299	9	రుద్రియము	రుద్రీయము
299	23	సబంధా	సంబంధా
304	2	ఇట్లో.	ఈ.
314	11	వ్రాలుటచేతాటిపండుకాకి	కాకివ్రాలుటచే తాటిపండు
316	11	కాస	కాన

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము:—1951.

50

6

నిఘంటువులు

వావిళ్ల నిఘంటువు 1-వ సంపుటము (అ మొదలు ... వఱకు)

,, 2-వ సంపుటము (క మొదలు ... వఱకు)

శబ్దార్థచంద్రిక, శ్రీ ... సుబ్బారాయ... కృత ఆంధ్ర నిఘంటువు

... ,, ...

Sankaranarayana's English-Telugu Dictionary

శ్రీ శంకరనారాయణగారి నిఘంటువు (ఇంగ్లీషుపదములకు తెనుఁగు అర్థములు గలది) ...

Sankaranarayana's English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుఁగు పాకెట్టుడిక్షనరి ...

సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు తెనుగు అర్థములు గలది)

శ్రీ వేంకటేశాంధ్రము, పద్యము ...

ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీక, ... ముణికతో

... కౌముది

... ...

... English Translation

...

... Guide, English to Telugu & Vice Versa

...రము, సటీక, ...

... శ్రీ సీతారామాచార్యులు ...

ఆంధ్రవ్యాకరణములు

... పద్యవ్యాకరణము ...

...వ్యాకరణము, బి. సీతారామాచార్యులు ... 1

... శ్రీ ... వేంకటరమణయ్యగారి టీకతో ... 3

వెంకయ్యవ్యాకరణము ... 0

లఘువ్యాకరణము ... వేంకటరమణయ్య ... 1

ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము ... 1

శ్రీ రావిపాటి గురుమూర్తిశాస్త్రిగారి తెలుగువ్యాకరణము 1

... పద్యవ్యాకరణము ... 6

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
... 372, 292, ఎస్ప్లనేడ్, చెన్న...

Check List

Book Number	AAD03A116	Date	30-10-2021
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CT, S,		
Missing Pages	NO		
Prepared By	G. Sowjanya	Cutting By	Vameema
Scanned By	Sireesha	Pages	357